సంపుటము – 1
నెం. 3

19 మార్చి, 1998
గురువారము,
(శక సం. 1919),
ఫాల్గుణ – 28.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజి నెం.
1.	సభా కార్యక్రమం	... 231
2.	ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు	... 237
3.	ప్రభుత్వ తీర్మానము: దేశంలో గుట్కా తయారీ మరియు అమ్మకాలను నిషేధించాలని భారత ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ.	243
4.	సభాసమక్షంలో ఉంచిన పత్రములు	... 260
5.	అంచనాల సమితి నివేదిక సమర్పణ	261
6.	లఘుచర్చ (కొనసాగింపు) రైతు సమస్యలు, ప్రత్యేకించి ప్రత్తి రైతుల ఆత్మహత్యల గురించి.	261

(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1998.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ పి. చంద్రశేఖర్
		శ్రీమతి కె. ప్రతిభా భారతి
		శ్రీ కర్రి సుబ్బారెడ్డి
		శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
		శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేశన్
కార్యదర్శి	:	శ్రీ ఎస్.డి. కమలాకర్
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ బి.వి. శర్మ
		శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు
ఉప కార్యదర్శులు	:	శ్రీ కె. తుల్జానందసింగ్
		శ్రీ అహమ్మద్ అతావుల్లా
		శ్రీమతి జి. అంజనిబాయి
		శ్రీ టి.వి. సత్యనారాయణ
		శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ ఖాజామొయినుద్దీన్
		శ్రీ ఆర్. భాస్కరన్
		శ్రీ ల్మెకూర్ రెహమాన్ అన్సారి
		శ్రీ ఆర్. అంజయ్య
		శ్రీ సయ్యద్ అహమ్మద్
		శ్రీ ఎస్.వి. రామిరెడ్డి
		శ్రీమతి వి. జయకుమారి
		శ్రీమతి ఇందిరాగాంధి
		శ్రీ పి. కాశిరాజు
		శ్రీ కె. హరినారాయణరావు
		శ్రీ పి. వెంకటరామారావు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ ఎస్. రాజ సదారామ్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదమూడవ సమావేశము : మూడవ రోజు)

గురువారము, మార్చి 19, 1998

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

మిష్టర్ స్పీకర్:- క్వశ్చన్ నంబర్ 7012....

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):- సార్, అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చామండి. మెకానికల్ వర్క్‌షాప్స్ మూసివేస్తున్నారు. వేలాది మంది కార్మికులు రోడ్డుమీద పడబోతున్నారు.....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, మేము కూడ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం. కందూకూరు పట్టణంలో లూటీలు, దోపిడీలు చేయడం జరిగింది. అందులో స్థానిక ఎం.ఎల్.ఎ.కు కూడ సంబంధం ఉంది. వారు దగ్గర ఉండి చేయించడం జరిగింది. స్థానిక ఎం.ఎల్.ఎ., మాజీ ఎం.ఎల్.ఎ.ల పాత్ర ఉంది. ఎంక్వయిరీ చేయించండి. దమ్ము, ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉంటే ఎంక్వయిరీ చేయించమనండి. ఎలక్షన్స్ అయిన తరువాత కందుకూరులో.....

(కాంగ్రెస్, ఉభయ కమ్యూనిస్ట్ పార్టీల నాయకులనుండి అంతరాయం)

Mr. Speaker:- I have received two adjournment motions. The first adjournment motion given notice of by Sri P.Janardhan Reddy, Sri M. Kodanda Reddy, Sri Gade Venkat Reddy, Sri Kanna Lakshminarayana, Dr. D.L. Ravindra Reddy, Sri D.S. Redya Nayak, Sri K.R. Suresh Reddy, Sri D. Nagender, Sri K. Ram Bhupal Reddy, Sri J.C. Diwakara Reddy, Sri Somepalli Sambaiah, Sri C.K. Jayachandra Reddy, Sri M. Sikhamani, Sri T. Jeevan Reddy, Sri R. Venkata Reddy, Sri N. Venkata Rama Raju, Sri Gudibandi Venkata Reddy, Sri N. Varadarajulu Reddy, Sri K. Yanadi Reddy, Sri R. Damodara Reddy, Sri Devineni Rajasekhar, Sri G. Muddu Krishnama Naidu, Sri Gade Lingappa, Sri M. Narasimhulu, Sri Kothakota Prakasa Reddy and Dr. P.V. Ranga Rao with regard to arson, lotting and destruction of properties belonging to the Congressmen at Kandukuru

by the activists and hooligans belonging to the ruling party under the leadership of the local M.L.A. has been disallowed.

The other adjournment motion given notice of by Sri P. Nageswara Rao, Sri Ch. Rajeswara Rao, Sri Vanka Satyanarayana, Sri Ch. Vittal Reddy, Sri K. Ramakrishna, Sri G.Demudu, Sri M. Anjaneyulu, Sri D. China Mallaiah, Sri M.B. Chowhan, Sri M.A. Gafoor, Sri Paturi Ramaiah, Sri J. Ranga Reddy, Sri Narra Raghava Reddy, Sri Jakka Venkaiah, Sri N. Ramamohana Rao, Smt. P. Bharathi, Sri S. Venkata Veeraiah, Sri Ch. Raji Reddy, Sri T. Chenchaiah, Sri K. Ramulu, Sri Kunja Bojji, Sri K. Venkatanarsaiah, Sri N. Narsimha Reddy and Sri D. Rajagopal, with regard to the proposed closure of P.W.D., Irrigation and P.R. Workshops in the name of reorganisation which resulted in widespread unrest among the workers in the State has been disallowed.

శ్రీ పి. రామయ్య:- సార్, 304 క్రింద నోటీసు ఇచ్చాం సార్.

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):- కార్మికులు అమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు.

మిషన్ స్పీకర్:- క్వశ్చన్ నంబర్ 7012. మినిష్టర్ ఫర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, ఎ ప్రశ్నకు సమాధానం...

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, 304 క్రింద కూడ ఇచ్చామండి.

Mr. Speaker:- It will be admitted under Rule 304.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- సార్, కందుకూరు విషయంలో.....

Mr. Speaker:- You can come in other form. I will allow.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎప్పుడు సార్? రేపు ఇవ్వండి.

Mr. Speaker:- Whenever you want to post it, I will post it.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్వతగిరి):- రేపు అడుగుతాం సార్.

Mr. Speaker:- No problem. Today we have to complete the debate on the cotton farmers issue and reply by the Government. We have to complete motion on the Address by the Governor. We have to complete all the business. I will adjourn the House at 2.00 p.m. Pllease co-operate with the Chair.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఓన్లీ వన్ సజెషన్. సార్, మీరు ఇప్పుడు చెప్పిన ప్రకారం రెండు గంటలకు క్లోజ్ చేస్తామంటున్నారు.....

Mr. Speaker:- I cannot extend the business beyond 2.00 p.m.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- వీపుండి సార్... మీరు అంత రిజిడ్‌గా ఉంటే కష్టం. గవర్నర్ అడ్రస్ మీద ఇంకా చాల మంది మాట్లాడాలి. ఆ తరువాత పత్తి రైతుల ఆత్మహత్యలకు సంబంధించి కూడ చాల మంది మాట్లాడవలసి ఉంది. డానిమీద సి.ఎం.గారు రిప్లయ్ ఇవ్వాలి. కాబట్టి ఇవన్నీ రెండు గంటలకల్లా పూర్తి చేయాలంటే అసాధ్యమైన విషయం. గవర్నర్స్ అడ్రస్‌మీద మాట్లాడేందుకు మాకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా సార్? అందువల్ల మనవి చేసేది You continue today in the evening also. We will sit in the night and complete the business.

Mr. Speaker:- You complete the discussion on the problems faced by the cotton growers. Today there will not be Zero Hour. Let us not waste the time.

(Interruptions)

శ్రీ ని. కృష్ణయాదవ్ (మీమాయత్‌నగర్):- గవర్నర్‌గారిని మీరు ఎందుకు మాట్లాడనీయలేదు?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎందుకు మాట్లాడనీయలేదో చెపుతాను... అధ్యక్ష, ఈ రోజు నేను మీద్వారా మనవి చేసేదేమిటంటే ఈ రోజు చాల ముఖ్యమైన సబ్జెక్టులు ఉన్నాయి. చాలమంది గౌరవ సభ్యులు మాట్లాడవలసి ఉంది.

Mr. Speaker:- We have got lot of business. We have to complete it. I can allocate one hour for discussion on the cotton farmers.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, గవర్నర్స్ అడ్రస్‌మీద రాజేశ్వరరావుగారు, రామయ్యగారు మాట్లాడారు. ఇంకా ప్రతిపక్ష సభ్యులు మాట్లాడవలసిన వారు ఉన్నారు. మేము కూడ మాట్లాడాలి. దయచేసి సాయంత్రం వరకు కంటిన్యూ చేయండి.

Mr.Speaker:- Beyond 2.00 p.m. it is impossible to continue.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సాయంత్రం వరకు కంటిన్యూ చేయండి.

Mr. Speaker:- It is all right.

Sri P. Nageshwar Rao (Khammam):- Sir, to fulfil the Constitutional obligation---

మీరు హోర్డ్ అండ్ ఫాస్ట్‌గా ఉండకుండా, రెండు గంటలు అనకుండా అవసరమయితే గంట అటు ఇటూ అయినా కంటిన్యూ చేయండి. మీకు తెలియంది కాదు. ఈ హౌజ్‌లోనే మీ నాయకత్వంలో అర్ధరాత్రివరకు కూర్చొన్నాం to transact our business. It has to be completed today.

Mr. Speaker:- There will not be Zero Hour today.

శ్రీ ఆర్. వందేశేఖర్‌రెడ్డి (వనపర్తి):- గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకొని, అవమానకరంగా ప్రవర్తించిన దానిమీద మేమూ ఒక రిజల్యూషన్ పెట్టాం. They have got no moral right to Participate in the debate. They should not be allowed, Sir.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుండి అంతరాయం)

Mr. Speaker:- You are losing Question Hour. Leave it to me. I will extend the debate.

శ్రీ ఆర్. వందేశేఖర్‌రెడ్డి:- గవర్నర్ ప్రసంగంమీద మాట్లాడేందుకు వారికి అర్హత లేదు.

(కాంగ్రెస్ సభ్యులనుండి అంతరాయం)

Mr. Speaker:- He has expressed his opinion.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, ఈ విధంగా మాట్లాడటం ధర్మం కాదు....

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:- అసలు ఆ రిజల్యూషన్‌ను రూల్ 53 క్రింద పెట్టడమే తప్పు సార్....

Mr. Speaker:- You have expressed your opinion. It is left to me. I will decide. Please cooperate with the Chair.

(Interruptions)

It is all right. That will not come today.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, మేము పత్తి రైతుల ఆత్మహత్యల గురించి అడ్జర్న్‌మెంట్ మోషన్ అల్లా చేయనందుకు నిరసనగా బయటకు వెళ్లినపుడు ఈ లోపలే వాళ్లు మూవ్ చేసేశారు.

Mr. Speaker:- Please co-operate with the Chair. Whenever it comes you can express your opinion. Let us save the time.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, నేను ఏమి మోరల్ రైట్స్ గురించి మాట్లాడను కాని.....

Mr. Speaker:- Let us go to the Question Hour...

(కాంగ్రెసు పార్టీ సభ్యులనుండి అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- దయచేసి ఒకటి వినండి...

Mr. Speaker:- Let him express his opinion. Please take your seat.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధికార పక్ష సభ్యులు ఎప్పుడు మాట్లాడినా మైక్ వస్తుంది. మేము మాట్లాడేందుకు లేచినపుడు మైక్ రాదు.....

Mr. Speaker:- The Minister is on his legs please.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వాళ్ళు ఎప్పుడు మాట్లాడినా మైక్ ఇస్తారా. మాకు మైక్ కట్ చేస్తారా?

మిష్టర్ స్పీకర్:- మీ ఒపీనియన్ మీరు ఎక్స్‌ప్రెస్ చేశారు. వాళ్ళు ఓపీనియన్‌ను వాళ్ళు ఎక్స్‌ప్రెస్ చేశారు. Let me know the opinion of the Government. Please take your seats. I will take a decision.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- గవర్నమెంట్ మాట్లాడాక మాకు కూడ అవకాశం ఇవ్వండి.

Mr. Speaker:- You have already expressed your opinion. Let them also express.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా.....

శ్రీ ఎం. కోదండరెడ్డి:- దయచేసి నన్ను మాట్లాడనీయండి....

Mr. Speaker:- Mr. Janardhan Reddy expressed his opinion. Please take your seat. Let the Government also express its opinion.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, నేను ఏలాంటి వ్యవహార గురించి మాట్లాడటం లేదు. నేను ఏమంటున్నాను అంటే.....

(అంతరాయం)

Mr. Speaker:- It is not with regard to rule 53. I am eliciting opinion how to complete the business today. That subject under rule 53 will not come up for discussion today. whenever it comes you can express.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, ఈ విధంగా ప్రవర్తించడంవల్లనే మనకు సమయం ఉండటంలేదు. మనకు రాజ్యాంగ బాధ్యత ఉంది. It is a Constitutional obligation of this House. We have to discharge it. Motion on Address by the Governor has to be completed today. Certain members they are only a handful of members - they are wasting the time of the House. Any issue can be raised in a civilised manner. We will definitely co-operate.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుండి తీవ్ర అంతరాయం)

Mr. Speaker:- Let us not waste time. It is a Constitutional obligation that has to be fulfilled. That is what has been expressed by the Government.

(Interruptions)

మిష్టర్ స్పీకర్:- క్వశ్చన్ నంబర్ 7012....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, ఒకసారి మ్నెక్ ఇవ్వండి. అశోక్‌గజపతిరాజుగారు కానిస్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ గురించి మాట్లాడటం జరిగింది. నేను మీద్వారా మనవి చేసేది ఏమిటంటే 1996లో జరిగిన పార్లమెంట్ ఎలక్షన్స్‌లో మాకు 25, 26 సీట్లు దాకా వచ్చాయి. వాళ్లకు అప్పుడు 17 సీట్లే వచ్చి, 150 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓడిపోయారు. 1998 ఎలక్షన్స్‌లో కూడ మిత్ర పక్షాలతో కలిపి 15 సీట్లే వచ్చి, 170 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మెజారిటీ తగ్గిపోయింది..... ఏమిటి సార్, మ్నెక్ ఇవ్వరు. చెప్పడానికి అవకాశం ఇవ్వరా?

Mr. Speaker: In what way it is concerned? Please don't waste time.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అసెంబ్లీని డిసాల్వ్ చేయండి....

మిష్టర్ స్పీకర్:- ఆ ఇష్యూ వచ్చినపుడు చెప్పండి.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, ఏ ప్రశ్నకు సమాధానం పాండురంగాపురం...

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుండి అంతరాయం)

Mr. Speaker:- I am not taking up that issue. I am only taking up cotton growers issue and the motion on the

Governor's Address. These are the two issues that I am taking up.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చొన్నారు)

ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు

సముద్రపు నీటివలన పాండురంగాపురం వద్ద బీచ్ రోడ్డు దెబ్బ తినుట

21—

*7012-శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- రోడ్లు, భవనాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింద విషయములు తెలిపెదరా:

(అ) విశాఖ పట్టణంలోని పాండురంగాపురం, మువ్వలవానిపాలెంవద్ద నున్న బీచ్ రోడ్డు సముద్రపు నీటివలన గండిపడి దెబ్బతినుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, గండి పడకుండా బీచ్ రోడ్డును రక్షించుటకై బండరాళ్లను జారవిడిచి, రక్షణగోడను నిర్మించాలను ప్రతిపాదన ఏదైనా కలదా?

రోడ్లు, భవనాల శాఖమంత్రి తరఫున మునిసిపల్ పరిపాలన శాఖమంత్రి(శ్రీ బి సత్యనారాయణమూర్తి):- (అ) పాండురంగాపురం మువ్వలవానిపాలెంవద్దగల బీచిరోడ్డు సముద్రపునీటి మూలంగా గండిపడి దెబ్బతినలేదు.

(ఆ) అయినప్పటికినీ బీచిరోడ్డుకు ఆనుకొని వున్న బహిరంగ స్థలాలు కోసివేతకు గురి అవుతున్నాయి. బీచిరోడ్డుకు ఆనుకొనివున్న బహిరంగ స్థలాలన్ని పరిరక్షించే నిమిత్తం విశాఖపట్నం మునిసిపలు కార్పొరేషను, పాండురంగాపురం సమీపంలో రామకృష్ణా బీచివద్ద రూ. 35-00 లక్షల ఖర్చుతో 400 మీటర్ల పొడవున బహిరంగస్థలాలవెంపు రక్షణగోడ నిర్మాణాన్ని చేపట్టింది. పనికూడ పూర్తయింది.

9.10 ఉ. శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- అధ్యక్షా, ఇది చాల పెద్ద పని కాబట్టి మేము ఆర్ అండ్ బి వారికి ఇవ్వడం జరిగింది. అయినా గౌ. మున్సిపల్ శాఖ మంత్రి వారు తెలియ చేయడం జరిగింది.

పాండురంగాపురంనుండి మువ్వలవానిపాలం బీచ్ రోడ్ ఉత్తరాంధ్రకు మరియు విశాఖ నగరానికి చాల ముఖ్యమైనది. అందుకని ఈ యొక్క వర్క్ కోసమని పోర్ట్ ట్రస్ట్ వారు ఇచ్చే నిధులనుండి లేదా ఇతరత్రా గాని ఫండ్స్ తీసుకొని వర్క్ లేకప్ చేస్తారా? లేకపో

ఆర్. అండ్ బి., మున్సిపల్ కార్పొరేషన్ వాళ్ళు దీనిమీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చేస్తారా? తెలుపవలసిందిగా మీద్వారా గౌ. మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈ బీచ్ రోడ్ అటు టూరిస్ట్‌లకు, ఇటు విశాఖ నగరానికి అతి ముఖ్యమైనది. ఈ బీచ్ రోడ్డును పరిరక్షించడంలో పోర్టు ట్రస్ట్‌కు కూడ కొంత బాధ్యత ఉంది. మున్సిపల్ కార్పొరేషన్ నేరుగా 49 శాతం ఖర్చు చేయగా, రెండు శాతం పోర్ట్ ట్రస్ట్ వారు ఖర్చు పెడతారు. ఇందులో ముఖ్యంగా ఆర్.కె. బీచ్ రోడ్ నుండి పాండురంగాపురంవరకు గల రోడ్డుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. దీని విషయంలో మొన్ననే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ విషయంలో కూడ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పనులు చేపట్టడం జరిగింది. ఆ రోడ్డును అభివృద్ధి చేయడంకోసం మరొక 19-20 లక్షల రూ.ల విలువ చేసే పనులకు టెండర్లు పిలవడం జరిగింది. కాబట్టి ఈ విధంగా ఈ రోడ్డును పరిరక్షించడంలో పూర్తి స్థాయిలో మున్సిపల్ కార్పొరేషన్, పోర్టు ట్రస్ట్ వారు కలిసి చర్యలు తీసుకొంటున్నారు.

శ్రీ ఆర్.ఎస్.డి.పి. అప్పల నరసింహరాజు:– అధ్యక్షా, తమరి ద్వారా పురపాలక శాఖ మంత్రిగారిని అడిగేది – విశాఖపట్టణంలోని ఆర్.కె. బీచ్ నుండి భీమునిపట్నం వరకుగల రోడ్డు సముద్రపు కోతకు గురవుతున్నది. విశాఖపట్టణం నగర పరిధిలో కొంతవరకు "వుడా" వాళ్ళు రక్షిత గోడ బేకప్ చేస్తున్నారు. అయితే దానిని అసంపూర్తిగా వదిలివేసిన మాట వాస్తవమేనా? దీనికొరకు కేటాయించిన నిధుల్ని కూడ విడుదల చేయని మాట వాస్తవమేనా? ఈ సంవత్సరం ప్రత్యేకమైన నిధులు కేటాయించి కోతకు గురయ్యే విశాఖపట్టణం–భీమిలి బీచ్ రోడ్డు, అట్లాగే భీమిలి పట్టణ సముద్ర కోత నివారణకు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజుగారు చెప్పినట్లుగా 1986–87కు ముందు ఈ రోడ్ "వుడా" పరిధిలో ఉండేది. దాని తరువాత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చింది. ఆర్.కె. బీచ్ – భీమిలి మార్గంలో కొంత భాగాన్ని మున్సిపల్ కార్పొరేషన్‌కు స్వాధీనంచెయడం జరిగింది. అయినప్పటికీ గత సంవత్సరం వచ్చిన తీవ్రతుఫానువల్ల చెడిపోయిన ఈ రోడ్డును వుడా విశాఖ మున్సిపల్ కార్పొరేషన్, ఆర్. అండ్ బి. వాళ్ళు కలిసి బేకప్ చేశారు. వుడా వాళ్ళు కొంత డబ్బు రిలీజ్ చేయవలసి ఉంది. అందువల్ల మున్సిపల్ కార్పొరేషనే వుడాకు కొంత డబ్బు ఇచ్చి పని పూర్తి చేయడంకోసం నిర్ణయం తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ ఎం. ఆంజనేయులు (పెందుర్తి):– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ పోర్టు ట్రస్ట్‌వారు ఏదో కొంత డబ్బు ఇస్తున్నారు అని చెప్పారు. అయితే ఆ డబ్బుతో రక్షిత గోడను కట్టడం సాధ్యమయ్యేదికాదు. మీద్వారా వారికి మనవి చేసేది ఏమిటంటే, మున్సిపల్ కార్పొరేషన్ వారు ఏదో కొంత 400 మీటర్లు పొడిగించు చేస్తున్నారు. అయితే మున్సిపల్ కార్పొరేషన్ పరిధి దాటిపోయిన తరువాత ఎండాడ, యిషికొండ ప్రాంతాల్లో బీచ్ రోడ్ విరోడ్ అవుతున్నట్లు మీరు కూడ అంగీకరిస్తున్నారు. అందుకని ఈ కార్పొరేషన్,

వోరు్ట ట్రిస్ట్ వాళ్ళు ఇచ్చే డబ్బుతో ఎరోజన్ ఆపడం సాధ్యమయ్యేది కాదు. కాబట్టి భీమునిపట్నం వరకు మనం వొ్రాటెక్షన్ చేసుకోవలసి ఉంది. అక్కడ రోటెయిన్‌మెంగు వాల్స్ 9.20 లేవు. ఒక ప్రత్యేక పథకంద్వారా ఆర్. అండ్ బి.తో కలిసి ఈ ప్రాంతంలో బీచ్ ఉ. ఎరోషను కాకుండా చర్యలు చేపడతారా? ఒక ప్రత్యేక పథకం రూపొందిస్తారా?

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, పాండురంగాపురం నుంచి ముత్యలవాని పాలెం వరకూ బీచ్‌రోడ్డు మునిసిపల్ కార్పొరేషను అధీనంలో వుంది. మిగిలిన రోడ్డు భీమునిపట్నం వరకూ ఆర్. అండ్ బి.కి యిచ్చారు. అర్బన్ డెవలప్‌మెంటు అధారిటీ (వుడా) నుంచి గత సంవత్సరం ముఖ్యమంత్రిగారి ఆదేశానుసారం రూ. 50 లక్షలు వారికి యివ్వడానికి అంగీకరించాము. ఆర్. అండ్ బి. డిపార్ట్‌మెంటు, మేము సంయుక్తంగా ఒక సమావేశం ఏర్పాటు చేసి, ఎక్కడెక్కడైతే భీమునిపట్నం, రిషికొండ వంటి కొన్ని ప్రాంతాలలో ఎరోషన్ అవుతోందో అక్కడ పెరమనెంటుగా కాంపౌండు వాల్ నిర్మాణం చేయడానికి ఎస్టిమేట్ తయారుచేసి ఆ కార్యక్రమాన్ని చేపడతామని తెలియజేస్తున్నాను.

EVASION OF SALES TAX ON GUTKHA

22---

*6721-Q.---Sarvasri M. Anjaneyulu, D. China Mallaiah (Indurthi), V. Abbaiah (Yellandu), K. Subba Raju, P. Saraiah (Parkal) and V. Narayana Rao (Mungode):- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that a big racket is thriving in the sale of gutkha in the State in which the traders are defrauding the Government, crores of rupees as sales tax by filing nil returns claiming that there were no sales; after the Government hiked the taxes on chewing tobacco, pan masala and khimam zarda;

(b) whether it is also a fact that in the process the Government has lost nearly Rs. 26 crores in the first two quarters of this year; and

(c) if so, the steps taken by the State Government to tame the gutkha traders and claim the rightful revenue to the exchequer?

Minister for Finance (Sri P. Ashok Gajapathi Raju, Deputising the Chief Minister):- (a) Yes, Sir.

(b) No, Sir. It is difficult to estimate the precise loss of revenue.

(c) Intensive vigilance on the godowns of the transporters and obtaining information from other States is being done vigorously.

శ్రీ ఎం. ఆంజనేయులు:- అధ్యక్షా, మీద్వారా గౌరవ మంత్రిగారిని అడిగేదేమిటంటే, 1997 జనవరి నుంచి లగ్జరీ టాక్సు, సేల్సు టాక్సు పెంచి, రాబడి ఎక్కువ చేయడానికి, అలాగే ఈ గుట్కా వంటి వాటిని డిస్కరేజ్ చేయడానికి చేయడం జరిగింది. ఈ లక్ష్యాలు మరి నెరవేరాయా? ఈ రాబడిలో ఏర్పోవరు ఆదాయం నష్టం అంచనా వేయడం సాధ్యం కాదని అంటున్నారు. నేను మీద్వారా అడిగేది ఈ అమ్మకాలు అంతకిర్రితం 10 శాతం వుండేవి. దీనికి రూ. 50 కోట్లు ఏర్పోవరు ఉన్న మాట వాస్తవమా కాదా? రెండవది, గత సంవత్సరం ఏప్రిల్ మాసంలో ఒక కోటి రూపాయలు వీలువ చేసే ఒక ట్రిక్కును పట్టుకుని, దానిమీద నామమాత్రపు పెనాల్టీనివేసి, యితర రాష్ట్రానికి చెందిన ఆ మాన్యుఫేక్చరర్‌పైన యాక్షను తీసుకోని మాట వాస్తవమా కాదా? మొత్తంగా సంవత్సరంలో 4 క్వార్టర్సుకూ కలుపుకుని ఆదాయం రూ. 26 కోట్లు వరకూ నష్టపోతున్న మాట వాస్తవమేనా? టాక్సు 10 నుంచి 50 శాతం పెంచారు కాబట్టి అమ్మకాలు పెరిగాయా లేదా?

Sri P. Ashok Gajapathi Raju:- First of all, the premise is wrong. This hike has not been effected for the sake of raising revenue. The Hon'ble Members in this August House demanded that there should be a ban on Ghutkha. Since the State Government did not have power to ban the sale of Ghutkha, to discourage the Ghutkha consumption the tax has been hiked. The Government decided to increase the tax to the maximum and that is how it was increased from 10 to 50%. That is the reason why a lot of underground business of Ghutkha is going on. We are doing our level best to pull it and stamp it out.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ ఆదాయం నష్టం అంచనా సుష్టంగా చెప్పడం కష్టమవుతుందన్నారు. స్పష్టంగా కాకపోతే కనీసం ఉజ్జాయింపుగానైనా ఎంత నష్టం వచ్చిందో చెప్పగలుగుతారా?

Sri P. Ashok Gajapathi Raju:- During 1997-98 an amount of Rs. 71,34,022-00 has been received through the vigilance action. It is not on Ghutkha alone but it is on every thing put together. In regard to Ghutkha, one case worth Rs.3.23 lakhs was canght and an amount of Rs.50,000-00 towards penalty and compounding fee was collected.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, నిషేధం అడిగేము, అది వాస్తవం. టాక్సు పెంచారు. We do agree. టాక్సు పెంచింది, వాటిని డిస్కరేజ్ చేయడంకోసం. మూడవ ప్రశ్నకు సమాధానం యిస్తూ, వాటిని నిరోధించడంకోసం గోదాములమీద నిఘా పెట్టామని అన్నారు. అయితే గోదాములమీద ఎన్నిసార్లు దాడులు చేశారు? ఏ, ఏ గోడౌన్సుమీద ఎన్నిసార్లు దాడులు చేశారు? ఒక్క కేస్నైనా బుక్ చేశారా? ఇతర రాష్ట్రాలనుంచి సమాచారం తెప్పించడంకోసం కృషి చేస్తున్నామన్నారు. ఒక్క సమాచారం అయినా యితర రాష్ట్రాల నుంచి వచ్చిందా? వస్తే ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:– ప్రయత్నం జరిగింది. సమాచారం రాబట్టడానికి కృషి జరుగుతోంది. ఒక కేసులో సమాచారం వచ్చింది కనుక అక్కడ రూ. 3 లక్షలు వచ్చింది. అయితే యిన్‌స్పెక్షన్సు పెండ్సుగా వున్నాయి. డీటెయిల్సు కావాలంటే గౌరవ సభ్యులకు యిస్తాను. Upto February, 1998 end, the Vigilance has caught a case and the total amount collected during 1997-98 is Rs. 71,34,022/- ఆదాయంకోసం టాక్సు పెంచలేదు, బ్యాన్ చేసే ఉద్దేశంతోనే 10 నుంచి 50 శాతం చేశాము.

శ్రీ వి. అప్పయ్య:– అధ్యక్షా, ఈ గుట్కా ఎంత ప్రమాదకరమైనదంటే ఎయిడ్సు, కేన్సరు కంటే కూడా ప్రమాదకరమైనది. యువకులు దీనికి అలవాటు పడుతున్నారు. ప్రభుత్వం ఏమీ చేయలేమంటోంది. ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా యిది దొరుకుతోంది. కేసులు లేవు. ఉదారమైఖరి అవలంభిస్తూ ప్రభుత్వమే దీనికి సహకరిస్తున్నట్లు వుంది. కాబట్టి దీనిపై తగు చర్యలు తీసుకుంటారా? కఠినాతికఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:– లీగల్‌గా బ్యాన్ చేయడానికి మనకు పవర్సులేవు. 10 శాతం టాక్సునుంచి పూర్తిగా డిస్కరేడ్ చేయడానికి 50 శాతం చేశాము. అది మనమందరమూ కలసి చేశాము. అయితే, అండర్ గ్రౌండు బిజినెసు జరగడంలేదని మేమనడంలేదు. జరుగుతూ వుంది, యాక్సను కూడా జరుగుతూవుంది. డిస్కరేడ్ చేస్తున్నాము. బ్యాను చేసే అధికారం రాష్ట్రప్రభుత్వానికిలేదు. కేంద్రప్రభుత్వాన్ని రిక్వెస్టు చేశాము బ్యాను చేయమని. వారు చేయగలిగితే సంతోషం. దేశవ్యాప్తంగా చేస్తే, ఈ బాధ మీకు, మాకు అందరికీ తక్కువ అవుతుంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (తెక్కలి):– అధ్యక్షా, కేంద్రప్రభుత్వానికి మన రాష్ట్ర అసెంబ్లీ ఒక తీర్మానం చేసి పంపించవచ్చును. దీనివల్ల గొంతు క్యాన్సరు, నోటి క్యాన్సరు వచ్చి అనేకమంది బాధపడుతున్నారని చెబుతున్నారు. ట్యాక్సు పెంచారు గాని కమర్షియల్ ట్యాక్సువద్ద ముడుపులు ఎక్కువ అవుతున్నాయి. ఇవి బ్లాకులో వస్తున్నాయి. కాబట్టి పరిస్థితి తీవ్రతను గుర్తించి, అసెంబ్లీలో ఒక తీర్మానం చేస్తే బాగుంటుంది.

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు:- అధ్యక్షా, తీర్మానం పెట్టడానికి మాకు ఎటువంటి అభ్యంతరమూలేదు. ఈ టాక్సు పెంచడం విషయంలో ఆనాడు పాచ్చుగా వాదించింది విద్యాసాగరరావుగారు. వారి ప్రభుత్వం కేంద్రంలో వచ్చేటట్లుంది. వారు చేస్తారని ఆశిస్తున్నాను.

9-30 ఉ. శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్షా, ఈ గుట్కా క్యాన్సర్ వంటి భయంకరమయిన వ్యాధులను వ్యాప్తి చేస్తున్నదని ఇదివరలో చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. దీనిని నిషేధించాలని కూడా కోరడం జరిగింది. మద్యపానాన్ని నిషేధించామని చెబుతూ మళ్ళా ప్రభుత్వానికి 2, 3 వేల కోట్ల రూపాయల ఆదాయం కావాలని మద్యపానానికి సడలింపు ఇచ్చారు. సుమారు 50 కోట్ల రూపాయల ఆదాయం దీని ద్వారా రావడానికి కారణం ఏమిటంటే, కొండనాలికకు మందు తీసుకొంటే ఉన్న నాలుక ఊడిన పద్ధతిగా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రాకుండా మధ్యదళారీలు అడ్డుపడుతున్నారు. కిమామ్, పాన్ మసాలా, జర్దావంటి ప్రమాదకరమయిన పదార్థాలు లక్షలాది మంది తింటున్నారు. పన్ను ఎగగొట్టే వ్యక్తులపైన ఎటువంటి చర్య తీసుకొంటున్నారు? గతంలో వున్న పర్సంటేజి ప్రకారం వసూలు చేయడానికి ముందుకు వస్తారా? గుట్కా నిషేధించేందుకు కేంద్రప్రభుత్వానికి పంపడానికి ఒక తీర్మానం ప్రవేశపెడతారా? స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సర్, బొగాకు గానీ, పాన్ మసాలా, కిమామ్, జర్దావంటి వాటిపై సేల్స్‌టాక్స్ పెంచడంవలన పన్ను ఎగగొడుతున్నారు అని చెబుతున్నారు. కొన్ని పెద్ద పెద్ద కంపెనీలు వందలాది కోట్ల రూపాయల పన్ను ఎగవేస్తున్నారు అని చెబుతున్నారు. ఈ విషయం ముఖ్యమంత్రిగారు, అశోక్‌గజపతి రాజుగారు దయచేసి వినాలని కోరుతున్నాను. సదరన్ గ్యాస్కెట్స్ కంపెనీ, ప్రకాశం జిల్లాలో వుంది. ఈ కంపెనీ సుమారు 8౦ కోట్ల రూపాయలవరకు సేల్స్‌టాక్స్ చెల్లించలేదనీ, విజిలెన్స్ రెడ్‌చేసి....

మిష్నర్ స్పీకర్:- ఈ ప్రశ్న కేవలం గుట్కాకు సంబంధించింది. మీరు చెప్పేది కూడా గుట్కా కంపెనీకి సంబంధించిందేనా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- పన్నుల ఎగవేత గురించి చెబుతున్నాను.

మిష్నర్ స్పీకర్:- ఈ ప్రశ్న కేవలం గుట్కాకు మాత్రమే సంబంధించింది. ఇందుకు సంబంధించి ఏమయినా వుంటే మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సేల్స్‌టాక్స్ గురించి చెబుతున్నాను.

Mr. Speaker:- You have to understand. This question pertains to only Ghutkha. If you want to raise a question regarding sales tax, you put a separate question.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, నేను ఈ ప్రశ్న 6 నెలల క్రిందట ఇస్తే తీసి ప్రక్కకు పెట్టారు. ఇది కూడా సేల్స్‌ట్యాక్స్‌కు సంబంధించింది. సదరన్ గ్యాస్నెట్స్ సేల్స్‌ట్యాక్స్ ఎగవేశారు. వారికి ఎందుకు రక్షణ కల్పిస్తున్నారు? ఈ ప్రభుత్వానికి ధైర్యం ఉంటే సమాధానం చెప్పమనండి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- స్పీకర్ సార్, ఫైనాన్స్ మంత్రిగారు జవాబు ఇచ్చారు. గుట్కాకు సంబంధించి ఈ హౌస్‌లో నేను క్వశ్చన్ వేసి రెయిజ్ చేశాను. దీనిని బ్యాన్ చేయడానికి ప్రభుత్వానికి స్టాట్యుటరీ పవర్స్ లేవు, కాబట్టి కంట్రోల్ చేయడానికి ట్యాక్స్ 10 శాతం నుండి 50 శాతానికి పెంచుతున్నాము అని చెప్పారు. 10 శాతం ఉన్నప్పుడు ఎంత ట్యాక్స్ వసూలయింది? 50 శాతంకు పెంచినప్పుడు ఎంత వసూలయింది? స్మగ్లింగ్ చేసే కంపెనీలు వీటిని చాలా ఎక్కువగా తయారు చేస్తున్నారు. ఈ విషయంలో కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ ఫెయిల్ అయింది. మంత్రిగారు ఈ విషయంలో ఏమంటారు? మన హైదరాబాద్ సిటీలో ఎంతమంది యువకులు, పెద్దలు ఈ గుట్కా తిని అనారోగ్యం పాలవుతున్నారు.

ప్రభుత్వ తీర్మానము
దేశంలో గుట్కా తయారీ మరియు అమ్మకాలను నిషేధించాలని భారత ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker sir, I do not mind moving resolution. In fact, I would like to move right now. Sir, I beg to move:

"That this House resolves to recommend to the Government of India to ban the production and sale of Ghutkha in the country as its consumption is health hazardous".

Mr. Speaker:- Resolution moved. The question is :

"That this House resolves to recommend to the Government of India to ban the production and sale of Ghutkha in the country as its consumption is health hazardous."

(PAUSE)

The Resolution was adopted.

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

RELEASE OF FUNDS FROM NABARD FOR IMPROVEMENT OF ROADS, ETC.

23.- *4656.Q.- Sarvasri P. Ramaiah, Jakka Venkaiah (Alluru), N. Raghava Reddy (Nakrekal), M.A. Gafoor (Kurnool), D. Raja Gopal (Achanta), S. Venkata Veeraiah (Palair), Smt. P. Bharathi (Sathenapally), Sarvasri N. Narsimha Reddy (Nalgonda) and Ch. Raji Reddy (Jangam):- Will the Minister for Finance and Planning be pleased to state:

(a) whether it is a fact that NABARD has released funds to improve the roads and other infrastructural facilities and if so, the details thereof;

(b) the criteria being followed to allocate the above funds;

(c) the action already taken and proposed to be taken to ensure effective and efficient utilisation of the funds;

(d) whether any part of the above funds are proposed to be spent through Janma Bhoomi/Shramadanam Programmes; and

(e) if so, the details thereof?

Minister for Finance and Planning (Sri P. Ashok Gajapathi Raju):- (a) Yes Sir, NABARD has sanctioned a loan assistance of Rs. 811.45 crores under the scheme Rural Infrastructure Development Fund to improve the roads and other infrastru ctural facilities as detailed below:

1. Roads and Bridges : Rs. 282.17 crores
2. Irrigation : Rs. 529 29 crores

(b) Based on the project report sent by State Government the appraisal committee of NABARD will send the selected works to the project sanctioning committee for their clearance. The general criteria for selection of works are the following:

(i) Longer reaches of rural roads covering maximum number of villages benefitting maximum population.

(ii) Coverage of marketing centres.

(iii) Distance saving from two centres (i.e., Mandal Headquarters, bigger towns etc.)

(iv) Non-covered districts and regional imbalance.

(v) In respect of Irrigation, priority to ongoing works and cyclone damaged works.

Initially Government are to provide funds in the budget and release necessary amounts and then send the claims to NABARD for reimbursement after utilising the same. These claims will be reimbursed by the NABARD immediately.

(c) The departmental officials and NABARD officials are independently monitoring the progress of works and also Quality control checks for effective and efficient utilisation of the funds. The High Power Committee under the Chairmanship of Chief Secretary to Government is reviewing the progress quarterly intervals.

(d) No Sir.

(e) Does not arise.

శ్రీ ఎ. రామయ్య:- అధ్యక్షా, వారికి 811 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. ఈ మొత్తానికి తగినపనులు ఎప్పుడు ప్రారంభించారు? లేకపోతే ఫేజ్డ్‌మ్యానర్‌లో బేకప్ చేస్తున్నారా? ఎన్నిపనులు శాంక్షన్ అయినాయి, ఇందులో గ్రౌండ్ అయిన పనులు ఎన్ని? మిగిలిన పనులు పూర్తి కావడానికి నిర్ణీత కాలవ్యవధి నిర్ణయించారా? పనుల మంజూరీలో ఎక్సెస్ టెండరును పెట్టినవి ఎన్ని? లెస్ టెండరును చెల్లించినవి ఎన్ని? ఆ పనుల వివరాలు సభముందు పెడతారా?

శ్రీ వి. అశోక్‌గజపతిరాజు:- సభముందు పెట్టడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. I will do it. I have no problem on that score.

The works have been taken up in phases. The number of works in Irrigation sector during these three phases is 212 works costing an amount of Rs. 182-00 crores upto 15th March, 1998. The total estimate of irrigation works is Rs. 903-00 crores.

The total assistance from NABARD in Roads and Bridges sector i.e., for 340 works is Rs. 529-00 crores. The amount drawn as on 15th March, 1998 is Rs. 308-00 crores. Then in 9.40 ఉ. Panchayat Raj sector there are 241 works. NABARD assistance is Rs. 144.00 crores. The works are estimated at Rs. 160.49 crores. Total works are 792. The amount drawn till now is Rs. 212.96 crores. Project cost as approved by the NABARD is Rs. 1238.562 crores. The total NABARD assistance agreed for is Rs. 811.00 crores.

శ్రీ పి. రామయ్య:- టెండర్స్‌లో ఎక్సెస్ ఎన్ని పెట్టారో చెప్పండి.

Sri P. Ashok Gajapathi Raju:- For that we will have to go work-wise.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- అధ్యక్షా, దీనికి సంబంధించి రోడ్లకు ఇచ్చిన డబ్బును ఆర్. అండ్ బి.కి ఎంత కేటాయించారు, పంచాయతీరాజ్‌కు ఎంత కేటాయించారు? జిల్లాలవారీగా డిటెయిల్స్ ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే సాగునీటికి సంబంధించి పంచాయతీరాజ్‌కు ఎంత ఇచ్చారు, ఐ.డి.కి ఎంత ఇచ్చారు? త్రాగునీటికి సంబంధించి కొన్ని ప్రమాణాలను చెప్పారు. వాటిని మంజూరు చేయడానికి కొన్ని నార్మ్స్ నిర్ణయించారు. ఆ నార్మ్స్‌కు భిన్నంగా మంజూర్నెతే తిరిగి వాటిని సరిచేస్తారా? ఈ విధంగా జిల్లాలవారీగా రిపోర్టు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- నార్మ్స్‌కు భిన్నంగా వెళితే నాబార్డు రిజక్ట్ చేసేస్తుంది. The total number of works are 792. If he wants I will send that information to him. But, it is very voluminous.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూల్):- అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వం చెప్పిందేమిటంటే, 811 కోట్ల రూపాయలు మంజూర్నెతే ఈ ఫైనాన్షియల్ ఇయర్‌కు కేవలం రూ. 212.00 కోట్లు మాత్రమే డ్రా చేశారు. అంటే సంవత్సర కాలంలో 200 కోట్లు మాత్రమే డ్రా చేసుకోగలిగాము. ఇది రాష్ట్రాభివృద్ధికి ఏవిధంగా తోడ్పడుతుందో చెప్పండి? ఇక వర్క్స్ సెలక్షన్‌లో, మనం గవర్నమెంటు తరఫున పంపిస్తే వారి 'అప్రాయిజల్ కమిటీ' కూర్చుని దానిని సెలక్ట్ చేస్తారని చెబుతున్నారు. ఈ సెలక్షన్‌కు క్రైటీరియా ఏమిటి? నాబార్డు

వారిదా? ఈ రాష్ట్రంలో ఎక్కడ ఏ ఉపయోగం, అవసరం వుందనేది వారికి తెలియదు కదా? వారి సెలక్షన్ ప్లేనలా లేక రాష్ట్ర ప్రభుత్వం సెలక్ట్ చేసి పంపించింది ప్లేనలా? ఎందుకంటే ప్రజా ధనం దుర్వినియోగమవుతుంది. నా కాన్‌స్టిట్యుయన్సీలో పరిస్థితిని గురించి చాలాసార్లు గవర్నమెంటు దృష్టికి తేసుకొచ్చాను. ఒక్క పని కూడా సెలక్ట్ కావడం లేదు. ఇందులో వివక్షత ఏమైనా జరుగుతోందా? సెలక్ట్ అయిన వర్క్స్‌ను అప్రూవ్ చేయరు, క్రొత్తవి సెలక్ట్ చెయ్యరు, ఎట్లా?

Sri K.R. Suresh Reddy:- Because of this NABARD assistance, we can see some development going on in this State. Dr. Manmohan Singh, when he was the Finance Minister, started this programme. That s why a word of appreciation would go a long away. ఈ నాబార్డ్ అసిస్టెన్స్ క్రింద ఇప్పుడు మినిస్టర్‌గారు డిఫరెంట్ హెడ్స్ చూపించారు. ఆర్. అండ్ బి., ఇరిగేషన్, పంచాయతీ రాజ్. These are the three major Departments which are the beneficiaries under this programme. There is a regular compliance. The very purpose of these works is to connect major connecting roads from Market-yards అనే మాట చెప్పారు. But when the roads are being finalised, who is being consulted? ఎవరిని కన్‌సల్ట్ చేసి ఈ రోడ్లు అప్రూవ్ చేసుకున్నారు? ప్రతిసారి ముఖ్యమంత్రిగారు ఏ ఇబ్బందులు వచ్చినా, శాసనసభ్యులు సలహాలను ఇవ్వండన్ అంటున్నారు. ఇంత పెద్ద ప్రోగ్రామ్ వచ్చినపుడు మీరు రాష్ట్రంలో వుండే శాసనసభ్యుల అభిప్రాయాలు కాని, సలహాలు కాని తేసుకుంటున్నారా? ఎందుకంటే మేము ఆర్. అండ్ బి. అధికారులను అడిగితే శాసనసభ్యుల సలహాలు అవసరంలేదని అంటున్నారు. ఉదాహరణకు, నేషనల్ హైవే 7 నుంచి 16 కు కనెక్ట్ అయ్యే రోడ్డును నాబార్డ్ క్రింద వేశారు. ఎవరినీ కన్‌సల్ట్ చేయకపోవడంవల్ల, the road is left only half-way through. So, the very purpose of this programme is defeated. ఇటువంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి కాబట్టి ఈ ప్రోగ్రామ్ క్రింద శాసనసభ్యుల సలహాలను తేసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. వరదరాజులరెడ్డి (ప్రొద్దుటూరు):- సర్, ఈ రోడ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏదో వారికి కావలసిన వారికి మాత్రమే రోడ్లను కేటాయిస్తున్నారు. నా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో బాపాడు, రేపల్లి రోడ్డులో ఎడ్లబండి, ట్రాక్టరు తిరగని ప్రదేశంలో రూ. 42 లక్షలు ఖర్చుపెట్టి రోడ్డు వేస్తున్నారు. డి.డి.ఆర్.సి. మీటింగులో ఈ రోడ్డుకు ఇంత అవసరం లేదని ప్రతిపాదించడం జరిగింది. పంచాయతీరాజ్ ఇ.ఇ., ఎస్.ఇ., మొదల్నైన అధికారులు రూ. 16.00 లక్షలు అయితే సరిపోతుంది, అంతకంటె అవసరం లేదని కూడా చెప్పడం జరిగింది. అయినా కూడా రూ. 42.00 లక్షలతో రోడ్డు నిర్మించడం జరిగింది. ఏదో కాంట్రాక్టు తెలుగుదేశం వారికి ఇవ్వాలనే తప్ప మరొకటి కాదు. ఈ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి, పంచాయతీరాజ్ మినిస్టర్‌గారి దృష్టికి తేసుకువెళ్లడం జరిగింది.

శ్రీ సిపెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, నాబార్డు, వరల్డ్ బ్యాంకు లాంటి సంస్థలద్వారా వందల, వేల కోట్ల రూపాయలు సహాయం పొందడం, వారి నార్మ్స్ ప్రకారం ఖర్చు పెట్టడం మంచిగా జరుగుతున్నది. అయితే ఈ అకౌంట్స్ అన్నీ అందులో రిఫ్లెక్ట్ అవుతాయా? పబ్లిక్ అకౌంట్స్‌లో భాగంగా వస్తాయా లేదా? గవర్నమెంటు ట్రెజరీలో భాగంగా వుంటాయా లేదా? ఎలా అకౌంటబిల్ చేస్తారు? మన ప్రణాళిక డిపార్ట్‌మెంటులో ఈ ఖర్చులు చేయడానికి, ప్రాజెక్టు సెలక్ట్ చేయడానికి యంత్రాంగం ఏమిటి? గవర్నమెంటు సెక్రటేరియట్‌లో లేక ప్రజా ప్రతినిధులు వుండే సంస్థలకు బాధ్యత వుందా? ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు వస్తున్నపుడు గ్రాంటులు కాని, రుణాలు కాని, వాటిని సక్రమంగా అవసరమైన కార్యక్రమాల మీద ఖర్చు చేయడానికి -- ఇరిగేషన్‌మీద కాని, రోడ్ల మీద కాని ఫైనలైజ్ చేసే అధికారం ఎవరిది? అకౌంటబిలిటీ ఎలా వుంటుంది.

Sri P. Ashok Gajapathi Raju:- This is definitely a Public Account. There are no two things about it. NABARD does not give money free. To my mind it is a high cost money. We pay 12% interest on that money. So, definitely it comes under Public Account. It will get reflected in our Budget itself. In fact, it is not that NABARD is running behind us to take the loan.

As regards the suggestions for works, we have been taking from all quarters viz., from MLAs directly and advice from this House whenever this House is pleased to give us.

Sri Varadarajul Reddy talked about an accidental death on some particular road. If he wants he can give us in writing. We will find out what exactly it is.

Sri Gade Venkat Reddy:- "We will take suggestions from Legislators." That is the reply he is giving.

Sri P. Ashok Gajapathi Raju:- Unfortunately this is a bad habit. Who is not being consulted? Everybody is being consulted. There is no screte about this. Everybody is giving his advice. We are willing to seek their advice. The details of excess less tenders, if any Member is interested, I will give that information to that person.

9.50 ఉ. | డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు):- నాబార్డ్ క్రింద మనకు రెండు రకాల లోన్స్ వస్తాయి. మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు వీనార్థి మొదటిది

రేషనాన్స్, రెండవది ఇన్‌డైరెక్ట్ ఫెనాన్స్. ఈ రాష్ట్రానికి ఎంత మొత్తం రేషనాన్స్ క్రింద ఇచ్చారు. ఆ విషయాన్ని ఈ సభలో ఉంచాలి. రెండవది డైరెక్ట్ ఫెనాన్స్ ఇస్తున్నారు. నాబార్డ్ క్రింద వచ్చే మొత్తం బెండర్స్ పిలుస్తున్నారు. అన్నింటికి కలిసికట్టుగా రింగ్స్‌గా ఫార్మ్ అవుతున్నారు. కడప జిల్లా పంచాయితీరాజ్ రోడ్లలో డబ్బులు తిన్నారు. ముఖ్యమంత్రిగారికి రిప్రజెంట్ చేశాము. ప్రకాశం జిల్లాలో రాళ్లపాడు బెండర్స్ విషయంలో కూడా రిప్రజెంట్ చేశాము. రూ. 811 కోట్ల పనులలో ఎస్టి బెండర్స్ ఎక్సెస్ రేట్స్ మీద వచ్చాయి. ఎన్ని అప్రూవ్ చేశారు. ఎంతమేరకు నిధులు దుర్వినియోగం అయినాయి?

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అశోక్ గజపతిరాజుగారు ఎప్పుడు చెప్పినా మంచి స్టేట్‌మెంట్ చెబుతారు. ఏమయినా అంటే మీ అందరి అభిప్రాయాలు తెలుసుకొని కార్యక్రమాలు రూపొందిస్తున్నామని అంటారు. శాసనసభవరకూ ఈ మాటలు సరిపోతాయి. ప్రాక్టికల్‌గా కాదు. గ్రౌండ్‌లెన్స్ ఏవైతే ఉన్నాయో నేను వాటిని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. The guidelines enunciated are incorporated in the answer that is circulated to us. (i) Longer reaches of rural roads covering maximum number of villages benefitting maximum population (ii) Coverage of marketing centres and (iii) In respect of Irrigation, priority to on going works and cyclone damaged works. These are the conditions that have been incorporated in the answer that is furnished to us. However, those principles have not been applied. ఈ ప్రిన్సిపల్స్‌తో వారు ఏది అప్లయి చేసి సెలెక్ట్ చేశారు? We are in receipt of your letter. అధికార పక్షానికి చెందిన శాసనసభ్యులు, అంతా కూర్చుని వ్రాసిన తరువాత ముఖ్యమంత్రికి, మంత్రులకు ఉత్తరాలు పంపించడం జరిగింది. రిసీట్ ఆఫ్ లెటర్ అంటే ఎక్‌నాలెడ్జ్‌మెంట్‌తప్ప దీనిమీద సమాధానం లేదు. అవుతుందా కాదా అనేది లేదు. దేశంలో మన ముఖ్యమంత్రిగారు హైటెక్ ముఖ్యమంత్రి అని పేరు తెచ్చుకున్నారు. అలా అని అందరూ అంటున్నారు. కానీ ఇక్కడ రిప్లయి, ప్రాక్టికల్‌గా మాసేసరికి ఏమీ నడవడంలేదు. సెలెక్టివ్‌గా, డిస్క్రిమినేటివ్‌గా చేస్తున్నారు. బ్రిడ్జిలను డిస్క్రిమినేట్ చేస్తున్నారు. అందుకే మొన్న ఎన్నికలలో వీరికి ఎక్కువ ఓట్లు రాలేదు. ఆ విషయం గుర్తు చేస్తున్నాను. ఇక నుంచి జాగ్రత్తగా ఆలోచన చేయండని అంటున్నాను.

(అంతరాయం)

శ్రీమతి పి. భారతి:- అధ్యక్షా, రూ. 811 కోట్ల నిధులు ఖర్చు పెట్టేటప్పుడు ప్రజా అవసరాల కోసం ప్రణాళిక రూపొందించారు. నేను గత 3 సంవత్సరాల క్రితం సత్తెనపల్లి యం.ఆర్.ఐ. దగ్గర మెయిన్ రోడ్డు అంటే గుంటూరు నుండి మాచెర్లమీద అంటే హైదరాబాదువచ్చే రోడ్డుపై పెద్ద బ్రిడ్జి నిర్మించవలసి ఉన్నదని చెప్పాను.

రూ. 83 లక్షలతో దానికిగాను నేను ఎస్టిమేషన్ కూడా ఇచ్చాను. ఆ వంతెనకుగాను ప్రపోజల్ పంపిస్తారా? ఈ మధ్య ఒక వాగులో బస్సు కొట్టుకుపోవడం కూడా జరిగింది. గుంటూరునుండి నర్సరావుపేట రోడ్డులో బ్రిడ్జి కావాలని అన్నాను. అక్కడంతా బస్సులు ఆగిపోతున్నాయి. దానికి ప్రపోజల్ పంపించారా లేదా?

(అంతరాయం)

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- ఇండివిడ్యుల్ వర్క్‌కి సంబంధించి సభలో గౌరవ శాసనసభ్యులు ఏది అడిగినా వ్రాతపూర్వకంగా ఇస్తే తెలుసుకోవచ్చు. I cann't remember all the 700 and odd works off-hand. రవీంద్రారెడ్డిగారు కాంట్రాక్టర్స్, రింగ్స్ అని చెప్పారు. ఏదయినా సమాచారం ఉంటే దయచేసి పాసాన్ చేయమనండి. I will get it enquired into. There is no doubt about that. We want to give honest and efficient administration. We will do every thing to the best of our capacity to see that the administration goes on in the right direction. To the question as to how many tenders are less or excess, I have already answered. I don't know as the work itself is voluminous. If the Member is interested, I don't mind, I will reach out that information to him. The guidelines are very clear. However, if the Hon'ble Member has anything to suggest further, we will forward the same to the NABARD. There is no problem about it.

There is no violation of any guideline. If guidelines are violated, NABARD will not assist us. So, there is no question of anybody violating any norm. If anybody wants to contribute any more guidelines, they are welcome. The period for these works is three years. That's why we have drawn only Rs. 211.00 crores as against Rs. 800.00 and odd crores assistance agreed for. We intend to complete the works within three years. In fact, we are trying to prepone the completion date. Therefore, we look forward for support from all quarters.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:- గ్రీడల్నేన్స్ ప్రకారంగా లేదు.

మిస్టర్ స్పీకర్:- వరదరాజులురెడ్డిగారు చెప్పిన రోడ్డు విషయం ఏమిటి?

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- వారు చెప్పిన రోడ్డు విషయం నాకు తెలియదు. ఆయన వ్రాతపూర్వకంగా ఇస్తే నేను చెబుతాను.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వరదరాజులురెడ్డిగారు ముఖ్యమంత్రికి ఈ విషయంలో లెటర్ కూడా ఇచ్చారు.....

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- గౌరవసభ్యులు జనార్ధన్‌రెడ్డిగారికి నేను ముఖ్యమంత్రి సెక్రటరిగా కనిపిస్తున్నానేమో? ఇలాంటిది ఏదయినా ఉంటే ఉత్తరాలు ఎవరెవరు ఇచ్చారా అనేది వారు చెబుతారు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, కొన్ని కొన్ని పోర్ట్‌ఫోలియోస్ ముఖ్యమంత్రివద్ద ఉన్నాయి. అందుకుగాను అసెంబ్లీలో జవాబులు చెప్పడానికి వారు కొంతమంది మంత్రులకు ఆయా శాఖలను కేటాయించారు. దీనిమీద పర్మనెంట్‌గా అశోక్‌గజపతిరాజుగారికి ఇస్తే ఉత్తరాలు ఆయనకే ఇస్తాము. ముఖ్యమంత్రి సెక్రటరి దగ్గర పోర్ట్‌ఫోలియో గురించి మాకు తెలియదుకదా? ముఖ్యమంత్రివద్ద ఆ పోర్ట్‌ఫోలియో ఉందని వారికే లెటర్ అంటే రిప్రజంటేషన్ ఇచ్చి ఎంక్వయిరీ చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి సెక్రటరీకి కాదు. అశోక్ గజపతిరాజుగారు చాలా ఇండిపెండెంట్ మనిషి. కాబోయే ముఖ్యమంత్రిగా కూడా ఉండవచ్చు. ఏ రిప్రజెంటేషన్ ఇచ్చామో ఆ విషయం ఒకసారి ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి. ఆయన దగ్గర ఆ సబ్జక్ట్ ఉంది. ఎంక్వయిరీ చేయిస్తారో లేదో చెప్పమనండి.

(అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the Chief Minister has every right to delegate some of his subjects to various Ministers.

10.00 ఉ. శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఫ్రెనాన్స్ మినిష్టర్‌గారికి ప్రశ్న వేశారు. ఆయన సమాధానం చెప్పారు. ఇందులో సబ్జక్ట్స్ ఒకటి పంచాయితీ రాజ్ మినిష్టర్‌ది, ఒకటి మేజర్ ఇరిగేషన్, ఒకటి మైనర్ ఇరిగేషన్‌కి సంబంధించింది. ఇరిగేషన్, పంచాయితీరాజ్, ఆర్. అండ్ బి.కి కలిపి నాబార్డ్ లోన్స్ క్రింద వచ్చాయి. ఇవన్నీ గ్రాంట్ చేస్తున్నారు. జనార్ధన్‌రెడ్డిగారు ఏమి మాట్లాడుతున్నారో వారికే తెలియకుండా మాట్లాడుతున్నారు. మంత్రులు లేరంటున్నారు కాబట్టి అన్ని పోర్ట్‌ఫోలియోలు ముఖ్యమంత్రిగారి దగ్గర ఉన్నాయి కాబట్టి మేము ప్రశ్న వేశామని అంటున్నారు. ది కన్వర్షన్ రిలేటెడ్ టు ఫ్రెనాన్స్ మినిష్టర్. నాబార్డ్ లోన్స్ గురించి ఆయన

చెప్పారు. లోన్స్‌కి సంబంధించి ఆర్. అండ్ బి. మంత్రిగారు, ఇరిగేషన్. మంత్రులు, పంచాయితీ రాజ్ మంత్రి ఉన్నారు. వీరి నలుగురికీ వ్రాస్తే వారు యాక్షన్ తీసుకొంటారు. నాకు వ్రాసినా నేనూ తప్పకుండా యాక్షన్ తీసుకొంటాను మీరు అర్థం చేసుకొని అడిగితే సమాధానం చెప్పడానికి అవకాశం ఉంటుంది. ఒకవేళ స్పెసిఫిక్ అలగేషన్ ఉంటే ఏ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి వ్రాసినా నేను యాక్షన్ తీసుకొంటానని తెలియజేస్తున్నాను.

రాష్ట్ర సలహామండలి ఏర్పాటు

24-

*7188- సర్వశ్రీ జి. విజయరామారావు (గజ్వేల్), పి. చంద్రశేఖర్ (మహబూబ్ నగర్), శేతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), డి. రమేష్ బాబు (వరంగల్), ఆర్. సత్యనారాయణ (మాడుగుల):- మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రభుత్వేతర మహిళా సంక్షేమ సంఘాలకు నిధులను కేటాయించుటకై రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా మండలిని ఏర్పాటు చేసినదా;

(ఆ) రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా మండలి అధ్యక్షురాలు సలహామండలి ఆమోదం లేకుండానే బ్యాంకు నుండి నిధులను డ్రా చేసి తనకు ఇష్టమొచ్చిన సంక్షేమ సంఘాలకు నిధులను ఇస్తున్నారా;

(ఇ) అయినచో, అందుపై తీసుకున్న చర్య ఏమి?

మహిళాభ్యుదయం, శిశుసంక్షేమ శాఖమంత్రి (శ్రీమతి పి.అరుణ):-(అ) అవునండీ.

(ఆ) లేదండీ. తమ ఇష్టప్రకారం సంక్షేమ సంఘాలకు నిధులను సమకూర్చడానికి సలహామండలి అధ్యక్షురాలికి ఎలాంటి అధికారాలు లేవు. వివిధ సంక్షేమ కార్యక్రమాల క్రింద సహాయక గ్రాంటు మంజూరు కోసం మండలి దరఖాస్తులను ఆహ్వానించి, స్వీకరించి, పరిశీలించి కేంద్ర సాంఘిక సంక్షేమ మండలికి సిఫారసు చేస్తుంది. కేంద్ర మండలి నిర్దిష్టపరచిన విధంగా ఏడ్నెనా స్వచ్ఛంద సంస్థకు నిధులను విడుదల చేయడమవుతుంది. అధ్యక్షురాలు అప్పుడు మాత్రమే నిధులను డ్రా చేయగలుగుతారు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

డాక్టర్ జి. విజయ్‌రామారావు:- అధ్యక్షా, రాష్ట్రంలో మహిళా శిశు వికాసానికి పనిచేసే సంఘాలు, స్వచ్ఛంద సంస్థలకి ఆర్థిక పరిపుష్టి కలుగజేయడానికి సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డుకి రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా బోర్డుద్వారా అందిన దరఖాస్తులు ఎన్ని? అందులో వివిధ జిల్లాల నుండి ఎన్ని సంఘాలకు ఏఏ పథకాలు ఇవ్వబడినవి? వీరిలో ఉపాధి

పొందిన నిరుద్యోగులైన మహిళలు ఎంత మంది ఉన్నారు? దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీమతి పి. అరుణ:– అధ్యక్షా, ఇది అజానమస్ బాడీ. దీనికి సలహా మండలి ఛైర్‌పర్సన్ స్వయంగా ధరఖాస్తులు స్వీకరించి వివిధ జిల్లాలనుండి వచ్చిన ధరఖాస్తులను పరిశీలించిన తరువాత ఫీల్డ్ ఆఫీసర్లను పంపి యింక్వయిరీ చేయించిన పిదపే సెంట్రల్ బోర్డుకి పంపించడం జరుగుతుంది. వారు మంజూరు చేసిన గ్యాంబే ఇక్కడ మంజూరు చేయడం జరుగుతుంది. గత 1996–97వ సంవత్సరంలో 1300 వాలెంటరీ ఆర్గనైజేషన్స్‌కి, మహిళా మండలులకి ఇవ్వడం జరిగింది. కోటి నలభై లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

పట్టు ఉత్పత్తిదారులకు సదుపాయాలు

25——

*6278– సర్వశ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి), ఎం. పెద్ద రత్తయ్య (ప్రత్తిపాడు), డి. శివరామ్ (కందుకూరు), డి. నరేంద్రకుమార్ (పొన్నూర్):– చేనేత, జౌళి, పట్టు పరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న పట్టుదారం మంచి నాణ్యత కలిగిన దారంగా ఇతర రాష్ట్రాలలో గుర్తింపు పొందిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ధర్మవరంలోని పట్టు ఎక్స్ఛేంజ్‌లో సదుపాయాల కొరతవల్ల మన రాష్ట్రంలోని పట్టు ఉత్పత్తిదారులు తమ పట్టు ఉత్పత్తిని కర్ణాటక పట్టు ఉత్పత్తిదారుల పేర్లమీద కర్ణాటకలోని పట్టు ఎక్స్ఛేంజ్‌కు అమ్ముచున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఈ విషయమై ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

చేనేత, జౌళి, పట్టు పరిశ్రమ శాఖమంత్రి (శ్రీ ఎన్. కిష్టప్ప):– (అ) అవునండి.

(ఆ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం. కాశిరెడ్డి:– అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. బ్రిటీష్ ఇండియాలో ఈస్ట్ ఇండియా కంపెనీ వారు మన దేశంలోని కొకూన్స్‌ని ఇంగ్లాండుకి తీసుకువెళ్లి అక్కడ దారం తీయించేవారు. ఎక్కడికెళ్తే ముడిసరకు ఎగుమతి ఉంటుందో అక్కడ అభివృద్ధి ఉంటుంది.

మిష్టర్ స్పీకర్:– ప్రశ్న వేయండి. స్పీచ్‌లు చెప్పకండి.

శ్రీ ఎం. కాశిరెడ్డి:- మన రాష్ట్రంలో ఎంత కొకూన్స్ ఉత్పత్తి అౌతున్నాయి? రీలింగ్ యాక్టివిటీ ద్వారా సిల్క్‌దారం ఎంత వస్తోంది? ఉత్పత్తి అయిన కొకూన్స్‌కి సరిపడ సిల్క్ రావాలి. ఎంత సిల్క్ దారాలు తీస్తున్నారు? తగినంతగా రీలింగ్ యాక్టివిటీ లేకపోతే మీకు ఏ విధమైన చర్యలు చేపడుతున్నారు. కేజీ ఒక్కింటికి దారం చేసినప్పుడు మీరు సబ్సిడీ ఏమైనా ప్రకటిస్తున్నారా?

శ్రీ ఎన్. కిష్టప్ప:- మన రాష్ట్రంలో 22,294 మేట్రిక్ టన్నుల పట్టు పురుగులు పండించడం జరుగుతోంది. మనకు సిల్క్ ఎక్స్‌పెండ్ లేదనేది వాస్తవం కాదు. 1981 లో ధర్మవరంలో సిల్క్ ఎక్స్‌పెండ్ స్థాపించారు. కర్నాటక రాష్ట్రంలో కంటే మనము మెరుగైన సేవలు అందిస్తున్నాము. అక్కడ జరీ బెస్మింగ్ చేస్తున్నాము. అది కర్నాటకలో లేదు. గతంలో రెండింట ఒక కేజీ యార్న్ వస్తుంటే ఈ రోజు 9.2 కేజీలకు ఒక కేజీ యార్న్ రావడం జరుగుతోంది. ఆ విధంగా ఉత్పత్తి పెంచగలుగుతున్నాము. రీలింగ్ యూనిట్స్‌లో మనం కొంత వెనుకబడిన విషయం వాస్తవం. కర్నాటక రాష్ట్రంవారు 200 సంవత్సరాల నుండి రీలింగ్ యూనిట్స్‌ని బాగా డెవలప్ చేశారు. కేవలం 20 సంవత్సరాల నుండే మనము ఈ రీలింగ్ యూనిట్స్‌ని పెట్టుకొంటున్నాము. వారి స్థాయికి మనం ఎదగలేకపోతున్నాము. టెక్నికల్‌గా ఈ రోజు మనం గ్రేడెన్స్ ఇస్తున్నాము. ప్రోత్సాహకరమైన పారిశ్రామిక విధానంలో ఈ రీలింగ్ యూనిట్స్ పెట్టుకోడానికి ఎవరైతే ముందుకి వస్తున్నారో అటువంటి వారిని ఎంపిక చేసి సెంట్రల్ సిల్క్ బోర్డు వారు ఇచ్చే 60 శాతం ఇంట్రస్ట్ ఫ్రీ లోన్స్, 15 శాతం స్టేట్ గవర్నమెంట్ సబ్సిడీ, 15 శాతం సెంట్రల్ సిల్క్ బోర్డు సబ్సిడీ, 10 శాతం బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ ద్వారా ఆ యూనిట్స్‌కి ఆ రకముగా ఇన్‌సెంటివ్స్ ఇస్తున్నాము. వీరికి కావాల్సిన ట్రెయినింగ్ కూడా ఇస్తున్నాము. ఈ రకముగా రాబోయే రోజుల్లో రీలింగ్ యూనిట్స్ డెవలప్ చేయడానికి పట్టుపరిశ్రమ శాఖ సహాయం అందించోందని తెలియజేస్తున్నాను.

చిట్‌ఫండ్ కంపెనీలవల్ల ఆదాయనష్టం

26—

*5021- సర్వశ్రీ ఎం. శశిధర్‌రెడ్డి (సనత్‌నగర్), డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- రెవెన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్ చిట్‌ఫండ్ చట్టంలోని 60వ సెక్షను ప్రకారం, చిట్‌ఫండ్ కంపెనీల వారు చిట్ వందా దారులకు స్థాంపు అతికించిన రశీదులను ఇవ్వవలసి ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) స్థాంపు అతికించకుండా రశీదులను జారీ చేయుటమూలంగా ప్రభుత్వం, గుర్తించిన ఆదాయాన్ని కోల్పోతున్న విషయం ప్రభుత్వానికి విదితమేనా;

(ఇ) అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్యలేవి?

రెవిన్యూ, పునరావాస శాఖా మంత్రి (శ్రీ టి. దేవెందర్‌గౌడ్):- (అ) అవునండీ.

(ఆ) అటువంటి సందర్భాలేవీ ప్రభుత్వ దృష్టికి రాలేదు.

(ఇ) రసీదులపై స్టాంపులు సక్రమంగా ఉండేలా చూడడానికి రిజిస్ట్రేషను శాఖకు చెందిన తనిఖీ అధికారులు చిట్‌ఫండ్‌ల రికార్డులను తనిఖీ చేశారు.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, గత మూడు సంవత్సరాల నుండి ఏవైతే రిజిస్టర్డ్ ఫైనాన్స్ కంపెనీలు ఉన్నాయో దాంట్లో రెండు రకాల ఇబ్బందులు ఉన్నాయి. అన్ రిజిస్టర్డ్ కంపెనీలు ఈ రాష్ట్రంలో గత 3 సంవత్సరాలుగా పుట్టగొడుగుల్లాగా పెరిగి పోతున్నాయని కేంద్ర ప్రభుత్వం, ప్రత్యేకంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుర్తించింది. దీని విషయమై యాక్ట్‌ని అమెండ్‌మెంట్ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం దీని విషయమై యాక్ట్‌ని అమెండ్‌మెంట్ చేసినా ఇంతవరకు మన రాష్ట్రం స్పందించలేదు. ఇది 10.10 దురదృష్టకరం. ప్రయివేటు ఫైనాన్స్ కంపెనీలవల్ల రాష్ట్రంలో ఎంతోమంది పేద ఉ. ప్రజలు, ప్రత్యేకంగా రిటైర్ అయిన వారు, కార్మికులు వాటిలో డిపాజిట్స్‌చేసి తమ ధనాన్ని కోల్పోవడం జరుగుతున్నది. ప్రభుత్వం నిర్లక్ష్యంవల్లనే పేద ప్రజలు ఈ విధంగా మోసపోతున్నారు. మరి ఈ విషయాన్ని గమనించి ప్రభుత్వం ఇప్పటికైనా ఏవైనా చర్యలు తీసుకుని, ఒక చట్టాన్ని చేయడానికి ప్రయత్నం చేస్తున్నాదా? గత సమావేశాలలో మంత్రిగారు ఈ విషయమై హామీ యిచ్చారు. పత్రికలలో కూడా చెప్పారు. మంత్రిగారు ఈ చిట్ ఫైనాన్షియర్స్‌పై ఆక్షేపణ తెలుపుతూ వెంటనే చట్టం తెస్తామని అన్నారు. వారి యిచ్చిన స్టేట్‌మెంట్ కూడా యిక్కడ వుంది. "రాష్ట్రంలో కొన్ని ఫైనాన్షియల్ కంపెనీలు, రియల్ ఎస్టేట్ కంపెనీస్, చిట్ ఫండ్స్ ఏజన్సీస్‌పై ఆంక్షలు విధించి, రానున్న శాసనసభ సమావేశాలలో చర్చించి చట్టం తెస్తున్నాము" అన్నారు. అంతేకాకుండా స్వార్థపరులు కొంతమంది ఈ ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని, అధికారపార్టీని అడ్డుపెట్టుకుని ఈ కంపెనీలను తీసుకు వస్తున్నారు. అలాంటి వారందరిపైనా చర్యలు తీసుకుంటామని కూడా అన్నారు.

ఈ రాష్ట్రంలో ఎన్నో ఫైనాన్స్ కంపెనీలను హోంమినిస్టర్, ఎంతోమంది ఇక్కడ వున్న మంత్రులు ఎంకరేజ్ చేస్తున్నారు. దీనిమీద ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం ఒక యాక్టు తీసుకురావాలి.

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, వారి ప్రశ్న ఆంధ్రప్రదేశ్ చిట్ ఫండ్ చట్టపు 60వ విభాగం క్రింద చందాదారులకు చిట్‌ఫండ్ కంపెనీలు స్టాంపు అతికించిన రసీదులను ఇవ్వవలసి వున్న విషయం నిజమేనా, స్టాంపు అతికించని రసీదులు జారీ చేయడంవల్ల ఆదాయాన్ని గణనీయంగా కోల్పోతున్న విషయం ప్రభుత్వమునకు తెలుసా? అయితే ఇందు నిమిత్తం ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి అని. అందుకు సంబంధించిన సమాధానం

యిచ్చాము. ఆ విషయాలు మాట్లాడకుండా, వారు మంత్రులు ఎంకరేజ్ చేస్తున్నారు, అదీ ఇదని ఏదో జనరల్‌గా మాట్లాడుతున్నారు. వారు ఏదడిగినా ప్రశ్నకు సంబంధించి సప్లిమెంటరీ అడగమనండి జవాబు చెపుతాను. Let him ask a specific question.

Mr. Speaker:- Q.No. 4719.

(Interruptions)

You have not put the question. I do not allow you further. Only single supplementary. I cannot help. You please see the time.

Sri P. Janardhan Reddy:- Sir, Small question.

Mr. Speaker:- No. I do not permit. As a rule only single supplementary is allowed. Please take your seat.

Sri D. Nagender:- Sir, I have not completed.

Mr. Speaker:- You have not put the question. Inspite of it, I have give permission to you. Only single supplementary is allowed.

శ్రీ బి. దేవేందర్‌గౌడ్:- బిట్ ఫండ్ కంపెనీలకు సంబంధించి గత శాసనసభా సమావేశాలలో చెప్పినట్లుగా మేము యాక్ట్ తీసుకు వస్తాము. అయితే ఈ విషయమ్మె గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ప్రతిపాదన పంపవలసి వుంది. We are sending it to the Government of India. తొందరలో యాక్ట్ తీసుకు వస్తాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- తమిళనాడులో యాక్ట్ తీసుకు వచ్చారు.

AUDIT OF ACCOUNTS FOR KOHE IMMAMEZAMIN, TIRUMALAGIRI

27.

*4719-(J)-Q.- Sri Asaduddin Owaisi (Charminar):- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the recently Jashan (Babul Hawaij) of Kohe Immame Zamin situated at Tirumalagiri which is organised by the Wakf Board invested Rs. 3 lakhs without calling for tenders;

(b) if so, the reasons for the same;

(c) what is the Jashan expenditure for the past three years;

(d) whether it is also a fact that Audit had not been taken place for the past two years in the said institution by the Wakf Board; and

(e) if so, the reasons thereof?

Minister for Major Industries (Sri Basheeruddin Babu Khan) (Deputising the Chief Minister):- (a) Yes Sir.

(b) Sir, since this is a religious function, certain items have to be attended as per the Shia Community rituals. Since major expenditure relates to preperation of food items (Tabarruk), this was done under the direct supervision of Wakf Board employees by nomination as per the earlier practice. The Tabarruk shall be prepared as per the desire of the Shia Community which shall be hygenic with good quality of various item.

(c) The Jashan expenditure incurred for the last three years is as under:

1994-95	...	Rs. 1,66,748-00
1995-96	...	Rs. 2,15,000-00
1996-97	...	Rs. 2,83,690-00

(d) Internal Audit has been completed and the approval of the Board has been obtained in respect of the Jashan for the year 1996-97 and for the years 1994-95 and 1995-96 internal audit is in progress.

(e) Does not arise.

Sri Asaduddin Owaisi:- Mr. Speaker, Sir, is it true that according to the Wakf Board Rules tenders have to be called

for all works before they are taken up? Thousands of people who have attended this Jashan have been denied basic facilities like drinking water and toilet. It is also true that the Collector, Hyderabad has allotted some pattas of this particular Jashan land and that there is still a dispute going on. I want to know whether it is a rumour that the Collector, Hyderabad has proposed to give compensation? What steps are they going to take to safeguard this piece of land?

Sri Basheeruddin Babu Khan:- Nature of the work of Jashan has to be assessed. Food for people has to be prepared who go there. Traditionally, this has been handled by the committee of the institution or the employees nominated by the Wakf Board. They get supplies of various material like food items, trays, tents, decorating light, etc. It is not normally done by tender but it is by negotiation by the Wakf Board. Never, tenders were called for. The question of calling for tenders does not arise. As far as amenities like water etc., are concerned they are provided spending a lot of money and there has been no complaint from any quarter. Sir, the Hon'ble Member has also mentioned about land being acquired for housing by the Collector. It is a question of dispute of the land. The Collector thinks it is revenue land. It is enquired and Government in 1996, itself, has sent orders to all the Collectors of the State that the Wakf land along with the Wakf record should be verified with the revenue record. It has been verified. In the mean time all the Registrars are asked not to register the Wakf Board lands. Now, no patta has been given. The pattas given already to four people are stayed.

Mr. Speaker:- Q.No. 7042, Sl.No. 28 is postponed at the request of the Minister for Home.

నిమ్స్‌నుండి ఖరీద్నె పరికరాలను దొంగిలించుట

29-

*6887- శ్రీ ఎ·జె·వి·బి· మహేశ్వరరావు (అల్లవరం), శ్రీమతి ఎర్నేని నీతాదేవి (ముదినేపల్లి),సర్వశ్రీ వింతల రామచంద్రారెడ్డి (వాయల్పాడు), ఆర్· భంద్రశేఖర్‌రెడ్డి (వనపర్తి); రెడ్డి సత్యనారాయణ, కె· వీటీనాయుడు (పాడేరు), జీ· విజయరామారావు:- వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నిజాం వైద్య విజ్ఞాన సంస్థనుండి ఖరీదైన పరికరాలు మాయమైనట్లు కనుగొన్న విషయం వాస్తవమేనా;

(ఆ) 1997, మార్చిలో ఒక మైక్రోస్కోపు మరియు మైక్రో పిపెట్లు మాయమైనవా; మూడు సంవత్సరాల క్రితం, ఒక రోజువారి కూలీ అణుధార్మిక మూలకాలను సీలు చేయుటకుపయోగించే సీసపు పెట్టెలను దొంగతనంగా తీసుకుపోయినాడా; క్రితం వారం ఒక్కొక్కటి రూ. 1000 లు ఖరీదు చేసే ఎం.ఆర్.డి. వైయల్స్ మూడు గల్లంతు అయినవా;

(ఇ) కార్డియాలజీ విభాగం నుండి ఐదు సంవత్సరాల క్రితం దొంగిలింపబడిన వి.సి.ఆర్.ను అద్దెకిచ్చే వ్యాపారం చేస్తున్న ఒక వీడియో లైబ్రరీలో కనుగొన్న విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయినచో, నిమ్స్‌లోని ఖరీదైన ఆసుపత్రి పరికరాలను రక్షించడానికై ఏవైనా చర్యలను తీసుకొన్నారా?

ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖమంత్రి (డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి):- (అ) అవునండి.

(ఆ) (1) 26-5-1997 తేదీనుండి మైక్రోస్కోపు, మైక్రో పిపెట్లు కనపడడం లేదని కనుగొనడమైనది. పోలీసుల సహాయంతో వాటిని నేరస్థులనుండి రాబట్టడమయింది.

(2) 4-9-1992 తేదీన ఒక లేబర్ కాంట్రాక్ట్ వర్కరు న్యూక్లియర్ మెడిసిన్ విభాగంనుండి లెడ్ బాక్స్‌ను దొంగిలించారు. అదేరోజున, దొంగిలించిన పరికరాన్ని తిరిగి రాబట్టడమయింది. పనివానిని తీసివేయడమయింది.

(3) ఒక్కొక్కటి రూ. 800/-ల విలువగల మూడు ఎం.డి.పి. (మెథెలెన్స్ డైఫాస్ఫొనేట్) వయల్స్ రిఫ్రిజరేటరు విభాగంలో 1997, ఆగస్టునుండి కనిపించడంలేదు. నిమ్స్ భద్రతా విభాగానికి ఈ విషయాన్ని తెలియజేయడమయింది. ఇప్పటివరకు వాటిని రాబట్టడం జరుగలేదు.

(ఇ) ఒక లేబరు కాంట్రాక్ట్ వర్కరు కార్డియాలజీ విభాగానికి చెందిన వి.సి.ఆర్.ను దొంగిలించి నిమ్స్‌కి దగ్గరలోవున్న తన ఇంటికి తీసుకెళ్ళాడు. పోలీసు సహాయంతో 1-2-1992 తేదీన దానిని తిరిగి రాబట్టుకోవడం జరిగింది. పనివానిని తీసివేయడమయింది.

(ఈ) నిమ్స్ అధికారవర్గాలు భద్రతాధికారులను, భద్రతా విభాగాన్ని పటిష్టంచేశారు. దినసరి వేతన పనివారలను పర్యవేక్షించి, తనిఖీచేయవలసిందిగా అన్ని విభాగాల అధిపతులకు; లేబర్ కాంట్రాక్టర్లకు నిమ్స్ అధికారులు అవసరమైన ఆదేశాలను కూడ జారీ చేశారు.

10.20 ఉ. శ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వరరావు:- అధ్యక్షా, నిమ్స్ ఆసుపత్రి రాష్ట్ర ప్రభుత్వానికి ఒక గర్వకారణం. ఎందుకంటే పేద ప్రజానీకానికి ఎక్కువగా అవకాశం ఇచ్చి వైద్యం చేస్తున్నటువంటి పరిస్థితులు ఉన్నాయి. అక్కడ పనిచేస్తున్న డాక్టర్లు వస్తువులను దొంగిలించుకొని పోయి వారు ఓపెన్ చేసుకొన్న ఆసుపత్రులలో ఉపయోగించడం ఎంతో విచిత్రంగా ఉన్నది. పేపర్లో 1997 నుంచి ఇప్పటివరకు ఎన్ని దొంగతనాలు జరిగాయో అన్ని క్లిప్పింగ్స్ ఇచ్చారు. అక్కడ పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. ఆ ఆసుపత్రులలో పనిచేస్తున్న డాక్టర్లు, వర్కర్లు, నర్సులు అక్కడ ఉన్నటువంటి సామానులను బయటకు పట్టుకుపోయి అమ్ముకొనే పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ప్రతి జిల్లా నుంచి పేద ప్రజలు అక్కడకు వస్తారు. వారి సామాన్లకు భద్రతలేని పరిస్థితులు నిమ్స్ ఆసుపత్రిలో ఉన్నాయి. అక్కడ ఉన్న రోగులకు రక్షణ కల్పించి ఖరీదు అయిన వస్తువులు, ఎవర్నైతే తీసుకొనివోతున్నారో వారందరిని శిక్షించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, అన్నీ డిపార్ట్‌మెంట్లలో కూడా వస్తువులను జాబితాను తయారు చేశాము.

(అంతరాయం)

Mr. Speaker:- If you want I will postpone.

Smt.Y. Sita Devi:- Sir, you postpone it.

Mr. Speaker:- Okay. The Question 6887 (Sl.No. 29) is postponed. Q.No. 3143 (Sl.No. 30) is postponed at the request of the Member.

సభా సమక్షంలో ఉంచిన పత్రములు

Mr. Speaker:- All the Papers are deemed to have been laid on the Table of the House.

(1) Annual Financial Statement for 1997-98 :
'A Copy of the Annual Financial Statement for the year 1997-98 and Supplementary Financial Statement for 1996-97 of Andhra Pradesh State Electricity Board as required under Section 61 (3) of Electricity (Supply) Act, 1948.'

(2) Report of C & A.G. of India for the year ended 31st March, 97:

'A copy of the Report of the Comptroller & Auditor-General of India for the year ended 31st March, 1997, No. 1 (Commercial) for 1996-97, as required under Clause (2) of Article 151 of the Constitution of India.'

(3) Report of the C & A.G. of India for the year ended 31st March, 1997 (Revenue Receipts):

'A copy of the Report of the Comptroller and Auditor-General of India for the year ended 31st March, 1997 (Revenue Receipts) for 1996-97 as required under Clause (2) of Article 151 of the Constitution of India.'

అంచనాల సమితి నివేదిక సమర్పణ

Mr. Speaker:- The Report is deemed to have been presented.

'A copy of the Second Report of the Committee on Estimates on creation of three new demands for grants viz., Housing, Minority Welfare and Backward Classes Welfare.'

Mr. Speaker:- Now, discussion on problems faced by the Cotton growers.

Sri Asaduddin Owaisi:- Sir, what about Zero-Hour?

Mr. Speaker:- Today, there is no Zero-Hour. We have to complete a lot of agenda today. Discussion on problems faced by the Cotton growers. Mr. D.S. Redya Naik, please speak.

లఘు చర్చ (కొనసాగింపు)
రైతు సమస్యలు, ప్రత్యేకించి ప్రతిరైతుల ఆత్మహత్యల గురించి

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. వరంగల్‌జిల్లాలో ప్రత్తితోబాటు వేరుశనగ, మొక్కజొన్న, కంది, మిరప మొదలగు పంటలను వేలాది ఎకరాల్లో వేయడం జరిగింది. గత సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు లేక దాదాపు 50 శాతం భూముల్లో అసలు విత్తనాలు వేయలేని పరిస్థితులు ఉన్నాయి. రబీ సీజన్ వచ్చే సరికి రెండు వర్షాలు

తలుపులు కూడా తీసుకువోతుంటే రైతులు విధిలేక ఆత్మహత్యలు చేసుకున్నారు· గౌరవ వ్యవసాయశాఖ మంత్రిగారికి చెబుతున్నాను, మంత్రిగారూ ఏద్రైతే కరువు పేరుమీద సబ్సిడీకి విత్తనాలు సరఫరా చేశారో ఆ విత్తనాలు పూర్తిగా నిరుపయోగమయ్యాయి· వరంగల్ జిల్లాలో మొక్కజొన్న, వొద్దుతిరుగుడు వంటి పంటలు అసలు మొలవలేదు, మొలకెత్తినా రెండడుగులు కూడా పెరగలేదు· వేలాది ఎకరాలలో నెకొన్న ఈ పరిస్థితిని మీ దృష్టికి తీసుకురావటం జరిగింది· దీనిని డిపార్ట్‌మెంట్ దృష్టికి, కలెక్టర్‌గారి దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఎటువంటి చర్యా తీసుకోలేదు· ఈ సంవత్సరం తీసుకున్న అప్పులు, అంతకు ముందు సంవత్సరం తీసుకున్న అప్పులు వడ్డీతో కలిసి తడిసి మోపెడై రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను· వరంగల్ జిల్లాలో డిసెంబర్ నెలలో 22 మంది దాకా రైతులు చనిపోయిన తరువాత డిసెంబర్ 24 నాడు ముఖ్యమంత్రిగారు వరంగల్ జిల్లాకు వచ్చారు· చనిపోయిన వారి కుటుంబానికి ఒక లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు· ముఖ్యమంత్రిగారు ఆ రోజు రైతులకు మనోధైర్యం కల్పించి ఉండి ఉంటే 300 మంది రైతులు ఆత్మహత్యలు చెసుకునె పరిస్థితి లేకుండాపోయి ఉండేది· వరంగల్ జిల్లాకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో ప్రతీ, వొద్దు తిరుగుడు, మొక్కజొన్న వంటి పంటలు వేసి నష్టపోయిన రైతులకు మనోధైర్యం ఇచ్చి మా ప్రభుత్వం ఇక్కడ ఉంది, మీ బుజాలన్నీ మాఫీ చేస్తామని ఒక్కమాట అని ఉంటే ఈ ఆత్మహత్యలు ఆగి ఉండేవి· వరంగల్ జిల్లాతో కలుపుకొని ఈ రాష్ట్రంలో 2,50,000 కరెంట్ మోటార్ కనక్షన్స్ కలిగి ఉన్న రైతాంగం ఉంది· ఒక సంవత్సరంపాటు వారి కరెంట్ బిల్స్ రద్దు చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పి ఉంటే ఆ తరువాత ఈ ఆత్మహత్యలు జరిగి ఉండేవి కావు· ప్రతిపంటకు ఒక ఎకరానికి రూ· 10,000 నుండి రూ· 15,000 వరకు మిర్చి పంటకు కూడా రూ· 10,000 నుండి 15,000 వరకు, వేరుశెనగకు రూ· 2,000 నుండి రూ· 3,000 వరకు రైతాంగం పెట్టుబడి పెట్టింది· అనేక రకములైన పంటలువేసి పెట్టుబడి పెట్టి నష్టపోయిన రైతులకు వారి వారి పెట్టుబడిని తిరిగి మీకు ఇస్తామని రైతాంగానికి హామీ ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేదికాదు· దీనికి నైతిక బాధ్యత ప్రభుత్వమే వహించాలి· ముఖ్యమంత్రిగారు వచ్చి పరామర్శించిన తరువాత కూడా ఆత్మహత్యలు ఎందుకు ఆగలేదు? అఖిలపక్ష కమిటీలను వేసి, శాసనసభను కూర్చుండబెట్టి, అధికారులందరూ గ్రామాలకు పోయి రైతులకు ధైర్యం చెప్పి ఉంటే ఈ ఆత్మహత్యలు జరిగి ఉండేవికావు· ముఖ్యమంత్రిగారు వరంగల్ జిల్లాకు వచ్చినప్పుడు 15 మంది మాత్రమే ఆత్మహత్య చేసుకుని ఉంటే ఈ రోజు ఆ సంఖ్య 300కు పెరిగింది, ఇది మనకు సిగ్గుచేటు ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత కరెంట్ బిల్లులు, తీసుకున్న మొత్తమునకు వడ్డీలు మొదలైనవి ఉపసంహరించేది పోయి రైతులకు వివికారీ చేసుకునేందుకు ఫాస్పేట్ మందు మాత్రమే ఇస్తామని చెప్పటం ఎంతవరకూ సమంజసంకాదు· సప్లైచెసిన మందులో కొన్ని రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సంగతి అందరికీ తెలిసినదే· కల్తీ విత్తనాలు, కల్తీ క్రిమిసంహారక మందులు, ఎరువులు సరఫరా చేసినందుకు వాటిమీద అభిమాయిషీ కలిగివున్న వ్యవసాయశాఖ మంత్రిగారు దీనికి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయవలసిన అవసరం ఉందని మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను· ఉదాహరణకు వరంగల్ జిల్లాలో మొక్కజొన్న పంటకు వేసిన విత్తనాలను సీడ్స్

కార్పొరేషన్‌వారు సరఫరా చేశారు. జాయింట్ డైరెక్టర్, అగ్రికల్చర్ మరియు జిల్లా కలెక్టర్‌లు కూడా అక్కడకు పోయి పండని పొలాలను చూడటం జరిగింది. హైదరాబాదులో మీటింగ్‌పెట్టి రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పిన వ్యవసాయశాఖ వారు ఆ తరువాత రైతులను పిలిచిన పాపాన పోలేదు. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? ఈ ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ప్రభుత్వమే దీనికి కారణం. మీరు రైతులకు కావలసిన అప్పులను ఇవ్వలేదు. కోఆపరేటివ్ బ్యాంక్స్, కమర్షియల్ బ్యాంక్స్ ద్వారా అప్పులు ఇవ్వలేదు. రూ. 10,000 అప్పు అవసరమైన చోట రూ. 1,000 కూడా ఇవ్వలేదు. రైతాంగానికి రూ. 2,500 కోట్లు అప్పు అవసరమైన జిల్లాకు రూ. 50 కోట్లు నుండి రూ. 100 కోట్లు కూడా కోఆపరేటివ్ బ్యాంక్స్‌ద్వారా ఇవ్వలేదు. ఇటువంటి తరుణంలో అప్పులు సరిగా దొరకక, దొరికిన అప్పులకు వడ్డీరేటు ఎక్కువగా ఉండి, అప్పు తెచ్చి సాగు చేసినప్పటికీ పంట సరిగా పండక, కొద్దిగా పండిన పంట చేతికి వచ్చే రాగానే అప్పులవారు వెంటపడి, కరెంట్ డిపార్ట్‌మెంట్‌వారు, కోఆపరేటివ్ బ్యాంక్స్ వారు వారిమీద ఒత్తిడి తేవటంవల్ల ఆ ఒత్తిడి తట్టుకోలేక వారు ఆత్మహత్యలు చేసుకున్నారు తప్ప వేరే ఎటువంటి కారణమూలేదు. అధ్యక్షా, నా యొక్క డోర్నకల్ నియోజకవర్గంలోకూడా 10 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కొరవి గ్రామ తెలుగుదేశం పార్టీ కోశాధికారి బొమ్మరాజు వీరయ్య అనే వ్యక్తి, చాలామంచి వ్యక్తి, మా జిల్లా మంత్రి కడియం శ్రీహరిగారికి ఒక లేఖ వ్రాసి ఆత్మహత్య చేసుకున్నారు. అందులో తాను ప్రత్తి పెట్టి పేరు వేసి నష్టపోయానని తనకు రూ. 2,00,000 ఎక్స్‌గ్రేషియా ఇప్పించమని వ్రాస్తే ఈ రోజువరకు ఆ రైతుకు ఎక్స్‌గ్రేషియా అందలేదు. నీలేరు గ్రామంలో బెల్లంకొండ జగన్నాధం అనే రైతు రూ. 50,000 అప్పు అవటంవలన అది తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నాడు. కరెంట్ డిపార్ట్‌మెంట్‌వారు స్టార్టర్, బల్బులు పీక్కుపోతుండటంవలన, ఇదంతా చూసి విసిగిపోయి విధిలేని పరిస్థితిలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 89 మందికి ఎక్స్‌గ్రేషియా చెల్లించబడింది. 300 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే కేవలం 89 మందికి మాత్రమే ఇప్పటివరకు ఎక్స్‌గ్రేషియా చెల్లించిన ప్రభుత్వం చంద్రబాబానాయుడుగారి ప్రభుత్వమేనని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:– 149 మంది చనిపోయినట్లుగా ప్రభుత్వ లెక్కల ప్రకారం వచ్చిన రిపోర్టును టేబుల్‌మీద పెట్టాము, ఈ సంఖ్యతో మీరు ఏకీభవించనట్లయితే ఇంకా ఎక్కువమంది ఉన్నారని మీరు భావించినట్లయితే ఆ డీటెయిల్స్ మాకు ఇవ్వండి. ఎందుకు మూడొందల మంది, మూడొందల మంది అని దుష్ప్రచారం చేసి మీకిచ్చిన సమయాన్ని దుర్వినియోగం చేస్తారు. ఈ విధంగా హౌస్‌ను మిస్‌లీడ్ చేయటం కరెక్ట్ కాదు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– ఫిబ్రవరి ఆఖరికి 240 మంది చనిపోయినట్లుగా జిల్లాలవారీగా లెక్కలు ఉన్నాయి, ఇది మిస్‌లీడింగ్ కాదు.

శ్రీ ఆర్· చంద్రశేఖర్‌రెడ్డి:– సున్నితమైన ఈ ఇష్యూలో జాగ్రత్తగా మాట్లాడాల్సిన అవసరం ఉంది, దీనిని కూడా రాజకీయం చేయడం మంచిదికాదు·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:– హౌసీను వారే తప్పుదోవ పట్టిస్తున్నారు, నేను వాస్తవం చెబుతున్నాను· వరంగల్ జిల్లాలో 100 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకుంటే 39 మందికి మాత్రమే ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు· ఒక ఎకరానికి రూ· 10,000 నుండి రూ· 15,000 వరకు పెట్టుబడి పెట్టి వేరుశెనగ, ప్రత్తి మొదలగు పంటలు వేసిన రైతాంగానికి ఎకరానికి రూ· 400 ఇస్తే ఆత్మహత్యలు ఏవిధంగా జరగవు? వడ్డీ వ్యాపారస్తుల వద్దనుండి తీసుకువచ్చిన అప్పులు ఏవిధంగా తీరతాయి? ఈ సంవత్సరం పంటలు సరిగా పండకపోయినప్పటికీ ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌వారు రైతులమీద దౌర్జన్యం చేస్తున్నారు, కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నారు·

10·40 ఉ· ఒకవేళ రైతులు కరెంట్ బిల్లులు కట్టకపోతే బోర్లువాళ్ళు వారి మోటార్లను తీసుకుపోవడంవల్ల రైతులు తమ పరువు పోయి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను· కరెంట్ సరఫరా లేదు· కరెంట్ బిల్లులు పెరిగి పోయాయి· ట్రాన్స్‌ఫార్మర్ కావాలంటే 80 వేల రూపాయలు పెట్టి కొనుక్కోవాలని చెబుతున్న ప్రభుత్వం వారిని ఏవిధంగా ఆదుకుంటున్నదో తెలుస్తూనే ఉంది· కరెంట్ సరఫరా లేక, కరెంట్ బిల్లులు పెరిగిపోయి, వడ్డీ వ్యాపారులనుండి తెచ్చుకున్న అప్పులు తడిసి మోపెడై విధిలేని పరిస్థితులలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మీ దృష్టికి తీసుకువస్తున్నాను·

ఈ దేశానికి రైతే రాజు అని అంటాము· 90 కోట్ల ప్రజానీకానికి అన్నం పెట్టే రైతుకే అన్నం కరువైన పరిస్థితులలో ఆత్మహత్యలు చేసుకుంటున్నాడు తప్ప వేరే కాదని నేను తమ దృష్టికి తీసుకువస్తున్నాను· ప్రభుత్వం ఇప్పటికి అయినా సరియైన విధంగా దీనిపై స్పందించి వారిని పూర్తిగా ఆదుకోడానికి ముందుకు రావలసిన అవసరముంది· రైతులు చేసిన అప్పులను రద్దు చేసి కనీసం ఇకముందు అయినా వారి ఆత్మహత్యలు జరక్కుండా వారిని ఆదుకోవలసిన అవసరముంది· ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలోని రైతులకు బావులే ఆధారం· ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లోగాని, రబీ సీజన్‌లోగాని పంటలు పండక ఏమాత్రం ఆధారం లేని పరిస్థితులలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోడానికిగాను వారికి కరెంట్ మోటారు బిల్లులను కనీసం ఒక సంవత్సరం పాటయినా రద్దు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావలసిన అవసరం ఉంది· కరెంట్ మోటార్లు ఓవర్‌లోడ్ అయి కాలిపోయాయి· వాటిని రిపేర్ చేయడానికి దాదాపు రూ· 1500/– ఖర్చు అవుతుంది· ఆ ఖర్చును రైతులు భరించలేని స్థితిలో ఉన్నారు· ప్రభుత్వమే వారిని ఆదుకోవాలి· అలాగే ప్రభుత్వం ఒ·మె·టి· స్కీమును తీసుకురావడానికి ముందుకు రావలసిన అవసరముంది·

రైతులకు పెస్టిసైడ్స్, క్రిమిసంహారక మందులు ఇచ్చారు· వాటిని పూర్తిగా వివక్షతతో ఇచ్చారు· నా వరంగల్ జిల్లాలో పలుకుబడివున్న వారికి, అధికార పార్టీకి చెందిన వారికి

మాత్రమే ఒక్కొక్కరికి దాదాపు 20 నుండి 50 కేజీలవరకు ఇచ్చారు. వాటిని అందరికీ ఇవ్వలేదు. పలుకుబడి గలిగిన వారే వాటిని మాయం చేశారు. అలాగే రైతులకు నష్టపరిహారంగా ఇచ్చే ఎకరానికి 400 రూపాయలు అందరికీ అందలేదు. నష్టపోయిన రైతాంగం ఇంకా అట్లాగే ఉంది. అందరు రైతులకు న్యాయం జరగలేదు. అధికారులమీద ఒత్తిడి తెచ్చిన వారికి మాత్రమే నష్టపరిహారం లభించింది. వేరుసెనగ, కంది, పొగాకు తిరుగుడు ఇలా ఒక్కొక్క పేరుతో కాకుండా నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. దాదాపు మూడు లక్షల హెక్టార్లలో పంట నష్టపోయింది. దీనిని జాతీయ విపత్తుగా పరిగణించి వరంగల్ జిల్లాలోని రైతులకు నష్టపరిహారం ఇవ్వవలసిన అవసరం ఉంది. నష్టపరిహారం క్రింద ఇప్పుడిస్తున్న 400 రూపాయలు కాదు, కనీసం ఎకరానికి రెండు వేల రూపాయల చొప్పున ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు రావలసిన అవసరముంది. వ్యవసాయ శాఖవారు మొక్కజొన్న పంట కొరకు మొక్కజొన్న విత్తనాలు సరఫరా చేశారు. అవి ఎంతో నాసిరకమైనవి. వరంగల్ జిల్లాలోని మొగిలిచెర్ల, నేరడ తదితర ప్రాంతాల్లో అవి మొలవనేలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, శ్రీ రెడ్యానాయక్ గారు పదేపదే మొక్కజొన్న విత్తనాల గురించి చెబుతున్నారు. దురదృష్టకరమైన విషయమేమిటంటే మన రాష్ట్రంలోనే కాదు దేశంలో చాల రాష్ట్రాలలో అటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. ప్రభుత్వం తీసుకున్న చర్యలన్నీ సభలో ప్రవేశపెట్టిన నోట్‌లో వివరించడం జరిగింది. మొక్కజొన్న పంటకు సంబంధించి తెలిసిన వెంటనే స్క్వాడ్‌లను పంపడం జరిగింది. నవంబర్ ఫస్ట్ వీక్‌లో భారీ వర్షాలు మూలంగా పంటలు పాడయ్యాయనీ స్క్వాడ్‌లు స్పష్టమైన రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. ఇదే సీడ్స్ ఇతర ప్రాంతాలలో బాగా పనిచేస్తున్నట్లు మాకు రిపోర్టులు వచ్చాయి. వారు చెబుతున్నది వాస్తవం కాదు. దయచేసి రైతుల సమస్యలపై పరిష్కారం కొరకు తగిన సూచనలివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– అధ్యక్షా, 1997లో కరువు వచ్చింది. ఒకేసారి 50 శాతం సబ్సిడీతో నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ వాళ్లు వేలాది క్వింటాళ్ల సీడ్స్ రబీ సీజన్ కొరకు ఇచ్చారు. వాళ్లు ఏది దొరికితే ఇది ఇచ్చారు. పొగాకు తిరుగుడు మొలవలేదు. కంది మొలవలేదు. అంతెందుకు నేను 9 ఎకరాలలో మినుములు వేశాను. అది కాయ కాలేదు. కావాలంటే ఒక అధికారిని పంపించి ఎంక్వయిరీ చేయించమనండి. నేను ఫ్యాక్ట్‌ను చెబుతున్నాను. కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలు, కల్తీ మందుల సరఫరా వల్ల రైతులు బాధ పడుతున్నారు. వ్యవసాయ శాఖవారు సకాలంలో సరియైన చర్య తీసుకోకపోవడంవల్ల రైతులు నష్టపోతున్నారు. వారి పంటను కొద్దోగొప్పో రక్షించుకోడానికి అప్పులు చేసి వాటిని తీర్చుకోలేకపోవడంవల్ల ఈ విధంగా జరుగుతున్నది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు త్వరగా ముగించండి. ఇంకా మాట్లాడవలసిన వాళ్లున్నారు.

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:– అధ్యక్షా, ప్రభుత్వమే దీనికి బాధ్యత వహించాలి· ఇక ముందైనా రైతుల ఆత్మహత్యలు జరగకుండా ఉండాలంటే ఏదో గాలి కబుర్లు చెప్పకుండా వారికి మనోధైర్యం కలిగించేలా ప్రభుత్వం ఆదుక్కొని వారిలో మనోస్థైర్యం కల్పిస్తేనే ఈ ఆత్మహత్యలు ఆగిపోతాయి· వారు కోపరేటివ్ బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను ప్రభుత్వం రద్దుచేయాలని మా కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము· గతంలో రెండు వేల కోట్ల రూపాయల రుణాలను రైతులు నష్టపోకపోయినా మాఫీ చేశారు· ఇప్పుడు దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించడానికి చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం ముందుకు రావలసిన అవసరముంది· అదేవిధంగా వారికి వడ్డీలేని రుణాలను సన్నకారు, చిన్నకారు రైతులందరికీ ఒక్కొక్కరికి 20 వేల రూపాయలను అగ్రికల్చర్ బ్యాంకుల నుండి, కోఆపరేటివ్ బ్యాంకుల నుండి ఇప్పించాలి· కోపరేటివ్ బ్యాంకులు రాష్ట్ర ప్రభుత్వ చేతిలోనే ఉంటాయి కాబట్టి వారికి అది సాధ్యమవుతుంది· ఇకపోతే నాబార్డు రోడ్ల నిర్మాణంకొరకు రుణాలు ఇస్తున్నారు· రైతులకొరకు ఇవ్వడానికి అభ్యంతరముండకపోవచ్చు· రైతాంగం అందరికీ ప్రయివేట్ వడ్డీ వ్యాపారుల చేతుల్లో పడకుండా ఉండడానికి అవసరమైన రుణాలను ఇప్పించాలి· రైతులకు కరెంట్ మోటారు ట్రాన్స్‌ఫార్మర్లు ఓవర్‌లోడ్ అయిన వాటిని మరమ్మతు చేయడానికి బోర్డు ముందుకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి· రైతు పెట్టుబడి పెట్టిన దానిలో సగమైనా, కనీసం ఎకరానికి రెండు వేల రూపాయల చొప్పున ప్రతి రైతుకు నష్టపరిహారం ఇప్పించవలసిన అవసరముంది· పెస్టిసైడ్స్ కొంతమందికి మాత్రమే ఇచ్చారు· ఇంకా కొంతమందికి ఇప్పించవలసిన అవసరముంది· వేరుసెనగ, కంది, పొగాకు, మిరుగుడు, మినుము వంటి పంటల గురించి ఎక్కువ ఆలోచించాలి· వారందరికీ కూడా ప్రభుత్వం విధిగా నష్టపరిహారమిప్పించవలసిన అవసరముందని కోరుతూ, నాకు ఈ అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను·

10·50 ఉ· శ్రీ పి· సారయ్య (పరకాల):– అధ్యక్షా, భారతీయ రైతు అప్పుల్లో పుడుతాడు, అప్పుల్లో పెరుగుతాడు, అప్పుల్లో చనిపోతాడు అనే నానుడికి అనుగుణంగా ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశంలో ప్రభుత్వం యిచ్చినటువంటి లెక్కల ప్రకారం 149 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, అందులో ఎక్కువమంది వాణిజ్య పంటలు అయినటువంటి ప్రత్తి, మిర్చి పండించే వారే ఆత్మహత్యలు చేసుకున్నారని ప్రభుత్వం తెలిపింది· అనధికార లెక్కల ప్రకారంగా, వివిధ రైతు సంఘాలు కాని, స్వచ్ఛంద సంస్థలు సేకరించిన లెక్కల ప్రకారం కానీ 242 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారనే వాదన వుంది· ముఖ్యంగా ఈ సమస్య విశాలమయిన దృక్పథంలో పరిశీలిస్తే తప్ప దానికి పరిష్కారం దొరికే అవకాశం లేదు· నేను మాట్లాడబోయే ముందు మన గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాను· ఎందుకంటే 24వ తారీఖున నా నియోజకవర్గంలో ఒక రైతు చనిపోతే ఆ విషయాన్ని పత్రికల ద్వారా తెలుసుకొని స్పందించి, ఆ ప్రాంతాన్ని సందర్శించి, ఆ కుటుంబ సభ్యులను పరామర్శించడం తోబాటు వారికి సహాయసహకారాలు అందించేందుకుగాను అక్కడ వున్నటువంటి అధికార యంత్రాంగాన్ని పిలిపించి సమగ్రమయిన చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించడం జరిగింది· దురదృష్టవశాత్తు వరంగల్ జిల్లాలో 55 మంది రైతులు చనిపోతే, కేవలం 34 మందికి మాత్రమే సహాయసహకారాలు అందించడం జరిగింది· మిగతా 21 మందికి అందించలేదు· రాష్ట్రంలో 149 మంది రైతులు చనిపోతే కేవలం 39 మందికిమాత్రమే సహాయసహకారాలు·

అందించడం జరిగింది. మిగతావారికి కూడా అందించాలని కోరుతున్నాను. మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు నాగారంలో పంటలకు లద్దెపురుగు ఆశించిందనే విషయాన్ని తెలుసుకొని అక్కడికి వెళ్ళడం జరిగింది. యిక్కడ వ్యవసాయ శాఖయొక్క నిర్లక్ష్య వైఖరి గురించి కూడా చెప్పక తప్పదు. గౌరవ ముఖ్యమంత్రిగారు అక్కడ వున్నటువంటి కొంతమంది మహిళా రైతులతో మాట్లాడుతూ, ఈ విధంగా పురుగు సోకితే యిక్కడ మిమ్మలను ఆదుకునేందుకు అధికారులు ఎవ్వరూ లేరా అని ప్రశ్నించడం జరిగింది. కేవలం పెస్టిసైడ్ వ్యాపారస్తులు యిస్తున్నటువంటి కల్తీ విత్తనాలు, కల్తీ మందుల మీదే మేము ఆధారపడవలసివస్తోందని ఆ మహిళా రైతులు చెప్పడం జరిగింది. వ్యవసాయశాఖకు సంబంధించిన అధికారులు ఎవ్వరూ కూడా మా దగ్గరకు రాలేదని వారు చెప్పగానే అందుకు స్పందించి ఆ ప్రాంతానికి చెందిన అత్యున్నత అధికారులను పిలిపించి, వారిపై కోపగించుకొని, వెంటనే తగిన చర్యలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రిగారు ఆదేశాలు జారీ చేసినప్పటికీ యిప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నామమాత్రంగా హుటాహుటిన చర్యలు తీసుకుంటే సమస్య పరిష్కారం కాదు. వ్యవసాయశాఖ ప్రక్షాళన చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. అదేవిధంగా వ్యవసాయ శాఖ, ఎ.పి.ఎస్.యి.బి. మొదలైన అనుబంధ శాఖల మధ్య సమన్వయంలేకపోవడంవల్ల రైతులు అనేక యిబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కేవలం ఎక్స్‌గ్రేషియా చెల్లించడం, వాళ్ళ కుటుంబాలను పరామర్శించి ఆదుకుంటామని చెప్పడం వంటి పైపై పద్ధతులద్వారా ఈ సమస్య పరిష్కారం కాదు. ఆ విధంగా చేస్తే అంతకంటే ఆత్మహత్యా సదృశ్యమయిన విషయం మరొకటి వుండదు. సమగ్రమయిన వ్యవసాయ విధానాన్ని ప్రకటించాలి. జిల్లా పరిషత్ జనరల్ బాడీ మీటింగులలో, మండలపరిషత్ మీటింగుల్లో, అదేవిధంగా డి.డి.ఆర్.సి. మీటింగ్‌లలో వీటికి సంబంధించిన విషయాల గురించి చెప్పినప్పటికీ ఏమాత్రం స్పందన లేదు. జిల్లా యంత్రాంగాలు ఆసక్తి కనబరచడం లేదనిపిస్తోంది. తెలంగాణా ఏరియాలో కొంతమంది మధ్యదళారీలు కొన్ని విషయాలలో ప్రయోజనాలు పొందుతున్నారు. వీటన్నింటినీ దృష్టిలో వుంచుకొని, వ్యవసాయ రంగానికి ఒక పరిశ్రమ వోదా కల్పించి, పరిశ్రమగా గుర్తించి, ప్రత్యేకంగా మాప్రాంతంలోని పరిస్థితులను దృష్టిలో వుంచుకొని, అనేక రకాలైన రుణాలను మాఫీ చేసి రైతులకు ఆత్మ స్థైర్యము కల్పించవలసిన అవసరం ఎంతైనా వుంది.

అలాగే ముఖ్యమంత్రిగారు జన్మభూమి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినపుడు మూడు అంశాల (అవినీతిని అంతమొందించడం, జవాబుదారీతనాన్ని పెంచడం, ఆత్మస్థైర్యాన్ని పెంచడం) గురించి చెప్పడం జరిగింది. ఈ విషయంలో బాధ్యతగల అధికారులు ఎంతమేరకు వీటిని అనుసరిస్తున్నారో పరిశీలించాలి. కేవలం లాభాపేక్షకోసం కొంతమంది పెస్టిసైడ్ వ్యక్తులు కంపెనీలను ఓపెన్ చేసి, రైతులలో ప్రత్యక్ష సంబంధాలు పెంచుకొని వారికి నకిలీ మందులు, నకిలీ విత్తనాలను సరఫరా చేస్తున్నటువంటి పరిస్థితి వుంది. దురదృష్టకరమైన మరొక విషయం ఏమంటే, ప్రభుత్వం ద్వారా సరఫరా అయ్యే విత్తనాలు, పురుగుమందులు కూడా నకిలీవి కావడం. పరిస్థితులు ఈ విధంగా వుంటే రైతు ఎవరితో మొరపెట్టుకోవాలి? ఈ రాష్ట్రంలో ప్రభుత్వం యొక్క జవాబుదారీతనం ఏమిటి? చాలా ఆందోళనకరమయిన పరిస్థితులు వున్నాయి. కాబట్టి వీటన్నింటిని దృష్టిలో వుంచుకొని యిరిగేషన్, వ్యవసాయం, ఎ.పి.ఎస్.యి.బి. మొదలైన శాఖల మధ్య సమన్వయం వుండే విధంగా

చర్యలు తీసుకోవాలి· భూగర్భ జలాలను వెలికితీసేందుకు కొత్త పద్ధతులను యుద్ధప్రాతిపదికమీద చేపట్టాలి· రాజకీయాలకు అతీతంగా, బాధ్యత కలిగిన పెద్దలందరూ ఈ చట్టసభలో రైతుల ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు ఆలోచించాలని, ప్రభుత్వం సమగ్రమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఈ విషయంపై మాట్లాడడానికి నాకు అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీమతి పి· భారతి:– సార్, ఈ రైతుల ఆత్మహత్యలపట్ల అనేకమంది శ్రేయోభిలాషులు, అనేకమంది గౌరవసభ్యులు ఈ సభలో మాట్లాడారు· రైతులు ఆత్మహత్యలు చేసుకోవడ మన్నది చాలా దురదృష్టకరమైన, విచారకరమైన సంఘటన· రైతు దేశానికి వెన్నెముక అంటారు· రాజ్యానికి అన్నం పెట్టే రైతు అష్టకష్టాలుపడి రాజనాలు పండిస్తాడు కాని అతని భోజనానికి మాత్రం కరువు ఏర్పడుతోంది· అందుకని భోజనానికి బదులు పురుగుమందు త్రాగి మరణిస్తున్నాడు· ఈ మరణాల సంఖ్యకు సంబంధించి ప్రభుత్వం దగ్గర ఒక లెక్కలున్నాయి, మా దగ్గర మరొక లెక్కలున్నాయి· మాదగ్గర వున్న లెక్కలే వాస్తవాలని మేము అనుకుంటున్నాము· ఎందుకంటే ప్రభుత్వ లెక్కలు వాటిని సేకరించే అధికారుల శ్రద్ధాసక్తుల మీద ఆధారపడి వుంటాయి· మేము ప్రజలవద్దకు వెళ్ళి స్వయంగా సేకరించినటువంటి సమాచారాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తాము· మాదగ్గర వున్నటువంటి లెక్కలే సరైనవి· ప్రకాశం, వరంగల్· మహబూబ్‌నగర్ జిల్లాలను కాకుండా మా జిల్లా గురించి చెప్పాలంటే అక్కడ 28 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు నమోదు అయింది· అందులో ఎ· నాగేశ్వరరావు, గంగిరెడ్డిపాలెం, వొందూరు చిన్న వెంకటేశ్వర్లు·····

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు ఒక లిస్టు పంపించడమ్మా, సమయం వృధా అవుతుంది·

శ్రీమతి పి· భారతి:– చనిపోయిన వారి పేర్లనుకూడా చదవడానికి అవకాశం లేదంటే ఎలా సార్? చనిపోయిన రైతుల గురించి కరెక్ట్‌గా చెబుతున్నాము· మేము చెప్పేది రికార్డు కావాలి· చనిపోయిన వారిలో ముగ్గురికి మాత్రమే ఎక్స్‌గ్రేషియా వచ్చింది· మిగతావారికి ఎక్స్‌గ్రేషియా రాలేదు·

అదేవిధంగా ఒక అమాయకురాలు, అయిదుగురు బిడ్డల తల్లి ఒక రెప్రెజెంటేషన్ నాకు యిచ్చింది· యిపుడు దాన్ని చదువుతాను· ఆమె పేరు మంగమ్మ, భర్త తిరుపతిరెడ్డి, అయిదు ఎకరాలలో మెట్టపైరు వేసి నష్టపోయినందువల్ల, అప్పులవారి బాధలు తట్టుకోలేక ఫిబ్రవరి 27వ తారీఖున ఆయన ఆత్మహత్య చేసుకున్నాడు· అయితే ఆయన పేరు చనిపోయిన వారి పేర్లతోబాటు నమోదు కాలేదు· అయిదుగురు బిడ్డల తల్లిప్పుడు వీధి పాలయింది· అప్పులవాళ్లు యింటిచుట్టూ తిరుగుతున్నారు· రైతులకు ప్రభుత్వాలు రుణాలు యిస్తున్నాయి· బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయి· ఈ రుణాలు తీర్చలేక రైతులు మరణిస్తున్నారు· మరియు ప్రభుత్వం అనగా గౌరవ ముఖ్యమంత్రిగారు రీషెడ్యూల్ చేస్తామని చెప్పారు· రీ షెడ్యూల్ అలా ఉంచి కనీసం

11:00 ఉ·

వాయిదాల పద్ధతి పైనా అయినా అప్పులు వసూలు చేయమని కోరుతున్నాను. రెండవది కొంత బైము ఇవ్వమని అడుగుతున్నాము. అప్పుడే రెవిన్యూ డిపార్ట్‌మెంటు వారు చాలా స్పీడుగా అప్పులు చెల్లించకపోతే వారి ఆస్తులు జప్తులు చేస్తామని మైకుల్లో ప్రచారం చేస్తున్నారు. 1994వ సంవత్సరంలో పంటపాత్రలు, రెగ్యులేటర్లు తీసుకువెళితే మహిళలు వెళ్లి రెగ్యులేటర్లు వెనుకకు తీసుకువెళ్లారని చెప్పి ఇప్పటికీ వారిమీద కేసులు నడుస్తున్నాయి. వారిలో 15 మంది రైతులున్నారు. వారిలో ముగ్గురు మహిళలను మూడు రోజులు పోలీస్ లాకప్‌లో కూడ పెట్టారు. అందుకని రైతులు భయపడుతున్నారు. డిపార్ట్‌మెంటువారు డ్యూటీలో ఉండగా వారు కొట్టారని, అవమానించారని తప్పుడు కేసులు బనాయిస్తూ వుండగా వాటినే ప్రభుత్వం ఫాలో అవుతూ ఉంది. వాటిని కూడ పరిశీలించమని మనవి చేస్తున్నాను. రైతులు దివాళా తీయడానికి కాని, మరణాలకు కారణాలుకాని ఐదు, ఆరు అంశాలున్నాయి. అవి ఎరువులు, విత్తనాలు, తైగుళ్లమందులు, పురుగులమందులు మొదలైన అన్నిటిలోను కల్తీలు, నిరిసౌకర్యం సకాలంలో లేకపోవడం. కరెంటు సక్రమంగా సకాలంలో అందించకపోవడం. రైతులు అర్ధరాత్రివరకు కరెంటుకోసం పడిగాపులు కాయడంవల్ల పాములు కరిచి చనిపోవడం. మార్కెట్ నికరంగా లేకపోవడం. ఎక్కడెక్కడో అప్పులు తెచ్చి పరపతిని ఒడ్డి పంటలు పండిస్తే మార్కెట్ నికరంగా లేక లాభసాటి రేటు వస్తుందనే గ్యారంటీ లేకపోవడం. దళారీలద్వారా దోపిడీకి గురి కావడం. పరపతి సౌకర్యంకూడ నామమాత్రంగానే ఉంది. కోపరేటివ్ బ్యాంకులు, జాతీయబ్యాంకులు వారి దగ్గర ఉన్న ఆస్తులను తనఖా పెట్టుకొని రైతులకు అప్పులు ఇస్తున్నారు. ఆ అప్పులు సకాలంలో చెల్లించకపోతే వడ్డీలకు చక్రవడ్డీలు వసూలు చేస్తున్నారు. బంగారం తాకట్టు పెట్టడం 20 సంవత్సరాల నుండి కొనసాగుతుంది. అప్పులు చెల్లించక పోతే బంగారం వేలం వేస్తున్నారు. రైతులకు మరొక మార్గం లేక ప్రాణాంతకం అయినప్పుడు స్త్రీల మెడలలో పుస్తెలు స్థితం బ్యాంకుల్లో పెడుతున్నారు. ఈ రోజు బంగారం రేటు పూర్తిగా తగ్గిపోయింది. ఈ పరిస్థితిలో వేలం వేస్తే వారికి బంగారం లేని పరిస్థితి, పూర్తిగా అప్పులు తీరని పరిస్థితి ఏర్పడుతుంది. అందుకని బంగారం వేలం వేయకుండా ఆపించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను. మా ప్రక్కన ఉన్న సోదరులు పత్తి కొమ్మలు పట్టుకొని, పత్తి దండలు మెడలో వేసుకుని రావడం ప్రజానీకానికి కనిపించడానికి ఈ ప్రదర్శన బాగుంది. అసలు రైతుల ఆత్మహత్యలు, మరణాలు ఎప్పుడు ప్రారంభమయ్యాయని ఒకసారి వెనుకకు తిరిగి ఆలోచించినట్లయితే, 1985వ సంవత్సరంలో ప్రకాశం జిల్లాలో ఈ మరణాలు ప్రారంభం అయ్యాయి. ఈ సమయంలో మీరు అధికారంలో ఉండగా రైతులు కల్తీలేని ఎరువులు ఇవ్వాలని ఆందోళన చేస్తే వారి మీద కాల్పులు జరపడంవల్ల నలుగురు రైతులు అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. అదే సమయంలో శ్రీ పి.వి. నర్సింహారావుగారి ప్రభుత్వం ఈ రంగంలోకి సరళీకృత ఆర్థిక విధానాలను తీసుకురావటంవల్ల వాటి ప్రభావం ఈ రైతాంగంమీద పడుతుందని, వ్యవసాయ నూతన ఆర్థిక విధానాలవల్ల, నూతన పారిశ్రామిక విధానాలవల్ల రైతు సర్వ నాశనం అయిపోతాడని వామపక్షాలవారు, అనేకమంది శాస్త్రజ్ఞులు అనాడే గగ్గోలు పెట్టడం జరిగింది. దాని ప్రభావమే ఈ నూతన ఆర్థిక విధానం రైతును బలిగొంటుంది. ఈ నూతన పారిశ్రామిక విధానంవల్ల పారిశ్రామిక వేత్తల్ని రైతులను ప్రభావితం చేయడానికి అలోచనా రహితంగా, శాస్త్రీయంగా లేనటువంటి వాటిని మొత్తం మీడియాద్వారా [illegible] వాడినట్లయితే బస్తాలకు బస్తాల్ని పంట పండి రూపాయలు [illegible]

చూపిస్తుంటే రైతులు అక్కరలేని మందులు వాడడం జరుగుతుంది. అదే విధంగా పైరిత్రాయిడ్ మందులను వాడకూడదని అన్న తరువాత కూడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు ఎందుకు నిషేధించలేదు? ఆ మందు కారణంగా పైర్లకు నష్టం జరగటం, దిగుబడి తగ్గిపోవటం, పచ్చ పురుగు పెరగటం, తెల్లదోమరావటం జరుగుతుంది. దీనివల్ల రైతు పూర్తిగా నష్టపోతున్నాడు. ఈ మందు రైతులను పూర్తిగా మత్తులోకి తీసుకువెళుతుంది.

గ్రామీణ ప్రాంతాలలో నూటికి 75 మంది వ్యవసాయంమీద ఆధారపడి జీవిస్తున్నారు. రైతు పరిస్థితి బాగుంటేనే వ్యవసాయ కార్మికుడి పరిస్థితి బాగుంటుంది. కాని ఈ రోజు రైతాంగం బ్రతికే పరిస్థితిలేక పరుగుమందులు త్రాగి మరణిస్తుంటే గ్రామాలలోని వేనేత, గీత కార్మికులు అందరూ కూడ వ్యవసాయకూలీలుగా మారిపోతున్నారు. మరియు చిన్న సన్నకారు, రైతులు భూములు కోల్పోయి పేద రైతులందరూ వ్యవసాయకూలీలుగా మారడంవల్ల గ్రామీణప్రాంతాలలో వ్యవసాయ కార్మికుల సంఖ్య నానాటికి పెరిగిపోతుంది. వ్యవసాయంమీద ఆధారపడడం తప్ప మరొక మార్గంలేదు. చిన్న పరిశ్రమలు కాని, ఫ్యాక్టరీలుకాని లేవు. భూమిమీద వచ్చే ఆదాయం లేకపోవడంవల్ల వ్యవసాయ కార్మికుల పని దినాలు తగ్గిపోయి వేతనాలు కుదించబడుతున్నాయి. వారికి సమాన వేతన చట్టం చేయమంటే ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి ఉంది. రైతులకు సంభవించే ప్రమాదాలన్ని వ్యవసాయ కార్మికులకు కూడ సంభవిస్తున్నాయి. ఈ రోజు రైతులు మాత్రమే మరణిస్తున్నారు కాని రానున్న కాలంలో ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉన్నట్టయితే రైతుల కుటుంబాలకు కుటుంబాలే మరణించే పరిస్థితి ఉందని అందుకని ప్రభుత్వం దీనిమీద తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(బెల్)

ఎవరు మాట్లాడని విషయాలు మాట్లాడుతున్నాను సర్, నన్ను మాట్లాడనివ్వండి.

ముందుగా కల్తీలను నివారించాలి. ఆంధ్రరాష్ట్రంలో గుంటూరు జిల్లా పంటల దిగుబడి ఎక్కువగా తీసుకురావటానికి, ఉత్పత్తులను పెంచడం, శాస్త్రీయ పద్ధతులలో రైతులు అవగాహనతో పంటలు పండించటంలో అగ్రగామి. కాని ఈ రోజు గుంటూరులో 25 మంది రైతులు మరణించారు. ఇంకా అనేక కుటుంబాల వారు మరణాలకు దగ్గరగా ఉన్నారు. మార్కెట్ పరపతి కల్పించాలి. అప్పులు రీషెడ్యూల్ చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి. రికవరీకి ఇది సమయంకాదు. ఈ రికవరీని ఆపాలని
11:10 ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని కోరుకుంటున్నాను. అట్లాగే బ్యాంకులలో వున్న
ఉ. గోల్డ్ వేలాన్ని ఆపించాలి. ఇక మాకు ప్రభుత్వం ఇచ్చిన నోటు చాలా హాస్యాస్పదంగా ఉంది. అసలు కల్తీ నేరస్తులపట్ల మాకు ఉన్న అభిప్రాయం ఏమిటంటే పురుగేమో పంటలను తింటున్నది. డిపార్ట్‌మెంట్ అధికారులేమో – అందరినీ నేను అనడంలేదు కాని కొంతమంది డిపార్ట్‌మెంట్ అధికారులు రైతులను తింటున్నారు. పురుగు పంటల్ని ఏవిధంగా తింటుందో అధికారులు రైతులను ఆవిధంగా తింటున్నారు. కల్తీ విత్తనాలకు సంబంధించి ఒక్క కేసు దొరికింది అంటున్నారు, ఒక్క కేసే దొరకడం ఏమిటి? డిపార్ట్‌మెంట్ పరిశోధిస్తే ఒక్క కేసే దొరుకుతుందా? మేము డి-డి-ఆర్-ని-లో మొత్తుకున్నాం.

మా గుంటూరు జిల్లా ఉత్పత్తిలో పెట్టింది పేరు. అయితే ఉత్పత్తిలో ఏరకంగా ముందు ఉందో కల్తీలలో కూడా అదేవిధంగా ముందు ఉంది. అందువల్ల కల్తీ నివారణకోసం అధికారులచే సరిగా పని చేయించడానికి ప్రభుత్వం పూనుకోవాలని మేము అక్కడ మొత్తుకున్నాం. ఇక్కడ కూడా మొత్తుకొంటున్నాం. ఆవిధమైన బాధ్యతను ప్రభుత్వం తీసుకోనందువల్ల, ఉదాసీనంగా వుండడంవల్ల డిపార్ట్‌మెంట్ అధికారులు వ్యాపారులతో లాలుచీ అయినందున 1995లో ఒక పేరున్న పరిశ్రమ పేరుతో కల్తీ బ్యాగ్స్ తయారుచేసే గ్రూపు ఒకటి దొరికినా, అలాగే ఆ బ్యాగ్స్‌మీద నకిలీ లేబుల్స్ తయారుచేసి అంటించే గ్రూపు ఒకటి దొరికినా, అదేవిధంగా కల్తీ ఎరువుల్ని తయారుచేసే గ్రూపు ఒకటి దొరికినా వారిపై ఇంతవరకూ ఏవిధమైన చర్యలూ తీసుకొన్న దాఖలాలు లేవు. అలాంటి వారిమీద ఏం చర్య తీసుకొన్నారో తెలీయదని మీనిస్టరుగారు చెపుతున్నారు. అనాడు అన్ని పేపర్లలోనూ వచ్చింది. శివన్నపేటలో దొంగ బ్యాగ్స్, అదేవిధంగా లేబుల్స్, కల్తీ మందుల్ని ఒక పేరున్న పరిశ్రమపేర తయారుచేసి వికియిస్తూ పట్టుబడిన వాళ్లమీద ఇప్పటివరకూ కేసులు లేవు. ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో చాలా హాస్యాస్పదమైన లెక్కలు ఇచ్చారు. ఈ లెక్కలు మాత్రం కరెక్ట్ కావు, కాబట్టి వాటిని మరొకసారి పరిశీలించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక వ్యవసాయ డిపార్ట్‌మెంట్‌ను ప్రక్షాళన చేయకపోతే రైతులను కాపాడడం సాధ్యంకానేకాదని మనవిచేస్తున్నాను. అట్లాగే గత సంవత్సరం రైతులు నానా కష్టాలుపడి మిర్చి పంటను పండించినా అధిక వర్షాలవల్ల, అకాల వర్షాలవల్లమిర్చి పైరుల్ సర్వనాశనం అయిపోతే తక్కిన మిర్చిని అమ్ముకొనేందుకు రైతులు నానా అవస్థలు పడవలసివచ్చింది. అయితే మిర్చిని కొనుగోలు చేయడానికి మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి తీసుకువచ్చి కొనుగోలు చేయించామని ప్రభుత్వం చెపుతున్నది, అందుకు ప్రభుత్వాన్ని అభినందించాం. కాని ఎంతమంది అమ్ముకోగలిగారనేది కూడా ప్రభుత్వం పరిశీలించాలని మనవి చేస్తున్నాను. పేరున్న రైతులు మాత్రమే మార్క్‌ఫెడ్‌కు అమ్ముకొనేందుకు వీలుపడింది కాని ఊరూ, పేరూ లేని చిన్నకారు, సన్నకారు రైతులు మాత్రం అమ్ముకొనేందుకు వీలులేకుండా పోయింది. గత సంవత్సరం అకాల వర్షాలవల్ల వరి శుభ్రంగా ఊడ్చుకుపోయింది, కోసింది రంగుమారిపోయింది. కొనేటట్టువంటి నాధుడులేడు. అందువల్ల ఈవేళ తౌడు రేటుకంటే వడ్ల బస్తా రేటు తక్కువగా ఉంది. అదేవిధంగా కంది, మినుము వంటి పంటలు అసలే లేకుండా పోయాయి. గత సంవత్సరం పంటలు పోయాయి, ఈ సంవత్సరం కూడా పోయాయి. అట్లాగే పసుపు పూర్తిగా తడిసిపోయింది, రేటు లేకుండా పోయింది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– చాలా సమయం అయింది, బడ్జెట్‌లో ఇవన్నీ డిస్కస్ చేయవచ్చు.

శ్రీమతి పి. భారతి:– ఎవరూ చెప్పని విషయాలు చెపుతున్నాను. ప్రత్తి రైతులే కాదు, అన్ని రకాల పంటల్ని పండిస్తున్న రైతులు చస్తున్నారు. అదేవిధంగా మెట్టపైర్ల విషయానికి వస్తే ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ చాలా లేట్‌గా వచ్చింది, రెండు మాసాలు లేట్‌గా వచ్చింది, గత ఆగస్టులో మా జిల్లాలో ఎం.ఎల్.ఎ.లం నేను, రాంమోహనరావుగారు కరువు పర్యటనకు వినుకొండవరకు వెళ్లాం. అక్కడ ఒక మొక్క కూడా మొలవలేదు.

మూడుసార్లు విత్తనాలు వేశారు· కాని కుళ్ళిపోయాయి· మట్టిలో పురుగు తినిపేసింది· 5 వేల రూపాయలు చెల్లించి పొలం కౌలుకు తీసుకొన్న రైతు మరో 10 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి విత్తనాలు వేసిన రైతు పూర్తిగా నష్టపోయి పొలాలను వదలిపెట్టి వలస వెళ్ళిపోయిన పరిస్థితులు మా దృష్టికి వచ్చాయి· గత సంవత్సరం కొంతమేరకు పంటలు పండినా మార్కెట్ లేనందువల్ల దళారీల దోపిడీకి గురయ్యారు· ఈ సంవత్సరం పంట దిగుబడి తగ్గిపోయింది· రైతు ఎకరా ఒక్కింటికి 10, 15 వేల రూపాయలు పెట్టుబడి పెట్టినా దిగుబడి 2 క్వింటాళ్లు, 4 క్వింటాళ్లకు మించిరాలేదు· అందువల్లే ఈ సంవత్సరం అనేకమంది ప్రతిక్షరైతులు చనిపోయారు· ఈ ఒక్క సంవత్సరమే కాదు, గత 4, 5 సంవత్సరాలుగా ప్రకృతి వైపరీత్యాలవల్ల, స్వార్థపరులుగా వ్యవహరిస్తున్నవారి వల్ల రైతులు మరణిస్తున్నారు· అందువల్ల రైతుల మరణాలను ఆపేందుకు మేము పెట్టిన డిమాండ్లను మరొకసారి పరిశీలించాలని ప్రభుత్వానికి మరొకసారి విజ్ఞప్తి చేస్తూ మీరు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ హెచ్· అప్పయ్యగౌర (టెక్కలి):– అధ్యక్ష, ఈనాడు ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలపై ఒక నోట్ను ఇవ్వడం జరిగింది· 149 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారని అందులో పేర్కొన్నారు· అందులో కొంత మందికి ఎక్స్గ్రేషియా చెల్లించాము, ఇంకా కొంతమందికి "మే బి పెయిడ్" అని వ్రాశారు· "మే బి పెయిడ్" ఏమిటో నాకు అర్థం కావడంలేదు· దానివల్ల "మే నాట్ బి పెయిడ్" అనే అర్థం కూడా వస్తుంది· అందువల్ల సంబంధిత మంత్రిగారు పరిశీలన చేసి "షెల్ బి పెయిడ్" అని అంటే బాగుండేది· "మే బి పెయిడ్" అనే పదజాలం సరైంది కాదని మనవిచేస్తున్నాను· ఇక 242 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారని పత్రికలలో వార్తలు వచ్చాయి· అధికారికంగా ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారం 149 మంది మాత్రమే· గత సంవత్సరం డిసెంబరు నెలలో ప్రారంభమై వరంగల్ జిల్లాలో అత్యధికంగా 90 మంది చనిపోవడం జరిగింది· అదేవిధంగా కరీనంగర్లో 28 మంది, మెదక్లో 21 మంది, గుంటూరులో 20 మంది, మహబూబ్నగర్లో 16 మంది, ఖమ్మంలో 13 మంది, ఆదిలాబాద్లో 12 మంది, నిజామాబాద్లో 9 మంది, నల్లగొండలో 5 మంది, కర్నూలులో 5 మంది, రంగారెడ్డిలో 5 మంది, అలాగే కృష్ణా జిల్లాలో ఇద్దరు, అనంతపురంలో ఒకరు, గోదావరి, చిత్తూరు, ప్రకాశం జిల్లాలలో ఒక్కొక్కరు చొప్పున మొత్తం 230 మంది కొంతమంది ప్రకటించిన లెక్కల ప్రకారం ఆత్మహత్యలు చేసుకొన్నారు· ఏదిఏమైనా ఆత్మహత్యలు చేసుకొన్న మాట వాస్తవం· దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి· ఏడైనా దేశంలో పౌరులు చనిపోతే పరిపాలకులు బాధ్యత వహించవలసిన అవసరం ఎంతైనా ఉంది· అయితే ఈ బాధ్యతను ప్రభుత్వం ఎంతవరకు వహించిందన్నది మన ముందున్న ప్రశ్న· నిన్న కూడా చనిపోయినట్లు పత్రికలలో వార్తలు వచ్చాయి· దీనికి గల కారణం ఏమిటి? ఈ మూడు మాసాలనుంచే అంటే డిసెంబరు నెలనుంచి ప్రారంభమై ఇంకా ఆత్మహత్యల పర్వం కొనసాగిస్తున్నారంటే మౌళికంగా ఏదో లోపం వుండాలి· అందువల్ల ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లిస్తున్నా ఈ విషయం గురించి ఆలోచించాలి· వారు బ్రతకడానికి ఆత్మ విశ్వాసాన్నిగానీ, మనోధైర్యాన్ని గానీ ప్రభుత్వం కల్పించడంలేదు· ఈ విషయంలో

ప్రభుత్వం విఫలమైందని స్పష్టమౌతోంది. అందువల్ల వారిలో మనోధైర్యాన్ని ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడానికి తీసుకోవలసిన చర్యలగురించి గౌరవ సభ్యులు సూచించారు. మళ్ళీ ఆ చర్యల గురించి సూచిస్తే చర్వితచరణమే అవుతుంది. అందువల్ల నేను మనవిచేసేది ఏమిటంటే వారిలో నిరాశానిస్పృహలు ఏర్పడితే ఇంకో రకమైన పరిస్థితులు ఏర్పడతాయి కాబట్టి దీనిని రాజకీయం చేయకుండా వ్యవహరించాలని మీద్వారా గౌరవ మంత్రిగారికి
11:20 మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం అండదండలను అందచేస్తుందనీ, అందరి బాధ
ఉ. తప్పకుండా పరిష్కరించడానికి కృషి చేస్తుందనే మనోధైర్యాన్ని వారిలో కలిగిస్తే తప్ప ఇటువంటి సమస్యను నివారించలేము. ఎక్కడా కూడా రైతులకు గిట్టుబాటు ధర రావడంలేదు. అందరూ చెప్పినట్లు ఈనాడు అన్నింటి ధరలు పెరిగాయి. పురుగు మందులు మొదలైన ధరలన్నీ పెరిగాయి, కల్తీ మందులు అన్నీ వస్తున్నాయి. అన్నిటిలోనూ నిర్లక్ష్యం వెల్లడి ప్రదర్శించడంవల్ల ఈనాడు అన్ని రంగాలలో రైతులు దెబ్బతింటున్నారు. ఉదాహరణకు శ్రీకాకుళం జిల్లాలో ఉల్లిపాయల రైతును తీసుకున్నట్లయితే ఆ ధర ఎంత పెరిగినప్పటికి రూ. 4/- కన్నా కిలో ఎక్కువ ఎప్పుడూ అమ్మలేదు. కాని బజారులోకి వచ్చేసరికి ఆ రైతు రూ. 20/-లకు కొంటున్నాడు. మధ్యవర్తుల దోపిడి విపరీతంగా ఉంది. ఈ విధమయిన దోపిడివల్ల రైతులు వారి కుటుంబాలు బాగా నష్టపోయి అప్పుల బాధలు భరించలేక, ఆకలితో అలమటించలేక, ఆత్మాభిమానము చంపుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలనుబట్టి ఇది స్పష్టంగా అర్థమవుతోంది.

ఇందుకుగాను, ప్రభుత్వం ముఖ్యంగా రైతులను ఈ అప్పుల బాధలనుండి విముక్తులను చేయడానికి అవసరమయిన చర్యలు తీసుకుంటామని మేమీ ఇస్తేతప్ప వేరు లేదు. మీకు జీవనోపాధి కల్పిస్తామనే ఆత్మవిశ్వాసం వారిలో కలిగినప్పుడు వారికి మనోధైర్యమనేది వస్తుంది. లేనట్లయితే ఈ పర్వం ఇలాగే కొనసాగుతుంది. 'యథా రాజా, తథా ప్రజా' అని అన్నారు. ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. అప్పటిరోజుల్లో ఏ పొరుడ్డెనా ఒక తప్పు చేసినట్లయితే దానికిగాను శిక్ష అనుభవించేవారు. రామాయణాది గాధలలో ఇటువంటి ఉదాంతాలు మనకు కోకొల్లలు. ఈనాడు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే అందుకుగాను ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఆ బాధ్యతను గుర్తించడమే కాకుండా దానిని స్వీకరించాలి. కాని ఏదో వక్రిభాష్యం చెబుతూ ప్రకృతి వైపరీత్యాలని అంటున్నారు. చాలాసార్లు ఈ రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు వచ్చాయి. అప్పుడు రైతులు ఇతర రాష్ట్రాలకు వలసపోవడం, జీవనభృతిని పొందడం జరిగిందితప్ప ఆత్మహత్యలకు పాల్పడలేదు. ఇప్పుడు ఇంత భారీఎత్తున ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అంటే దీని పర్యవసానం తప్పక పరిపాలనమీద ఉంటుంది. గౌరవసభ్యులంతా ఇప్పటివరకూ చెప్పిన విషయాలలో ఏకీభవిస్తున్నాను. రైతులకు మనోధైర్యం కల్పించడానికిగాను యుద్ధప్రాతిపదికన సత్వర చర్యలు గైకొంటారని ఈ ప్రభుత్వానికి మరొక్కసారి మనవిచేస్తూ, తమద్వారా ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇ. దయాకరరావు (అమరచింత):- అధ్యక్షా, ఈ లద్దెపురుగుద్వారా ప్రత్తి రైతులు పంటకోల్పోయి నష్టపోయిన విషయాలు మిత్రులంతా చెప్పారు. ప్రత్తి పంటనే

కాకుండా, మిర్చి, కంది మిగతా పంటలు కూడా నష్టపోయిన మాట వాస్తవం· కాని ఏ సంవత్సరమూ రైతులకు ఇంత పెద్ద దెబ్బ తగలలేదు· ఈ లద్దె పురుగు విషయం ఎన్నడూ చూడలేదు· ఈ సంవత్సరమే చూడడం జరిగింది· లద్దె పురుగులను నాశనం చేయడానికి రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు· మందులు వేసారు, కాని అవి నాశనం కాలేదు· అందుకు కారణం తెలుసుకునేందుకుగాను శాస్త్రజ్ఞులు జిల్లాలవారీగా వచ్చి చూసారు· ఆ పురుగులు రాత్రిపూట వచ్చి ప్రొత్తికాయను, ప్రొత్తిని దెబ్బతీసి మళ్ళీ భూమిలోకి పోవడం జరుగుతోంది· ఆ పురుగులు భూమిలోకి వెళ్ళిన తరువాత రైతులు మందులు కొట్టడంవల్ల పురుగులు నాశనం కాలేదని శాస్త్రజ్ఞులు వెల్లడించారు· వాస్తవంగా వరంగల్ జిల్లాలో అత్యధిక రైతులు చనిపోయారు· ఘనంగా 85 మంది రైతులు చనిపోవడం జరిగింది· కాని ప్రభుత్వం ఇప్పటివరకూ 23, 25 మందినే మాత్రమే ఎంచుకొని వారికి ఆర్థిక సహాయం చేశారు· ఇంకా విచారణ జరుగుతోంది·

జిల్లాలో ఏ అధికారులు స్పందించకమునుపే ముఖ్యమంత్రిగారు ప్రజల ప్రతినిధిగా స్పందించి వరంగల్ జిల్లాలో 'పరకాల'కు వచ్చారు· అక్కడ రైతులను కలిసి, వారి వారి కుటుంబాలను ఆదుకుంటామని భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా కాపాడుతామని చెప్పారు· పత్రికలద్వారా కూడా మీగతా రైతు సోదరులంతా తెలుసుకోవడం జరిగింది· ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత కూడా రైతులు ఎక్కువ మంది ఆత్మహత్యలు చేసుకున్నారని కొంత విమర్శ చేయడం జరుగుతోంది· నేను కాంగ్రెస్‌పార్టీవాడిని, మీగతా నాయకులను కోరేది ఏమిటంటే, ఈ విషయంలో క్రొత్తగా ఏ రాజకీయాలు చేయవద్దని చెబుతున్నాను· రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూఉంటే అందరూ వారికి ధైర్యం చెప్పాలితప్ప వారంతా నీరుకారిపోయేలా దీనిని రాజకీయం చేయవద్దని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను·

ఇంత తీవ్రంగా ఎప్పుడూ జరగలేదు· వరంగల్‌లోనేకాదు· రాష్ట్రంలో ఎక్కడా జరగలేదు· అందరూ లేనిపోని సమస్యలు తీసుకురాకుండా వారిని ఇటుకోవాలని అంటున్నాను· రాష్ట్రం మొత్తం గురించి నాకు తెలీయదు· మా జిల్లాలో రైతులకు ఈ విధంగా జరిగిందని తెలియగానే అధికారులు స్పందించారు· మేమంతాకూడా స్పందించాము· ఇటువంటి సందర్భాల్లో ఏ ప్రభుత్వాలు కనీస చర్య తీసుకోలేదు· ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు హడావిడిగా వచ్చి రైతు కుటుంబాలను కలిసి మీ కుటుంబాలను ఆదుకుంటానని ధైర్యం చెప్పడమేకాకుండా ప్రొత్తి చేనుల్లో ఒక కిలోమీటరు వరకు తిరిగి ఆ పురుగు వివరాలు తెలుసుకొని ప్రత్యేకంగా సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకొనడం ఏ రాష్ట్రంలో అయినా గతంలో ఎవరయినా చూశారా? ఈనాడు ఒక్కసారి ఆలోచించినట్లయితే ఇన్ని చర్యలు తీసుకున్నప్పటికి ఆత్మహత్యలు జరుగుతూనే ఉన్నాయి·

నేను కాంగ్రెస్‌పార్టీవారిని ఒక్కటే అడగదలచుకున్నాను· ఎక్కడైనా ప్రొత్తి రైతు చనిపోయినప్పుడు వారెవరికైనా సహాయం చేశారా అని ప్రశ్నిస్తున్నాను· వారు సహాయం చేయలేదు· రైతు కుటుంబాలను ఆదుకోలేదు· రైతు కుటుంబాలవద్దకు వెళ్ళలేదు· రాజకీయం చేయాలని చెబుతున్నారు·····

(అంతరాయం)

11:30 ఉ. (కాంగ్రెస్‌పార్టీకి చెందిన గౌ. సభ్యులు, శ్రీ టి. జీవన్‌రెడ్డి, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్‌లనుండి తీవ్ర అభ్యంతరం)

వారు మాట్లాడిన దానికి జవాబు చెప్పాలి కదా?

మిషన్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్.

శ్రీమతి కె. ప్రతిభా భారతి (అచంట):– వాస్తవాలు వినాలి కదా? చెప్పనివ్వండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ప్రభుత్వం చెయ్యవలసింది వారు చేశారా అని అడుగుతారేమిటి? ప్రభుత్వపరంగా ఆ రకంగా మాట్లాడడానికి వీలులేదు.

(ఇంటరప్షన్స్)

మిషన్ డెప్యూటీ స్పీకర్:– దయాకరరావుగారూ మాట్లాడండి.

శ్రీ ఇ. దయాకరరావు:– వరంగల్‌కి ముఖ్యమంత్రిగారు వచ్చారు. వచ్చినప్పుడు, సి.పి.ఐ., సి.పి.యం., బి.జె.పి. వారు రిప్రజంటేషన్ ఇచ్చారు. రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కానీ ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీవారు విజ్ఞప్తి చెయ్యలేదు. కానీ ఈ రోజు అసెంబ్లీలో, ఎన్నికలలో రాజకీయాలు చేశారు. కలెక్టర్ ఆఫీసు ముందు పత్తి రైతులకోసం ధర్నా చేస్తే వారిలోనే రెండు గ్రూపులు వచ్చి, రెండు టెంట్స్ వేశారు. పత్తిరైతులను రాజకీయంచేశారు. వారు ఆత్మహత్య చేసుకొంటే రెండు గ్రూపులు ఏర్పడి రెండు టెంట్స్ వేశారు. ధర్నా చేస్తే రైతులెవరూ రాలేదు. వ్యాపారస్థులు వచ్చి ధర్నా చేశారు. ఎన్ని రాజకీయాలు చేశారో అర్థం చేసుకోవాలి. రైతులను అన్యాయం చెయ్యకండి. దిక్కులేని రైతు కుటుంబాలను బజారున పడేసే పరిస్థితి చేస్తే, రాము అని అన్నారు. చనిపోయిన కుటుంబాలవద్దకు వెళ్ళి, ధర్నా చేద్దాము రమ్మంటే ఏ ఒక్క రైతూ రాలేదు. రైతుల ఆత్మహత్యల సందర్భంలో వీళ్ళు బండ్ ప్రకటిస్తే, ఆ కుటుంబాలకు చెందిన వారు ఎవరూ రాలేదు. అనవసరంగా రాజకీయం చెయ్యవద్దని, తమను అడ్డం పెట్టుకుని రాజకీయం చెయ్యవద్దని పత్రికా ప్రకటన చేశారు. ఇంతగా దిగజారి, మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఈ రకంగా ఉంటే రెడ్యానాయక్‌గారు నవ్వుతూ చెబుతారు. జీవన్‌రెడ్డిగారు నవ్వుతూ సమాధానం చెబుతారేమిటి? రైతులమీద రాజకీయం చేస్తారా? రైతులకు వీళ్ళు చేసిందేమిటి? ఏ రైతు కుటుంబాన్ని పరామర్శించారు?

(ఇంటరప్షన్స్)

(గౌ. సభ్యులు శ్రీ టి. జీవన్‌రెడ్డి, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్‌లనుండి అభ్యంతరం)

మధ్యప్రదేశ్‌లో రైతులగురించి ఆందోళన చేస్తే, 12 మందిని కాల్చి చంపారు.

ముఖ్యమంత్రిగారు ఎవరూ చెయ్యనంతగా చేశారు. ఏ ముఖ్యమంత్రీ చెయ్యనంతగా చెయ్యడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

రైతుల గురించి వారికేం తెలుసు? నేను స్వయంగా వ్యవసాయం చేస్తాను. వారు చెప్పిన దానికి చెబుతున్నాను. రైతుల గురించి వారేం పట్టించుకోలేదు. రెడ్యానాయక్‌గారు చెబుతుంటే ఆవేదన కలుగుతోంది. వారి ప్రభుత్వాలు పట్టించుకోలేదు. వారు ఆవేదన చెందలేదు.

(ఇంటరప్షన్స్)

ఈ రోజు రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. రైతుల గురించి కోదండరెడ్డిగారికి తెలుసా? జనార్ధన్‌రెడ్డిగారికి తెలుసా? నాగేందర్‌గారికి తెలుసా? వాస్తంగా ఈ రోజున రైతులు తృప్తిగా ఉన్నారు. చనిపోయిన రైతుల కుటుంబాలకు ఎన్నో సహాయాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు దేవుడని వారు అంటున్నారు. ఎంతగానో ముఖ్య మంత్రిగారు వారిని ఆదుకున్నారు. వాస్తవంగా ఆలోచిస్తే ఆ నాయకులు వరంగల్‌కు వచ్చి ముఖ్యమంత్రిగారు ఏమీ చెయ్యలేదు అని ప్రజలవద్దకు వచ్చి చెప్పమనండి. మేము సిద్ధంగా ఉన్నాము. రైతులకు ఇచ్చిన డబ్బు విషయంలో కూడా రాజకీయం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన వారికి ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రిగారు బాగా చేశారు. ఏ ముఖ్యమంత్రీ చెయ్యని విధంగా చేశారు. దయచేసి దీనిని రాజకీయం చెయ్యకండని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంకా అడుగుదాము. అందరం కలసి రైతులను ఆదుకోవాలి. దానికి మనం కంకణబద్ధులం కావాలి. ఎన్ని చేసినా, ముఖ్యమంత్రిగారు చెయ్యవలసింది ఇంకా ఉంది. 80 మంది చనిపోతే 20 మందికే ఇచ్చారు. అది కూడా కోరదలుచుకున్నాను. అధికారులు సతాయిస్తున్నారు. ఎట్లా చనిపోయారని ఆ కుటుంబాలని వేధిస్తున్నారు. ఎంక్వయిరీచేసి, సతాయిస్తున్నారు. కుటుంబ కలహాలవల్ల చనిపోతే వారికి ఇవ్వకండి. చనిపోయిన వారందరికీ ఏ సందర్భం అయినా ఇవ్వండి. వారికి డబ్బు ఇచ్చి ఆదుకునే ఏర్పాటు చెయ్యాలి. 85 మంది చనిపోతే వాటిలో రెండు, మూడు బోగస్ కేసులు ఉండ వచ్చును. మిగతావి వాస్తవం. దాని గురించి ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతీ రైతుల విషయంలో చాలా పనులే చెయ్యాలి. ఎలక్ట్రిసిటీ గురించి విజ్ఞప్తి చేస్తున్నాను. నష్టపడిన రైతులకు కనెక్షన్స్ కావాలంటే ఇవ్వండి. బోర్‌వెల్స్ ఇవ్వాలి. ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలి. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మరీమరీ విజ్ఞప్తి చేస్తున్నాను. రెడ్యానాయక్‌గారు పెద్ద నాటకం ఆడారు.

(ఇంటరప్షన్)

రైతులను హేళన చేశారు. ఉరి ఏమిటి? రైతులను హేళన చేశారు. ఇది షేం.

(షేం, షేం అంటూ అధికారపక్షంనుండి నినాదాలు)

రైతులను ఇన్‌సల్ట్ చేసే పద్ధతి కాంగ్రెస్ పార్టీవారు మానుకోవాలి. ఒక్కసారి ఆలోచించాలి. యూరియా బస్తాలు అమ్ముకున్న కాంగ్రెస్‌పార్టీ వారు రైతుల గురించి మాట్లాడేందుకు అర్హతలేని వారు. వారికి ఆ అర్హతలేదు. రైతులను రాజకీయం చేసి ఓట్లు సంపాదించే ప్రయత్నం చెయ్యరాదు. ప్రతిపక్ష రైతులు దెబ్బతింటే వెంటనే శ్రీరాంసాగర్ నీరు ఇచ్చారు. కాంగ్రెస్ వారు సిగ్గుపడాలి. దానిని కూడా రాజకీయం చేశారు. అనవసరంగా రాజకీయం చేశారు. నీరు ఇస్తే ఓట్లకోసం ఇచ్చారని అన్నారు. ఇంత దిగజారుడుతనంగా ప్రవర్తించి ఇప్పుడు మొసలికన్నీరు కారుస్తున్నారు. ఈ రకంగా చెయ్యడం మాకు బాధగా ఉంది.

(ఇంటరప్షన్స్)

మైకు ఇవ్వండి అధ్యక్షా. మైక్ కట్ చేశారు. చెప్పనివ్వండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– చాలా సమయం తీసుకున్నారు. కూర్చోండి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– వారికి అవకాశం ఇవ్వండి.

శ్రీ ఇ. దయాకరరావు:– మా బాధ చెప్పనివ్వండి.

శ్రీ రెడ్డి సత్యనారాయణ:– వారు వాస్తవాలు చెబుతున్నారు. చెప్పనివ్వండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు కూడా మాట్లాడితే ఎట్లా? పెద్దలు.

శ్రీ ఇ. దయాకరరావు:– చెప్పనివ్వండి. మా వద్ద డి.సి.సి.బి. పరిస్థితి బాగా లేదు. లోన్స్ ఇచ్చే పరిస్థితిలేదు. కమర్షియల్ బ్యాంక్స్ లోన్స్ ఇచ్చే పరిస్థితిలేదు. రైతులకు ఏదో ఒక రకంగా లోన్స్ ఇప్పించే ప్రయత్నం చెయ్యాలి. ముఖ్యంగా తెలంగాణా జిల్లాలలో బోర్స్ దెబ్బతిన్న రైతులకు బోర్స్ వేయించే ప్రయత్నం చెయ్యాలి. ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్‌లేని వారికి కనెక్షన్స్ ఇవ్వాలి. రైతులను ఆదుకోవాలని మరీ మరీ కోరుతూ, నాకే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్:– అధ్యక్షా, రైతు పరిస్థితి ఎంతో అగమ్యగోచరంగా ఉందనడం వాస్తవ విషయం. పంట పండించే రైతుల ఎన్నో రకాల ఇబ్బందులను ఎదుర్కుని, దిక్కుతోచని స్థితిలో ఉన్నాడనే వాస్తవాన్ని మనందరం గుర్తు పెట్టుకోవాలి. దీనికి ప్రధాన కారణం వాతవరణ పరిస్థితి. ఏ అనుభవంగల రైతు వద్దకు వెళ్లి ఇటువంటి పరిస్థితి 40, 50 సంవత్సరాల నుంచి ఎప్పుడైనా వచ్చిందా అంటే, జీవితకాలంలో ఇటువంటి వాతావరణ
11:40 ఉ. పరిస్థితి చూడలేదనే మాట ఎంతోమంది రైతులు చెబుతున్నారు. సరైన కాలంలో వర్షాలు లేక సరైన నీటి సదుపాయాలు లేక వాతావరణ పరిస్థితులలో మార్పులవల్ల చీడలు, పీడలు వచ్చి రైతులు పంట నష్టపోయిన పరిస్థితులు ఈనాడు ఎన్నో ఉన్నాయని మనం గుర్తుంచుకోవాలి. ఎందుకంటే ఈనాడు సాంకేతికపరంగా ముందుకు వెళ్లాము. అధునికంగా ముందుకు వెళ్లాము. సాంకేతికపరంగానైతే ముందుకు

పెళ్లామని చెప్పినా కూడా ప్రకృతిని శాసించే విషయం మనిషి చేతిలో లేదన్న విషయాన్ని మనం ఒకసారి గుర్తుంచుకోవాలి. ఈ ప్రకృతి వైపరీత్యాలకు ప్రభుత్వమే కారణం అనడం చాలా శోచనీయమైన విషయం. అలాగే రైతులు ఉన్న పరిస్థితులలో మనం వారికి ఆత్మస్థైర్యం ఇవ్వవలసిన బాధ్యత ఉంది. ఎందుకంటే ఇవ్వాళ రైతుకు ప్రధానమైనది ఆత్మ గౌరవం. ఇవ్వాళ ఒక వ్యాపారో, వ్యాపార సంస్థో తాము డబ్బులు చెల్లించవలసి ఉంటే డబ్బు ఎగనామం పెట్టి వెళ్లిపోతాడు. ఒక రైతు డబ్బు ఇచ్చే పరిస్థితి ఉన్నప్పుడు తన ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టే పరిస్థితిలో రైతు ఉంటే ఆ కారణమే రైతు ఆత్మహత్యలకు కారణమవుతుంది. రైతు దేనినైనా తాకట్టు పెడతాడేమో కాని ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టుకుని బ్రతకలేడు. ఆ వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. అటువంటి పరిస్థితిలో రైతును ఆదుకోవాలి. అదేకాకుండా ఇంకా ఎన్నో కారణాలున్నాయి. ఈనాడు అత్యధికంగా పురుగు మందులు వాడడం, ఇతర దేశాలు నిషేధించిన పురుగు మందులు వాడడంవల్ల పురుగులు చావని పరిస్థితి. ఏ రసాయనాలకూ పచ్చ పురుగులు చావడంలేదు.

అదే విధంగా అక్కడక్కడా కల్తీ మందులు వాడడంవల్ల రైతు నష్టపోతున్నాడు. ముఖ్యంగా రుణ సౌకర్యాల విషయంలో ప్రభుత్వపరంగా ఇంకా ఎక్కువగా కల్పించవలసిన అవసరం ఉంది. రైతుకు ప్రధానంగా కావలసింది అతి తక్కువ ఖర్చుకు ఎక్కువ దిగుబడి. అలాగే సాధించిన దిగుబడికి గిట్టుబాటు ధర రావాలి. ఈనాడు ఉన్న వాతావరణ ప్రతికూల పరిస్థితులు, అధిక దిగుబడి ఉన్న పరిస్థితిలో మార్కెట్‌లో సరయిన గిట్టుబాటు ధర ఇవ్వాలి, ముఖ్యంగా ఈనాడు కమర్షియల్ క్రాప్స్ ప్రత్తి, మిర్చి ఏవయితే ఉన్నాయో, ఈనాడు ఆత్మహత్యలు చేసుకున్న రైతులను పరిశీలిస్తే వారిలో ఎక్కువమంది కమర్షియల్ క్రాప్స్ పైన ఆధారపడి ఉన్నవారే. అలాంటి రైతులకు సరయిన గిట్టుబాటు ధర రావాలంటే ఒక్క రాష్ట్రప్రభుత్వంవల్ల సాధ్యపడేదికాదు, కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు అవసరం అన్న విషయం గుర్తుంచుకోవాలి. గతంలో పి.వి. నరసింహారావుగారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఆర్థిక సరళీకృత విధానంలో పత్తి ఇంపోర్ట్ చేసుకోవడానికి ఆనాడు అనుమతించారు, ఒకసారి మనం కొన్ని సంవత్సరాల నుంచి ప్రత్తి పరిస్థితి చూస్తే ప్రత్తి దిగుమతి చేసుకోవడానికి టెక్స్‌టైల్ లాబీల వత్తిడులకు లొంగి కేంద్రప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం పి.వి. నరసింహారావు గారు పర్మిషన్ ఇస్తే 1996లో ఆనాడు రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన జరిపి మాకు ఎక్స్‌పోర్ట్ చేసుకోవడానికి పర్మిషన్ ఇవ్వాలని అనాడు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన జరిపితే ఈనాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిగ్గా, మొగ్గా అసెంబ్లీలో ఏమి చేశారో మాశాము. కాబట్టి వారు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారన్నది వారు ఆత్మ విమర్శ చేసుకోవాలి, ఒక్క రాష్ట్ర ప్రభుత్వం మీదే ఆధారపడని విషయం. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులు ఆందోళన చేసి ఎక్స్‌పోర్ట్ చేసుకోవడానికి అవకాశం ఇవ్వండి అంటే టెక్స్‌టైల్ లాబీల వత్తిడులకు తలఒగ్గి, ఇంపోర్ట్‌చేయండి అని చెప్పినా, ఆనాడు అనుమతి ఇచ్చింది. ఆనాడు పత్తి రైతులకు అవకాశం లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం మార్కెఫెడ్ ద్వారా క్వింటాలుకు రూ.200, 300లు అధికంగా ఇచ్చి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ క్రింద కొనుగోలు చేసిన విషయం మనం ఒకసారి గుర్తుంచుకోవాలి. అలాగే మిర్చి విషయంలో నాఫెడ్, మార్కఫెడ్‌ద్వారా రకరకాలుగా ఎప్పుడెప్పుడెత్తితే ధర పడిపోతుందో ఆయా సందర్భాలలో

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వపరంగా అన్ని విషయాలలో కూడా మార్కెట్ ఇంటర్వెన్షన్ క్రింద వచ్చి చేసిన విషయం గుర్తుంచుకోవాలి.

ఒక విషయం మనం గుర్తుంచుకోవాలి. ఈనాడు రైతుకు సరయిన పంటలు రావాలంటే నీటి సమపాయాలు కావాలి. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినప్పటికీ ఆ 50 సంవత్సరాలలో దాదాపు 40 సంవత్సరాలపాటు కాంగ్రెస్ ప్రభుత్వమే పరిపాలించింది. ఎన్నో ప్రాజెక్టులున్నాయి. నాగార్జునసాగర్ ప్రాజెక్టు మొదలు పెట్టి ఎన్నో సంవత్సరాలయినప్పటికీ ఈనాటికీ పూర్తి చేసుకోలేని పరిస్థితి ఉంది. వానికి ఎవరు బాధ్యులు? అంతేకాకుండా రైతుకు నీటి సరపాయం ఉన్నప్పుడు కమర్షియల్ క్రాప్స్ వదిలి తనకు సరయిన ఆదాయం వచ్చే పంటలమీద ఆధారపడే పరిస్థితి ఉంది. ఈ పరిస్థితులు కలగడానికి ఎవరు కారణం?

ఈనాడు మా జిల్లాలో ప్రతి ఉంది; వరంగల్ మిగతా జిల్లాల్లో ప్రతి రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గతంలో ఉన్న దానిలో ఎప్పుడైనా, ఏదైనా, ఏ ప్రభుత్వం అయినా ముందుకు వచ్చి కాంపెన్సేషన్ ఇచ్చిన సందర్భాలున్నాయి. కాంపెన్సేషన్ ఇవ్వడం పరిష్కారం కాదు కాని ఆపదలో ఉన్న వ్యక్తికి తక్షణ సహాయ సహకారాలు అందాయా లేదా అన్నది గుర్తుంచుకోవాలి. వరంగల్ మిగతా ప్రాంతాలలో ఎక్కడైతే పత్తి పంట దెబ్బ తిన్నదో అక్కడ శాస్త్రవేత్తలు, మిగతా కమిటీలు సందర్శించి ఉచితంగా మందులు చల్లడం అలాగే చనిపోయిన వారికి వెంటనే ఆర్థిక సహాయసహకారాలు అందించడం జరుగుతోంది. ప్రభుత్వం లక్ష రూపాయలు ఇస్తున్నారు. రకరకాలుగా వ్యాఖ్యానాలు రావచ్చు. మాస్ హిస్టీరియా అని ఇంకా ఏమైనా అనవచ్చు. కాని దురదృష్టకరమైన విషయం కేవలం ఈనాడు రైతు దిక్కు తోచని పరిస్థితిలో ఆత్మహత్య చేసుకుంటున్నాడు తప్ప వేరే పరిస్థితి కాదన్న విషయం గుర్తుంచుకోవాలి. గతంలో జరిగిన కొన్ని సంఘటనలు గుర్తుంచుకోవాలి.

(బెల్)

ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మా దగ్గర ఆందోళన జరిగింది. 1990లో తుఫాను వచ్చినప్పుడు కాంపెన్సేషన్ పంపిణీ ఏ విధంగా జరిగిందో గుర్తుంచుకోవాలి. ఎవరైతే పత్తి పంట నష్టపోయారో వారికి అవినీతికి తావ్వాణం లేకుండా రైతుల దగ్గరకు వెళ్ళి చెక్కు పంపిణీ చేస్తున్నారు. ఆనాడు రైతులు ఎరువుల ధరలు పెంచారని ఆందోళన జరిపితే వారిమీద కాల్పులు జరిపింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నిస్తున్నాను. అంతే కాకుండా ఆనాడు మా ప్రాంతంలో ముగ్గురు రైతులు చనిపోయారు. వారికి కాంపెన్సేషన్ ఇవ్వాలంటే ఎన్నో రోజులు నిరాహార దీక్షలు చేసినా స్పందించలేదు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం. ఈనాడు తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటున్నా ప్రభుత్వాన్ని విమర్శించడం చాలా శోచనీయం. ఈనాడు ముఖ్యమంత్రిగారు కేంద్రంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు గతంలో ఏ ప్రభుత్వం కావి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంకాని కేంద్రంలో ఉన్నప్పుడు రానన్ని నిధులు రాష్ట్రానికి

తీసుకువచ్చారు. కోకోనట్ బోర్డు, టుబాకో బోర్డు కేంద్ర ప్రభుత్వం నుంచి కాని అన్ని విధాలుగా ఎక్కువ ఆర్థిక సహాయసహకారాలు రావడానికి ముఖ్యమంత్రిగారు ఎంతో కృషి చేశారన్న వాస్తవాన్ని ఇక్కడున్న ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి.

క్రాప్ ఇన్సూరెన్స్ స్కీమ్ గురించి ఎన్నో సంవత్సరాల నుంచి రైతుల నుంచి డిమాండ్ ఉంది. మండలం కాకుండా విలేజ్ యూనిట్ చేయమన్నా ఎన్నో సంవత్సరాలుగా చేయని దానిని ఈనాడు యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం పైలట్ బేసిస్ క్రింద మహబూబ్‌నగర్, ప్రకాశం జిల్లాలో మొట్టమొదటిసారిగా ఇంట్రడ్యూస్ చేసిన ఘనత ఆ కృషి ముఖ్యమంత్రిగారికే దక్కుతుంది. అలాగే ప్రభుత్వపరంగా మార్కెట్ కమిటీలు ఉన్నా ఎప్పుడూ గతంలో పని చేయలేదు. రైతులకు విజ్ఞానాన్ని కలగజేయడానికి కర్షక విజ్ఞాన వేదికలద్వారా ముఖ్యమంత్రిగారు అన్ని జిల్లాలు స్వయంగా పర్యటించి ఆల్ ఇండియా లెవల్లో కిసాన్ మేళాలు నిర్వహించారు. రైతులకు గతంలో మార్కెట్ కమిటీలతో ఎటువంటి సంబంధం లేకుండా ఉండే పరిస్థితిలో మార్పులు తీసుకు వచ్చి రైతులను మార్కెట్ కమిటీలతో అనుసంధాన పరచిన ఘనత ఈ ముఖ్యమంత్రికే దక్కుతుంది. అంతేకాకుండా ఎటువంటి సమస్య ఉన్నా ఈ ప్రభుత్వానికి బాధ్యత ఉంది. ప్రభుత్వం ఎటువంటి సమస్య ఉన్నా బాధ్యత తీసుకుంటున్నది, కాని ఒక విషయం గుర్తు చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఆనాడు చేనేత కార్మికులు ఆకలి చావులకు గురయ్యారు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి.

(అంతరాయం)

శ్రీ డి. నరేంద్రకుమార్:– ప్రభుత్వానికి బాధ్యత ఉంది. ప్రభుత్వం అధైర్యపడడం లేదు. ప్రభుత్వం బాధ్యత తీసుకుంటున్నది. బాధ్యత నుంచి తప్పుకోవడంలేదు. కాని ఒక
11.50 విషయం గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉండగా, చేనేత ఉ. కార్మికులు ఆకలి చావులపాలయితే, ఆనాటి వారి రాజ్యసభ సభ్యుడు ప్రగడ కోటయ్య అవి ఆకలి చావులని, వారి కుటుంబాలకు సహాయ సహకారాలు ఇవ్వాలని, ప్రభుత్వపరంగా చేనేత కుటుంబాలకు సహాయం అందించాలని చెప్పి, కేంద్రంనుండి డెప్యూటీ కమీషనర్‌ను పంపితే, ఇక్కడి రాష్ట్రప్రభుత్వం, ఎన్. జనార్ధన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఏ విధంగా రిపోర్టు ఇచ్చారంటే, ఆకలి చావులు కాదు చేనేత కార్మికులు మద్యానికి బానిసయి వనిపోయారని చెప్పిన ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందనేది గుర్తు చేసుకోవాలి. ప్రభుత్వం ఇప్పుడు వాస్తవాలు గ్రహించి సహాయ సహకారాలు ఇవ్వడానికి ముందుకు వచ్చింది. ఆనాడు కాల్వారిలో కాల్పుల వ్యవహారంలో ముఖ్యమంత్రి వెళ్లి ఏం చేశారు? ఆనాడు ఏమయినారు? రైతుల విషయంలో రాజకీయాలు పదుం. రూ. 150 కోట్ల యూరియా స్కాం చేశారు. ఇప్పుడు ఈ రకంగా రాజకీయం చెయ్యడం మంచిది కాదని కోరుతున్నాను. నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి):– అధ్యక్షా, వ్యవసాయ శాఖమంత్రిగారు ఇచ్చిన నివేదిక సరిగ్గాలేదని, వాస్తవాలు తెలుపలేదని, అధికారులు చెప్పిన దానినే సభలో అందించడం

జరిగిందని నేను భావిస్తున్నాను. గౌరవ వ్యవసాయ శాఖ మంత్రిగారంటే నాకు చాలా గౌరవం. వారు కూడా రైతు కుటుంబంలో పుట్టారు. వారు వ్యవసాయ శాఖ మంత్రిగా రైతులను ఆదుకుంటారని ఊహించాను. నేను ఒక రైతుగా ఆ విధంగా భావించాను. ఈ వద్దగల అంకెలు, సమాచారం, నివేదికల ప్రకారం మార్చి 9వ తేదీ నాటికి దాదాపు 230 ! పైగా రైతులు ఆంధ్రప్రదేశ్‌లో ఆత్మహత్యలు చేసుకున్నారని ఉందని నేను తెలియ చేస్తున్నాను. ఈనాటికే పత్రికల వార్తల ప్రకారం 240కి పైగా ప్రత్తి రైతులు, ఇతర రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలియచేస్తున్నాను. అన్నపూర్ణవంటి ఆంధ్రదేశంలో ఈ రకంగా హృదయవిదారకమైన, బాధాకరమైన ఈ సంఘటనలు, రైతుల ఆత్మహత్యలు ఇంకా కొనసాగడం మంచిదికాదు. ప్రభుత్వం ఇకముందయినా రైతులు ఆత్మహత్యలకు పాల్పడకుండా వారిని కాపాడడానికి, వారిని ఆదుకోవాలని, వారికి నమ్మకం కలిగించేలా చెయ్యడానికి కృషి చెయ్యాలని కోరుతున్నాను. రాత్రిపగలూ కష్టపడి, చెమటోడ్చి, బంగారం పండించే రైతులు, దేశానికి అన్నవస్త్రాలు ఇచ్చే రైతులను ఈనాడు తీండిలేక బాధపడే పరిస్థితి నుంచి ఆదుకోడానికి చిత్తశుద్ధితో కృషి చేసే అవసరం ఉందని చెబుతున్నాను. కాంగ్రెస్ వారని అనడం, ప్రతిపక్షాల మీద ఆరోపణలు చెయ్యడం, ప్రతిపక్షాలు పాలకపక్షంమీద ఆరోపణలు చెయ్యడంకాదు, సభలోగల అందరం రైతులను కాపాడడానికి చిత్తశుద్ధితో పనిచేసి, నిర్ణయాలు చేసే అవసరం ఉంది. చేసిన నిర్ణయాలను సకాలంలో అమలు చేసే అవసరం ఉంది. వర్షాలు లేక, పంటలు లేక, కొద్దిపాటిగా పండిన పంటకు గిట్టుబాటు ధరలేక, కరెంటు బిల్లులు పెరిగి, కల్తీ పురుగు మందులు, కల్తీ బిత్తనాలు, కల్తీ ఎరువులు పెరిగి, రైతులను ఆదుకునే వారు లేరనే దిక్కు తోచని పరిస్థితిలో ఆత్మహత్యలు చేసుకునే స్థితి వచ్చింది. ఈ విధానం కొనసాగకుండా రైతులను ఆదుకోవాలని సభాముఖంగా మనవి చేస్తున్నాను. మూడు నెలలకి పైగా ఆంధ్రప్రదేశ్‌లో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పుడు, ప్రభుత్వపరంగా రైతులకు ఆదుకోడానికి సకాలంలో కావలసిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలం అయిందని చెప్పక తప్పదు. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, రెండో వైపు రైతు వ్యతిరేక విధానాలవల్ల, కల్తీ ఎరువులు, కల్తీ మందులు, కల్తీ బిత్తనాలవల్ల రైతు పండించిన కొద్దిపాటి పంటకు మార్కెట్‌లో గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడుతున్నారు. మార్కెట్‌మీద ప్రభుత్వానికి అదుపు లేదు. వ్యాపారస్థులు, దళారులు గిట్టుబాటు ధరరాకుండా, రైతులకు అన్యాయం చేస్తున్నారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చెయ్యాలని వీజ్ఞప్తి చేస్తున్నాను. ఆత్మహత్యలు చేసుకున్న రైతులు 90 శాతం తెలంగాణా ప్రాంతానికి చెందిన వారే. అందులో రైతులు అంతా 20 నుండి 50 సంవత్సరాలలోపు వయస్సుగలవారే. ఆరోగ్యంగా ఉండి, వారి కుటుంబాలను పోషించే వారే. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వారే చనిపోయిన విషయాన్ని గుర్తించాలి. ఈ నివేదికలో చెప్పారు. రైతులకు సబ్సిడీకి బిత్తనాలు ఇచ్చారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన బిత్తనాలు కల్తీ బిత్తనాలని మనవి చేస్తున్నాను. పొద్దుతిరుగుడు పువ్వు బిత్తనాలు ఇచ్చారు. కానీ తక్కువ పంట వచ్చింది. తక్కువ పువ్వు వచ్చింది. గిట్టుబాటు ధర రాలేదని రైతులు చెప్పారు. హాంస పేరుతో బిత్తనాలు ఇస్తే పదిరోజులకే [illegible] వచ్చి, 15 రోజులకే మాడిపోవడం జరిగింది. ఈ విషయం ప్రభుత్వానికి తెలియచేయ్యడం జరిగింది. ఈ పరిస్థితిలో రాబోయే రోజులలో రైతులు ఆత్మహత్యలకి పాల్పడకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో గౌరవ సభ్యుల సూచనలను

పరిశీలించి, ఈ క్రింది కార్యక్రమం చేపట్టి, రైతులను ఆదుకోవాలని సభాముఖంగా వినయపూర్వకంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎక్స్‌గ్రేషియాను రూ. 2 లక్షల వరకూ పెంచాలి. వారి కుటుంబాలను పోషించాలి.

పంటల భీమా పథకం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాలి. ఈ పథకంలో చాలా లోపాలు ఉన్నాయి. ప్రతి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని, రైతులందరికీ న్యాయంచేసి, ఆదుకోవాలి. ప్రకృతి వైపరీత్యాలవల్ల పంటలకు బీడుపురుగు వచ్చి, పంట నష్టం వస్తే, పంటల భీమా పథకాన్ని చేపట్టి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కరెంటు సరఫరా ఉచితంగా చెయ్యాలి. కరెంటు సరఫరా సమయం పంచినప్పుడు ఏ మాత్రం నీటి వసతిలేని ప్రాంతాల రైతులు కష్టపడి పంట పండించే అవకాశం ఉంటుంది. కల్తీ మందులు, కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలు అమ్మే డీలర్స్‌మీద ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకుని, అటువంటివి లేని పరిస్థితి కల్పించి, రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

అప్పులను మాఫీ చెయ్యాలి. తిరిగి రైతులకు వ్యవసాయం కోసం అప్పులు ఇవ్వాలి. సన్నకారు, చిన్నకారు రైతులకు అప్పులు ఇవ్వడంలో విఫలం అవుతున్నాము. పేద రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నం చేయాలి. తెలంగాణాలోను, ఇతర ప్రాంతాలలో పేద రైతులను ఆదుకోడానికి, సాగునీరు సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. అప్పుడే నిజంగా రైతులను ఆదుకున్నట్లు అవుతుంది. ఆ ప్రయత్నం చెయ్యాలి.

అధిక వడ్డీకి అప్పులు ఇస్తూ, అక్రమ పద్ధతులు అమలు చేస్తూ, రైతులను ఇబ్బంది పెట్టే ప్రయివేటు వడ్డీ వ్యాపారులమీద చర్యలు తీసుకోవాలి. సాగుదారులు పట్టేదారులు కాకపోయినా పంట నష్టానికి రూ. 4 వేలు సహాయం ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని మనవి చేస్తున్నాను. సీజన్‌కు ముందే గిట్టుబాటు ధరలు నిర్ణయించి రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తే, నిజంగా రైతులను ఆదుకున్నట్లు ఉంటుంది. గత ఎన్నికలలో తెలంగాణా ప్రాంతంలో ఎక్కువ సీట్లు వచ్చాయని, ప్రత్తి రైతులు చనిపోయిన ప్రాంతాలలోని సీట్లనే గెలుచుకున్నాము అనుకుంటే సరిపోదు. అధికార పార్టీకి వ్యతిరేకంగా ఎన్ని ఓట్లు వచ్చాయో కూడా గుర్తించాలి. ఎంతమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారో దృష్టిలో పెట్టుకోవాలని నేను మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు చేసిన సూచనలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిజంగా రైతు కుటుంబాలను ఆదుకునేందుకు చిత్తశుద్ధితో కార్యక్రమాలు చేపట్టి, కృషి చెయ్యాలని సభాముఖంగా, వినయపూర్వకంగా, మరొకసారి విజ్ఞప్తి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

12:00 మ. | శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):– అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో రైతులు చేసుకుంటున్నటువంటి ఆత్మహత్యలను గురించి ఈ సభలో చర్చ చేసే పరిస్థితి రావడం దురదృష్టకరమని నేను భావిస్తున్నాను. ఎందుకు ఈ రకంగా అంటున్నానంటే,

ఈ ప్రభుత్వానికి ప్రచారంపైన పత్రికా ప్రకటనలపైన దృష్టివుందేతప్ప, ఏనాడూ కూడా రైతుల సమస్యలపట్ల, వాటి పరిష్కారంపట్ల, రైతులను ఆదుకోవడం కొరకు ప్రభుత్వం చేపట్టవలసిన చర్యల పట్ల దృష్టిలేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడంవల్లనే ఈనాడు రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎదురయిందని నేను భావిస్తున్నాను. ఆత్మహత్యలను గురించి ఈనాడేమీ క్రొత్తగా చర్చకు రాలేదు. గౌరవ వ్యవసాయ శాఖమంత్రిగారు శీతాకాల సమావేశాలప్పుడు కూడా సభలో వున్నారు. ఆనాడు రెవిన్యూ శాఖమంత్రిగారు జవాబు చెప్పారు. 29-11-97నాడు ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించి, రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చర్యలను గురించి చర్చ చేపట్టినప్పుడు, రాష్ట్రంలో రైతాంగం ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడబోతున్నట్లుగా చెప్పడం జరిగింది. అప్పటికే కరీంనగర్ జిల్లాలో ఆరు మాసాల కాలంలో ఆరుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. ఆనాడే ఈ ప్రభుత్వం చనిపోయిన సభ్యుల కుటుంబాలను ఆదుకోవడంకొరకు ఏవిధమైన చర్యలు చేపట్టలేదని చెప్పడం జరిగింది. నోముల భీమిరెడ్డి అనే రైతు వడగళ్ల వాన కురిసి పంట యావత్తూ కోల్పోవడంవల్ల విధిలేని పరిస్థితుల్లో ఆత్మహత్య చేసుకున్న సంఘటనను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే కేవలం రూ. 10 వేలు మాత్రం ముఖ్యమంత్రి సహాయ నిధినుండి వారి కుటుంబానికి యివ్వడం జరిగింది.

అధ్యక్షా, అక్రమంగా నిల్వ చేసిన పేరుమోసిన పదార్థాలు పేరి చనిపోయిన వారిపై వాస్తవంగా, చట్టపరంగా చర్యలు తీసుకోవలసి వుంటుంది. కానీ చనిపోయిన వారు పేద వారు కనుక వారిని ఆదుకోవడంకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎక్స్‌గ్రేషియా యివ్వడం జరిగింది. ఈనాడు విధిలేని పరిస్థితిలో, రైతు పండించే పంటకు ఒకవైపు గిట్టుబాటు ధరలేక, మరొకవైపు అనుకోని ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటను పొందలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులకు చేర్చించే ఎక్స్‌గ్రేషియా విషయంలో కూడా ప్రభుత్వం వారు విచారణ పేరుతో జాప్యం చేస్తున్నారు. ప్రభుత్వం యొక్క ఈవిధమైన వైఖరి కారణంగా రైతులు సకాలంలో సహాయం పొందలేకపోవడం కంటే దురదృష్టం ఏముంటుందో ఒకసారి ఆలోచించవలసిందిగా తమ ద్వారా మనవి చేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారు తమ వ్యక్తిగత ప్రచారం పైననే ఎక్కువగా దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. కర్షక విజ్ఞాన సదస్సుల పేరిట ఎంత డబ్బు దుర్వినియోగం జరిగిందో. కనీసం అంత డబ్బు కూడా రైతులను ఆదుకోవడంకోసం వెచ్చించకపోవడం దురదృష్టకరం. కర్షక విజ్ఞాన సదస్సుల పేరుతో రైతులను విజ్ఞానవంతులను చేయాలని అన్నారు. ఏమి సాధించారు ముఖ్యమంత్రిగారు? రైతులు విధిలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నా, ఈ ప్రభుత్వం తగు చర్యలను చేపట్టలేదు. గత్యంతరంలేని పరిస్థితుల్లో రైతులు ఆత్మహత్యలకు పూనుకునే పరిస్థితి దాపురించిందంటే, ప్రభుత్వం యొక్క బాధ్యతారాహిత్యం తేటతెల్లం అవుతుంది. ఈనాడు ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో ఒకవైపు అనావృష్టి, మరొకవైపు వడగళ్ల వానలు, అంతేకాదు చివరకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువ నీరు యింకి పోవడంవల్ల తెలంగాణా ప్రాంతపు రైతాంగం దుర్భర పరిస్థితులను ఎదుర్కోవడం జరుగుతోందని చెప్పక తప్పదు. శీతాకాలపు సమావేశాల సదర్భంగా ఈ విషయాలను సభ దృష్టికి తీసుకురావడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీ తరఫున, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి చతురానన్ మిశ్రాగారు వైదరాబాదు పర్యటనకు

వచ్చినప్పుడు వారిదృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. ఒక్క రైతు లేదా రైతుకూలీ ఆత్మహత్య చేసుకున్నా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలనీ, ఆ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని వారు చెప్పడం జరిగింది. ఇన్ని ఆత్మహత్యలు జరిగినప్పటికీ, కేవలం పార్లమెంట్ ఎన్నికలు ప్రకటించిన తరువాత మాత్రమే ప్రభుత్వం స్పందించి, ప్రజలు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని నిలదీస్తారనే భావంతో కొన్ని కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఎన్నికలు ప్రకటించిన తరువాత మాత్రమే ముఖ్యమంత్రి వరంగల్ పర్యటన చేపట్టి, అప్పుడు మాత్రమే చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా యివ్వడం జరుగుతుందని ప్రకటించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చేది ఏమంటే ఎక్స్‌గ్రేషియాతోబాటు పంటలను కాపాడడంకోసం పెస్టిసైడ్స్ కూడా ఉచితంగా సరఫరా చేస్తామని చెప్పినందున నాణ్యమైన పెస్టిసైడ్స్ సరఫరా చేయవలసిందిగా కోరుతున్నాము. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ పక్షాన రెడ్యానాయక్‌గారు, నేను, వరంగల్ జిల్లా పర్యటన చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను కూడా కలవడం జరిగింది. 'ముఖ్యమంత్రిగారు ఉచితంగా పెస్టిసైడ్స్‌ను సరఫరా చేస్తామని చెప్పారు. ఇస్తున్నారా' అని అడిగితే అటువంటి ఉత్తర్వులు ఏవీ తమకు అందలేదని జిల్లా కలెక్టర్‌గారు తెలిపారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోండి. ప్రభుత్వం చేపట్టిన సహాయక వర్యలపైన ప్రకటన యివ్వడం జరిగింది. కరీంనగర్ జిల్లాకు రూ. 493 లక్షలు పత్తి రైతులను, కంది రైతులను, ఆదుకోవడం కొరకు విడుదల చేసినట్లుగా ప్రభుత్వం చెప్పింది. వారినీ ఒక విషయం అడుగుతున్నాను. రూ. 493 లక్షలు నిజంగానే రైతాంగానికి డిస్ట్రిబ్యూట్ చేసినట్లయితే, ఏ మండలానికి ఎంత విడుదల చేశారు? నేను జిల్లా కలెక్టరుతో మాట్లాడాను. కందిరైతుల ఆత్మహత్యలను అరికట్టడంకోసం వెంటనే డబ్బు పంపిణీ చేయవలసిందిగా కోరగా కందిని అంతర్ పంటగా మాత్రమే వేస్తున్నారు. అలా కాకుండా పూర్తి పంటగా కందిని వేసినప్పుడు మాత్రమే డబ్బు యివ్వడం జరుగుతుంది' అని జిల్లా కలెక్టర్ తెలిపారు. రూ. 493 లక్షలు కాదు కదా కనీసం కోటి రూపాయలు కూడా యింతవరకు పంపిణీ చేయడం జరగలేదని తమద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. దయాకరరావు:– యిచ్చారండీ.

(సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– మిత్రులు దయాకరరావుగారికి ఉత్సాహం వుంది. ముఖ్యమంత్రిగారు వారిని రెవిన్యూ శాఖామంత్రిని లేదా వ్యవసాయ శాఖా మంత్రిని చేసినా మాకు అభ్యంతరంలేదు. కానీ వాస్తవాలను గ్రహించవలసిందిగా కోరుతున్నాను. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ వారికి రైతుల పట్ల ప్రేమలేదనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీవారు అనేక పర్యాయాలు ముందుకు వచ్చి రైతులకు జరుగుతున్న అన్యాయాలను గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆ విషయం వారు గమనించాలి.

శ్రీ కె. శ్రీహరి:– మీ పార్టీ వారికంటే ముందు ముఖ్యమంత్రిగారు పర్యటనలు చేశారు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, 29-11-97 తేదీనాడు యిదే సభలో ప్రశ్నోత్తరాలపై చర్చ జరిగినప్పుడు, కరీంనగర్ జిల్లాలో ఆరు మాసాల్లో ఆరుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు, రైతులు దుర్భర పరిస్థితులను ఎదుర్కుంటున్నట్లు తెలపడం జరిగింది. రైతులను ఆదుకోవడంకోసం ఎక్స్‌గ్రేషియా ప్రకటించవలసిందిగా సభాముఖంగా కోరడం జరిగింది. వారు అక్రమంగా పేలుడు పదార్థాలు నిల్వ చేసిన వారిని ఆదుకోవడం కోసం మానిన చొరవ చనిపోయిన రైతుల కుటుంబాలను ఆదుకోవడానికి చూపించలేక పోయారు. ఇంతకంటే దురదృష్టం ఏమయినా వుందా అని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వరంగల్ జిల్లా పర్యటనను చేపట్టింది కేవలం పార్లమెంట్ ఎన్నికల తేదీని ప్రకటించిన తరువాత మాత్రమే. ప్రజలు నిలదీయబోతున్నారనే భావన కలిగిన తరువాత మాత్రమే వారు వరంగల్ పర్యటన చేపట్టారు.

(అంతరాయం)

వాస్తంగా రాష్ట్రంలో 300 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం 149 పేరున్న మాత్రమే. వారిలో ప్రభుత్వ సహాయం పొందిన వారు 80 మంది మాత్రమే. మిగతా 69 మందికి ఎక్స్‌గ్రేషియా చెల్లించే విషయంలో విచారణ పేరుతో జాప్యం చేస్తున్నారు. రైతులకు సహాయంగా యిచ్చే లక్ష రూపాయల విషయంలో యింత జాప్యం ఎందుకు? వారు పంపిణీ విషయంలో కూడా వ్యత్యాసం చూపించారు. యివ్వదలచుకున్న వారికి అర్హులు కాకపోయినా యిచ్చారు.

మిషన్ర్ స్పీకర్:- త్వరగా కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, కొన్ని సందర్భాల్లో అర్హులైన వారికి యివ్వలేదు. ప్రకటనలతో కాలం వెళ్లబుచ్చవద్దని వారిని కోరుతున్నాను. రైతులను ఆదుకోవడంకోసం చేపట్టవలసిన చర్యల మీద దృష్టిని కేంద్రీకరించవలసిందిగా కోరుతున్నాను. ముఖ్య
12:10 మంత్రిగారు కరీంనగర్ జిల్లాకు వచ్చారు. కరీంనగర్ జిల్లాకు రైతాంగాన్ని,
మ. ఆదుకోవడంకోసం ముఖ్యమంత్రి వచ్చారు. ముఖ్యమంత్రిగారు కరీంనగర్ జిల్లాకు వచ్చిన సందర్భంగా ప్రకటించిన రాయితీలలో ఏ ఒక్క రాయితీ అయినా అమలు జరిగిందేమో గుండెమీద చెయ్యి వేసుకొని చెప్పమనండి. వారు 400 ట్రాన్స్‌ఫార్మర్లను ప్రకటించారు. రైతులను ఆదుకోవడంకోసం మూడు వేల విద్యుత్ కనెక్షన్స్ యిస్తామని అన్నారు. కానీ ఒక్క కనెక్షన్ కూడా యివ్వలేదు. రైతులను ఆదుకోవడం కోసర 50 వేల విద్యుత్ కనెక్షన్స్ యిస్తాము అని పార్లమెంట్ ఎన్నికలకు ముందు ప్రకటించారు. ఎన్నికలు కూడా జరిగాయి. 50 వేల కనెక్షన్స్ ప్రకటించడం తప్ప కనీసం 5 కనెక్షన్స్ కూడా యివ్వలేదు. ఇంతకంటే దురదృష్టం ఏమి వుంటుంది?

మిషన్ర్ స్పీకర్:- త్వరగా ముగించండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు కేవలం ప్రకటనలకు పరిమితం కాకుండా రైతులను ఆదుకోవడంకోసం చర్యలు చేపట్టవలసిన అవసరం వుంది. ఈవాడు పెస్టిసైడ్స్

కంట్రోల్‌పై నియంత్రణలేదు. నియంత్రణ పెట్టండి. ఈనాడు పురుగు మందుల్లో కల్తీ వుండడమే కాకుండా ధరలపై అదుపు కూడా లేకపోవడంవల్ల వ్యాపారస్థులు విపరీతమైన ధరలకు కల్తీ పురుగు మందులను అమ్మడంవల్ల రైతులు నష్టపోతున్నారు. పురుగు మందుల కల్తీ, మందు బస్తాల్లో కల్తీ, ఎరువుల్లో కల్తీ, చివరకు ప్రభుత్వం కూడా కల్తీ అయింది. ఇంతకంటే దురదృష్టం ఏమి వుంటుంది?

(అంతరాయం)

వర్షాకాలం వర్షంపడదు. శీతాకాలం చలివేయదు. కానీ ఎండకాలం మాత్రం విపరీతంగా ఎండలు వుంటున్నాయి. గ్రామాలను సందర్శించండి. చెట్లకు మామిడి పూతలేదు. ఇంత దారుణం ఎప్పుడయినా వుందా? రైతులను ఆదుకోవాలనే చిత్తశుద్ధి వారికి వుందా?

(అంతరాయం)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– యూరియా విషయంలో కూడా జీవన్‌రెడ్డిగారు ఒక మాట చెబితే బాగుంటుంది.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– ఎవరు తప్పు చేసినా చర్యలు చేపట్టడంకోసం ప్రభుత్వం వుంది. నష్టపోయిన రైతులకు రుణాల వడ్డీపై రాయితీ ప్రకటించవలసిందిగా కోరుతున్నాను. రుణాలను రీషెడ్యూల్ చేయడమే కాకుండా కొత్త రుణాలను యివ్వాలి. రాబోయే కాలంలో నాట్లు వేసుకోవడం కోసం చిత్తనాలు, పెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్స్ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్:– రిప్లయ్ ఇచ్చే ది గవర్నమెంట్.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– అధ్యక్షా, నన్ను ముగించనీయండి.

మిష్టర్ స్పీకర్:– మనకు ఎక్కువ టైమ్‌లేదు. కోఆపరేట్ చేయండి. దీని తరువాత గవర్నర్ ప్రసంగంపై చర్చ వుంది. త్వరగా ముగించండి.

శ్రీ జి. జీవన్‌రెడ్డి:– అధ్యక్షా, వెనుకబడిన తెలంగాణా ప్రాంతంలోని రైతాంగం పూర్తిగా విద్యుచ్ఛక్తిపై ఆధారపడి వ్యవసాయం చేయడం జరుగుతోంది. అందువల్ల కరెంట్ సమస్యల విషయంలో రాయితీలు యివ్వమనండి. అప్పుడే రైతులు వ్యవసాయం చేసే పరిస్థితి వస్తుంది. విద్యుచ్ఛక్తిపై పూర్తిగా రాయితీ ప్రకటించడంతోబాటు కొత్త విద్యుత్ కనెక్షన్స్ యివ్వమనండి. తెలంగాణా ప్రాంతంలో ఒక వ్యవసాయ బావిని తవ్వడానికి లక్ష రూపాయలదాకా ఖర్చు అవుతోంది. అంత ఖర్చు పెట్టి బావులు తవ్వుకున్నా విద్యుత్ కనెక్షన్స్‌లేకపోవడంవల్ల వ్యవసాయం చేసుకునే పరిస్థితులు లేక రైతులు బాధపడుతున్నారు. తెలుగుదేశం పార్టీ సమస్యలను రాజకీయం చేస్తోంది. మేము రాజకీయం చేయడంలేదు, సూచనలు మాత్రమే చేస్తున్నాము.

పేజీ
నెం.

7. ప్రభుత్వ తీర్మానము; 304

ప్రత్తి, మిరప మొదల్నైన పంటలను కేంద్ర ప్రభుత్వ పంటల భీమా పథకంలో చేర్చుట గురించి.

(ఆమోదింపబడినది)

8. గవర్నరుగారి ప్రసంగంపట్ల ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై చర్చ. 308

(కొనసాగింపు)

చనిపోయిన రైతుల లిస్టు 149 మంది అని మాత్రమే యిచ్చారు. అందులో కేవలం 80 కుటుంబాలను ఆదుకోవడంకోసం మాత్రమే సహాయక చర్యలను చేపట్టారు. మిగతా 69 కుటుంబాలకు ఎటువంటి సహాయం అందించలేదు. ఆ కుటుంబాలకు కూడా వెంటనే సహాయక చర్యలను చేపట్టండి. చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు కేవలం లక్ష రూపాయలు కాకుండా రెండు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా యిప్పించండి.

మిష్టర్ స్పీకర్:– రిప్లయ్ టు ది చీఫ్ మినిష్టర్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, చాలామంది సభ్యులు రాష్ట్రంలో రైతులు ఎదుర్కుంటున్న సమస్యలమీద, అదే విధంగా యిటీవల ఆత్మహత్యలకు గురి అయిన రైతులపట్ల, వారి సమస్యలపట్ల స్పందించారు. మామూలుగానే కొందరు సభ్యులు వాస్తవ పరిస్థితులను సభ దృష్టికి తీసుకువచ్చారు. కొంతమంది రాజకీయాలు ఎన్ని చేయాలో అన్నీ చేశారు. ఆత్మహత్యల విషయంలో కూడా రాజకీయాలు చేసే పరిస్థితిని కొందరు ప్రదర్శించారు. ఇంతకంటే బాధాకరమైన విషయం మరొకటిలేదని తెలియజేసుకుంటున్నాను. ఏది ఏమైనప్పటికీ రాష్ట్ర ప్రజలంతా వాస్తవాలు తెలుసుకోవాలి. ప్రభుత్వం వీరికి ఏమి చేస్తుందో, ఏమి చేసిందో యిక్కడ కూర్చొని కాకుండా, ఫీల్డ్‌లోకి వెళ్ళి చూస్తే తెలుస్తుందని తెలియజేసుకుంటున్నాను. దురదృష్టం ఏమంటే గడచిన ఒకటిన్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో ఎన్నో సమస్యలు వచ్చాయి. అనావృష్టి తుఫాను వచ్చి భారీ ఎత్తున పంటలను నష్టపోయినాము. కొన్ని జిల్లాలలో వేసిన పంటలను మాత్రమే కాకుండా పెద్ద పెద్ద చెట్లు పడిపోయాయి. కొబ్బరిచెట్లను కూడా నష్టపోయినాము. అనావృష్టి అంతకు ముందెన్నడూ జరగని విధంగా మొత్తం రూ. 142 కోట్లు, క్యాష్ యిన్సూరెన్సు క్రింద రూ. 65 కోట్లు, రిలీఫ్ క్రింద రూ. 77.81 కోట్లు యిచ్చాము. ఇదికాకుండా ఎపి హార్టీ మిటిగేషన్ ప్రాజెక్టు క్రింద వరల్డ్ బ్యాంక్ ద్వారా రూ. 3,800 కోట్లు యిచ్చారు, నాబార్డ్ ద్వారా రూ. 100 కోట్లు కె.యఫ్.డబ్ల్యూ. జర్మనీ గవర్నమెంట్‌ద్వారా హౌసింగ్ కొరకు రూ.50 కోట్లు ఆఫ్ మోస్ట్ ఆఫ్ గ్రాంట్ క్రింద యిచ్చారని తెలియజేసుకుంటున్నాను. ఇదంతా చూస్తే యింతవరకు పిస్టరీలో యింత పెద్ద ఎత్తు ఫండ్స్ మొబిలైజ్ చేసిందిలేదు. ఆ విధంగా యిదివరకెన్నడూ లేని విధంగా ఫండ్స్ మొబిలైజ్ చేశాము. దురదృష్టం ఏమంటే, ఆ తరువాత రాష్ట్రంలో విపరీతమైన కరువు వచ్చింది. 872 మండలాలను కరువు మండలాలుగా డిక్లేర్ చేశాము. క్యాష్ లోన్‌ను మూడు సంవత్సరాలు రీషెడ్యూల్ చేయడం జరిగింది. ఖరీఫ్ సీజన్‌లో వార్మల్‌గా నాట్లు వేసే ఏరియా 81.67 లక్షల హెక్టార్లకాగా కరువు మూలంగా 64.20 లక్షల హెక్టార్లు భూమిలోనే నాట్లు వేయడం జరిగింది. కరువు నివారణ చర్యలు చేపడుతూ వున్నాము. తరువాత కొద్దిగా వానలు పడ్డాయి. రైతులు కాటన్ యితర వాణిజ్య పంటలు వేసుకున్నారు. ఆ విధంగా వేసుకున్న తరువాత మరొకవంక విపరీతమైన వానలు పడ్డాయి. ఎప్పుడైతే కరువు తరువాత విపరీతమైన వానలు పడ్డాయో అప్పుడు పెస్ట్ మొబిలైజ్ అయింది. ఎప్పుడూ ఊహించని విధంగా వారం పది రోజుల్లో కాటన్, కంది మొదలైన పంటలకు పెస్ట్ రావడంవల్ల, రైతులు గమనించుకునే లోపలే పంటలు పోయే పరిస్థితి రావడం విచ్చడిందని తెలియజేసుకుంటున్నాను. దీనికి తోడుగా రైతుల్లో అవగాహన లేకపోవడంవల్ల, పెస్టిసైడ్స్ డీలర్స్ ఎవరు ఏ మందులు చెబితే ఆ మందులు కొనడంవల్ల ఆశించిన ఫలితాలు రాలేదని తెలియజేసుకుంటున్నాను. మీరందరూ

ఒకసారి ఆలోచించండి. ఎన్నికలు వచ్చాయి కాబట్టి సహాయం చేశారని, కావాలని చేశారని ఒకరు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫెయిలయిందనీ అంటున్నారు. పేపర్‌లో కంటిన్యుయస్‌గా రెండు, మూడు రోజులు వార్తలు రాగానే వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడంకోసం పరకాల నియోజకవర్గంలోని నాగారం గ్రామానికి మొట్టమొదట నేను వెళ్లాను. అక్కడకు వెళ్లి వాస్తవ పరిస్థితులను చూశానని మనవి చేస్తున్నాను. ఆ విధంగా గ్రామాలకు వెళ్లినప్పుడు వారందరితో మాట్లాడినప్పుడు వారు చాలా విషయాలు చెప్పారు. పల్లెలు తిరిగి చూశాను. ఫలానా మందు కొట్టండి అని ఎవరు చెప్పారు అని అడిగితే షాపు వ్యాపారి చెప్పినట్లు, మందులు కూడా అప్పుగా యిచ్చినట్లు వారు చెప్పారు. అక్కడి వాస్తవ పరిస్థితులను గమనించిన తరువాత, వ్యవసాయానికి వచ్చి యిమీడియేట్‌గా వార్ ఫూటింగ్‌తో మీటింగ్ పెట్టి రాష్ట్రంలో వున్నటువంటి స్కెంటిస్టులను మొబిలైజ్ చేసి పంటలను చూడవలసిందిగా పంపించాము. వెనుకా ముందు ఆలోచించకుండా ఎంత డబ్బు ఖర్చయినప్పటికీ యిమీడియేట్‌గా మందు కొట్టాలని చెప్పాము. కనీసం మిగిలిన పంటనయినా కాపాడాలనే వుద్దేశంతో ఆ విధంగా చేశాము. ఒక్క కాటన్‌కు మాత్రమే పురుగు మందు కొట్టారని కొందరు, కాటన్‌కు కూడా కొట్టలేదని కొందరు మాట్లాడుతున్నారు. వరంగల్ జిల్లాలో ఏ పంట వున్నప్పటికీ అన్ని పంటలకు పురుగుమందు కొట్టించడం జరిగింది. అనంతపురం జిల్లాలో గ్రౌండ్‌నట్‌కు మందు కొట్టడం జరిగింది. నెల్లూరు జిల్లాలో వరి పైరుకు కొట్టాము. వివిధ జిల్లాలలో పెస్ట్ ఎక్కడయితే వుందో అక్కడల్లా, పెస్ట్‌ను కంట్రోల్ చేయడంకోసం ప్రభుత్వం పెస్ట్ కంట్రోల్ బోర్డ్ చేసింది. రూ. 3 కోట్ల 72 లక్షల రూపాయల ఖర్చుతో పెస్ట్ కంట్రోల్ కొరకు మందులను స్ప్రే చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. అదే మాదిరిగా స్కెంటిస్టులను పంపించి ఎడ్యుకేట్ చేశాము. ఎన్నికలు ఉన్నప్పటికీ రెండు మూడుసార్లు సి-సి-ఐ-తోను, మార్క్‌ఫెడ్‌తోను మీటింగ్సుపెట్టి మార్కెట్‌లోకి వచ్చిన కాటన్‌ను కనీసం 30 లేక 35 శాతం కొనుగోలు చేయమన్నాం. మార్క్‌ఫెడ్‌కు కిసాన్ సెల్‌గా చెప్పాం. కనీసం రూ. 100 లేక రూ. 150 వరకూ ఎక్కువ పెట్టమని చెప్పాం. ప్రతిరోజు బిడ్డింగులో పెట్టకపోతే మిగిలిన వ్యాపారస్తులు వస్తారని, ఎక్కువ డబ్బు వస్తుందని, రూ. 1900 వుంటే దానిని రూ. 2,300 ధరవద్ద స్కెంటిలైజు చేయడానికి కృషి చేశాము. ఈ విధంగా ఈ కార్యక్రమం చేసుకున్నాం.

తరువాత, ఎస్.ఆర్.ఎస్.పి.లో నీళ్లు కావాలంటే యిమీడియేట్‌గా రిలీజు చేయించి మిగిలిన స్టాండింగు క్రాప్పును అదుకున్నాం. అడల్టరేషను, స్పూరియస్ పెస్టిసైడ్సు వంటివాటి విషయంలో కొంతమందిపైన కేసులు పెట్టాం. 26 కేసులు ప్రాసిక్యూషను చేసి, 14 కేసులు కన్‌వీక్టు చేశారు. 36 మందిని కన్విక్టు చేయడం జరిగింది. ఇంతేకాకుండా, మొట్టమొదటిసారిగా ఆరోజు ఎక్స్‌గ్రేషియా గురించి, కేంద్రం యిస్తుందా, లేక రాష్ట్రం యివ్వాలా అని ఆలోచించలేదు. రూ. 1250 పాక్కారు ఒక్కింటికి కాటన్‌కోసం యిమీడియెట్‌గా ఆర్డర్ చేయడం జరిగింది. ఆ విధంగా సహాయం చేశాము. ఈ రోజు ఒకసారి ఆలోచిస్తే, యింతవరకూ పెస్టు ఎప్పుడూ నేషనల్ కెలామిటీలోలేదు. మొదటిసారిగా పెస్టును కూడా నేషనల్ కెలామిటీగా డిక్లేర్ చేయాలని చతుర్వేదుల మిశ్రాగారితో చెప్పడం, వారు కూడా సానుకూలంగా ముందుకు రావడం జరిగింది. ఆ విధంగా డిక్లేర్ చేయించాము. ఈరోజు పెస్టు లార్జ్ స్కేలులో వచ్చినపుడు అది నేషనల్ కెలామిటీగా

వస్తుందని తెలియజేసుకుంటున్నాను. సెంట్రల్ గవర్నమెంటు వారు, ఆర్.బి.ఐ. టీమ్‌ను పంపించి రెండు మూడు జిల్లాలు తిరిగి రిపోర్టు సబ్మిట్ చేశారు. ఈరోజు ఆర్.బి.ఐ. గవర్నరుగారితో మాట్లాడేను పర్సనల్‌గా. ఎన్నికలలో వున్నప్పటికీ ఆర్.బి.ఐ. గవర్నరుతో మాట్లాడటం, కేంద్రప్రభుత్వంతో మాట్లాడి ఋణాలు రీషెడ్యూలు యిప్పించాం. ఇటువంటిది ఎప్పుడూ రాలేదు. రెండు సంవత్సరాల మారటోరియం యిప్పించాం. అదేమాదిరిగా 7 సంవత్సరాల ఋణాలు రీషెడ్యూల్‌మెంటు యిప్పించాం. అంటే ఈరోజు నుంచి 9 సంవత్సరాలు రీషెడ్యూల్‌మెంటు, మారటోరియం పెట్టి రైతులను ఆదుకున్నాం. 4 శాతం వడ్డీ రేటు పెట్టారు. అదే మాదిరిగా పీనల్ యింటరెస్టుగాని, కాంపౌండు యింటరేస్టు గాని ఏమీ లేకుండా పెట్టడం జరిగింది. అదే విధంగా జిల్లాలలో డిస్ట్రిక్ట్ కమిటీలో వారు ఫ్రెనల్మెజు చేసి ఫ్రెష్ లోన్సు క్రాప్సుకు శాంక్షను చేయమని ఆర్.బి.ఐ. డైరెక్షన్సు యివ్వడం జరిగింది. నాబార్డు నుంచి కోఆపరేటివ్సుకు కావాల్సిన లోన్సు కూడా రీషెడ్యూలు చేసి యివ్వమని చెప్పాం. రూ. 1400 కోట్లు మామూలుగా అగ్రికల్చర్ సెక్టారుకు అవుట్‌లే వుండగా, ఈ సంవత్సరం రూ. 2 వేల కోట్లకు పోతున్నాం. ఈ విధంగా కొన్ని మెజర్సు తీసుకోవడమే కాకుండా, ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఒక లక్ష రూపాయలు ఆ రోజు ప్రకటించి, డిస్బర్సుమెంట్ చేశాము. వారి పిల్లలకు స్కూల్సులో ఫ్రీ ఎడ్యుకేషను, ఉండటానికి యిల్లు యిచ్చాము. అదే మాదిరిగా యాంటీ పావర్టీ ప్రోగ్రామ్‌గా లోన్సు యిచ్చి ఆ కుటుంబాలను ఆదుకున్నాం. వరంగల్సులో పెస్టిసైడ్సు టెస్టింగ్ లేబరేటరీ కావాలంటే శాంక్షను చేశాము. కాటన్ రీసెర్చి సెంటరును వరంగల్సులో పెట్టడం జరిగింది. సాయిల్ టెస్టింగ్ లేబరేటరీని ప్రతి ఒక్క మార్కెటింగు కమిటీలో పెట్టి రైతులకు సహకరించి, ప్రతి సంవత్సరం శాంపిలు తీసుకుని ఏ ఏ ఫెర్టిలైజరు వేయాలో చెప్పే యినీషియేటివ్ తీసికోవడం జరిగింది. చాలావరకు సెటప్ చేస్తున్నాం.

కాటన్ గాని, చిల్లీస్‌కుగాని కమోడిటీస్ కార్పొరేషను పెట్టమని, ఈ రోజు టుబాకోకు పెట్టినట్లుగానే క్రాప్సుకు అదే యాంగిల్‌లో పెట్టాలని, ఆరోజు రిక్వెస్టు చేయడం జరిగింది. ఇంతే కాకుండా, ఈరోజు చూస్తే మొత్తం వాణిజ్య పంటలకు ఇన్సూరెన్సు పెట్టమని కేంద్రప్రభుత్వాన్ని రిక్వెస్టు చేశాం. ఇటీవల సెంట్రల్ గవర్నమెంటు నుంచి కమిటీ వస్తే రాబోయే సంవత్సరంలో కాటన్ ప్రైస్ ప్రస్తుం వున్న రూ. 1350 నుంచి రూ.2,250 మినిమం చేయమని కూడా నేను (క్వింటాలు ఒక్కింటికి) రిక్వెస్టు చేస్తే, అది కూడా కన్సిడరు చేస్తున్నారు.

రంగారెడ్డి, మహాబూబునగరు జిల్లాలలో రెడ్‌గ్రాం రైతులు బాధలు పడుతూవుంటే హెక్టారు ఒక్కింటికి పెయ్యి రూపాయలు సహాయం చేశాము. డిస్బర్సుమెంట్ కూడా చేశామని తెలియజేసుకుంటున్నాను. విజయనగరం జిల్లాలో మెస్తా రైతులు దెబ్బతింటే రూ. 2 కోట్ల 94 లక్షలు ఎక్స్‌గ్రేషియాగా రిలీజ్ యిచ్చాము. రిలీజు చేసి డిస్బర్సుమెంట్ కూడా చేశాం. కొత్తగా పంటలు వేయాలంటే రూ. 500 ఋణాలు యిచ్చాం. జూట్ కార్పొరేషన్‌తో మాట్లాడి ఎప్పటికప్పుడు కొనడంకోసం ఏర్పాటు చేశాం. ఇంతేకాకుండా, కృష్ణాపురం ఆలేరులో నేను ఎన్నికలలో వుండి యింతకుముందు నేషెడ్ కొనాల్సింది మొదుకూరులో కొనకపోతే నాలుగైదు సార్లు ఫోనుచేసి, అవసరమైతే మార్కెఫెడ్‌ను కొనమని చెప్పి,

రూ. 1200 క్వింటాల్‌కు ఇచ్చి కొన్నాం. అదేమాదిరిగా ప్రకాశం, నెల్లూరు, పశ్చిమ గోదావరి జిల్లాలో టుబాకో గురించి అప్పటి మంత్రి బుర్రా రామయ్యగారిని ఎలక్షన్లు ఉన్నప్పటికీ ఢిల్లీకి పంపించి, శాంక్షను చేసే వరకూ రావద్దని చెప్పి రూ. 3 కోట్ల 96 లక్షలు టుబాకో బోర్డు ద్వారా ఫార్మర్స్‌కు యిప్పించాము. వెస్ట్ గోదావరి జిల్లాలో టుబాకో సమస్య వస్తే రూ. 1 కోటి 39 లక్షలు ఖర్చు పెట్టే కేంద్రం యివ్వనని అన్నప్పటికీ రాష్ట్రప్రభుత్వం యిస్తున్నామని యిమీడియేట్‌గా చేయమని ఈ డబ్బు కూడా పెట్టాము. ప్రకాశం జిల్లాలో రూ. 12 కోట్లు టుబాకో ఫార్మర్స్‌కు లోన్సు యిచ్చాం. ఈ రోజు యిండివిడ్యువల్ బారోయింగు రూ. 20 వేలు వుంటే ఆప్కాబ్ ద్వారా రూ. 30 వేలును పెంచాము. బ్యాంక్సు నుంచి ఫార్మర్స్‌కు యిచ్చే రూ. 30 వేలును రూ. 40 వేలకు చేయించాము. ఎఫ్.సి.ఐ. ద్వారా మొక్కజొన్న విషయంలో కరీంనగరు, నిజామాబాదు జిల్లాలలో ఎప్పటికప్పుడు మాట్లాడి అవి మార్కెట్‌లోకి రాగానే కొనే విధంగా చేశాము. ఇదే కాకుండా, ప్యాడీ విషయంలో నెల్లూరులో రూ. 30 లక్షలు పెట్టి పెస్ట్ కంట్రోల్ శాంక్షను చేయడం జరిగింది.

తర్వాత, మొట్టమొదటిసారిగా ఎలుకలు విపరీతంగా వున్నచోట రూ. ఒక కోటి ఎనబది లక్షలు పెట్టి మెజర్సు తీసుకున్నాం. ఫ్లడ్సు వచ్చి ప్యాడీ తడిసిపోతే బాయిల్డ్ రైస్, రారైస్ విషయంలో నాబార్డు నారమ్మును ఎగ్జంప్ట్ చేయించాము. ఇంతవరకూ ఎప్పుడూ చేయలేదు. ఆ విధంగా 5 లక్షల టన్నుల రా రైస్ కొనడంకోసం, 1.33 లక్షల టన్నుల బాయిల్డ్ రైస్‌కు టోటల్‌గా నారమ్ము ఎగ్జంప్ట్ చేసి ఎక్స్‌పోర్ట్ పర్మిట్సు యిచ్చి రైతులను ఆదుకున్నారు. ఈరోజు మొత్తంగా మాస్క్ సీడ్సుకోసం సుమారు రూ. 18 న్నర కోట్లు 50 శాతం సబ్సిడీతో యిచ్చాము. కొన్ని చోట్ల సీడ్సు సరిగ్గా లేవని చెప్పారు. వాస్తవంగా ప్రభుత్వం ఒక మంచి ఉద్దేశంతో చేసింది. ఎవరైనా క్రిందిస్థాయిలో సరిగ్గా చేయలేకపోతే, వాస్తవాన్ని కాదనను, ఎక్కడో ఒకచోట వుంటే ప్రభుత్వ చిత్తశుద్ధినే శంకిస్తే బాధ కలుగుతుంది. రూ. 18 న్నర కోట్లు ఖర్చు చేసి సిన్సియర్‌గా చేశాము. అదే విధంగా, గోదావరిలో రూ. 69 కోట్లు యిన్సూరెన్సుకు వచ్చింది. ఇప్పుడు కూడా ఆ సమస్య వుంది. ఆ ఇన్సూరెన్సు స్కీము విషయంలో ఫ్లెట్ చేస్తున్నాము. వచ్చే విధంగా కృషి చేశాము. కర్షక విజ్ఞాన వేదికలు పెట్టాము. రైతులలో అవేర్‌నెస్ తెచ్చాము. మార్కెట్ కమిటీలు కేంద్రంగా చేసుకుని ట్రైనింగు ప్రోగ్రాములు కంటిన్యూ చేస్తున్నాము. సాయిల్ టెస్టింగ్ ఎక్విప్‌మెంటు మార్కెట్ కమిటీలలో పెడుతున్నాం. ట్రైనింగు యిస్తున్నాం. స్టాఫ్‌ను పంపిస్తున్నాం. పంటలు ఎప్పుడెప్పుడు వేయాలో అవేర్‌నెస్ తీసుకురావడం కోసం, చైతన్యం తీసుకురావడం కోసం ఈ ప్రోగ్రాం కంటిన్యూ అవుతుంది.

రాష్ట్రంలో అగ్రికల్చర్ స్టాఫ్ వున్నారు. ఇది ఈ రోజు వచ్చింది కాదు. ఎప్పటినుంచో ఎక్స్‌టెన్షన్ మరచిపోయారు. మరచిపోయి వేరే పనులు చేసే పరిస్థితికి వచ్చారు. యిల్లాంటి వారిని మళ్లీ అగ్రికల్చర్‌లో ఎక్స్‌టెన్షన్ చేసే విధంగా మార్కెట్ కమిటీలు కేంద్రంగా చేసుకుని ఈ పని ప్రారంభించామని మీకు తెలియజేసుకుంటున్నాను.

12:30 మ. అదేవిధంగా రెవిన్యూ డివిజన్‌వైజ్‌గా మార్కెట్ కమిటీలు పెట్టి వాటిద్వారా క్యాప్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహింపజేసి వీటిని అభివృద్ధి చేయాలని అనుకొంటున్నాము. సుమారు 30 కోట్ల డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్‌కు ఖర్చు చేయడం మాత్రమే కాకుండా స్మాల్ అండ్ మార్జిన్ ఫార్మర్స్‌కు నూటికి నూరు శాతం సబ్సిడీ ఇస్తున్నాము. సేల్స్‌ట్యాక్స్ ఎత్తివేయడం జరుగుతుంది. ట్రాక్టర్లపై ఇంతకుమునుపు 8 శాతం సేల్స్‌ట్యాక్స్ ఉంటే దానిని 4 శాతానికి తగ్గించాము. రాబోయే పది సంవత్సరాల కాలంలో దీర్ఘకాలిక ప్రణాళికగా రాష్ట్రం మొత్తంమీద వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్‌కు 4 వేల కోట్ల ఖర్చు చేయాలని నిర్ణయించాము. కొంతమంది మాట్లాడుతూ వాటర్ టేబుల్ పెరగలేదు. కాబట్టి ఇది చేస్తే లాభం లేదని చెప్పారు. దీనికి ఒక ప్రణాళిక తయారుచేశాము. రాబోయే పది సంవత్సరాలలో రాష్ట్రం మొత్తం కవర్ చేస్తాము. ఈ సబ్జక్ట్‌లో బాగా అవగాహన ఉన్న అన్నా హజారే, మోహన్‌ధారేలను నెలకు ఒకసారి వచ్చి మోటివేషన్ చేయాలని కోరాము. నిధుల కొరతలేదు. తప్పకుండా చేయిస్తామని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ పెట్టాము. మొత్తం పది వేల కమిటీలు పెట్టాము. ఇవి కొన్ని జిల్లాలలో చాలా బాగా పనిచేస్తున్నాయి. డబ్బులు కూడా ఇస్తున్నాము. వాటర్ రేటు పెంచామని చాలామంది మాట్లాడారు. వాటర్ రేటు పెంచి వాటర్ యూజర్స్ అసోసియేషన్‌కే ఇస్తున్నాము. ప్రభుత్వం వారికి డబ్బు ఇవ్వబట్టి వారు కాలువలు, డ్రెయిన్లు, త్రవ్వుక్కుంటున్నామని చెప్పారు. కంట్రాక్టర్ల వ్యవస్థ పోయి వారినే చేసుకోమని చెప్పాము. పవర్ విషయం కూడా 1, 2 మాట్లాడుతూ ఇంతకు మునుపుకంటే కూడా, ముఖ్యంగా కోదండరెడ్డిగారు చాలా ధారాళంగా మాట్లాడారు. సబ్సిడీ రేట్స్ పెంచారని అన్నారు. ఇవి 1992లో పెంచారు. ఈ రోజువున్న రేట్లు మీరు పెంచినవే. కరంటు టారిఫ్ గురించి చాలామంది ధారాళంగా ఉపన్యాసం చేశారు. ఇది కూడా 92లో మీరు పెంచినదే. 96లో విధిలేని పరిస్థితిలో మేము పెంచాము. అసెంబ్లీలో మీరు మాట్లాడితే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ఈ రెండు మీరు తీసుకొన్న నిర్ణయాలే. 96లో మేము విధిలేని పరిస్థితిలో పెంచాము. పవర్ సప్లయి బెటర్‌గా ఇస్తున్నాము. ఇంతకుమునుపు అసెంబ్లీ సమావేశాలు అయితే పవర్ డిస్ట్రిబ్యూషన్ సమస్య తప్ప ఇంకొకటి ఉండేది కాదు. ఆ పరిస్థితిని మెరుగుపరచాము. పంటలు ఎండిపోకుండా వీలయినంతవరకు కాపాడుతున్నామని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం 50 వేల కనెక్షన్లు ఇస్తామని చెప్పాము. కొన్ని ప్రారంభించాము. మెటీరియల్ ప్రొక్యూర్ చేస్తున్నాము. తప్పకుండా 50 వేల కనెక్షన్లు ఇచ్చి తీరుతాము. కొందరు 80 వేలని మాట్లాడుతున్నారు. ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు నమ్ముతారు అని భావిస్తున్నారుగానే నేను చాలా సందర్భాలలో ఫిగర్స్ కూడా చెప్పాను. కొత్తగా ఇచ్చే సర్వీసు కనెక్షన్లకు వెయ్యి రూపాయలు కట్టాలి, అంతకంటే ఎక్కువ అడిగితే కట్టవద్దు. ఎన్ని కష్టాలున్నా వేరే రాష్ట్రాలనుండి కొని 9 గంటలు పవర్ ఇస్తున్నాము. ఈ సంవత్సరం 12 వందల కోట్ల రూపాయల డెఫిసిట్ వస్తున్నది. రైతుల కష్టాలను పరిస్థితులను అర్థం చేసుకొని ఏమాత్రం పెంచకుండా ముందుకు పోతున్నామని తెలియజేస్తున్నాను. రాబోయే రోజులలో రైతులపై అదనంగా భారం పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. అగ్రికల్చర్ సెక్టారును స్ట్రీమ్‌లైన్ చేయడం కోసం 'అగ్రికల్చర్ టెక్నికల్ ఫైనాన్స్ కార్పొరేషన్'ను పెట్టడం జరిగింది. అది కనుక వస్తే అగ్రో బేస్డ్ పరిశ్రమలకు ఎక్కువ ఆర్థికసహాయం చేయడానికి ఉపయోగపడుతుంది. ఇది

వ్యవసాయపరంగా ఎంతో ఉపయోగపడుతుంది. దీనిని పెస్ట్ కంట్రోల్, బయోటెక్నాలజీవంటి వాటికి ఉపయోగించి ప్రయోజనం పొందవచ్చు. ఈరోజు రాష్ట్రంలో వ్యవసాయానికి బ్యాంకులు, కోపరేటివ్ సొసైటీలు 20 శాతం మాత్రమే లోన్లు ఇస్తున్నారు. మిగిలినవి ప్రైవేటు లెండర్స్‌వద్ద తెస్తున్నాము. వారు 2, 3, 4 రూపాయల కాంపౌండ్ ఇంటరెస్ట్‌కు ఇస్తున్నారు. ఆ విధంగా రైతులు బాధ పడుతున్నారు. ఇటీవల బ్యాంకర్స్ మీటింగ్‌లో చెప్పారు. ఆర్.బి.ఐ. గవర్నరుతో కూడా మాట్లాడడం జరిగింది. కోపరేటివ్ సెక్టారుద్వారా ఎక్కువ లోన్లు ఇవ్వాలని కోరాము. అనాధరైజ్డ్ ప్రైవేటు లెండర్స్‌కు సంబంధించి మనం ఒక బిల్ పెడుతున్నాము. అది ఇంప్లిమెంట్ చేసుకోడానికి అవకాశం ఉంది. అది ఇమీడియట్‌గా ఇంప్లిమెంట్ చేస్తే రాబోయే రోజులలో ప్రైవేటులెండింగ్ పూర్తిగా పోయి రైతులు ఇబ్బంది పడతారనే వాదన ఉంది. దీనికి సంబంధించి రైతులలో ఎవేర్‌నెస్ రావాలి. దీనిపైన కూడా మనం డిస్కస్ చేయాల్సిన అవసరం ఉంది. ఆల్టర్నేటివ్ ఫెనాన్స్ ప్రొవైడ్ చేసి యాక్షన్ తీసుకొందాము. అవసరం అయితే జిల్లా లెవెల్లో కూడా డిబేట్ చేయించి దానిపై నిర్ణయం తీసుకొందాము. రైతులు ప్రస్తుతం ఇబ్బందులలలో ఉన్నారు. దీనిపై ఏవిధంగా చేయాలో ఖచరల్‌గా చెప్పారుగానీ కాంక్రీట్‌గా ఎవరూ సజెషన్ ఇవ్వలేదు. స్పెసిఫిక్‌గా చెబితే దానిపై ముందుకు పోవడానికి అవకాశం ఉంటుంది. పెస్టిసైడ్స్‌ను చాలావరకు కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇక మీనిమం ప్రైస్ చూస్తే 95-96 లో 14 వందల నుండి ఉన్న 1970 వరకు ఉండేది. 96-97లో 16 వందల నుండి 2100 ఉండేది. 97-98లో 19 వందల నుండి 2350 వరకు సెంటిల్మెంట్ అయింది. కొంతవరకు బెటర్ ప్రైస్ వచ్చింది. 96-97లో 18.49 లక్షల బేళ్ల ప్రొడక్షన్ వచ్చింది. సుమారు 10 లక్షల హెక్టారులలో కాటన్ వేశారు. 97-98 కి కాటన్ వేసిన ఏరియా రెండు లక్షల హెక్టారున్ తగ్గింది. ప్రొడక్షన్ మాత్రం 18 1/2 లక్షల నుండి 13 1/2 లక్షలకు పడిపోయింది. వరంగల్‌లో చూస్తే 96-97లో 1 లక్ష హెక్టారులలో వేస్తే ఈ సంవత్సరం 1.23 హెక్టారులవరకు వెళ్ళారు. 96-97లో ఉత్పత్తి 2.25 లక్షల బేళ్లు ఉంటే ఈ సంవత్సరం 1.85 కు తగ్గిందని ఎస్టిమేటెడ్ ఫిగర్స్ తెలియజేస్తున్నాయి. ఇకపోతే డబ్బులు ఇవ్వలేదని అన్నారు. మేము ఎలక్షన్‌కోసం చేయలేదు. ఎలక్షన్ అయిపోయినా కంటిన్యూ చేస్తున్నాము. వాస్తవానికి ఎలక్షన్ ఉంది కనుక ఉద్ధృతంగా ఇవ్వలేక పోయాము. దీనిని స్పీడప్ చేస్తున్నాము. బాధితులకు రిలీఫ్ వస్తుందని తెలియ జేస్తున్నాను. ఇప్పటికి మొత్తం వరంగల్ జిల్లాకు 15, 16 కోట్లు ఇచ్చాము, కరీంనగర్ జిల్లాకు 5 కోట్లు, ఆదిలాబాద్‌కు 5 కోట్లు, రంగారెడ్డి జిల్లాకు 3.5 కోట్లు, మహబూబ్‌నగర్ జిల్లాకు 3.34 కోట్లు, విజయనగరం జిల్లాకు 2.94 కోట్లు మొత్తం 35.41 కోట్లు రిలీజ్ చేశాము. 23 కోట్లు డిస్ట్రిబ్యూట్ చేశాము. 3 లక్షల 54 వేల 692 మంది రైతులు ఇందులో కవర్ అయ్యారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నేషనల్ కలామిటీ ఫండ్ నుండి వచ్చిన 179 కోట్లు ఇంకా ఉంది. 165 కోట్లు ఇందులో ఖర్చు చేశాము. మిగిలింది డ్రింకింగ్ వాటర్ ఇవ్వడం జరిగింది. ఇదికాక ఆదిలాబాద్ జిల్లాకు 10 కోట్లు రిలీఫ్ ఇవ్వాలి. వరంగల్ జిల్లాకు అదనంగా 5 కోట్లు కావాలి. వెస్ట్ గోదావరి, ఈస్ట్ గోదావరి, ఖమ్మం జిల్లాలకు పొగాకు కొరకు 5 కోట్లు కావాలి. గుంటూరు జిల్లాకు కూడా ఇంకొక 25 కోట్లు అవసరం అవుతుందని తెలియజేస్తున్నాను. ఎంతయినా సరే రైతులకు ఇచ్చి ఆదుకొంటామని తెలియజేస్తున్నాను. మీర్పికి మార్కఫెడ్‌ద్వారా

రూ. 2250కు ఆఫర్ ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం రేటు కూడా పెంచి ప్రొక్యూర్ చేశాము. అయినా కూడా కొన్ని కోట్ల రూపాయల నష్టం వచ్చే పరిస్థితి ఉంది. అయినా కూడా దీనిని కంటిన్యూ చేస్తామని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మీరు ఈ విధంగా అంటారనే ఉద్దేశ్యంతో పేర్లు, అడ్రసులతోసహా 149 మంది వివరాలు మీరు ఇచ్చాను. 89 మందికి ఎక్స్‌గ్రేషియా పే చేశాము. దీనిని మొన్న కూడా రెవ్యూ చేశాను. ఇంకా 60 మందికి చేయాలి. ఇందులో కొంతమంది ఇల్‌హెల్త్ వలన 10 మంది, బిజినెస్‌లో ఫెయిల్యూర్ వలన 2, ఫ్యామిలీ డిస్‌ప్యూట్స్ అంటే ఎమోషనల్ డిస్టర్బెన్స్ అంటే భార్యను భర్త మర్డర్‌చేసి ఆత్మక్షోభతో, సిక్‌నెస్‌తో గానీ కుటుంబ సభ్యులు చనిపోతే ఆ సిక్‌నెస్‌తో 22 మంది చనిపోయారు. చెడు అలవాట్లతో 9 మంది, పాము కాటుకు గురయి 1, పెండింగ్ మర్డర్ కేసు ట్రయల్‌లో వుంటే ఒకతను ఆత్మహత్య చేసుకొని 12.40 మ. చనిపోయారని ఈ విధంగా 60 మంది పేర్లు నావద్దకు వచ్చాయి. మళ్లీ నేను ఇవన్నీ కూడా ఆలోచిస్తున్నాను. ఇక్కడ కొంతమంది మాట్లాడుతున్నారు, అన్నీ మా కార్యకర్తలకే ఇచ్చుకున్నాము, లేకపోతే తెలుగుదేశంపార్టీ సానుభూతిపరులకే ఇచ్చారని బ్లేమ్ చేసే పరిస్థితికి వచ్చారు. నేను కాని మొత్తం రిలీఫ్ ఇవ్వమంటే మళ్లీ మావాళ్లకే ఇచ్చామంటారని, కలెక్టర్ రిపోర్టులకు వ్యతిరేకంగా ఇచ్చామని అంటారని, మళ్లీ ఒకసారి క్వాస్ పెటిషికేషన్‌కు పంపించాను. కలెక్టర్లనందరినీ పర్సనల్‌గా వెరిఫై చేయించమని చెప్పాను. పూర్తి బాధ్యత మీ మీద వుంటుంది, తప్పకుండా యాక్షన్ తీసుకోమని చెప్పాను. మళ్లీ ఒకసారి చూడమని చెప్పాను. వారం, పది రోజులలో రిపోర్టురాగానే యాక్షన్ తీసుకుంటాము.

నిన్న ఆత్మహత్యల విషయంలో వేరే రాష్ట్రాల గురించి చెబుతూ కొంతమంది కామెంట్ చేసారు. కేరళలో సి.ఎం.గారే ఒప్పుకున్నారు. 1250 మంది గడచిన 20 నెలలలో ఆర్థిక సంక్షోభాలవల్ల – రైతులని చెప్పలేదు కాని – చనిపోయారని చెప్పారు. అందులో కొంతమంది రైతులు కూడా వుంటారని అనుకుంటున్నాను.

మన రాష్ట్రంలో 1996, 97, 98 డాటా చూస్తే, వరంగల్లులో జనవరి 1995లో 69 మంది, జనవరి 1996లో 80 మంది, జనవరి 1997లో 80 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. 1998లో 92 మంది ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. ఈ ఫిగర్స్ చూస్తే ప్రతి ఒక్క సంవత్సరమూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ సంవత్సరం మనకు వచ్చిన బాధ, రైతులలో 'డిస్ట్రెస్' వచ్చింది, బాధలు వచ్చాయి. బాధలు వచ్చినపుడు ఎక్కువమంది అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ ఫిగర్స్ అన్నీ కోట్ చేయాలని చెప్పడంలేదు కాని, డిపార్ట్‌మెంట్‌లో ఫిగర్స్ వున్నాయి, మెయిన్‌టెయిన్ చేస్తున్నామని మనవి చేసుకుంటున్నాను.

చనిపోయినవన్నీ కూడా ఆత్మహత్యలనడం మంచిది కాదు. 'హ్యానిక్' క్రియేట్ చేసి మన రాష్ట్రంలో ఏదో జరిగిపోతోందని చెప్పడం కరెక్ట్‌కాదు. మనం రైతులను

ఆదుకోవాలి, ధైర్యం చెప్పాలి కాని, చనిపోతున్నారు, చనిపోతున్నారని చెప్పడం మంచిది కాదు; రాజకీయ పార్టీలు కాని, లేకపోతే సమాజంలో అందరమూ కూడా రైతులు ఆత్మహత్యలకు పాల్పడకుండా ధైర్యాన్ని చెప్పి వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించవలసిన అవసరం వుందని తెలియజేసుకుంటున్నాను·

కొంతమంది అన్నారు; రిలీఫ్ అంతా పెద్ద ఫార్మర్స్‌కే ఇచ్చారని; మేము ఒకేమాట చెప్పాను; 5 ఎకరాల కంటే తక్కువ భూమి ఎవరైతే కలిగి వున్నారో వారందరికీ రిలీఫ్ ఇవ్వమన్నాను· 5 ఎకరాలు వుండే వ్యక్తి పెద్ద ఫార్మర్ క్రిందకు రాడు; అటువంటి వారికి ఇవ్వమని, స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కి ఇవ్వమని చెప్పాను;

వరంగల్లు జిల్లాలో స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు 1,62,000 మందికి రిలీఫ్ ఇచ్చాము; అదర్ గ్రూప్స్‌కు 5 ఎకరాల వరకూ వుండే వారికి 59,590 మందికి ఇచ్చాము· ఒకరిద్దరు మాట్లాడుతూ పెద్దవారికే ఇచ్చారు, పేదవారికి ఇవ్వలేదని మాట్లాడుతున్నారు; 5 ఎకరాలకు పైబడిన వారికి ఈ బెనిఫిట్ ఇవ్వలేదు; కరీంనగర్ స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ 48,000 మందికి ఇచ్చాము; ఆవిధంగా వరంగల్లు జిల్లా మొత్తం చూస్తే రూ·15·61 కోట్లు స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు ఇచ్చాము· అదర్ ఫార్మర్స్‌కు రూ·4·93 కోట్లు ఇచ్చాము;

మొట్టమొదటసారిగా కొన్ని డెసిషన్స్ తీసుకున్నాము· పెస్ట్ ఎటాక్‌ను నేషనల్ కాలామిటీలో ఇన్‌క్లూడ్ చేయించాము; ఆర్·బి·ఐ·, నాబార్డు ద్వారా ఫార్మర్స్‌కు 2 సంవత్సరాలకు మారటోరియం ఇప్పించాము· ఎక్స్‌పెరిమెంటల్ క్రాప్ ఇన్‌సూరెన్సు చూస్తే చతురానన్ మిశ్రాగారు కేంద్రమంత్రిగా వున్నపుడు మహబూబ్‌నగర్, ప్రకాశం జిల్లాలలో పిలేట్‌ను ఒక యూనిట్‌గా తీసుకుని క్రాప్ ఇన్‌సూరెన్సు వర్తింపజేయడం జరిగింది; అది ఇంప్లిమెంటేషన్ అవుతోంది· ఇప్పటివరకూ మొత్తం రూ· 64·00 కోట్లు క్రాప్ ఇన్‌సూరెన్సు క్రింద వచ్చింది· ఇదేకాకుండా సుమారు 65·00 కోట్లకు పైన ఫెర్టిలైజర్స్ సబ్సిడీ కాని, సీడ్స్‌పైన సబ్సిడీకాని, మిగిలిన రిలీఫ్ కాని తీసుకున్నాము· ఎక్కడ సమస్య వుంటే ఈ ప్రభుత్వం అక్కడకు పోయింది; నేరుగా నేనే పోయాను; ఆనాడు కాల్వారిలో కాల్పులు జరిగితే నేనే అక్కడకు వెళ్లి రైతులను పరామర్శించాను· వరంగల్లులో దుర్ఘటన జరిగినపుడు రైతులను పరామర్శించాను· మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసు గవర్నమెంటు తుంది· మీరందరూ కూడా పేపర్లలో చూశారు· ఎలక్షన్లకు ముందు బైతుల్ జిల్లాలో ఒక గ్రామంలో భారీ వర్షాలు, వడగండ్లు వానపడితే వారికి ఆర్థిక సహాయం చెయ్యమంటే సుమారు 12 మందిపై కాల్పులు జరపగా, వారు మరణించడం జరిగింది· ఒక్క గ్రామంలో వారు వోండిల్ చెయ్యలేకపోయారు· మేము రాష్ట్రం మొత్తం వోండిల్ చేసాము· ఎన్నో ఇబ్బందులు వచ్చాయి; మేము పీక్లెనంతవరకూ రైతులను ఆదుకున్నాము· మిర్యాలగూడలో చూస్తే, రాఘవరెడ్డిగారు ఒకసారి జ్ఞాపకం చేసుకోవాలి, నలుగురు ప్రతిష్ఠ రైతులు 1992లో ఆత్మహత్య చేసుకుంటే, వెంకటేశ్వరరెడ్డి, అక్కిరెడ్డి పింగిలి చనిపోతే ప్రభుత్వం ఒక్కపైసా కూడా ఇవ్వలేదు, పట్టించుకున్న పాపాన పోలేదు;

(అధికార పక్ష సభ్యుల వైపునుండి 'షేమ్, షేమ్' అని వినవచ్చింది)

1-5-1992న ప్రకాశంజిల్లాలో పెద్ద డిస్ట్రాస్ వస్తే, ప్రతి రైతులు దీనావస్థలో వుండి, గుండెపోటు రావడం, కొంతమంది చనిపోవడం, ఆత్మహత్యలకు పాల్పడడం వంటివి జరిగి, కొందరు పెళ్ళిళ్ళు కూడా పోస్ట్‌పోన్ చేసుకున్నట్లుగా పేపర్లలో కూడా వచ్చింది. ఆ రోజున ఎవరూ కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. 1991లో క్వింటాల్ రేటు రూ. 1600/- వుంటే అది 1992లో రూ. 800/-లకు పడిపోయింది. దీనివల్ల రూ. 200.00 కోట్ల పిలువయ్యే రెండున్నర లక్షల బేళ్ళ ప్రతి నిలువ వుండిపోయింది. మన రాష్ట్రం బాగా ఎఫెక్ట్ అయింది. దీనిపైన ఎవరూ పట్టించుకోలేదు. అనాటి ముఖ్యమంత్రి జనార్ధన్‌రెడ్డిగారు పీలకలూరిపేటలో సహకార నూలుమిల్లు ప్రారంభించినపుడు, రైతులు అక్కడకు వచ్చి వారి బాధను చెప్పుకుంటే ఆయన నాకు సంబంధంలేదు, కేంద్రానికి సంబంధించింది, ఎం.పి.లు వున్నారు, వారికి చెప్పండని చెప్పడం జరిగింది. బోడేపూడి వెంకటేశ్వరరావుగారు వెళితే ఇదే సమాధానం వారికి చెప్పడం జరిగింది. అనాడు ఒక రైతు చనిపోయి ధర్నాలు చేస్తే, రూ.10,000/- ముందు ఇచ్చి, తరువాత రూ. 10,000/- ఇచ్చి, గవర్నమెంటు అసలు పట్టించుకోకుండా పోవడం జరిగింది.

నేను ఇప్పుడు ఆ విషయం చెప్పడం లేదు. ప్రభుత్వానికి బాధ్యత వుంది. ప్రభుత్వం కేంద్రం పైనో, మరెవరిపైనో నెట్టడం కాకుండా ప్రభుత్వానికి ఎంత శక్తి వుంటే అంతవరకు సహాయం చెయ్యాలి. కరెంటు విషయంలో కాని, రిలీఫ్ విషయంలోకాని, కుటుంబాన్ని రిహాబిలిటేట్ చేయడంలో కాని, అన్ని సమస్యలలో, వారి కష్టనష్టాలలో పాలుపంచుకుంటోంది ఈ ప్రభుత్వం. ఇటీవల కర్నాటకలో కూడా ఆత్మహత్యలు జరిగాయి. పంటలు ఫెయిల్ అయ్యాయి. ఏది ఏమైనప్పటికీ కూడా మనమందరమూ ఆలోచించవలసిందే, రాజకీయాలు చేయవద్దని నేను కోరుకుంటున్నాను. ప్రభుత్వం రైతులను ఎంతవరకూ ఆదుకోవాలో అంతవరకూ ఆదుకొంటున్నది. మీరు ఇంకా సజెషన్స్ ఇవ్వండి.

రైతులు నిజంగానే దయనీయమైన పరిస్థితులలో వున్నారు, బాధలలో వున్నారు. వారికి ఆత్మస్థయిర్యం ఇవ్వాలి. ఆర్థిక సహకారం ఇవ్వాలి. వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలి. ఈరోజు కమర్షియల్ క్రాప్ ఇన్సూరెన్సు గురించి చెప్పాము. బిలేటీను ఒక మూనిట్‌గా చేసి క్రాప్ ఇన్సూరెన్సు ఇవ్వాలనుకుంటున్నాము. ఎప్పుడైతే కమర్షియల్ క్రాప్స్ అన్నిటికీ క్రాప్ ఇన్సూరెన్సు వస్తుందో అప్పుడే రైతులకు తగిన న్యాయం జరుగుతుంది.

మీరు ఈ తీర్మానాన్ని ఆమోదించండి. ఆమోదించడమే కాదు, కేంద్రంపైన ఒత్తిడి తెచ్చి అయినా సరే దానిని సాధించుకోవాలి. ఈ యాంగిల్‌లో ప్రభుత్వం చేసింది. ఇంకా చేయవలసినవి చాలా వున్నాయి. ఈ ప్రభుత్వానికి ఎంత శక్తి వుంటే అంతవరకూ చేస్తోంది. ఈ పనికి మీరు సహకరించాలి. బురద జల్లే కార్యక్రమంగాని, రాళ్ళు వేసే కార్యక్రమం కాని మానుకోవాలని విజ్ఞప్తి చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను, థ్యాంక్యూ.

Sri Gade Venkat Reddy:- I would like to request the Hon'ble Chief Minister.....

(Interruptions)

ఆయన కొన్ని విషయాలు ఈ సభను తప్పుదోవ పట్టించే పద్ధతిలో మాట్లాడుతున్నారు.

(అధికార పార్టీ సభ్యులనుండి తీవ్ర అంతరాయం)

ఎందుకంత బాధపడతారు, వినండి. 1985-86లో ఆత్మహత్యలు మొట్టమొదటిసారిగా ఆంధ్ర దేశంలోకి వచ్చాయనే విషయం మీ దృష్టికి తేసుకువస్తున్నాను. అనాడు ప్రభుత్వం ఎవరిది వుందో మీకూ తెలుసు, మాకూ తెలుసు. అనాడు ఏమీ జరిగిందంటే, అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులుగా వుండి, రాజీవ్‌గాంధీగారు ఒక్కొక్క కుటుంబానికి రూ.10,000/- చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇచ్చారనే విషయం మీకు ఒకసారి జ్ఞాపకం వేస్తున్నాను.

(అంతరాయం)

12.50 మ. అనాడు డెప్యూటీ గవర్నర్ ఆఫ్ రిజర్వ్‌బ్యాంక్ వచ్చారు. అనాడు చిన్న సన్నకారు రైతుకు రూ. 10,000/- ఋణం మాఫీ చేయడం జరిగింది. ఎంత డబ్బు కేంద్ర ప్రభుత్వం నుండి వస్తుంది చెప్పలేదు. ముఖ్యమంత్రిగారు రూ. 66 కోట్లు వచ్చాయని చెప్పారు. రూ. 66 కోట్లు ప్రత్యేకంగా ఖర్చు పెట్టారు. దేనికోసరకు ఖర్చు పెట్టారు, ఈ వివరాలు వివరించలేదు. 1995-96, 97-98లో ఆత్మహత్యలు జరిగాయని అంటున్నారు. అది కూడా ఈ ప్రభుత్వం హయాంలో అనేది మర్చిపోరాదు. ఈ ప్రభుత్వం వచ్చి 4 సంవత్సరాలు అయ్యింది. ఆత్మహత్యల విషయంతో దిగిపోతుంది. ఆ విషయం తమ దృష్టికి తేసుకువస్తున్నాను. ఇచ్చిన లిస్ట్‌లో 149 మంది అని ఉంది. మొట్టమొదట according to the report that is given by the Government 15.12.97న ఆత్మహత్య జరిగితే, the Collector directed for re-enquiry immediately. ఇంకా 60, 70 మంది విషయం రీ-ఎంక్వయిరీ పేరుతో ఎంక్వయిరీ జరుగుతోంది. ఇలా ఎంతకాలం జరుపుతారని అడుగుతున్నాను. అసలు ఎంక్వయిరీ సరిగ్గా జరిగిందా? ప్రత్తిరైతా, మిర్చి రైతా అనేదికాకుండా ఆత్మహత్య చేసుకున్నవారి విషయం మాడాలి. రీ ఎంక్వయిరీ పేరుతో ఇలా జాప్యం చేయడం మంచిదీకాదు. ఈ విషయాన్ని త్వరితంగా పరిష్కరించాలి. రూ. 65 కోట్లు ఏ విధంగా ఖర్చు పెట్టారనేది నోట్‌లో లేదు. ఏలా ఖర్చు పెట్టారో చెప్పమనండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్కికల్):- గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. కొన్ని జిల్లాలు ఇందులో చెప్పారు. నల్గొండ జిల్లాలో ఆముదపు చేను, కంది చేను మొత్తం సున్నా. 70 సంవత్సరాల కాలంలో ఈ విషయం నేను ఎప్పుడూ ఎరగను. ఆముదపు చేను మొత్తంగా పోయింది. కంది చేను పోయింది. కాబట్టి ఆలోచించమనండి. వర్షాధారంమీద ఆధారపడి కరువుకాటకాల ప్రాంతాలను ప్రకటించారు. కొన్నిచోట్ల కొద్ది తేడా ఉన్నా ప్రకటించారు. పంటలు పోయాయి. ఇటువంటి కొన్ని మండలాలను ఇప్పటికి కరువు మండలాలుగా ప్రకటించకపోవడంవల్ల వారికి ఏ విధంగా బీనిఫిట్స్ లేకుండా లోన్స్ రీ-షెడ్యూల్ కాకుండా ఉంది. సూర్యాపేట, నఖరేకల్ ప్రాంతాలలో కొన్ని మండలాలను ప్రకటించలేదు. ఆ మండలాలను ప్రకటిస్తారా? నల్గొండ జిల్లాను ఇందులో చేర్చమనండి.

149 మంది కారణం ఏదయినా వనిపోయారు. అసలు అప్పులతో వనిపోయారు. అందరికి కూడా సహాయం ప్రకటించమనండి. దీనిలో పెద్ద విచక్షణ చూపవలసిన అవసరంలేదు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):– ముఖ్యమంత్రిగారు తమ ప్రసంగంలో రైతుల సమస్యలమీద ప్రభుత్వం తీసుకొన్న చర్యలు చేపట్టిన చర్యలు వివరంగా ఇవ్వడం జరిగింది. కాని కరువు మండలాలుగా ప్రకటించడంతప్ప కరువు మండలాలకు ఎంతెంత శాతం నిధులు కేటాయించింది ముఖ్యమంత్రిగారు ప్రసంగంలో చెప్పలేదు. ఎందుకంటే, శ్రీకాకుళంలో దాదాపు 33 మండలాలు ప్రకటించి ఏ మండలానికీ అక్కడ సరయిన నిధులు అందక ఇప్పటికి అల్లాడిపోతున్న పరిస్థితి ప్రభుత్వం దృష్టికి వచ్చే ఉంటుంది. హెక్టారుకు రూ. 1,250/– చొప్పున ఇచ్చామని అన్నారు; ఎన్ని ఎకరాలకు, ఎంత మంది రైతులకు ఇచ్చారనేది స్పష్టంగా చెప్పలేదు. లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు; కాని కేవలం రూ. 25,000/– మాత్రమే ఇవ్వడం, రూ. 75,000/– ఫిక్స్‌డ్ డిపాజిట్ వేస్తున్నామని చెప్పారు; ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసింది వారి చేతికి ఇంతవరకూ అందలేదు. లక్ష రూపాయలు రైతుల చేతికి అందచేస్తే రుణాలు మాఫీ అయి అప్పులబారి నుండి బయటపడే అవకాశం ఉంది. ఇక ప్రధానమయినది కల్తీ విత్తనాలు, ఎరువులు. వీటివల్ల రైతులు నష్టపోతున్నారు. దీనిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని కల్తీ వ్యాపారస్తుల కంపెనీలు ఒకటి రెండింటినీ బ్యాన్ చేసినట్లయితే దాదాపు మిగతా నూరు శాతం దారిలోకి వస్తారు. కాబట్టి ప్రభుత్వం తక్షణం చర్య తీసుకొని వారిని ఆదుకోవాలి. అధిక శాతం ఎరువుల వాడకంవల్ల ఆంధ్రప్రదేశ్‌లో రైతులు నష్టపోతున్నారనేది తెలిసిన విషయమే. ప్రభుత్వం రైతులను ఎడ్యుకేట్ చేసి భూమిని, భూసారాన్ని రక్షించుకోవలసిన బాధ్యత ఉందని, ఒక కమిటీ వేసి దాని ద్వారా వీరిని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– ప్రభుత్వానికి మా పార్టీ తరఫున కొన్ని సూచనలు చేసాము. గౌరవ ముఖ్యమంత్రిగారు ఏ మాత్రము వాటికి స్పందించలేదు; మరొకసారి ఆదుగుతున్నాను. రైతుల ఋణ విమోచనంకోసం చట్టాలు చేయాలని అన్నాము.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– బద్దం బాల్‌రెడ్డిగారు హైదరాబాదులో ఉన్నారు; ఆయనకి రైతుల విషయం తెలియదు; కాని కిచెన్ గార్డెనింగ్ ఆయనకు తెలుసు; ఆయన చెప్పిన సమస్యలు రైతులకు ఉంటాయని నాకు అనుమానం రాలేదు కాని అనుమానం వచ్చి ఉంటే తప్పకుండా వాటి గురించి చెప్పేవాడిని.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– హైదరాబాద్‌లో ఉన్నా, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నా, భారతదేశంలో ఉన్నా రైతులు 80 శాతం గ్రామాలలో ఉంటారు; ఆ విషయం మరచిపోరాదు. పట్టణాలలో ఉంటే రైతుల సమస్యలు పట్టించుకోవద్దని అనడం సమంజసంకాదు. మంచి పద్ధతికాదు. రైతుల ఋణ విమోచనం గురించి చట్టాలు కావాలని అన్నాము. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ద్వారా సంప్రదింపులుచేసి ఈ ఋణ విమోచనం గురించి చట్టం తెస్తే బాగుంటుంది. ఆర్థిక సంస్కరణలు తీసుకురావాలి. పంటల భీమా పథకం రైతులకు అమలుపరచాలి. కేంద్రం సమగ్రమయిన పంటల భీమా పథకం తీసుకొస్తుంది; కాబట్టి

మన రాష్ట్రంలో పంటల భీమా పథకం ద్వారా రైతులను ఆదుకోవాలి. రైతుల ఋణాలు మాఫీ చేయాలి అని కోరాము. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, రాష్ట్రావతరణ తరువాత ఇన్ని ఆత్మహత్యలు ఇప్పుడే జరిగాయి కాబట్టి రైతులకు ఋణాలు మాఫీ చేయాలి. రైతులను వడ్డీ వ్యాపారస్తులనుండి విముక్తి చేయాలి. మన ప్రభుత్వం జాతీయ బ్యాంకుల ద్వారా, సొసైటీలద్వారా ఇతర సంస్థల ద్వారా రైతులను ఆదుకోవడానికి తీసుకునే చర్యలు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. ఎన్నికల వాగ్దానంలో ముఖ్యమంత్రిగారు 50,000 బావులకు కరెంటు కనెక్షన్స్ ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో గత కాంగ్రెసు ప్రభుత్వం నుండి 17 లక్షల బావుల కనెక్షన్స్ ఇర్రెగ్యులర్‌గా ఉన్నాయి. నాలుగైదు సంవత్సరాల నుండి కష్టపడి చేస్తే 2 లక్షల కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేయలేదు. ఇంకా 15 లక్షల కనెక్షన్స్ ఎప్పటికి రెగ్యులరైజ్ చేయాలి? అవన్నీ ఎప్పటిలోగా పూర్తి చేస్తారని తమద్వారా అడుగుతున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):– ఆంధ్ర రాష్ట్రంలో మా పార్టీ తరపున మేము మారెటోరియం ప్రకటించాలని డిమాండ్ చేశాము. రైతాంగం పెద్ద ఎత్తున దివాలా తీసింది. భవిష్యత్తులో వ్యవసాయోత్పత్తి పెరగాలంటే మారెటోరియం ప్రధాన అంశంగా ఉంది. ఆ విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తుందా? ఇప్పుడు ప్రివెంటివ్ మెషర్స్ ప్రభుత్వం తీసుకొంది. మండలవారీగా కాకుండా, మార్కెట్‌వైజ్‌కాకుండా, విలేజ్‌వైజ్, ఏ సమయంలో ఏ పంటలు వేయాలో, ఏ పురుగుమందులు వేయాలోఅనేది ప్రభుత్వం ప్రవేశపెడితేతప్ప రైతులు బాగుపడరు. సాయిల్ కన్‌జర్వేషన్‌కాని, పురుగుమందులుకాని, విత్తనాలుకాని ఏదయినా గ్రామాలవారీగా ప్రవేశపెట్టకపోతే భవిష్యత్తులో ఇదీ ఇలాగే ఉంటుంది. పునరావృత్తం అవుతుంది. కాబట్టి ప్రివెంటివ్ మెషర్స్ స్టెప్‌బైస్టెప్ తీసుకోవాలని కోరుతున్నాను.

1:00 | శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు 24.12.1997న
మ. | వరంగల్‌లో ఎలక్షన్స్ ప్రచారం నిమిత్తం వెళ్ళారు. వెళ్ళినప్పటికీ అక్కడ ఆత్మహత్యల పరంపర కొనసాగుతోంది. ఎలక్షన్స్ సభలో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఉంటే ఒక రైతు పురుగుల మందు త్రాగి ఆత్మహత్య వేసుకోడానికి ప్రయత్నించాడు. రైతుల ఆత్మహత్యలను ఆపడానికిగాను తాను దిల్లాలు పర్యటించానని గతంలో ఎవరు చేయలేదని చెప్పారు. కాల్వారిలో ఫైయిరింగ్ జరిగినప్పుడు మేము ముందుకి వెళ్ళడం జరిగింది. ముఖ్యమంత్రిగారుషర్యం తానే అన్నట్లు ప్రతిదీ చెపుతున్నారు.

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్:– క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– 149 మంది రైతులు ఆత్మహత్య చేసుకొన్నారని ప్రభుత్వం చెపుతోంది. అందు 62 మందికి కొన్ని కారణాలు చూపుతూ ఇంతవరకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదు. రైతులు ఆత్మహత్యలు ఎందుకు చేసుకొంటున్నారంటే కల్తీ విత్తనాలు, ఎరువులు వాడడం మరియు పంటలకు నీరు సక్రమంగా అందకపోవడంవల్ల అన్నది

ప్రభుత్వం గ్రహించడంలేదు. ప్రభుత్వం తరఫున 39 పెస్టిసైడ్స్ డీలర్‌షిప్స్ బ్యాన్ చేయడం జరిగిందని చెప్పారు. వారు ఎవరో చెపుతారా? వారిపైన ఎటువంటి చర్యలు తీసుకొన్నారో చెప్పండి. వారి పేర్లు చెప్పండి. 1996-97 సంవత్సరంలో ప్రకాశం జిల్లాలో 30 మంది రైతులు పురుగుల మందు త్రాగి చనిపోయారు. 1995-97 మధ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. ఈ ఆత్మహత్యలన్నీ చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే అని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

నేను చెప్పేది వినండి. ఇప్పుడు మీరు డిస్ట్రిబ్ చేస్తే మేమూ మీరు మాట్లాడేప్పుడు డిస్ట్రిబ్ చేస్తాము. కో-ఆపరేటివ్ బ్యాంకులు లోన్స్‌ని బాగా ఇన్‌ఫ్లూయన్స్ ఉన్నవారియొక్క సంబంధీకులకు మాత్రమే ఇవ్వడం జరుగుతోంది. దీనివల్ల రైతులు ప్రయివేటు అర్భిక సంస్థల నుండి వడ్డీలకు తెచ్చుకొని అప్పులు తిరిగి చెల్లించలేని సమయంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కలేత పిత్తనాలు, ఎరువులు 1.6 జిల్లాలలో అమ్మడంవల్ల రైతులకు తెలియక కొని నష్టపోయి ఆత్మహత్యలు చేసుకొన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఏదో నోటి చెపుతోంది. ఈ తతంగం అంతా మూడూ ఉంటే పేషంట్‌కి ఆపరేషన్ చేస్తే సక్సెస్ అయ్యింది కానీ పేషంట్ చనిపోయాడు అన్న ధందంగా ఉందని తెలియజేస్తున్నాను. అసలు సెంట్రల్ గవర్నమెంటు నుండి ఎంత డబ్బు వచ్చింది? రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది. ఇంతకు ముందు స్కెచ్‌ఓస్ రిలీఫ్ ఫండ్ క్రింద వేలాది, కోట్లాది రూపాయలు వచ్చాయి. అవి ఎందుకు ఖర్చు చేయలేదని అడుగుతున్నాము. ఇప్పటికైనా ఈ ఆత్మహత్యలను ఆపడానికి మీ అధికారులను ఆయా ప్రాంతాలకు పంపి రైతులకు ఏవేవైతే ఇబ్బందులు ఉన్నాయో తెలుసుకొని చర్యలు గైకొంటే బాగుంటుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఇటువంటి వాటిపై శ్రద్ధలేదు. ఇవి హత్యలు కావని సర్కారు హత్యలని తెలియజేస్తున్నాను. మీరు గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలి. వాణిజ్య బ్యాంకులు రైతులకిచ్చిన ఋణాలను రద్దు చేయాలి. 240 మందికి పైగా రైతులు చనిపోతే ప్రభుత్వం తక్కువ సంఖ్య చూపించడం జరిగింది. ఈ సమస్యను పరిష్కరించాలంటే ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని నియమించి న్యాయమూర్తితో రైతుల ఇబ్బందులను క్షుణ్ణంగా తెలుసుకొని యింక్వయిరీ చేయిస్తే బాగుంటుంది. ప్రభుత్వంయొక్క నిర్లక్ష్య వైఖరివల్లే రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఇదంతా చంద్రబాబునాయుడి నిర్లక్ష్యంవల్లే జరుగుతోందని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారి రిప్లయి అయిన తరువాత.....

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, 7 రూపాయలకు కూడా చెక్స్ ఇచ్చారు.

(అంతరాయం)

ఇది అన్యాయం అండి. మమ్మల్ను మాట్లాడనివ్వండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, రాఘవరెడ్డిగారు నల్గొండ జిల్లాలో కంది ..... మీరు కూర్చోండి నేను చెపుతాను. పేపర్‌లోని ఆర్టికల్ పట్టుకొని మీరు మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- నాకు అవకాశం ఇవ్వండి. ఇది అన్యాయమండి. ఆధారాలతో నేను చెపుతానంటే ముఖ్యమంత్రిగారు వినకపోతే ఎట్లా?

Mr. Speaker:- After reply, you can say.

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:- ఇది చాలా ముఖ్యమైన సమస్య. 250 మంది రైతులు చనిపోతే ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. సిగ్గు ఉండాలి.

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్:- కోదండరెడ్డిగారు మీరు కూర్చోండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- దమ్ముంటే మీరు యింక్వయిరీ వేయించండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, వారు ఏదైతే చెప్పారో దానికి నేను రెఫరెన్స్ కూడా ఇచ్చాను. డక్కన్ క్రానికల్‌లో వచ్చిన విషయం గురించి నిన్న చెప్పారు. దానొపైన యాక్షన్ తీసుకొన్నాము. చీఫ్ మేనేజరునుండి సమాచారం ప్రభుత్వం తెప్పించుకొంది. యాక్షన్ తీసుకొన్నాము. కావాలంటే ఆ సమాచారం వారికి పంపిస్తాను చూసుకోమనండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- నేను ఆ విషయం గురించే చెపుతానండీ.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను ఏమి చెపుతున్నానో తెలియకుండా వారు మాట్లాడుతూ ఉంటే ఎట్లా? నిన్ననే నేను క్లారిఫై చేశాను. కోదండరెడ్డిగారు స్పెషల్‌గా చెప్పిన వెంటనే నేను స్పష్టంగా చెప్పాను. తరువాత ఈ రోజు కూడా రెయిజ్ చేస్తే ఎట్లా? That is motivated సమస్య పరిష్కారం అవసరం. ఏదో ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని చెబితే ఎట్లా? నేను నిన్ననే క్లియర్ చేశాను. నిన్ననే ఈ హౌస్‌లో క్లారిఫై చేసిన తరువాత ఇదే ఇస్యూపై మాట్లాడతానంటే ఎట్లా? ఆ లెటర్ కూడా కావాలంటే వారికి యివ్వమని చెప్పాను. ఇక మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఇంకా చాలా ఆధారాలు ఉన్నాయి. మీరు మమ్మల్ని చెప్పనిస్తే కదా.

(అంతరాయం)

1.10 మ. అధ్యక్షా, నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. మాకు ముఖ్యమంత్రిగారి నుంచి జవాబు రావాలి అనుకుంటున్నాముగానీ రాజకీయం చేయడానికి కాదు.

Mr. Speaker:- Let him complete.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ, కంది, ఆముదం పంటలు దెబ్బతిన్నాయి అన్నారు. నేను ఆ ఇన్పర్మేషను తెప్పిస్తాను. అదేవిధంగా డ్రాట్ కొరకు సుమారు 890 మండలాలను మనం రఫ్‌గా డిక్లేర్ చేయడం జరిగింది. ఇంకా కొన్ని మండలాలు వున్నాయి. వాటిని కూడా అవసరమైతే పరిశీలించి డ్రాట్ ఏరియాలుగా డిక్లేర్ చేద్దాము.

అదేవిధంగా లక్ష్మీపార్వతిగారు చూట్లాడుతూ 25 వేలు క్యాష్ యిచ్చారు. 75 వేల రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు అంటున్నారు. వారన్నది వాస్తవం. ఆయా ఫామిలీ సభ్యుల అనుమతి తీసుకుని, వారి పిల్లల భవిష్యత్తు అంధకారం కాకుండా, పిల్లల పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం జరిగిందని తెలియజేసుకుంటున్నాను. దీనివల్ల ప్రతి నెలా వారికి వడ్డీ వచ్చే అవకాశం వుంది. కాదు వాళ్ళు డబ్బు యివ్వమంటే యిస్తాము. మేము ఒక మంచి ఉద్దేశ్యంతో చేశాము. 3,54,692 మందికి ఇప్పటివరకు చెక్స్ యిచ్చాము.

ఇక బద్దం బాల్‌రెడ్డిగారు రుణ విముక్తి గురించి మాట్లాడారు. నిజానికి వారు చెప్పినట్లుగా మనం చేయలేము. మీరు కేంద్ర ప్రభుత్వం వారితో మాట్లాడి, రుణాలు ఎన్ని కావాలో చెప్పి మొత్తం యిప్పించే ఏర్పాట్లు చేయగలిగితే, అల్టర్నేట్ లోన్స్ యిప్పిస్తే, బ్యాంకుల నుంచి, కోపరేటివ్ బ్యాంక్స్‌నుంచి లోన్స్ యిప్పిస్తే మనం వారన్నట్లు చేద్దాము. రైతులకున్న లోన్స్ అన్నీ రైట్ ఆఫ్ చేద్దాము. అవిధంగా చేయవలసిందిగా వారిని కోరుతున్నాను.

ఇక కమర్షియల్ క్రాప్స్ గురించి వారు అడుగుతున్నారు. ఆ క్రాప్స్‌కు భీమా పథకం కావాలని అంటున్నారు. దానిని కూడా కేంద్ర ప్రభుత్వం చేయాలి. మీకు కూడా ఢిల్లీ వస్తే మనం వెళ్ళి ఆ విషయం చూద్దాము.

ఇవేకాకుండా పవర్ కనెక్షన్స్ రెగ్యులరైజేషన్ గురించి చూసినట్లయితే మొత్తం 15 లక్షలు వున్నాయి. ఇప్పటికి 12 1/2 లక్షలు రెగ్యులరైజ్ చేయబడి వున్నాయి. మనం రెండున్నర లక్షల సర్వీసెస్ రెగ్యులరైజ్ చేస్తున్నాము. ఇంక కనెక్షన్స్ యివ్వవలసినవేవీ లేవు. ఏవైనా వున్నాయంటే అవన్నీ ఇల్లీగల్ అయి వుంటాయి.

కొత్త సర్వీసెస్‌కు 1000 రూపాయలు వసూలు చేస్తున్నాము. అలాగే మారటోరియం ఆన్ లోన్స్ గురించి వంకా సత్యనారాయణగారు మాట్లాడారు. మీకందరికీ తెలుసు, విలేజ్ వారీగా క్యాప్ పాట్రిన్ తయారుచేసి ఫుడ్‌గ్రెయిన్స్, సీడ్స్, పెస్టిసైడ్స్, సాయిల్ టెస్ట్ చేయించాలంటున్నారు. అదేవిధంగా చేద్దాము. విలేజ్‌వారీగా క్యాప్ ప్లాన్ తయారు చేసి చేద్దాము. అదేమాదిరిగా జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ..... అపోజిషన్ పార్టీవారు పోకపోతే ముఖ్యమంత్రిగారు ఎందుకు పోలేదు అంటారు? పోతే మంత్రులను ఎందుకు పోనీయలేదు అంటారు. ఏదైనా వక్రీకరణ చేస్తారు తప్ప మరొకటికాదు. వరంగల్ పోయాను అంటే మీరు ఎందుకు పోయారంటున్నారు. పోకపోతే ముఖ్యమంత్రికి కనీస బాధ్యతలేదు అంటున్నారు.

(అంతరాయం)

మాపార్టీ డిసిప్లిన్ కలిగివున్న పార్టీ, వరంగల్‌లో మీరు ధర్నా నిర్వహించారు. అక్కడ వోటీ ధర్నా కూడా వారే పెట్టారు. చివరకు ధర్నాకు రైతులు ఎవరూ రాలేదు. కాంగ్రెసు కార్యకర్తలే ధర్నాలు పోటాపోటీలపై నిర్వహించిన విషయాలన్నీ పేపర్లలో మనం చూశామని తమకు తెలియజేసుకుంటున్నాను.

పేపర్ స్క్రీట్‌మెంట్స్ యివ్వడం, ప్రకటనలు చేయడం ఆయా ప్రాంతాల కలెక్టర్స్‌కు తెలియజేయడం మేము చేస్తున్నాము. రైతులకు మేము అప్పీలు చేస్తున్నాము. మీరు మేము ఏమీ చేయలేదు అంటున్నారు. జనార్ధన్‌రెడ్డి వద్ద ఏదైనా టెక్నాలజీ వుంటే వెంటనే వారు దానిని మాకు యిస్తే దానిని మేము ఇమ్మీడియట్‌గా అడాప్ట్ చేస్తామని మీద్వారా తెలియజేసుకుంటున్నాను. ఇంకా ఎక్కువ మాట్లాడితే బాగుండదు. ఇంతవరకే వదలి పెడుతున్నాను..... 149 మంది రైతులు వనిపోయారని స్పష్టంగా, అడ్రస్‌లతో సహా మీకు యిచ్చాను. ఇంకా మీరు దీనిని రాజకీయం చేయవద్దు. ఇంకా ఏవైనా అడ్రసులు వుంటే వాటిని యిస్తే వాటిని కూడా పరిశీలించవలసిందిగా నేను కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు యిచ్చాను. వేరే పేర్లు వుంటే వాటిని యిచ్చినట్టయితే తప్పకుండా యాక్షను తీసుకుంటాము. మీరు ఆ విషయమై ఇన్‌స్పెక్షనును అడ్రస్‌తో సహా లెటర్ మాకు పంపండి, తిరిగి మీకు ఏమి యాక్షను తీసుకున్నదీ సమాచారం యిస్తాను. అంతే తప్ప 400, 500 అంటూ వేలం పాటలా చెప్పడం మంచి పద్ధతికాదు. రైతులను కించపరచడమే అవుతుందని తెలియజేసుకుంటున్నాను.

ఈ రోజు 1995-96లో 790 కోట్ల రూపాయల రుణాలు యివ్వవలసి వుంటే దానిని 1080 కోట్ల రూపాయలకు పెంచాము. 1996-97 లాంగ్ టర్మ్ 1995లో వోల్టేజ్ మాస్టర్, 218 కోట్ల రూపాయల నుంచి 304 కోట్ల రూపాయకు పెంచాము. ఈ విధంగా మాగ్నిమమ్ చేశామని తెలియజేసుకుంటున్నాను. నేషనల్ కెమికల్స్ ఫండ్ క్రింద 173 కోట్ల రూపాయలు కేంద్రం యిచ్చింది. మనదీ కలిపి వుంది. అందులో 42 కోట్ల రూపాయలు యిచ్చాము. కాఉన్ ఫార్మర్స్‌కు 12 కోట్ల రూపాయలు యిచ్చాము. 30 కోట్ల రూపాయలను కరువు క్రింద యిచ్చాము. ఇంతకు ముందు నేను చెప్పిన దానిలో

ఖర్చు పెట్టిన డబ్బు 163.2 కోట్ల రూపాయలు. అగ్రికల్చర్‌కు ఎంత అన్నది డీబేట్‌గా చెప్పమన్నారు. ఎక్స్‌గ్రేషియాకు దానికి మొత్తం 62.85 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. మందినీటి నిమిత్తం 41.83 కోట్ల రూపాయలు యిచ్చాము. పింఛనులకు, డ్రోట్ ఏరియాలలో.....

(కాంగ్రెసు సభ్యులనుండి అంతరాయం)

గౌరవ సభ్యులకు అర్థం కాకపోతే నేనేమీ చేయలేను. 85 కోట్ల రూపాయలు అంటే 12 కోట్ల రూపాయలు కాటన్‌కు యిచ్చాము, కరువు నిమిత్తం 30 కోట్ల రూపాయలని స్పష్టంగా చెప్పాను. జీ.ఓ.లు వున్నాయి. పంపిస్తున్నాము.

(అంతరాయం)

నీడ్‌కోసం 50 శాతం సబ్సిడీ క్రింద 18.14 కోట్ల రూపాయలు యిచ్చాము. కాటన్ రైతులకు రిలీఫ్ కోసం 35.41 కోట్ల రూపాయలు యిచ్చాము. పెస్టిసైడ్స్‌కు 4.95 కోట్ల ఖర్చు పెట్టాము. ఎక్స్‌గ్రేషియా ఒక లక్ష రూపాయల చొప్పున 98 లక్షల రూపాయలు యిచ్చాము. ఇదే కాకుండా ఇంకా 25 కోట్ల రూపాయలు ఖర్చు చేశాము. ఆదిలాబాద్‌లో 15 కోట్ల రూపాయలు, వరంగల్‌లో 5 కోట్ల రూపాయలు, అదేవిధంగా ఈస్ట్, వెస్ట్, ప్రకాశం, గుంటూరు జిల్లాలలో పొగాకు రైతులకు 5 కోట్ల రూపాయలు యివ్వాలి. ఖమ్మం కూడా వుందనీ అంటున్నారు. దానికి కూడా యిస్తాము. నంబర్ ఆఫ్ కాంపిల్స్ తీసుకున్నాము. అవి 7,817 కేసులు వున్నాయి. అందులో పవర్ కనెక్షన్స్ 119 కేసులకు వచ్చాయి. డిటెక్ట్ చేయబడిన కేసులు 14 వచ్చాయి. పర్సన్స్ కన్విక్టెడ్ 36 వున్నాయి. ఆ 36 కేసులకు సంబంధించి పేర్లతో సహా పూర్తి డీటేల్స్ కావాలంటే వారికి పంపిస్తాము.

రైతు సమస్యల గూర్చి అందరికీ తెలుసు. అలా తెలిసిన వాళ్ళంతా సూసైడ్ చేసుకోలేదు. ఇక్కడ ఎక్కువగా సూసైడ్ చేసుకొనింది బద్దం బాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, కోదండ రెడ్డిగారులే. వారంతా హైదరాబాదులో వుండే వారు. వారికి ఏమీ అర్థం కాకపోవడంతో బాధపడుతున్నారు. ఏది ఏమైనా వాళ్ళకు అర్థమయినా కాకపోయినా, రైతాంగం సమస్యలపట్ల స్పందించి మాట్లాడినందుకు వారికి మనస్ఫూర్తిగా నా అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

ప్రభుత్వ తీర్మానము:
ప్రత్తి, మిరప మొదల్నైన పంటలను కేంద్రప్రభుత్వ పంటల భీమా పథకంలో చేర్చుట గురించి:

Mr. Speaker:- Now, the question is:

"That this House very strongly recommends the inclusion of commercial crops eg., cotton, chillies, tobacco, sugarcane, turmeric and mesta in the Crop Insurance Scheme of

Government of India in view of the frequent severe losses suffered by the farmers due to natural calamities like drought, cyclones, floods, pest attacks etc., leading to distress situation to the farmers of this State."

(PAUSE)

The resolution was adopted.

1-20 మ. శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్ష, మేము ఆధారాలు చూపిస్తే ఎంక్వైరీ చేయిస్తామని ముఖ్యమంత్రిగారు ఒకమాట అన్నారు చాలా సంతోషం. శ్రీ బద్దం బాల్‌రెడ్డిగారు శ్రీ జనార్ధన్‌రెడ్డిగారు శ్రీ కోదండరెడ్డిగారు రైతుల గురించి మాట్లాడుతున్నారు అని ఒక మాట అన్నారు. నేను దీనికి కేవలమైన అభ్యంతరం చెబుతున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్ష, కోదండరెడ్డిగారు, జనార్ధన్‌రెడ్డిగారు, బాల్‌రెడ్డిగారు హైదరాబాదులో ఉన్నారు వారికి రైతుల సమస్యలు తెలియకపోయిన రైతుల సమస్యల పట్ల మాట్లాడినారు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు ఆలస్యంగా అయినా గుర్తించారు సంతోషం. హెక్టారుకి 1250/- రూపాయలు ఎప్పుడో నిర్ణయించారు దానిని 4 వేల రూపాయలు ఇవ్వమని చెప్పాము. ప్రభుత్వం ఇచ్చేది వారి కూలి వారికే సరిపోవడం లేదు. ఎకరానికి ఇచ్చే డబ్బును ఇంకా ఎక్కువ చేయమని, గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోమని, ఆత్మహత్యలకు గురి అవుతున్న కుటుంబాలకు ఎక్కువ ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని చెప్పాము. ఎక్స్‌గ్రేషియా పర్మినెంటు సొల్యూషన్ కాదని కూడా చెప్పాము. ముఖ్యమంత్రిగారు ఎన్నికలు ముందు నూతనంగా 50 వేల విద్యుత్ కనక్షన్స్ ఇస్తామని చెప్పారు. ఇంతవరకు ఆదేశాలు డిపార్టుమెంటుకు పోలేదు. దీని విషయంలో స్పష్టమైన డెరక్షన్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్ష, ఈ రోజు కేంద్ర ప్రభుత్వ నారమ్స్ ప్రకారం ఒక హెక్టారుకు 625/- రూపాయలు ఉన్నది కాని 1250/- రూపాయలు ఇచ్చాము. కండికి వెయ్యి రూపాయలు ఇవ్వడం జరిగింది. కమర్షియల్ క్రాప్సుకు వీలేకిని యూనిట్‌గా తీసుకోమన్నారు. దానిమీదనే తీర్మానం పాస్‌చేసి ఢిల్లీకి పంపిస్తున్నాము. అందరం కలసి గట్టిగా ఫాలో అప్ చేద్దాము. ఎంపిలు అందరు ఫ్లెట్ చేస్తే మనకు పెద్ద రిలీఫ్ వస్తుంది. ప్రభుత్వం డిటర్మైండుగా ఉన్నదని నేను మీకు తెలియచేస్తున్నాను.

కొన్ని సర్వీసెస్ ఇచ్చాము మెటీరియల్ ప్రొక్యూర్ చేస్తున్నాము. 50 వేల సర్వీసెస్ తప్పకుండా ఇచ్చి తీరుతామని వారికి అనుమానం అవసరం లేదని నేను మీకు తెలియచేసు కొంటున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, రైతుల ఆత్మహత్యల గురించి మాకే కాదు రైతులకు కూడా తృప్తికరమైన సమాధానం ప్రభుత్వం తరపు నుంచి రాలేదు, ముఖ్యమంత్రిగారు పోకపోతే పోలేదని అంటున్నారని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారిని వెళ్లవద్దని అనడంలేదు వారు పోయిన తరువాత మంత్రులు ఫాలో అప్ చేయడంలేదు అని చెప్పాను. పేపర్లో మాస్తే రోజుకు 4, 5 హత్యలు రైతులు చేసుకొంటున్నట్లుగా వస్తున్నాయి. ముఖ్యమంత్రిగారు చెప్పింది ఎట్లా వుంది అంటే ఆపరేషన్ విజయవంతమైనది కాని రోగి పనిపోయాడని అన్నట్లు ఉన్నది. అసెంబ్లీలో ప్రజలు చూస్తున్నారు, ప్రెస్ వాళ్లు చూస్తున్నారు, సభ్యులం ఉన్నాము. నేను కోదండరెడ్డిగారు, బాలిరెడ్డిగారు పొద్దాబాదు సిటీకి సంబంధించిన వాళ్లు వీళ్లకి రైతాంగం గురించి తెలియదు అన్నారు. ముఖ్యమంత్రిగారికి వితూరు కిల్లాలో కుప్పంలో 2 1/2 ఎకరాలు భూమి ఉన్నది పొలం దున్నుకొనే ముఖ్యమంత్రిగారు గడుపుతున్నట్లు వున్నది.

(అంతరాయం)

రెండు నిముషాల ముందు కోదండరెడ్డిగారికి, జనార్ధన్‌రెడ్డిగారికి, బద్దం బాలిరెడ్డిగారు వీళ్లు సిటీకి సంబంధించిన వాళ్లు వీళ్లకి వ్యవసాయం గురించి తెలియదని చెప్పడం జరిగింది. దాని తరువాత వీళ్లది సిటీ అయినప్పటికి కూడా వ్యవసాయం గురించి మాట్లాడారు అని చెప్పడం జరిగింది. ఈ ముఖ్యమంత్రిగారు పేర్లు మార్చడంలో అగ్రగణ్యుడు, ఎక్సపర్టు అని నేను మనవిచేస్తున్నాను. చంద్రబాబునాయుడు ప్రభుత్వం నిర్లక్ష్యంవలన రైతులు ఆత్మహత్యలకు గురి అవుతున్నారు. ఇవాళ ఆత్మహత్యలు కావు సర్కార్ వారి హత్యలు అని మీ ద్వారా మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం రైతులకు సరైన సాయం చేయకుండా వారినీ ఆదుకోకుండా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంవల్లనే రైతులు ఆత్మహత్యలకు గురి అవుతున్నారు. దీనికి విరసనగా మా పార్టీ తరుపున మేము వాకౌటు చేస్తున్నాము.

(కాంగ్రెస్ శాసనసభ్యులు అందరూ సభనుండి వాకౌట్ చేసారు)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, మా భారతీయ జనతాపార్టీ జాతీయ పార్టీ. గ్రామ స్థాయినుంచి జాతీయ స్థాయిదాకా మా పార్టీ ఉన్నది. నేను భారతీయుడను, జాతీయ వాదిని. నేను పట్టణంలో పుట్టినా గ్రామాల్లోనే ఉన్నా. నేను ఒక శాసన సభ్యుడను. నా పార్టీపరంగా గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలను మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. దానివి ప్రభుత్వం ఎంతవరకు నెరవేరుస్తుందో అనేది మీద్వారా కోరుతున్నాను. సమగ్రమైనటువంటి పంటల భీమా పథకాన్ని అమలుపరుస్తామని మా మ్యానిఫెస్టులో కూడా

చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు పంటల భీమా పథకం విషయంలో తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి పంపితే దాని గురించి మా పార్టీ తరపున పోరాడతామని చెప్పాను. దాంట్లో వెనుకంజ వేయము. రైతులయొక్క రుణ విమోచనకై చట్టాలు, సరళీకృత ఆర్థిక విధానం తీసుకురావడం భారతీయ జనతాపార్టీ సిద్ధాంతాలుగా ఉన్నాయి. కాబట్టి ఇవాళ మేము వాటికి కట్టుబడి ఉన్నాము. రైతులను వడ్డీ వ్యాపారస్థుల భారీ నుంచి తప్పించడానికి జాతీయ బ్యాంకుల ద్వారా వాళ్ళకి ఎంత అవసరం అయితే అంత అప్పు ఇప్పించే బాధ్యత ప్రభుత్వాలపైన ఉన్నది. రిజర్వు బ్యాంకు నుంచి తెప్పించుకొనేటటువంటి సహాయ సహకారాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఉండాలి కాదు అనడానికి వీలులేదు. ఆంధ్రప్రదేశ్ అవతరించినప్పటి నుంచి ఈ రెండు మూడు నెలల లోపల జరిగినటువంటి ఆత్మహత్యలు ఎప్పుడు జరగలేదు. ఇవాళ కంది మిశ్రమ పంట అని ఎకరానికి 10/-, 15/-, 20/- రూపాయలు ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడంలేదు. దానికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(బి.జె.పి. సభ్యులు సభనుంచి వాకౌట్ చేసారు)

1.30 మ.

శ్రీ ఎమ్. శేషగిరిరావు (బాపట్ల):– సర్, రైతులకిచ్చే లోన్స్ 25 శాతం లేక 27 శాతం బ్యాంక్స్ ద్వారాగాని, కోఆపరేటివ్ సొసైటీస్ ద్వారాగాని ఇస్తామని అన్నారు. వాటివరకు వాయిదా వేయటం లేక రీషెడ్యూల్ చేయటం చేశారుగాని మిగిలిన 73 శాతం లేక 75 శాతం ప్రైవేట్ లోనింగ్ గురించి ఆలోచించలేదు. మీరు చెప్పినటువంటి 25 శాతం లేక 27 శాతం అప్పును రీషెడ్యూల్ చేయటంవల్ల గాని, వాయిదా వేయటంవల్లగాని ఉపయోగంలేదు. బయటనుండి రైతులు తీసుకునే 73 శాతం లేక 75 శాతం అప్పుమీద ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపైనే వారి ప్రయోజనాలు ఆధారపడి ఉంటాయి. అందుకొరకు ఏ రకమైన మెషర్స్ మీరు తీసుకోదోతున్నారు? వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ గురించి కూడా మీరు చెప్పారు. గత సంవత్సరం మీరు ఎంత డబ్బు కలెక్ట్ చేశారు? ఎంత డబ్బు వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌కు ఇచ్చారు? గత సంవత్సరం కాలువలు కంప్లీట్‌గా తవ్వలేదు. అందువల్ల రైతాంగం నాశనమైనది. వారికి కావలసిన డబ్బు కేటాయించాలి. గతంలో 50 శాతం 30 శాతం షేర్స్ వారికి ఇచ్చారు. ఆ డబ్బు ఎంత ఖర్చు పెట్టారు? ఆ డబ్బు పూర్తిగా ఖర్చు పెట్టకపోతే ఈ సంవత్సరం కాలువలు పారవు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– శేషగిరిరావు సుమారు 70 శాతంవరకు ప్రైవేట్ లోనింగ్ ఉందని చెప్పారు. ఒక లెజిస్లేషన్ తీసుకొచ్చి మనము ప్రైవేట్ లోనింగ్ బ్యాన్ చేయవచ్చు. ఆల్టర్‌నేటివ్ లోనింగ్ లేకుండా ప్రైవేట్ లోనింగును బ్యాన్ చేసినట్లయితే రాష్ట్ర రైతాంగం నష్టపడతారు. దీనిపై రాష్ట్రస్థాయిలో చర్చ జరగవలసిన అవసరం ఉన్నది. బ్యాంక్స్‌నుండి వీలైనంతవరకు తీసుకుందాము. ఆర్.బి.ఐ. మరియు బ్యాంకర్స్‌తో నేను మాట్లాడాను. వారిని లోనింగ్ ఎమౌంట్ 5 శాతం నుండి 10 శాతంవరకు పెంచమని అడగవచ్చు. మొత్తం పెంచలేరు. రైతాంగాన్ని కూడా మెంటల్‌గా ప్రిపేర్ చేస్తే బాగుంటుంది. దీనిపై రాష్ట్ర స్థాయిలో చర్చ జరుపుదాము. కాలువలకోసం వాటర్ యూజర్స్

అనోసియేషన్ షేరింగ్ గురించి చెప్పారు. షేరింగ్ మాట వాస్తవం. పోయిన సంవత్సరం, ఈ సంవత్సరం రాష్ట్రంలో ఉన్న సమస్యలవల్ల డబ్బు కలెక్ట్ చేయలేదు. వాటర్ సెస్ కూడా పెండింగ్‌లో పెట్టాము. రూ. 42 కోట్ల వాటర్ యూజర్స్ అనోసియేషన్‌కు శాంక్షన్ చేశాము. కేంద్రం నుండి సి.ఎ.డి. ద్వారా రూ. 37 కోట్ల తేవడం జరిగింది. హెక్టార్‌కు ఇంతని రిలీజ్ చేస్తాము. వారు పనులు చేసుకోగలిగితే నిధులు సమస్యరాదు. వాటర్ యూజర్స్ అనోసియేషన్‌లో ప్రైమరీ లెవెల్లో, డిస్ట్రిబ్యూషన్ లెవెల్లో కూడా కమిటీలు వేశాము. ప్రాజెక్ట్ లెవెల్లో ఎస్టిమేట్స్ వేసే పని డిపార్ట్‌మెంట్ వారు బేకప్ చేస్తున్నారు. ప్రాజెక్ట్ లెవెల్లో కూడా వారు బాగా పనిచేయగలిగితే ప్రాజెక్ట్ లెవెల్ కమిటీస్ కూడా ఏర్పాటుకే అప్పగెబుదాము.

గవర్నరుగారి ప్రసంగంపట్ల ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై చర్చ

శ్రీ పి. రామయ్య:– మొన్న తమరు దయతో నాకు మాట్లాడటానికి 8 నిమిషముల వ్యవధి ఇచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన ఆలోచనలకు అనుసరిస్తున్న విధానాలకు ఎటువంటి పొంతనలేదు. వారు దాని గురించి ఆలోచించాలని చెప్పాము. వారి లక్ష్యాలు పూర్తిగా నెరవేరాలంటే దానికి కీలకమైనటువంటి భూ సమస్య పరిష్కారం కాకుండా అది సాధ్యం కాదు. ప్రభుత్వం వారు 30,000 ఎకరాలు 18,000 మందికి ఇండ్ల స్థలాల నిమిత్తం ఇచ్చామని చెప్పారు. ఈ విషయానికి ప్రాధాన్యత ఇస్తున్నామని కూడా చెప్పారు. వారు పంచింది చాలా స్వల్పం మాత్రమే, అది కూడా రెండున్నర సంవత్సరాల క్రితం జరిగినటువంటిది. ఇందులో పొసెషన్ ఎంతమందికి ఇచ్చారనేది చెప్పాలి. శ్రమదానం అన్నారు, జన్మభూమి చాలా ఉత్సాహం ఇచ్చిందన్నారు. వాస్తవంలోకి మనం చూసినట్లయితే గ్రామీణ పేదలలో ఇది స్ఫూర్తి, ఉత్సాహం ఇవ్వలేదనే చెప్పాలి. 30 శాతం, 50 శాతం పెట్టుబడి పెట్టగలిగినవారే ఎక్కువ ప్రయోజనం పొందారు. అందుకనే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చాము. ఒక కోటి ఇరవై లక్షల మంది వ్యవసాయ కార్మికులు ఈ రాష్ట్రంలో పనిచేస్తున్నారని ప్రభుత్వమే ప్రకటించింది. మన ప్రభుత్వం కనీస వేతనాలను ప్రకటించింది. ఆ కనీస వేతనాలను అమలుజరిపే సంగతి గతిలేకుండా పోయింది కాబట్టి జన్మభూమి కార్యక్రమంలో పెడితే ఆయా గ్రామాలలో ఎవరు కనీస వేతనములు ఇస్తున్నారో ఎవరు ఇవ్వటంలేదో అధికారులు తెలుసుకునేందుకు అవకాశం ఉంటుంది, తద్వారా గ్రామీణ పేదలు ఉత్సాహపడి ఈ కార్యక్రమంలో వారు కూడా పాలుపంచుకుంటారని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము. అయినప్పటికీ ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. భూ సమస్య కూడా జన్మభూమిలో పెట్టినట్లయితే ఆయా గ్రామాలలో అందరిముందు అది పరిష్కరించ బడటానికి అవకాశం ఉంటుంది.

ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ విషయంలో ప్రభుత్వానికి ఒక విధానం ఉన్నట్లులేదు, ఉన్నట్లయితే గవర్నర్‌గారి ప్రసంగంలో ఇది ఉండవలసిన అవసరం ఉంది. నిత్య జీవితంలో అవసరమయ్యేటువంటి 14 రకాల సరుకులను పౌరసరఫరాల దుకాణాలద్వారా అందించేందుకు ఏర్పాటు చేసే అది పేదలకు ఉపయోగకరంగా ఉంటుంది, ఆ విషయంలో ప్రభుత్వం ఒక విధానం రూపొందించుకోవాలి. పి.డి.ఎస్. స్కీమును వెంటనే ప్రభుత్వం తీసుకోవాలని మేము కోరుతున్నాము. గిరిజనులు అడవులనుండి తీసుకొచ్చి అమ్మే

కమోడిటీస్ కూడా ఉన్నాయి. వాటికి సరైన ధర లేకుండాపోతోంది. కంటే చేను మేసినట్లు ప్రభుత్వంవారే వారి వద్దనుండి కారుచౌకగా కొంటున్నారు. దానిని సరిచేయాలి. వారి ఉత్పత్తులకు తగిన ధర ఇవ్వవలసిన అవసరం ఉంది. గిరిజన ప్రాంతాలలోనివారికి బీడీ ఆకు, తునిక ఆకువల్ల 3, 4 నెలలు పని దొరుకుతుంది. తునికి ఆకు రేటు మాత్రం చాలా తక్కువగా ఉంటోంది. దానిని పెంచాలని నేను అనేకసార్లు మీ దృష్టికి తెచ్చాను. వ్రాతపూర్వకంగా కూడా తెలియపరచాను. తునికి ఆకు ధర రూ. 1.50 పైసలు పెంచినట్లయితే వారికి సరైన ఉపాధి ఉంటుందని చెప్పాము. అటువంటి విషయము ఇందులో పొందుపరచలేదు. మూడు ప్రధాన సిద్ధాంతములపైన నమ్మకముంచి విధానములను రూపొందించామని ఈ ప్రభుత్వం చెబుతోంది. అవి ఏమంటే అధికార వికేంద్రీకరణ, మానవ వనరుల అభివృద్ధి, జనాభా పెరుగుదలను అరికట్టడం. అధికార వికేంద్రీకరణ, మానవ వనరుల అభివృద్ధి జనాభా పెరుగుదల చాల కీలకమైనవని ప్రభుత్వం చెబుతున్నది. ఈ మూడు అంశాలు ఘనమైనవే. ఇందులో విభేదించవలసిన అవసరం లేదు. కాని వాటిని అమలుపరచడానికి ఎటువంటి పద్ధతులు అనుసరించబోతున్నారో ఏయే విధానాలు రూపొందించారని చూచినట్లయితే అవి లక్ష్యాలుగానే విధానాలుగానే, మిగిలిపోయే విధంగా ఉన్నాయని చెప్పదలచుకున్నాను. అధికార వికేంద్రీకరణ చాల మంచిదన్నారు. అధికార వికేంద్రీకరణ ఎక్కడ అమలు జరుగుతున్నది? గ్రామాలలో అధికారమంతా కొందరి చేతులలోనే కేంద్రీకృతమై ఉంది. అక్కడి భూస్వాములు, పెత్తందార్ల చేతుల్లోనే పెత్తనం కేంద్రీకృతమై ఉంది. అనేక చోట్ల ఓటు హక్కును వినియోగించుకోలేని పరిస్థితుల్లో గ్రామీణులు ఉంటే వికేంద్రీకరణ ఎలా చేస్తారో ఆలోచించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అక్కడ ఎన్నికైన సర్పంచులు తదితర స్థానిక సంస్థల ఛైర్మన్లు మేము ఎన్నికయ్యామేగాని కేవలం దిష్టిబొమ్మలుగానే మిగిలిపోయామని, తమకు అధికారాలిమ్మని ఆందోళనల ద్వారా తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే అధికార వికేంద్రీకరణ పటిష్టంగా అమలు జరుగుతామన్న ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుందో ఆలోచించుకోవాలని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో స్టేట్ ఫైనాన్స్ కమీషనును వేశారు. గత డిసెంబర్‌లోనే ఆ సంస్థ తమ సిఫార్సులను ప్రభుత్వానికి అందజేసింది. ఇంతవరకు ఆ సిఫార్సుల దుమ్ము దులపలేదు. అధికార వికేంద్రీకరణను పటిష్టంగా అమలు చేస్తామంటున్న ప్రభుత్వం అటువంటి కీలకమైన సిఫార్సుల ఊసే గవర్నర్‌గారి ప్రసంగంలో లేదు. స్థానిక సంస్థలను పటిష్టం చేయాలనుకుంటే మన బడ్జెట్‌లో 50 శాతమైనా స్థానిక సంస్థలకు కేటాయిస్తారా అని అడుగుతున్నాను. అలా చేయకపోతే అధికార వికేంద్రీకరణ ఎలా చేస్తారని అడుగుతూ, అలా చేయకపోతే ప్రభుత్వంపై ప్రజలకు ఎలా నమ్మకం కుదురుతుందని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. మానవ వనరుల అభివృద్ధి అంటే విద్య. విద్య చాలముఖ్యమైనది. నేటి ఆధునిక ఉన్నతరంగంలో సాంకేతిక విద్య లేకపోతే ప్రజలే పాల్గొనే అవకాశం రాదు. అటువంటి విద్యలను ప్రభుత్వమే నిర్వహించవలసిన అవసరముంది. ఇంజనీరింగ్, మెడిసిన్‌వంటి వృత్తి విద్యలు కలవారికే ఉపయోగపడుతున్నాయి తప్ప సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతున్నది. అటువంటి విద్యలను ప్రయివేట్ సంస్థలద్వారా అందించే పరిస్థితి ఏర్పడితే దానివల్ల మానవ వనరుల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో ఆలోచించమని కోరుతున్నాను. కనీసం సాంకేతిక విద్యను కూడా అందివ్వలేని స్థితిలో ఉన్నామంటే మానవ వనరుల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని

1.40 మ.

నేను అడుగుతున్నాను. దాదాపు 66 వేల టీచర్ పోస్టులుంటే 33 వేల పోస్టులు భర్తీ చేశామని మిగతా పోస్టులను భర్తీ చేస్తామని చెబుతున్నారు. అంటే ఇంతకాలంగా ఇన్ని వేల ఉపాధ్యాయులు లేకుండానే వదువులు చెప్పామంటే ఏపాటి వదువును అందించగలిగామో, మానవ వనరులను ఏమాత్రం అభివృద్ధి చేయగలిగామో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. కనీసం ప్రాథమిక విద్యనైనా అందరికీ కల్పించలేని మనం మానవ వనరులను ఎంతగా అభివృద్ధి పరుస్తున్నామో ఆలోచించుకోవాలి. జనాభా పెరుగుదలను తగ్గించాలి. మంచిదే. ఎలా తగ్గించాలి? ఫ్యామిలీ ప్లానింగ్ ద్వారా తగ్గించాలనుకుంటున్నాము. కేవలం ఫ్యామిలీ ప్లానింగ్ ద్వారా మాత్రమే జనాభాను అరికట్టడం సాధ్యంకాదు. కుటుంబ సంక్షేమం గురించి కూడా ఆలోచించాలి. కుటుంబ సంక్షేమంకోసం వనరులను సమీకరించుకోవలసిన అవసరముంది. అలాగే విజన్–2020 అనే డాక్యుమెంట్‌ను రూపొందించామని చెప్పారు. ఈ విజన్–2020 వివరాలు ఇందులో లేవు. మూతపడ్డ పరిశ్రమలను ఏమి చేస్తారో అందులోలేదు. కొత్త పరిశ్రమల సంగతి అటుంచి కనీసం ఉన్న పరిశ్రమలు మూతపడకుండా, లక్షలాదిమంది కార్మికులు వీధిన పడకుండా ఏమి చేయదలచుకున్నారో అనే విషయాలు అందులో ఎక్కడని అడుగుతున్నాను. విజన్ 2020ని శాసనసభ ముందు పెడితే సభ చర్చించిన తరువాత విధానాలు రూపొందించివుంటే బాగుండేదని తెలియజేస్తున్నాను. నిరుద్యోగం పెరిగిపోతున్నది. దాదాపు 40 లక్షల నిరుద్యోగులున్నారు. ఏటా రెండు లక్షల మంది పెరుగుతున్నారు. వదువుకున్న నిరుద్యోగుల గురించే పట్టించుకోవడంలేదు ఇక చదువుకోలేని నిరుద్యోగుల గురించి ఏం పట్టించుకుంటారు? చదువుకున్న నిరుద్యోగులే 40 లక్షల మంది వుంటే వారి సంఖ్యను తగ్గించడానికి ఈ విజన్–2020లో ఎటువంటి పద్ధతులను రూపొందించారని అడుగుతున్నాను. నిరుద్యోగుల సంఖ్యను తగ్గించకపోతే ఆ సంఖ్య ఇంకా పరిగే ప్రమాదముంది. ఆ విషయాన్ని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. శాంతిభద్రతలు సజావుగా ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర రాజధాని నగర నడిబొడ్డున కారు బాంబు పేలి 26 మంది మరణిస్తే శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో గమనించుకోవాలి. కేవలం ముఠా కక్షలు, తీవ్రవాద చర్యలు తప్ప మిగతా అంతా బాగుందని చెప్పడం చూస్తే ప్రభుత్వం ఆత్మవిమర్శ చేసుకోవలసిన అవసరముంది. ఎన్నో వరకట్న చావులు, అత్యాచార చావులు జరుగుతున్న విషయం ఆలోచించాలి. స్త్రీలపైన, ఎస్.సి.లపైన జరుగుతున్న అత్యాచారాలు, సాంఘిక బహిష్కరణలు, దాడులు, హత్యలు ఎన్ని జరుగుతున్నాయో గమనించాల్సిన అవసరముంది. పోలీసు యంత్రాంగంలోని నిర్లిప్తతను అరికట్టడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోవడంలేదు. వారిపైన రాజకీయ ఒత్తిడులు పెరుగుతున్నాయి. శాంతిభద్రతలను పరిరక్షించే పోలీసుల సమస్యలను తీర్చి, వారి నిర్లిప్తతను తొలగించే బాధ్యత ప్రభుత్వానికి లేదా? ఎప్పుడో రామచంద్రారెడ్డి కమీషన్ వేసిన సిఫార్సులను గురించి ఎందుకు ఆలోచించరు, ఎందుకు అమలు జరపరని అడుగుతున్నాను. పోలీసు యంత్రాంగం యొక్క జీవితాలను గురించి కూడా ఆలోచించవలసిన అవసరముందనీ వారి సంక్షేమం గురించి చర్యలు తీసుకోవలసిన అవసరముందనీ ఈ విధానాలు ఏవీ అందులో ఎందుకు పొందుపరచలేదని అడుగుతున్నాను. రెవెన్యూ గురించి ఇప్పుడు ఎందుకు చర్చలు జరిగాయో నేను ఆ విషయాల లోతికి పోవడంలేదు. మార్కెటింగ్ సంఘాల్లో దోపిడీకి గురిచేసే పరిస్థితులున్నాయి. వాటిని అరికట్టడానికి ప్రభుత్వం ఎటువంటి విధానాలు అనుసరిస్తుందో చెప్పలేదు. ప్రపంచ వాణిజ్య సంస్థ, ఐ.ఎమ్.ఎఫ్., వరల్డ్ బ్యాంకు విధానాల అమలు పర్యవసానంగా వచ్చిన

సంక్షోభమే ఇదని గుర్తించవలసిందిగా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఇరిగేషన్ మానినట్లయితే దాదాపు పదమూడున్నర లక్షల ఎకరాలకు నీరందించే పథకాలను రూపొందించాము. ఐదు వేల కోట్ల రూపాయలదాకా సమకూరుస్తున్నాము. ఐదు వేల కోట్ల రూపాయలు సమకూర్చడమే కాదు అది సద్వినియోగం కావాలి. అలా సద్వినియోగం కావాలంటే ముందు అవినీతిని అరికట్టాలి. ఈ అవినీతి కారణంగా ఇరిగేషన్ ప్రాజెక్టులమీద చేస్తున్న ఖర్చు పెరిగిపోతున్నది. లోపభూయిష్టంగా ఉన్న అవినీతిని ఎదుర్కోకపోతే ప్రాజెక్టుల వ్యయం, వాటి కాల పరిమితి పెరిగిపోయే ప్రమాదమున్నది కాబట్టి అవినీతిని 1:50 అరికట్టే చర్యలు తీసుకోవాలి. తన పేరుతో, భార్య పేరుతో, తన బంధువుల మిత్రుల పేరుతో కూడగట్టుకున్నటువంటి ఆస్తులను బయటకు లాగడానికి ప్రభుత్వం చట్టం చేయవలసిన అవసరం ఉంది.

సామిడిక న్యాయంకోసం లక్షలాది మంది ప్రజలు, ఈరోజు అట్టడుగున్నటువంటి ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఉద్యమాలు చేస్తున్నారు. సామాజిక న్యాయం యివ్వడానికి, దాన్ని ప్రజలు పొందడానికి ప్రభుత్వం ఎటువంటి విధానాలు రూపొందిస్తుందో ఎక్కడా పేర్కొనలేదు. అందుకు ప్రభుత్వం జవాబు యివ్వవలసిన అవసరం ఎంతైనా వుంది. వీటన్నింటికీ ప్రభుత్వం గత రెండున్నర సంవత్సరాల నుంచి అనుసరిస్తూ వస్తున్నటువంటి ఉదార విధానాలు, ప్రైవేటీకరణ విధానాలు మొదలైనవి యిన్ని కష్టములకు కారణాలన్నదని నేను చెబుతున్నాను. ఈ విషయంలో ప్రభుత్వానికి మాకు భేదాభిప్రాయాలున్నాయి. ఈ విషయాన్ని అనుకూలరీత్యా తెలుసుకోవాలని కోరుతున్నాం. రెండు, మూడు విళ్ళలో వచ్చిన అనుభవాలు, ఎన్నికలలో ప్రతిబింబించిందనే విషయాన్ని ఆలోచించవలసిన అవసరం వుంది. కాని ప్రభుత్వం ఆ పాఠాలను తెలుసుకునేందుకు సిద్ధంగా లేనట్లు కనిపిస్తోంది. ప్రభుత్వం ఆ పాఠాలను తెలుసుకొని, వాళ్ళు అనుసరిస్తూ వచ్చినటువంటి ఉదార విధానాల గురించి పునరాలోచించవలసిన అవసరం వుంది. అవిధంగా చేయకపోతే యిబ్బందులు తప్పవు.

విచక్షణారహితమయిన ప్రైవేటీకరణ మూలంగా ప్రభుత్వం ప్రజల కోపాన్ని చవిచూడవలసివస్తుంది. ఏపియస్ కంట్రోల్‌లో వున్నటువంటి ఆర్థిక వ్యవస్థను యిక్కడ ఏర్పాటు చేస్తామని అంటున్నారు; యిపుడు ఆ దేశాలు అస్తవ్యస్తంగా వున్నాయి. ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించాలి. అస్తవ్యస్తమయిన మలేషియా, థాయిలాండ్ దేశాల మాదిరిగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనుకోవడం చాలా పొరపాటు. ప్రజలు గమనిస్తున్నారు; ప్రజల్లో, అసంతృప్తి పెరిగిపోతోంది. దీన్ని ప్రభుత్వం గుర్తించాలి. విచక్షణా రహితమయినటువంటి ప్రైవేటీకరణ, ఉదారవిధానాలు మొదలైన వాటి గురించి ప్రభుత్వం పునరాలోచన చేయవలసిన అవసరం వుంది. ప్రజల్లో అసంతృప్తి పెరగడానికి యిదే కారణమని చెబుతున్నాను. ఈ విషయాల గురించి సరైన పాఠాలు ప్రభుత్వం నేర్చుకోకపోతే చాలా ప్రమాదకరమయే పరిస్థితి ఏర్పడుతుంది.

యింకొక విషయాన్ని యిపుడు నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈరోజు రాష్ట్రంలో కులతత్వం పెచ్చరిల్లిపోతోంది. యిది ఎన్నికల మీద కూడా ప్రభావం

చూపుతోంది. ఈ కులతత్వాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనట్లయితే మొత్తం సమాజ జీవనం అస్తవ్యస్తమయ్యే పరిస్థితులు ఏర్పడుతాయి.

మతోన్మాద ప్రమాదం ముంచుకొస్తోంది. యిది మన దేశ సమగ్రతకు, మన దేశ ఐక్యతకు, పురోభివృద్ధికి చాలా ఆటంకంగా, ప్రమాదకరంగా వుంది. దాన్ని నివారించడానికి మేరు నడుం కట్టాలి. మతోన్మాదాన్ని అరికట్టడానికి ఏరోజయితే మీరు నడుం కట్టి పనిచేశారో, ఆ మతోన్మాదమే మళ్ళీ ఈరోజు ప్రమాదకరంగా మారింది. దీన్ని నివారించడానికి ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర తాత్కాలిక ప్రయోజనం గురించి ఆలోచించరాదు. భారతదేశంలో ఒకటయినటువంటి మన రాష్ట్రం, మన ప్రజల గురించే ఆలోచించరాదు. దేశం సంక్షోభంలో కూరుకపోతే, మనం కూడా సంక్షోభంలో కూరుకపోతాం. రాష్ట్ర తాత్కాలిక ప్రయోజనం కోసం మతోన్మాదాన్ని ప్రోత్సహించరాదని విజ్ఞప్తి చేస్తున్నాను. నాకు మాట్లాడడానికి అవకాశం యిచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్ష, గవర్నర్ ప్రసంగంపై రూపొందించబడిన ఈ ప్రతిపాదనపై చర్చించడానికి నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అదేవిధంగా ఈ ప్రతిపాదనను నేను బలపర్చుస్తున్నాను. ప్రభుత్వం అట్టడుగున వున్నటువంటి వర్గాలమీద ఉన్నత స్థానానికి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ముఖ్యంగా ఈ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా, చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలవద్దకు పాలన, శ్రమదానం, జన్మభూమి కార్యక్రమం అనే మూడు రకాలైన కార్యక్రమాలను తలపెట్టి ప్రజలవద్దకు వోయిన సందర్భంలో, ప్రజలు ఏరకంగా స్పందించారన్నది, ప్రభుత్వం ఎన్నోరకాలుగా సహాయసహకారాలు అందించిందని చెప్పినప్పటికీ, వైటెక్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఎన్ని పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నప్పటికీ, పనులు మాత్రం ఆయన ఆశించిన విధంగా ఏమాత్రం జరుగలేదన్నది, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆ కార్యక్రమాలమీద ఏ మాత్రం స్పందించ లేదని యిపుడు స్పష్టంగా తెలిసివోతోంది. ప్రజలవద్దకు పాలనా కార్యక్రమంలో 35 లక్షల అర్జీలు వచ్చినప్పటికీ ఒక్క అర్జీని కూడా సాల్వ్ చేసిన పాపాన వోలేదు. ఆ కార్యక్రమం వృధా అయివోయింది. శ్రమంతా దండగయింది. దాన్ని గురించి మరచివోవడం కూడా జరిగింది.

యికవోతే శ్రమదాన కార్యక్రమం: ప్రజలను చైతన్యవంతులను చేసి, వారిని కూడా పాలనలో భాగస్వాములను చేయాలని ప్రభుత్వం ఎంత ప్రయత్నం చేసినప్పటికీ, ఆ శ్రమ అంతా వృధా అయివోయింది. ఈ కార్యక్రమంపట్ల ప్రజలు స్పందించలేదు. దాన్ని ప్రభుత్వం కూడా మరచివోయింది. ప్రజలు ఆదరించలేదనే విషయం స్పష్టంగా తెలిసింది.

తర్వాత జన్మభూమి కార్యక్రమంతో ఈ ప్రభుత్వం ముందుకు వచ్చింది. దీన్ని 1997 జనవరిలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం క్రొత్తగా తీసుకున్నదేమీ కాదు. గతంలో కూడా మన పూర్వీకులు గ్రామసీమలను అభివృద్ధి చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకువచ్చి పాఠశాలలు, కమ్యూనిటీ హాల్స్ లేదా ప్లే గ్రౌండ్స్‌గానీ, గుడులు గానీ కట్టించడానికి పూనుకొనడంతో అందుకు ప్రజలు కూడా స్పందించారు. యిది అనాదిగా జరుగుతున్న విషయమే. జన్మభూమి కార్యక్రమాన్ని నేను వ్యతిరేకించడంలేదు. ఏ రకంగా పనులు చేయాలో, ఏవిధంగా అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి వుందాని అడుగుతున్నాను. గవర్నర్ ప్రసంగంలో చాలావరకు ఈ ప్రభుత్వాన్ని నా ప్రభుత్వమనే పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని కార్యక్రమాలు యిక్కడ జరిపించాం, మేము ప్రజలకు సేవ చేస్తున్నామని చెప్పారు. ఏ ప్రభుత్వం వచ్చినా సేవాంకిత భావం, చిత్తశుద్ధి వుండాలి. 'మానవ సేవయే మాధవ సేవ' అని అన్నారు. దేవున్ని కొలిచేదానికంటే పేద ప్రజానీకాన్ని కొలవటం, వారికి సేవలు చేయడమే కర్తవ్యంగా భావించాలి. అనాడు నందమూరి తారక రామారావుగారు పేదవానికి అన్నం పెడుతూ, అతన్నే దేవున్నిగా కొలిచారు. చంద్రబాబు నాయుడుగారు కూడా అదేవిధంగా పేస్తున్నామని చెబుతున్నారు. అయితే రెండు రూపాయల కిలో బియ్యాన్ని మూడు రూపాయలకు ఎందుకు పెంచినట్లో అర్థం కాచడంలేదు.

(అంతరాయం)

2:00 మ. శ్రీ టి. సీతారామ్:- గౌరవసభ్యులు బాల్‌రెడ్డిగారు మాట్లాడినవానికి సమాధానంగా అనాడు ఎన్.టి.ఆర్.గారు కిలో రెండు రూపాయలకు ఇచ్చినప్పుడు ఓపెన్ మార్కెట్‌లో కిలో రూ. 2.50 లకు దొరికింది. కాని ఈనాడు ఓపెన్ మార్కెట్‌లో తొమ్మిది రూపాయలకు దొరికితే మా ప్రభుత్వం ఈ రోజు కిలో రూ. 3.50కు ఇస్తుంది. దానిని కంపేర్ చేయండి ఏది చౌకగా ఉందో?

Mr. Deputy Speaker:- Complete your speech.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఇంటరప్షన్స్ వస్తే నేను ఏమి చేయాలి?

శ్రీ టి. సీతారామ్:- 'బాల్‌రెడ్డిగారికి మనవిచేసేది ఏమిటంటే దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది. Let them introduce it. We will support it.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సార్, అట్టడుగున ఉన్న ప్రజలను ఉన్నత స్థానానికి తీసుకు వెళ్లాలని మా పార్టీ కట్టుబడి ఉంది. మేము సేవ చేస్తామంటున్నాము. వాజ్‌పేయిగారు కూడ ఈ రోజు ప్రజలకు సేవ చేయమన్నారు. 24 గంటలలో 18 గంటలు ప్రజా నాయకులను పని చేయమని ముఖ్యమంత్రిగారు చెప్పి వారు కూడా సేవ చేస్తున్నారు. మీరు కూడ చేయమని కోరుకుంటున్నాము. "మానవసేవే మాధవ సేవ" అని ఈనాడు చిత్తశుద్ధితో సేవ చేయమంటున్నాము. మాపార్టీ 1951లో జనసంఘ్ పార్టీ పేరుతో వచ్చింది. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఈ దేశం గురించి బలిదానం అయ్యారు. ఇప్పటికీ కూడ మా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంది. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఏకాత్మతా మానవతావాద

నిర్ణయాన్ని ప్రవేశ పెట్టారు. దాదాపు 112.66 లక్షల నిరుపేదలకు కిలో బియ్యం రూ.3.50 లకు ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతుంది. గత రెండు సంవత్సరాల నుండి తెల్లకార్డు ఉన్నవారికి ఇస్తున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుగారు వచ్చిన తరువాత తెల్ల రేషన్‌కార్డులు ఇవ్వడం బంద్ చేశారు. బోగస్ కార్డులు ఏరి వేస్తామన్నారు. దానికి ఏమీ అభ్యంతరంలేదు. కాని ఈ రోజు లక్షలాది మందికి రేషన్ కార్డులు లేవు. కిరోసిన్, నిత్యావసర వస్తువులు దొరకడంలేదు. సీతారామ్‌గారు చెప్పినట్లుగా బియ్యం ధర కిలో పది లేక పన్నెండు రూపాయలు మార్కెటుధర ఉందని నేను ఒప్పుకుంటున్నాను. రైతుకు నాలుగు, ఐదు వందల రూపాయలు మాత్రమే గిట్టుబాటు ధర ఇవ్వగలుగుతున్నారు. రైతు "అమ్మడానికి పోతే అడవి, కొనడానికి పోతే కొరివి" అవుతుంది. రైతులను మధ్య దళారులు దివాళా తీయిస్తున్నారు. ఆ మధ్య దళారులు ఎవరు? రైతు పండించిన పంటను రాష్ట్రంలో కాని, దేశంలోకాని స్వేచ్ఛగా అమ్ముకోవడానికి పర్మిట్ ఇవ్వకుండా ఆంక్షలు విధిస్తారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వరు. రైతుకు గిట్టుబాటు ధర కల్పించినట్లయితే మార్కెట్‌లో కిలో బియ్యం రూ. 8.00 నుండి రూ. 10.00ల వరకు సరసమైన ధరకు దొరుకుతాయి. భగవంతుడు ఇచ్చిన చింతపండు కిలో రూ. 50 నుండి రూ. 60ల వరకు అమ్ముతుంటే దాన్ని ప్రభుత్వం అదుపు చేయలేకపోతుంది. ఉల్లిపాయలు కిలో రూ. 25ల నుండి రూ. 30 వరకు అమ్మితే దానిని అరికట్టగలిగామా? ఈరోజు ధరలన్నీ ఆకాశానికి పోతున్నాయి, మనుషులు పాతాళానికి తొక్కబడుతున్నారు. పేద ప్రజలకు అందుబాటులో ఉన్న దానిని దేనిని చూసినా ధరలు భగ్గుమంటున్నాయి. ధరలను అదుపు చేయలేకపోతే అసమర్థ ప్రభుత్వంగా నిలిచిపోతుంది. ధరలను కూడా తగ్గించడంలేదు.

శ్రీ టి. సీతారామ్:– ఢిల్లీలో మీ ప్రభుత్వం ఉంది మీరు చేయండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మేము తప్పకుండా ధరలను తగ్గిస్తాము. వాజ్‌పేయిగారు ఈరోజే ప్రమాణస్వీకారం చేశారు. దశాబ్దికాలం సమయం ఇవ్వండి. 50 సంవత్సరాలలో సుమారు 45 సంవత్సరాలు కాంగ్రెసు పార్టీ, 5 సంవత్సరాలు ప్రతిపక్షాలు మన దేశాన్ని పరిపాలించాయి. ఇప్పుడు ప్రధాని అయిన ప్రతిపక్ష నాయకుడు వాజ్‌పేయిగారు పరిపాలనకు మొదటిసారిగా వచ్చారు. ఇప్పటివరకు కాంగ్రెసువాదులే ప్రధానమంత్రులు అయ్యారు.

(అంతరాయం)

ఈ రాష్ట్ర ప్రభుత్వం రాబోయే మూడు సంవత్సరాలలో 13.8 లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు సౌకర్యాలను కల్పించటానికి ప్రయత్నిస్తుందని గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పారు. చిట్టచివరికి ఉన్న భూములకు కూడ 4.5 లక్షల ఎకరాల భూములకు సాగునీరు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం రెండు వేల సంవత్సరం పూర్తి అవుతున్నా అందించలేదు. బచావత్ అగ్రిమెంటు ప్రకారం పెండింగు ప్రాజెక్టులు పూర్తి చేయటానికి ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుంది? ఎప్పటిలోగా పూర్తి చేస్తుందనేది చూస్తే చాలా బాధాకరంగా ఉంది. చివరికి పెండింగు ప్రాజెక్టులే కాక, వైఎస్ఆర్ జిల్లా, నిజామాబాదు జంటనగరాలకు నీటి ఎద్దడిని శాశ్వతంగా నిర్మూలించడానికి 16.5 టి.ఎమ్.సి. నీళ్లలో

మొదటి దశలో 5·5 టి·ఎమ్·సి· నీరు అందించడానికి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సుమారు పదిహేను సంవత్సరాలనుండి కృష్ణానీరు అని, గోదావరి నీరు అని ఈ రకం జంటనగరాల ప్రజలకు నీరు అందివ్వకుండా మభ్యపెడుతూ వచ్చారు· ఎన్నికలు వచ్చే పరిస్థితిని బట్టి శంకుస్థాపన చేయడం జరుగుతుంది· గతంలో తెలుగుదేశం చేసినా, కాంగ్రెసు పార్టీ చేసినా ఈ రోజు జంటనగరాలకు నీరు అందివ్వకపోవడానికి కారకులెవరని మీద్వారా అడుగుతున్నాను· మద్రాసుకు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నీళ్ళు అందించారు దానికి వ్యతిరేకిని కాదు· జంటనగరాలకు నీరు అందివ్వకపోవడానికి ఎవరు బాధ్యులు? గత రెండు సంవత్సరాలుగా పనిని ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు· ఈ రోజు వరకు పనిని ప్రారంభించకపోగా గవర్నర్ ప్రసంగంలో కూడా దీనిని గురించి ప్రస్తావించకపోవడం చాలా బాధాకరంగా ఉంది· అదేవిధంగా మనకు ఈనాడు నిరుద్యోగ సమస్య ఉంది· నిరుద్యోగ సమస్యను తొలగించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోకపోగా, ఉన్న ఫ్యాక్టరీలను పబ్లిక్‌సెక్టార్ కంపెనీలను మూసివేయాలని ఆలోచిస్తున్నది· లక్షలాది మంది ఉద్యోగులను బజారుపాలు చేస్తున్నారు· ఉన్న ఇండస్ట్రీస్‌ను మూయడం ప్రభుత్వానికి తగునా అని అడుగుతున్నాను· నిరుద్యోగ సమస్యను తీర్చవలసిందిపోయి ఉన్న ఇండస్ట్రీస్‌ను క్లోజ్ చేస్తే అక్కడ ఉన్న కార్మికులు బజారుపాలుకాక ఏమౌతారు? ప్రతి రైతులలాగ, ఆత్మహత్యలు చేసుకుంటే దానికి బాధ్యులు ఎవరు? ఫ్యాక్టరీలు లాస్‌లలో ఉంటే లాభాలు వివిధంగా తీసుకురావాలి· అవినీతిని వివిధంగా అరికట్టాలి, అక్కడ ఉన్న యజమాని అడ్మినిస్ట్రేషన్‌ను ఏ విధంగా చక్కదిద్దగలగాలి, సామర్థ్యాన్ని పెంచడానికి మన హైటెక్ ముఖ్యమంత్రి, మంత్రులు, యాజమాన్యం అంతా కలిసి పని చేయవలసిన బాధ్యత ఉన్నది· ఈ రోజు పి·డబ్ల్యు·డి· వర్కు షాపులను మూసివేయాలనేమాట వినిపిస్తున్నది· నాగార్జున సాగర్, శ్రీశైలం, సింగూరు ప్రాజెక్టులలో ఉన్న క్రిష్ణ గేట్ల కొట్టుకుపోయినా, డామేజ్ అయినా ఎమర్జెన్సీలో పనిచేసేది వారే· పి·డబ్ల్యు·డి· వర్కుషాపులో నాలుగు, ఐదు వందల మంది సిబ్బంది, డెయిలీ వేజెస్ మీద రెండు వందల మంది పని చేస్తున్నారు· వారందరిని తీసివేయటానికి క్యాబినేట్ నిర్ణయం కూడా తీసుకుంది· ప్రయివేటీకరణ చేయాలని ఎందుకు ఉత్సాహం కలుగుతున్నది? ఈ ప్రయివేటీకరణవల్ల నష్టం వస్తుందా? లాభం వస్తుందా? ప్రజలకు అన్యాయం చేసినవాళ్ళము అవుతామా అని ఆలోచించాలి· నిరుద్యోగ సమస్యను నిర్మూలించి వారికి పని కల్పించాలని కట్టుదిట్టమైన అడ్మినిస్ట్రేషన్ తీసుకువచ్చి వారితో పనిచేయించుకోవాలని మీద్వారా కోరుతున్నాను· పి·డబ్ల్యు·డి·, ఆల్విన్ కార్మికులు కోర్టు ద్వారా ప్రాణాన్ని, ఉద్యోగాన్ని రక్షించుకోగలుగుతున్నారు· కోర్టు రక్షణ కల్పించకపోతే వారందరిని బయటవేసే పరిస్థితి ఉంది· ఆల్విన్ వర్కర్స్‌కి, పి·డబ్ల్యు·డి· వర్కర్స్‌కు పని కల్పించాలని వాటిని మూయవద్దని కోరుతున్నాను·

ప్రజల వద్దకు పాలన అన్నప్పుడు ఎమ్·ఎల్·ఎ·లు, ఎమ్·డి·ఒ·లు, వి·డి·ఒ·లు, ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్‌లో ఊరూరు తిరిగినప్పుడు 35 లక్షల అర్జీలు వచ్చాయని చెప్పారు· అవి ఎంతవరకు పూర్తి చేశారు· ఫైల్స్ క్లియరెన్స్‌తో ఎమ్మెల్యేల్స్ క్లియర్

2.10 | చేశారు? ఇక వీరు ఒక విషయం చెపుతూ వచ్చారు. ప్రజలవద్దకు పాలన
మ. | సందర్భంలో అనేక మంది ఎం.ఎల్.ఏ.లు, ఎం.డి.ఓ.లు, వి.డి.ఓ.లు కార్య
క్రమంలో పాల్గొన్నారు, ఆ సందర్భంలో ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్‌లో ఊరూరా
తిరిగారు, అన్ని ప్రాంతాలలో 35 లక్షల మేరకు అర్జీలు అందాయని చెప్పారు. అయితే ఆ
అర్జీలలో ఎన్నింటిపై చర్య తీసుకొన్నారో, సమస్యల్ని పరిష్కరించాలో స్పష్టంగా చెప్పవలసి
వుండింది. ఇక పెండింగ్ ఫైళ్ళ పరిష్కారం గురించి కూడా చెప్పారు. దాదాపు 16 లక్షల
ఫైల్స్‌ను పరిష్కరించడానికి వీలయింది అన్నారు, ఇంకో 11 లక్షల ఫైల్స్ పెండింగులో
ఉన్నాయన్నారు, వాటి సంఖ్యను అంటే పెండింగ్ ఫైళ్ళ సంఖ్యను 5 లక్షల వరకు తగ్గిస్తా
మంటున్నారు. ఫైళ్ళ పరిష్కారం అనేది కేవలం ప్రకటనకే పరిమితమైందా లేక నిజంగానే
పరిష్కరించారా? ఫైళ్ళను పరిష్కరించడంలో మీకు స్వార్థ బుద్ధి ఏమైనా ఉందా?
ఎందుకంటే కొన్ని అంశాలకు సంబంధించి కోర్టులలో కేసులు పెండింగులో వున్నప్పటికీ ఆ
ఫైల్స్‌ను పరిష్కరించినట్టు తెలిసింది. ఆ రకంగా చేస్తే కోర్టును ధిక్కరించినట్టు
అవుతుంది, అలాంటప్పుడు ప్రభుత్వం చేస్తున్న ఈ పనిని ఎంతవరకు సమర్థించాలో
తెలియని పరిస్థితి ఉంది. ఇకపోతే హైదరాబాదులోని కలక్టరేట్‌లో జాయింట్ కలక్టర్
పోస్టు ఖాళీగా వుండి రెండు సంవత్సరాలౌతున్నది. ఇక్కడ నలుగురిని నియమించినా
సరిపోనంతటి వర్క్ వుంది, చాలామేరకు ప్రభుత్వ భూములన్ని కబ్జాదారులు ఆక్రమించు
కొంటున్నారు. ప్రభుత్వ భూములన్ని కాపాడడమే కాక ప్రజలకు సేవ చేసే అనేక
కార్యక్రమాలు ఉన్నాయి. కలక్టరు ఒక్కడే 24 గంటలు పనిచేసినా సరిపోవడంలేదు.
అలాంటి పరిస్థితులలో జాయింట్ కలక్టరును నియమించినా ఆయన జాయిన్‌కాకుండా
ఎవరు అడ్డుపడుతున్నారో చెప్పాలి. రెవెన్యూ మంత్రిగారు ఇక్కడ వున్నారు, హైదరాబాదు
సిటీలో జాయింట్ కలక్టరును ఎందుకు నియమించడంలేదో చెప్పాలి. రెండు సంవత్సరాల
నుంచి జాయింట్ కలక్టరును నియమించకపోవడంవల్ల పరిస్థితి అస్తవ్యస్తంగా తయారై
హైదరాబాదు సిటీలోని భూములన్ని భూ బకాసురులు ఆక్రమించుకొంటున్నారు. దీనిని
అరికట్టకపోతే పేద ప్రజానీకానికి పట్టాలు ఇవ్వలేం. ఇప్పటికే పేద ప్రజానీకానికి
కలక్టరుగారు పట్టాలు ఇవ్వలేకపోతున్నారు. ముఖ్యమంత్రిగారేమో పేద ప్రజలకు పట్టాలు
ఇవ్వండి అని ప్రతి రోజూ చెపుతుంటారు, ఇళ్ళు కట్టించమని చెపుతుంటారు. కాని ఈరోజు
అట్టడుగున వున్న పేద ప్రజలకు ఇళ్ళ పట్టాలు ఇవ్వడం జరగడంలేదు. అందువల్ల
ప్రభుత్వం ఇలాంటి ముఖ్యమైన పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాను.

ఇక ప్రాథమిక విద్య విషయానికి వస్తే 2 లక్షల ఉపాధ్యాయ పోస్టుల్ని మంజూరు
చేశామని గొప్పగా చెపుతున్నారు. ఆ పోస్టుల్ని ఎవరు మంజూరు చేశారో, ఎప్పుడు
మంజూరు చేశారో వివరణ ఇవ్వాలి. ఇక అనేక సంవత్సరాలుగా రిక్రూట్‌మెంట్‌లేని కారణంగా
66 వేల పోస్టులు ఖాళీగా వున్నాయని ప్రభుత్వమే చెప్పింది. గత సంవత్సరం 37 వేల
ఉపాధ్యాయ పోస్టుల్ని భర్తీ చేశామని చెప్పారు, ఇప్పుడు 39 వేల పోస్టులలో
నియామకాలు చేస్తామన్నారు. ఈ పోస్టుల్ని భర్తీ చేయడానికి ఎంత సమయం కావాలని
అడుగుతున్నాను.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వీటి గురించి బడ్జెట్‌లో వివరంగా చర్చించవచ్చు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ప్రసంగంలో పొందుపరిచిన అంశాలపైనే మాట్లాడుతున్నాను. వెంటనే ఈ ఖాళీలను భర్తీ చేయాలని కోరుతున్నాను. ఇక ఎలక్ట్రిసిటీ విషయానికి వస్తే ఎలక్ట్రిసిటీ సరఫరా లేకపోవడంవల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు అనేక కారణాలవల్ల ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. పొలాలకు నీటిని సరఫరా చేయడానికి 18 గంటలపాటు కరెంటు సప్లయి చేయాలి. అయితే 9 గంటలపాటు కరెంటు సరఫరా చేస్తున్నామని ఈ ప్రభుత్వం గొప్పగా చెపుతున్నది. తెలంగాణా ఏరియాలో బోరు బావులు వున్నాయి. అందువల్ల వాటినుంచి నీరు పారించాలంటే 9 గంటలపాటు కరెంటు సరఫరా చేస్తే సరిపోవడంలేదు. లోఓల్టేజ్ సమస్యవల్ల మోటార్లు కాలిపోతున్నాయి. కాబట్టి 18 గంటలపాటు కరెంటు సరఫరా చేయడానికి వీలుగా ఉత్పత్తి సాధించబడాలి. అసలు ఉత్పత్తి తగ్గి ఈ పరిస్థితి రావడానికి కారకులు ఎవరు? ఈ సంవత్సరం 2500 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన థర్మల్ పవర్ సేషన్‌ను తెప్పిస్తామని చెప్పారు. ఎప్పుడు తెప్పిస్తారో మాకు అర్థం కావడంలేదు. ఈవేళ రంగారెడ్డి జిల్లాలో, హైదరాబాదు సిటీలో కూడా లోఓల్టేజ్ సమస్య ఉంది. ఇది కేపిటల్ సిటీ కాబట్టి ఇక్కడ ఇండస్ట్రీస్ కూడా రావలసిన అవసరం ఉంది. ఇక్కడ వెయ్యి మెగావాట్ల థర్మల్ పవర్ యూనిట్‌ను తెప్పిస్తాము, అందులో 500 మెగావాట్ల యూనిట్‌ను ఇమీడియట్‌గా ప్రారంభిస్తామని మన గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పి రెండు సంవత్సరాలైన ఇప్పటికీ దానిని ఎందుకు ప్రారంభించలేకపోతున్నారు? ఆ ప్రాజెక్టును శ్రీకాకుళానికో లేక సీతారాంగారు కోప్పడకపోతే ఒకమాట చెపుతాను – దానిని విశాఖపట్టణానికో మారుస్తారనే అనుమానం మాకు కలుగుతోంది. ఇక్కడ 500 మెగావాట్ల థర్మల్ పవర్ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకొన్నారో లేదో స్పష్టంగా చెప్పాలి.

ఇకపోతే యువజన సంఘాలను ఆర్థికంగా ఆదుకొనేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని అన్నారు. ఈ సంవత్సరం 10 వేల యువజన సంఘాలకు ఆర్థికంగా సహాయ పడతామని చెప్పారు. అంబేడ్కర్ యువజన సంఘాలు వున్నా, ఇతర యువజన సంఘాలు ఉన్నా వాటిని రిజిష్టర్ చేయించి, ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించి నిరుద్యోగాన్ని తొలగించడానికి, నిరుద్యోగులకు జీవన భృతిని ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. ఇక ఈనాడు గ్రామాలలో కులవృత్తులను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఈరోజు గ్రామాలలో వున్న కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, చేనేత కార్మికులు, మత్స్య కార్మికులు, దళితులు, హరిజనులు, గిరిజనులు అనేక మంది పనులు లేక పస్తులు వుండ వలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. కులవృత్తుల్ని పోషించమని నేను అనడంలేదు, అయితే ఆయా వృత్తులపై ఆధారపడిన వారికి బ్యాంకులద్వారా, భారీ బోర్డుద్వారా లోన్స్ ఎందుకు ఇవ్వకూడదు? ఈనాడు కేవలం పెద్ద వాళ్లకు మాత్రమే బ్యాంకులద్వారా రుణాలు లభిస్తున్నాయి తప్ప పేదవర్గాల వారికి రుణాలు అందడంలేదు. అందువల్ల పేద వారికి రుణాలు ఇప్పించి వారిని ఆదుకోవాలని మనవిచేస్తున్నాను. ఈనాడు హైదరాబాదు సిటీలో మురికివాడలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. గ్రామాలలో వున్న జనానికి పనులు లేకపోవడంతో బ్రతుకు తెరువుకోసం వారంతా ఇక్కడికి రావడం జరుగుతోంది. ఈరకంగా ఇక్కడ ఫ్లోటింగ్ పాపులేషన్ 50 లక్షలకు పెరిగింది. మురికి వాడల సంఖ్య పెరుగుతోంది. ఈనాడు ముఖ్యమంత్రిగారు క్లీన్ సిటీని, గ్రీన్ సిటీని, మెగాసిటీని ఏర్పాటు చేస్తామని

పెపుతున్నారు. నగర మరియు పరిసరాల వున్న మునిసిపాలిటీలలో కూడా అభివృద్ధి పనులను కొనసాగిస్తామని చెపుతున్నారు. కాని ఈనాడు ప్రభుత్వం మురికి వాడలను బాగు చేసేందుకు మాత్రం డబ్బు ఇవ్వడంలేదు. మునిసిపల్ కార్పొరేషన్ తనకు వున్న ఆదాయాన్ని బట్టి పని చేయగలుగుతుంది తప్ప శక్తికి మించి పనిచేయలేదు. అందువల్ల ప్రభుత్వం కార్పొరేషన్‌కు వందకోట్ల రూపాయలు ఇచ్చి మురికి వాడలలో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఇకపోతే పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి మాత్రమే 1981లో కులీకుతీబుషా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేయబడింది. అంతకుమించి ప్రధానంగా హిందూ-ముస్లిం సమైక్యతను కాపాడడానికి ఆ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేస్తే 1997-98 బడ్జెట్‌లో దానికి 4 1/2 కోట్ల రూపాయలు కేటాయిస్తే అందులో కేవలం 50 లక్షలు మాత్రమే విడుదల చేసి 4 కోట్లు విడుదల చేయలేదు. అంటే అసలు దానిని ఎబాలిష్ చేయడానికి సంసిద్ధులైతున్నారా అన్న అనుమానం కలుగుతోంది. స్వర్గీయ అంజయ్యగారు కులీ కుతీబుషా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటుచేశారు. దానికి 50, 60 కోట్ల రూపాయలవరకు అప్పటినుంచి ఇప్పటివరకు ఇచ్చారు. దానికి డబ్బు కేటాయిస్తూపోతే క్రిమేపీ పాత పట్టణంలోని ప్రజలకు త్రాగునీరు, స్ట్రీట్‌లైట్స్ మొదలైన సదుపాయాలు ఏర్పాటుచేసి పాత పట్టణాన్ని అభివృద్ధి చేసే అవకాశం కలుగుతుంది కాబట్టి దానిని క్లోజ్ చేయకుండా తగిన నిధులను కేటాయించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతూ నాకు ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, 16వ తేదీన జరిగిన గవర్నరు ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో పాల్గొనేందుకు నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. అయితే వ్యక్తిగతంగా గవర్నరుమీద మాకు అపారమైన గౌరవం ఉంది. ఆర్థిక శాస్త్రవేత్తగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, అదేవిధంగా దేశ ఆర్థిక విధానాన్ని పెంపొందించడంలో ఉన్నతమైన ఆశయాలు కలిగిన, మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన ఒక వ్యక్తిగా మా పార్టీకి వారిపట్ల అపారమైన గౌరవం ఉంది, అంతవరకే. కాని రెండున్నర సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్‌ను అబద్ధాలతో, అసమర్థ పరిపాలనా విధానంతో, ప్రజల్ని ప్రక్కదారి పట్టించే అబద్ధపు ప్రకటనలతో అదేవిధంగా వాస్తవాలకు దూరంగా, అవినీతి, అశ్రిత పక్షపాతం, బంధుప్రీతి వంటి వాటిలో పూర్తిగా కూరుకుపోయిన ప్రభుత్వం తయారుచేసిన ఒక పాంప్లెట్‌లాంటి ఈ ప్రసంగాన్ని యథాతథంగా - అమ్మలు, పాల్లులు కూడా పొల్లుపోకుండా చదవడం - శాసన సభ్యులమ, కోట్లాది మంది ప్రజలను ప్రక్కదారి పట్టించిన గవర్నరుగారి ప్రసంగాన్ని మాత్రం మేము హర్షించలేకపోతున్నాం. గవర్నరుగారి ప్రసంగంలోని రెండవ పేజీలో నైతిక విలువలను కాపాడేందుకు మా ప్రభుత్వం కంకణం కట్టుకొన్నది అని వ్రాశారు. దాని గురించి ఒకసారి ఈ ప్రభుత్వం ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఎందుకంటే నైతిక విలువలు లేని ఈ ప్రభుత్వం పూర్తిగా అప్రజాస్వామ్య పద్ధతులలో వెన్నుపోటు విధానం ద్వారా వచ్చిన ఈ ప్రభుత్వం 'నైతికత' అన్న పదాన్ని ఉచ్చరించడానికి కూడా అర్హతలేనటువంటిది. కేవలం ఎన్.టి.ఆర్.ను మోసం చేయడమే కాదు, ఏడు కోట్ల మంది ఆంధ్రులను కూడా మోసం చేసిన ఈ ప్రభుత్వం 'నైతికత' అన్న పదాన్ని ఉచ్చరించడాన్ని పూర్తిగా మా పార్టీ తరపున అబ్జక్ట్ చేస్తున్నాం. దానికి అనేక ఉదాహరణలు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికల ముందు రెండు రూపాయలకు కిలో నియ్యం పథకాని మేము కూడా కొనసాగిస్తామని

పెప్పారు. అయితే మంత్రిగారు ఈ బియ్యం ధర మార్కెట్లో 9 రూపాయలకు పెరిగింది కనుక సబ్సిడీ బియ్యం ధరను మూడున్నర రూపాయలకు పెంచితే తప్పు లేమిటి అని అనడం జరిగింది. బియ్యం ధర తొమ్మిది రూపాయలకు పెరిగిందని ఈ రెండు నెలల తరువాత ప్రభుత్వానికి గుర్తుకు వచ్చిందా? ఎన్.టి.ఆర్.గారు ముఖ్యమంత్రి కాగానే రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వాలని నిర్ణయించిన నాడు కూడా మార్కెట్లో బియ్యం ధర 9 రూపాయలే ఉండింది. ఇప్పటి ముఖ్యమంత్రిగారు అనాడు ఆర్థిక మంత్రిగా వుండి స్వయంగా ఆరోజున బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది.

(శ్రీమతి కె. ప్రతిభా భారతి నుంచి అంతరాయము)

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా.....

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- పవర్ సబ్సిడీవల్ల, బియ్యం సబ్సిడీవల్ల, ప్రాపిటేషన్ వల్ల ప్రభుత్వంపై 3150 కోట్ల రూపాయలమేరకు అదనపు భారం పడుతోందని చెప్పి 2.20 మ. 3500 కోట్ల రూపాయల మేరకు బడ్జెట్‌ను పెంచుకోవడం జరిగింది. అనాడు సబ్సిడీలను తగ్గించకుండా అదనపు వనరులను సమీకరించుకొని ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఎన్.టి. రామారావుగారు చేసిన నిర్ణయాన్ని అందరూ ఒప్పుకొన్నారు. అయితే ఇదే ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికలకు ముందు ప్రాపిటేషన్‌ను కంటిన్యూ చేస్తామని అందుకు సబ్సిడీ కోసం దాదాపు 50 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. అదేవిధంగా రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామని చెప్పుకొనేందుకు 13 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది. అదేవిధంగా రైతులకు పవర్ సబ్సిడీ ఇస్తాను, రైతు బాంధవుణ్ణి నేను అని తలకుగుడ్డ చుట్టుకొని ముఖ్యమంత్రిగారు స్వయంగా టి.వి.లో ఇచ్చిన ప్రకటనలకు అయిన ఖర్చు 10 కోట్ల రూపాయలు. అట్లాగే ప్రాపిటేషన్ విషయంలో అపార గాంధేయవాదినని ప్రకటనలు ఇవ్వడానికి 10 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. అయితే ఎన్నికలు అయిపోయిన ఒక్క నెలకే ప్రాపిటేషన్‌ను తీసివేయడం మాస్టే ప్రభుత్వ నైతికత ఏమిటనేది స్పష్టంగా తెలుస్తోంది. స్వచ్ఛమైన మచ్చలేని ఎన్.టి.ఆర్. పరిపాలన గురించి ఒక్కసారి వీరు ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరం ఉంది. వీలేరు స్కాంనుంచి బెంగుళూరు భూములవరకూ అనేక కుంభకోణాలలో కూరుకుపోయిన ప్రభుత్వం నైతికత మీద ఒక పేజీ ఉపన్యాసాన్ని తయారుచేయడం మాస్టే ఈ రోజున ప్రజలందరూ సిగ్గుపడవలసిన అవసరం ఉంది. ఇక రెండవ పేజీలోనే మానవ వనరుల అభివృద్ధి పేరుతో ఇన్ని కళాశాలకు అనుమతిస్తున్నామని చెపుతున్నారు. కాని దానివల్ల విద్యా ప్రమాణాలు ఎంతగా దిగజారిపోతున్నాయో ప్రభుత్వం ఒక్కసారి ఆలోచించాలి. అత్యున్నత స్థాయిలో, కేవలం మేధావులకే అర్హత కలిగిన కొన్ని విద్యలు ఉన్నాయి. వైద్యం, ఇంజనీరింగ్, టెక్నాలజీ వంటి వాటికి సంబంధించిన విద్యలు కేవలం మేధావులకే పరిమితమై వుంటే అలాంటి విద్యల్ని ఈరోజు ఈ ప్రభుత్వం ఇంటికొక ఇంజినీరింగ్ కళాశాలను, వీధికో వైద్య కళాశాలను, పేటకో సాంకేతిక కళాశాల పేరుతో ఇష్టం వచ్చినట్లు ఏర్పాటు చేయడానికి అనుమతించడం, ప్రైవేటు సంస్థలనుంచి కోట్లాది రూపాయలు ముడుపులకోసం విద్యాప్రమాణాలను, ఎక్కడో

ఉన్నత స్థాయిలో వుండవలసిన వాటిని వీధి వీధివరకూ తీసుకుపోయి వాటి విలువలను తగ్గించే దురదృష్టకరమైన పరిస్థితిని ఈ ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. కేవలం గవర్నరుగారి ప్రసంగంలో పొందుపరిచిన విషయాల గురించే నేను మాట్లాడడం జరుగుతోంది. ఆదేవిధంగా జన్మభూమి కార్యక్రమం విషయానికి వస్తే మేము చాలా చేశాము, జన్మభూమి ద్వారా కోట్లాది రూపాయలు ప్రజలకు అందేటట్టు చేశామని గొప్పగా చెప్పుకోవడం జరిగింది. కాని ఇదే జన్మభూమి కార్యక్రమం మీద గత అసెంబ్లీ సమావేశాలలో అనేక రోజులు ఆరోపణలు వచ్చిన సంగతి గుర్తుంచుకోవాలి. కోట్లాది రూపాయల నిధులను డైవర్ట్ చేసి స్థానిక సంస్థలకు అధికారం లేకుండా జన్మభూమి పేరుతో ముప్పాతిక భాగం ఎవరు తిన్నారో ఈ హైటెక్ ముఖ్యమంత్రి కంప్యూటర్‌లో వారి లిస్టులన్నీ ఉన్నాయి; అందులో నాలుగవ వంతు కూడా ప్రజలకు అందలేదనే వాస్తవ విషయాలు ఈనాడు చర్చించారు కాబట్టి మళ్ళీ మళ్ళీ చర్చించవలసిన అవసరం లేదు. అందువల్ల వాటిని గురించి ఆత్మవిమర్శ చేసుకొని జన్మభూమి పేరుతో ఏవిధంగా అక్రమాలకు, అవకతవకలకు పాల్పడ్డారో ఎంక్వయిరీ చేయమని మేము ఆనాడు అడిగితే ఇంతవరకూ ఎంక్వయిరీ కమిటీని వేయకుండా ప్రభుత్వ తప్పిదాలను కాపాడుకొనేందుకు, పార్టీలో అవినీతిపరులైన వ్యక్తులను పోత్సహించడమే తప్ప ప్రజలకు న్యాయమైన పరిపాలన అందించలేకపోతోంది జన్మభూమిద్వారా ఈ ప్రభుత్వం అనేది గుర్తించవలసిన అవసరం ఉంది. ఇకపోతే 5వ పేజీలో వికేంద్రీకరణ అని ప్రభుత్వం చెప్పడం చూస్తే ఇవన్నీ ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెపుతున్నదనే చెప్పాలి....

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రసంగించేటప్పుడు 'అబద్ధాలు' అనే మాట వాడకూడదు. కాని పదే, పదే, పదే, పదే సభ్యురాలు మాట్లాడుతున్నారు. నేను ఇందాక నుంచి తమకు చెపుతూనే వున్నాను. 'సత్యదూరం' అనే పదాన్ని ఉపయోగించాలి, అబద్ధాలు అనకూడదు. హౌస్‌లో ఎట్లా బిహేవ్ చేయాలో తెలియకపోతే ఎట్లా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు చాలా సీనియర్ కదా?....

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– థ్యాంక్స్. చాలా ధన్యవాదాలు. 'అబద్ధం' అనే పదానికి 'సత్యదూరం' అనే చక్కటి పర్యాయ పదాన్ని అందించారు. స్థానిక సంస్థల అధికారాలను కుదించిన ప్రభుత్వం 'వికేంద్రీకరణ' అన్న పదాన్ని ఇందులో దొప్పించడం ఎంత సత్య దూరమైన విషయమో ఒక్కసారి ప్రభుత్వం ఆత్మవిమర్శ చేసుకోవలసిన అవసరం ఉంది. ఇక 6వ పేజీలో రాష్ట్రాభివృద్ధికి విజన్ 2020 ని ఈ ప్రభుత్వం రూపొందించిందని గొప్పగా చెప్పారు. అంటే రాష్ట్రం మొత్తాన్ని ప్రైవేటు సంస్థలకు అమ్మకం పెట్టి ప్రభుత్వ సంస్థలలో పని చేస్తున్న కార్మికులు, ఉద్యోగులను బలిపశువులను చేయడమే. 2020 నాటికి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి తలసరి ఆదాయాన్ని పెంచుతామని గవర్నరు ప్రసంగంలో పేర్కొన్నారు. 2020 సంవత్సరం నాటికి ఈ ప్రభుత్వం ఎంతవరకు వుంటుందో తెలియదు కాని ఈ ప్రభుత్వమే కొనసాగితే ఒక్క తల కూడా ఈ రాష్ట్రంలో మిగలదని మా ఉద్దేశ్యం ఇప్పటికే ఎందరో రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు, అదేవిధంగా రేపటినుంచి

కార్మికుల ఆత్మహత్యలు మొదలైతే, అట్లాగే మరొక రంగంనుంచి మొదలైతే – ఆర్థిక వ్యవస్థలో పూర్తిగా అసమర్థమైన పరిపాలనా విధానాన్ని అనుసరిస్తున్న ప్రభుత్వం రాష్ట్రానికి న్యాయం చేయలేకపోగా కేవలం ప్రకటనలద్వారా ప్రజల్ని తప్పుదారి పట్టిస్తోందనేది ఈరోజు గవర్నరుగారి ప్రసంగంద్వారా స్పష్టమౌతోంది. ఇకపోతే 7వ పేజీలో రాష్ట్రంలో కార్మిక అశాంతులు లేవని వ్రాశారు. ఇది సత్యదూరమైన మాట అని మనవి చేస్తున్నాను. ఒక్కసారి దీనిగురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. గతంలో ఎస్.టి.ఆర్. గారి హయాములో ఆల్విన్ సంస్థకు 3 కోట్ల రూపాయలు ఇచ్చి మళ్ళీ దానిని ముందుకు నడిపించడానికి ప్రోత్సహిస్తే ఈ ప్రభుత్వం దానిని అమ్మివేసి కార్మికుల బ్రతుకుల్ని బజారుపాలు చేసింది. మరొక 40 సంస్థలను ప్రైవేటుపరం చేయడానికి ఈ రోజు ప్రభుత్వం సిద్ధంగా ఉందనేది అందరికీ తెలిసిన విషయమే. ఈ రకంగా అనేక ప్రభుత్వ సంస్థల్ని ప్రైవేటుపరం చేస్తూ వుంటే అందులోని కార్మికులు ఉపాధిని కోల్పోయి అల్లాడిపోతుంటే కార్మికుల అశాంతి లేదు అని ఇలాంటి అవాస్తవ ప్రసంగాలు పూర్తిగా సభను తప్పుదారి పట్టించడమే అని మనవిచేస్తున్నాను. ఇది ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇదే పరిస్థితి కొనసాగితే ఎంతమంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకొంటారో ఆలోచించవలసిన అవసరం ఉంది. అదేవిధంగా సాగునీటి సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం 32 పెద్దతరహా, 39 మధ్యతరహా, 917 చిన్నతరహా పథకాలను చేపట్టినట్టు గవర్నరుగారి ప్రసంగంలో ఉంది. అయితే బడ్జెట్‌లో ఇరిగేషన్ ప్రాజెక్టులకొరకు ఎంత శాతం నిధులను కేటాయిస్తున్నారో చూస్తే ఈ రెండు వేల సంవత్సరంనాటికే కాదు, 50 వేల సంవత్సరానికి 2.30 కూడా ఈ ప్రభుత్వం అభివృద్ధిని సాధించలేదనేది అర్థమవుతుంది. ఈ ప్రభుత్వం మ. కేవలం పదవుల వ్యామోహంతో అనాటి ప్రధాన సమస్య అయిన అల్మట్టి డ్యాం ఇష్యూ ఆంధ్రప్రదేశ్‌ని కుదిపి వేస్తుంటే, మరొకవైపున ఎగువ తుంగ ప్లాన్ చేస్తుంటే, అనాడు ఆంధ్ర రాష్ట్ర రైతుల సమస్యలు, వారి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే విధంగా, ఆ ప్రధాన సమస్యలను ప్రక్కకు పెట్టి దేవగౌడగారినే ప్రధానిని చెయ్యడాన్ని – ఫ్రంట్ కన్వీనర్ పదవి, నాలుగు మంత్రి పదవులకోసం ఈ ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఆత్మవిమర్శ చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. శ్రీరాంసాగర్ రెండవ దశ, శ్రీశైలం ఎడమ కాలువ, వంశధార రెండవ దశ క్లియరెన్స్ విషయాలలో ప్రభుత్వం మారింది కనుక స్పష్టంగా మేమే తీసుకునేందుకు తగిన విధంగా కృషి చెయ్యవలసిన అవసరం ఉంది. ఇప్పుడు నడుస్తున్న ప్రాజెక్టులకే దిక్కులేని పరిస్థితిలో, ఇంకా కొన్ని ప్రాజెక్టులు కడతాము అనేది ఎంతవరకూ సాధ్యమో చెప్పాలి. ఈ విధానం తప్పుదారి పట్టించేదిగా ఉంది. ప్రజలను ఏదో ఒక విధంగా మోసం చేసేదిగా ఉంది.

12వ పేజీలో చెప్పారు. ఆర్థికాభివృద్ధిలో రోడ్డు నెట్‌వర్క్ ప్రాముఖ్యతను గురించి చెప్పారు. దానిని బాగా గుర్తించారని. మలేషియా నుంచి, ఇతర దేశాలనుంచి నిధులు తీసుకువస్తున్న ప్రభుత్వం ఇక్కడొక సమస్యను ప్రధానంగా గమనించాలి. ఈ నెట్‌వర్క్‌లో భాగంగా 5 లక్షల పేద, మధ్య తరగతి ప్రజల ఇళ్లను కూలగొట్టి, వారిని నిరాశ్రయులను చేసిన విషయాన్ని గుర్తించాలి. పేద ప్రజలను బజారుపాలు చేయడం అభివృద్ధి చెయ్యడమా అనేది ప్రభుత్వం ఆలోచించాలి.

రైతులకు 9 గంటలపాటు కరెంటు ఇస్తున్నట్టు ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి, ఇదే ప్రచారం చేస్తున్నారు. రూ. 1200 కోట్లు రైతుల మీద వున్నాయి వేసి, సకాలంలో కరెంటు ఇస్తామని వారిని మభ్యపెట్టారు. తీరా రైతులు పంటి వేసుకున్న తరువాత, ఇబ్బంది పడడం, లక్షల హెక్టార్లలో వేసిన పంట ధ్వంసం కావడం జరిగింది. వందలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ విషయాన్ని గుర్తించవలసిన అవసరం ఉంది. గ్రామాలకు వెళ్లి చూస్తే తెలుస్తుంది. నాలుగయిదు గంటలు కూడా కరెంటు ఉండడంలేదు. ఇంకా మభ్యపెట్టడం భావ్యంకాదు. 9 గంటలు కరెంటు ఇస్తామని అనే మాట వాస్తవం కాదు. ఇంకా రైతులను మోసం చెయ్యరాదని మనవి చేస్తున్నాను. ఏం చేస్తారో అదే చెప్పండి. చెప్పింది చెయ్యండి. ఎన్.టి. రామారావుగారు "ఏం చెప్పామో అది చెయ్యాలి, ఏం చేస్తామో అదే చెప్పాలి" అనే సినాదం ఇచ్చారు. దానిని మరచిపోకండి. అన్ని పట్టణాలకు రూ. 441.1 కోట్ల వ్యయంతో మంచినీరు సరఫరా పథకాలు చేస్తామని ప్రభుత్వం చెప్పింది. కానీ రాజధానిలోనే కళ్ల ముందు వాస్తవం కనిపిస్తోంది. జంట నగరాలలో, పట్టణాలలో, గ్రామాలలో త్రాగే నీరు లేక ప్రజలు ఎన్నో రకాలుగా అవస్థలు పడుతున్నారో చూడండి. త్రాగడానికి నీరు లేక కన్నీరు తాగే పరిస్థితి రాష్ట్రంలో ఉందనేది ప్రభుత్వం గుర్తించకపోవడం దురదృష్టకరం.

గవర్నర్‌గారి ప్రసంగంలో మద్యపాన నిషేధాన్ని గురించి ప్రస్తావించలేదు. గతసారి శాసనసభలో క్రమబద్ధీకరించి, లిమిట్‌గా వ్యాపారం చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. వొక్కొపీషన్ లిక్కర్ చేసి 3 శాతం షాప్స్‌కు పర్మిషన్ ఇస్తున్నామన్నారు. కానీ రాష్ట్రంలో జరిగే అక్రమ మద్యం వ్యాపారం రూ. 2 వేల కోట్ల మీదువ మేరకు జరుగుతోంది. గత శాసనసభలో అక్రమ మద్యం వ్యాపారంతో సంబంధంగల శాసనసభ్యుల పేర్లు 'కార్వ్' పత్రికలో వచ్చిన విషయంలో ఆ తరువాత ఎటువంటి చర్యాలేదు. రాష్ట్రంలో 70 శాతం మంది మహిళలు ఉద్యమం చేసి, తెచ్చిన ఫలితాన్ని నాశనం చేసి, వారి కుటుంబాలను నాశనం చెయ్యడానికి కంకణం కట్టుకున్నట్టుగా ఈ ప్రభుత్వం యొక్క చర్యవల్ల అర్థం అవుతోంది. మరొక నెలపోతే బార్లకు కూడా లైసెన్సులు ఇవ్వడానికి తయారవుతున్నారు. ఈ రకంగా ఉంటే వచ్చే ఎన్నికల నాటికి ఈ పార్టీ మట్టికొట్టుకుపోయే విషయాన్ని సభాముఖంగా తెలియచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

ఏదీ చెయ్యగలరో అది చెయ్యండి. చేసేది చెప్పండి. ఈ విధంగా అసత్యాలతో, ఉపన్యాసాలు చేసినంత మాత్రాన ప్రయోజనం ఉండదు. రైతులకు, మహిళలకు, కార్మికులకు న్యాయం జరగాలి. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ ఉంది. మహిళా కోర్టులు ఎంతో దీనంగా ఉన్నాయి. ప్రభుత్వం ఈ విషయాలలో చిత్త శుద్ధితో వ్యవహరించడం లేదు. అత్త పరిశీలన చేసుకోవాలి. ఆ విధంగా కాకుండా, ఇటువంటి చెత్త ప్రసంగాలు చేసి, ప్రజలను మభ్యపెడతాము అని అనుకోకుండా, నిజమైన పరిపాలనను ప్రజలకు ఇవ్వాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

Sri Asaduddin Owaisi:- Hon'ble Deputy Speaker, Sir, the Governor's Address has completely failed to address the problems of the people. Even though, the Address is customary it has to reflect the problems and issues of the people living in the State. It can be described as dull, boring and uninspiring. We know that empty vessels make too much of noise. The Governor's Address in many pages talked about the Hi-Tech. But this Hi-Tech dream cannot be fulfilled unless you come down and fulfill the basic requirements of the people viz., providing of clean drinking water. The Government has to see that in what way the Government Schools are functioning and what are the results in the Government schools. These are the basic necessities.

In the recent Lok Sabha elections, the people of Andhra Pradesh have given Hi-Tech mandate wherein Telugu Desam Party lost in 160 segments.

The Governor's Address talked about the decentralisation of powers but we see no signs of it. The Chief Minister wants to do himself right from the job of Sweeper.

In one of the paragraphs of the Governor's Address, it was mentioned about the power sharing in local bodies. This is divestiture of justice because the citizens of Hyderabad are being denied their democratic, legitimate right to have their elected representatives. I do not know why the Government is shying in holding municipal elections to Hyderabad. Kindly, announce the date for elections. Let the people decide their representatives. There are so many problems which can only be solved by the representatives of that concerned area.

Two years back the Government proudly announced its industrial policy wherein the Chief Minister and the concerned Ministers proudly claimed that with the implementation of their industrial policy our economic growth rate will be beyond 15%. In that meeting itself, I did make it clear

that it is not possible since in the booming economics of South East nations like Malasia the highest growth rate is 12% and this Government stated that it would achieve 15% economic growth. I do not know as to what growth rate this Government is bringing about.

2.40 మ. Regarding Hyderabad Air Port, when Telugu Desam was a part of the United Front Government, the commercially viable Flight, a direct Flight from Hyderabad to Jeddah was cancelled. Numerous representations we have made to the concerned Minister and the Government also, but no action was taken in this regard and as a result people who are coming from Gulf countries are facing lot of problems. We talk about International Air Port. Sinyapoor Airlines is planning to operate its services. The Government may kindly look into these matters.

Regarding Power, in the last two years, four times the Government announced its policies. We don't know how many of its policies are under implementation or have been implemented and how many short-gestation projects have been grounded. We have been continuously requesting that every State must have its own Power Stations throughout India. Hyderabad is being denied that. 45 years ago we had regional power project in the Mint Compound. That is closed down. The Government wants to sell that land. I don't know in what way and in what direction the Government is going. The Electricity Department officials, instead of looking at the huge defaulters viz., big industrialists who are involved in the theft of power, are catching the innocent and poor people. They are taking the police force into the houses of poor people and on false grounds giving them the receipts of fine for more than Rs.70,000/- or in some cases even for Rupees one lakh. How can the poor people pay such a huge amount? Who is responsible for this? It is the Electricity officers who tease these poor people. When they apply for electric meter they make rounds to their office for three to four months to get just one electric meter. We talk about Hi-tech Government.

When a poor man does not get electric meter and the Government is not in a position even to supply an electric meter, how can the Government talk about Hi-tech development?

As regards the ration cards, even after making rounds for five months or six months poor people are not being given the ration cards in Twin Cities. In some cases, they are being denied their cards eventhough they are legitimately entitled to them. They are being asked to produce their names from the Electoral Rolls of 1994. Some persons were being asked to produce even from the Rolls of 1991. When Census was conducted their names were not entered. Sir, are we living in India? Where are we Sir?

Another issue is Janma Bhoomi. It is a very good concept but failed to yield the results. But it has done one good thing. All the ruling party members were every day in the papers. Every photograph of their's shows that they are lifting 'Gampa' or 'Para'. But what results have they yielded? Whatever works were taken up are not being completed. I will give you a small example in my Constituency. There is a place called Mahajreen Camp behind Mecca Masjid: From the start of PVP, I have been requesting the Government to kindly takeup construction of some toilets there under Janma Bhoomi programme because it is a slum area. The residents there are willing to come forward even under Shramadan programme. Despite that, no action has been taken. Four times I went there. Photograph was taken when I started the work. My photograph did come in the newspaper the next day. Now, the people are asking me that four times my photograph had appeared in the news papers but the work is not takenup as yet. This is the situation about the work that has been taken-up under Janma Bhoomi concept. At the same time when this debate is going on thousands of farmers from Nalgonda are assembled to oppose the construction of Pullichintala project which aims to provide additional water from Krishna delta. In the Governor's Address itself, the Government failed to mention about the drought-prone areas of Telangana. We don't

know whether new irrigation projects will be taken up or not. These are all the important issues.

Regarding Minorities, the Hon'ble Chief Minister claims that he is the Messiah of Minorities. In 1857 the famous Urdu Poet Moulana Ali stated in his Poetry before the start of the First Independence War. I will read it out here. It is as to the state and the pathetic condition in which the Muslims are living there. He says:

نہ اہل حکومت کے ہم از ہی ہم
نہ درباریوں میں سرفراز ہی ہم
نہ علموں میں شایان اعزاز ہی ہم
نہ صنعت میں حرفت میں ممتاز ہی ہم
نہ دیکھتے ہیں کچھ مشرلیت نوکری میں
نہ ہمسایہ ہے سوداگری میں

Kindly understand what he said. He had said that we are not even part and parcel of the Government. We support the Government that has deceived us. He stated in 1857 that even the Muslims who are in the Ruling Party don't like us. They are also not working for the cause of us. The same conditions are existing now in our State. Pages 30 and 31 of the Governor's Address talk about Minorities. It is the verbatim of the last year's Governor's speech. The same thing is repeated this year also. While this being so, can the Government claim that it is the Hi-tech Government? They said that four Residential Schools are being converted into four Colleges and that four new Residential Schools would be established. I don't know whether they are established. A.G.O. was issued to establish at Nalgonda, but that has not been established there.

We talk about Urdu. Urdu is being implemented as Second Language in eight districts. I want to know whether anybody is there who knows Urdu in Chief Minister's office. Is there anybody in the office of the Legislative Affairs Minister to receive application in Urdu? There is no one. Even though the Government created Urdu Translator posts in the eight Districts in Collectors' offices, nobody is employed. The Government has only announced the creation of posts. When the Bill was passed I opposed the Bill. I said unless and until

it attaches employment, this dream will not be fulfilled. It remains only on paper. In the eight Urdu districts, the Muslims don't know whether they can give applications in Urdu. I am sure in two/three days the Hon'ble Finance Minister in his Budget speech will say that his Government would create more than 500 Urdu posts. When the Government is not filling the backlog posts of 1000 earlier created, how it will create new posts? How does the Government justify that it is making Urdu as a strong Language?

Regarding Wakf Board, the Hon'ble Finance Minister said in 1997-98 that they are going to release Rs. 6.10 crores. So far, till today he has released only Rs. 2.10 crores. For Minorities Finance Corporation the Government stated that they would release Rs. 25.00 crores. So far, they released only Rs. 5.00 crores. That is the reason why the minorities are being denied their justifiable right of getting loan from the Bank. When the candidate goes to the Bank for interview, the Bank says that it would give loan, but because of the margin money not being released from the Minorities Finance Corporation, it can't forward his application for loan. When we ask the Minorities Finance Corporation, it states that though the Government announced, it did not give money. I want to know why there is delay? We requested the Government to make the Minorities Finance Corporation sanction loans directly to the minorities instead of being sanctioned through Banks. In BC Corporations etc., I am told, such syst[illegible] does exist.

Regarding Wakf Tribunal, the Government has established Wakf Tribunal. But to work, it needs office. It does not have office. Where can this Tribunal hear the legal cases? Secondly Wakf Board Properties are being occupied by the Government itslef. One glaring example is Begumpet where the Task Force has occupied it and a particular amount was fixed as rent. That amount is also not being paid. I request the Government to immediately hand it over to the Wakf Board. More than 1200 acres of Wakf land is occupied by the Government. Rs. 40 to

50 crores have to be paid as compensation. That is also not being paid. Various Collectors of the districts concerned are giving away pattas on Wakf land. The House Committee on Wakf Land recommended that there should be re-conciliation of Wakf and Revenue records. So far that has not taken place. Wakf Board records are ready and their officials are ready, but the Revenue Department does not want to sit down.

In my Constituency, some people were constructing a wall on the Wakf land. When I went and protested I was arrested. I am not afraid of being arrested. They can arrest me any number of times they want. But the construction should not continue on the Wakf land and the Revenue Officials cannot say that this land is not Wakf, and that it belongs to the Government as per the Revenue records.

Another important problem is in many Urdu medium schools in various districts, the District Educational Officers and the Z.P. Chairmen are appointing Telugu Pundits in Urdu posts. They should be immediately withdrawn. If the Government feels that I am wrong, it can order an enquiry and get the facts. Then the whole House knows it.

Nextly, various booklets are being published in respect of SC/ST/BC/PH people. I request that one such booklet should also be issued about Minorities problems.

Regarding Education - Number of times I made representations that G.O.Ms.No. 1 of 1994 which the Congress Government had issued stating that this was a gift to the minorities. In fact, it is not a Gift for the Minorities. That has become a pain to the Minorities. The Government may kindly scrap that G.O. and issue a new G.O. because the old G.O. discouraged the Muslims instead of encouraging them. The said G.O. placed some erroneous conditions for establishing Primary Schools by the Minorities. It stipulates 4000 square yards in the city. That amounts to Rs. 35.00 lakhs. Before he establishes a

school, he has to buy the land. It is very difficult to acquire land with such a huge money. Therefore the Government may kindly scrap that G.O. Let the Minorities come forward voluntarily to establish a School.

Regarding Drinking Water problem in Hyderabad, another Rs.400.00 crores of amount was pumped into Telugu Ganga Project. In ten years that project was completed. Government supplied drinking water to Chennai. But what about this State? In 1956 this State was formed. Various Governments both Telugu Desam and Congress were in power. But, so far, nothing concrete has been done. Congress laid one Foundation Stone and the Telugu Desam laid another Foundation Stone. We are still to see the light of the Drinking Water Project. It is a very important problem.

Nextly, in page 2 of the Governor's Address, it is said. "We are aware that there is now considerable fall in moral, social ethical and national values both in personal and public life." I am really surprised to read this. I can categorically say that I am speaking on behalf of about one crore Muslims who have totally voted for Telugu Desam. Now, they say that there is a fall in moral and ethical values. What moral values are they talking about? Will they take votes from Muslims stating that the B.J.P. is a Communal Party? The B.J.P. is responsible for demolition of Babri Mosque, the Telugu Desam says. They say in Hanumakonda that if the Muslims voted for B.J.P., the B.J.P. would implement Uniform Civil Code. The Muslims therefore voted for T.D.P. candidate. But this is the result we have seen. If we keep quiet, they say that this is enemy No.1 and that is enemy No.2. Who is enemy No.1? Who is enemy No.2? We don't care for them. We are not going to fall for them. We are going to have our own political force. We are not a Foot Ball to be hit any more. We know they will deceive us. They say there is a fall in values. Whosle values have fallen? The Chief Minister in every election speech said that B.J.P. is a Communal Party. But, now, he talks about equi-distance. If they talk enemy

No. 1 and enemy No.2, for us enemy No. 1 is one who has demolished Babri Mosque, and who wants to implement Uniform Civil Code. Let them reconsider their opinion.

They talk about the document "Vision 2020". Kindly prepare a document title "Election 1999". Kindly prepare a document for General Assembly Election in 1999. Let them see the result. Their attitude retreats from secularism. It should be stopped immediately. We are for secularism. I hope that the problems which I have raised will be resolved. Lastly I want to conclude my speech and share that Sithanagar.

ستم گر تجھ سے امید وفا کہاں تک ہوگی
ہمیں تو دیکھنا ہے کہ تو ظالم کہاں تک ہے۔

2.50 మ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్ష, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైన మాట్లాడదలచుకున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- అధ్యక్ష, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పైన మాట్లాడే నైతిక హక్కు వారికిలేదు. వారు గవర్నర్‌గారిని అవమానించి కాగితాలు చింపి ముఖంమీద పడేసి ఇన్‌సార్ట్ చేయడానికి, సభా మర్యాదకు భంగం కలిగించేందుకు ప్రయత్నించినందుకు మందలించవలసి వున్నది. There is a resolution pending against them. Therefore, they have no moral right to speak.

(ఇంటరప్షన్స్)

స్పెసిఫిక్ రూలింగ్ మాకు కావాలి సర్. దయచేసి మాట్లాడేది వినండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డిగారిని మాట్లాడనీయండి.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- అధ్యక్ష, తమరు వినాలి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి అందరూ కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, గవర్నర్ గారంటే మాకు గౌరవం వుంది· గవర్నర్‌గారు రాష్ట్రాధినేత·

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– గొడవ ఆపకపోతే హౌస్ ఎడ్జర్న్ చేసి వోతాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ ప్రభుత్వం యొక్క ప్రజా వ్యతిరేక విధానాలను, ఈ ప్రభుత్వంపట్ల ప్రజలు యిచ్చిన తీర్పును ప్రజల ముందుకు తీసుకు రావడంకోసం, మా నిరసన తెలుపడంకోసం ఆ విధంగా చేయడం జరిగింది·

(అధికార పార్టీ సభ్యులనుండి అంతరాయం)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– స్పీకర్‌గారు ఎలా చేశారు· వారిని మాట్లాడనీయండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, గవర్నర్‌గారిపైన మాకు గౌరవం వుంది·

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు, అధికార పార్టీ సభ్యులు తమ సీట్లనుండి లేచి నిలబడి ఒకేసారి మాట్లాడడానికి ప్రయత్నించారు)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– బీక్ యువర్ సీట్స్·

(యింటరప్షన్స్)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– గవర్నర్‌గారి ప్రసంగాన్ని ఎవరయితే తయారు చేశారో వారికి నైతిక బాధ్యతలేదు· వారికి నైతిక విలువలు లేవు· అధ్యక్షా, నాకు మైకు యివ్వించండి· వారు ప్రజలచేత రిజెక్ట్ అయినారు· పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు వారిని తిరస్కరించారు·

(ఇంటరప్షన్స్)

(అధికారపార్టీ సభ్యులు తమ సీట్లను వదలి ముందుకు వచ్చి జనార్ధన్‌రెడ్డికి మాట్లాడే నైతిక హక్కు లేదని అనసాగారు)

ముఖ్యమంత్రిగారి రిప్లయ్ రేపు పెట్టుకొని, పధకం ప్రకారం మేము మాట్లాడకుండా చేస్తున్నారు·

(అంతరాయం)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్, కూర్చోండి·

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్షా, మా పాయింట్ ఆఫ్ ఆర్డ్యూమెంట్ వినండి. 16వ తేదీనాడు గవర్నర్‌గారు రాజ్యాంగ విధులను నిర్వర్తించడంకోసం సభకు వచ్చారు. ఆయన ప్రసంగం చేసిన సందర్భంలో అసభ్యకరమైన, అభ్యంతరకరమైన పద్ధతిలో, వారిని అవమానపరచే విధంగా, సభ హుందాతనానికి, గౌరవానికి భంగం కలిగే విధంగా కొందరు సభ్యులు ప్రవర్తించారు. మేము ఆ యిస్యూపై ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యిస్తే, అదర్ పామ్‌లో రమ్మన్నారు. రూల్ 53 క్రింద మేము యివ్వగా అది లిస్ట్ అయింది. రూల్ 53 క్రింద నోటీస్ యిస్తే మీరు ఓటింగ్‌కు పెట్టారు. తమరు అడ్మిట్ చేసి నిన్న వోస్ట్ చేశారు. I request you to patiently hear me.

(ఇంటరప్షన్స్)

వినమనండి సర్.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్షా, స్పీకర్‌గారి తీర్పును గౌరవిస్తున్నాము. దయచేసి మేము చెప్పేది విని, ఆ తరువాత నిర్ణయం తీసుకోండి. 16వ తేదీనాడు శాసనసభను వుద్దేశించి మాన్యశ్రీ గవర్నర్‌గారు రాజ్యాంగబద్ధమైన, రాజ్యాంగవిహితమైన, లాంఛనపూర్వకమైన ప్రసంగాన్ని చేశారు. "16వ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసనసభను వుద్దేశించి మాన్యశ్రీ ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గారు చేసిన ప్రసంగపు హుందాతనాన్ని, మర్యాదను భంగపరుస్తూ, భారత రాజ్యాంగ విహితమైనటి, పవిత్రమైన, లాంఛన పూర్వకమైన పార్లమెంటరీ ఆచారాలను పూర్తిగా ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించిన సభ్యులను మందలిస్తూ ఈ సభ తీర్మానిస్తున్నది' అని రూల్ 53 క్రింద మేము ప్రతిపాదించడం జరిగింది.

3.00 అధ్యక్షా, నేను తమద్వారా ఒక విషయం మనవి చేయదలచుకున్నాను.
మ.

(ఇంటరప్షన్స్)

మేము తీర్మానం పెట్టాము సర్. ఆ తీర్మానంపైన చర్చ జరిగే దాకా వారికి గవర్నర్ ప్రసంగంపై మాట్లాడడానికి మోరల్ రైట్‌లేదు సర్.

(ఇంటరప్షన్స్)

వారిని అపాలజీలో ముందుకు రమ్మనండి. అపాలజీ చెప్పిన తరువాతనే వారిని మాట్లాడడానికి అనుమతించాలి.

డాక్టర్ డి. శివరాం:- వారు అపాలజీ చెప్పాలి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, గవర్నర్ ప్రసంగం సందర్భంగా జరిగిన గొడవల విషయంలో గౌరవ సభ్యులు తీర్మానం పెట్టారు. అజెండాలో రాస్తున్నది. ఏది

ఏమైనప్పటికీ గవర్నర్‌గారు ఒక సంస్థ, ఒక వ్యవస్థకు ప్రతినిధి. రాజ్యాంగబద్ధమైన వ్యక్తి. ఆయన వ్యక్తి మాత్రమేకాకుండా ఒక సంస్థ. అందరూ వారిని గౌరవించవలసిందేనని చర్చల సందర్భంగా మా పార్టీ తరఫున చెప్పాము. రేపు రాబోయే చర్చలో కూడా పాల్గొంటాము. గవర్నర్ ప్రసంగం అనేది ప్రభుత్వం కార్యక్రమం. గవర్నమెంట్ పాలసీ. గవర్నమెంట్ చేసిన మంచిచెడ్డలు అందులో నిక్షిప్తంగా వున్నాయి. అందువల్ల దానిని, దీనిని ముడిపెట్టవద్దు. ఆ సందర్భం వచ్చినప్పుడు ఆ చర్చ చేసి ఆ తీర్మానం పెట్టండి. గవర్నర్ ప్రసంగం విషయంలో అన్ని పార్టీలవారు పాల్గొనేలా మూడడం శాసనసభ కర్తవ్యం. గవర్నర్ ప్రసంగం అంటే ప్రభుత్వ పాలసీపై చర్చ కనుక, గవర్నర్ ప్రసంగంపై జరిగిన గొడవ కారణంగా వారిపై నిషేధం పెట్టడం అప్రజాస్వామికం అవుతుంది. తప్పకుండా అందరూ చర్చలో పాల్గొనడానికి అవకాశం కలిగించవలసిందిగా మనవి చేస్తున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- గవర్నర్‌గారి పట్ల మాకు గౌరవం వుంది సర్. వారు పత్రికపక్షంలో వుండగా గవర్నర్‌గారి ప్రసంగం సందర్భంగా ఏ విధంగా ప్రవర్తించిందీ, చర్చకు వచ్చినప్పుడు మాట్లాడతాము, యిప్పుడు చెప్పేది కాదు. మాకు గవర్నర్ అంటే రెస్పెక్ట్ వుంది. వారిని కించపరచాలనే వుద్దేశం మాకు లేదు. గవర్నర్‌గారి ప్రసంగాన్ని ఎవరయితే వ్యాశారో వారిని సహించము. వారిపట్ల మేము వ్యతిరేకిస్తూ చేయడం జరిగింది. అసెంబ్లీలో కాగితాలు మొహం మీద కొట్టడం, తిట్టడం మొదలైనవి వారు చేశారు. అధ్యక్షా, గవర్నర్‌గారు 16వ తేదీనాడు ప్రసంగం చేయడం జరిగింది. క్యాబినెట్ వారు అప్రూవ్ చేసిన ప్రసంగాన్ని గవర్నర్‌గారితో చదివించడం జరిగింది. మేము ఆరోజు ఎందుకు అభ్యంతరం చెప్పామంటే, పార్లమెంట్ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి ఒకమాట అన్నారు. 'ఇది రాష్ట్ర ప్రభుత్వంపట్ల రిఫరెండం, ప్రజలు యిచ్చే తీర్పు. ఈ తీర్పును పాటిస్తాను' అని అన్నారు. దేశంలోని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా రిఫరెండం అనేమాట చెప్పలేదు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రిఫరెండం అనేమాట చెప్పారు. 96 పార్లమెంట్ ఎలక్షన్స్‌లో 150 సిగ్మెంట్స్‌లో వారి అభ్యర్థులకు మెజారిటీ తగ్గిపోయింది. 150 సిగ్మెంట్స్‌లో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ రావడం జరిగింది. అప్పుడే వారికి స్థైర్యం పిలువ పోయింది. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో....

(అంతరాయం)

(శ్రీమతి కె. ప్రతిభా భారతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి ఒకమాట చెప్పారు. 'ఈ ఎన్నికలు నా ప్రభుత్వానికి ప్రజల తీర్పు. నన్ను మూసి ఓటు యివ్వండి. నా పనితీరు మూసి ఓటు వేయండి. నా సిస్టం మూసి ఓటు వేయండి' అని ముఖ్యమంత్రి చెప్పారు. తమద్వారా మనవిచేసేది ఏమంటే ముఖ్యమంత్రిగారికి మొన్న జరిగిన ఎలక్షన్స్‌లో మెజారిటీ వోయింది.

మా నియోజకవర్గంలో కూడా మెజారిటీ తగ్గినట్లుగా వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ చెప్పారు. 96లో మెజారిటీ వచ్చినా, యిప్పుడు తగ్గింది.

(అంతరాయం)

మేము ఒప్పుకుంటున్నాము. 294 శాసనసభా నియోజకవర్గాలకు గాను 172 నియోజక వర్గాలలో, మొన్న జరిగిన 42 ఎం.పి. సీట్స్‌కొరకు జరిగిన ఎలక్షన్స్‌కు గాను శాసన సభ్యులకు తక్కువ మెజారిటీ రావడం జరిగింది. వారికి ధైర్యం, దమ్ముంటే శాసనసభను డిజాల్వ్ చేయమనండి. ఫ్రెష్‌గా ఎలక్షన్స్‌కు పోవలసిందిగా మనవిచేస్తున్నాను. 170 మంది శాసనసభ్యులకు తక్కువ మెజారిటీ వచ్చింది. ఆర్థిక మంత్రిగా వున్న అశోక గజపతిరాజు గారికి వారి నియోజకవర్గంలో మెజారిటీ తగ్గింది. దేవేందర్ గౌడ్ గారికి కూడా తగ్గింది. కావాలంటే చాలా చెప్పగలను. వారికి వచ్చిన 12 సీట్లు కూడా ఏవిధంగా వచ్చాయనేది రాష్ట్ర ప్రజలందరికీ బాగా తెలుసు. మీద్వారా మనవి చేసేది ఏమంటే మేము వాస్తవాలను ఒప్పుకుంటున్నాము. మా నియోజకవర్గాలకు సంబంధించి నాకు, కోదండరెడ్డిగారికి, నాగేందర్‌గారికి ఓట్లు తగ్గినాయని చెప్పారు. నిజమే, ఒప్పుకుంటున్నాం. ప్రజల తీర్పు కొరకు మేము నలుగురం రాజీనామాచేస్తే సరిపోతుందా? ఆ 170 మంది మాట ఏమిటి? ముఖ్యమంత్రిగారు పార్లమెంట్ ఎన్నికలను ప్రజల రిఫరెండంగా పేర్కొన్నారు. ధైర్యం, దమ్ము వుంటే వారు ఆ మాటమీద నిలబడి ధైర్యంగా ముందుకు రావాలని కోరుతున్నాను.

(అంతరాయం)

నేను మనవి చేసేది ఏమంటే ప్రజలు ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా వేసిన ఓట్లు కాంగ్రెస్ పార్టీకి, భారతీయ జనతాపార్టీకి రావడం జరిగింది. ఈ రెండు పార్టీలకు వచ్చిన ఓట్లను కలుపుతే ఒక్క పార్లమెంట్ సీటు కూడా వీరికి రాదు. వీరికి నైతిక విలువలు లేవు. నైతిక బాధ్యతలేదు. కాబట్టి వీరు తయారు చేసిన ప్రసంగం వారు చదవకూడదు అనే వుద్దేశంతో ఆ విధంగా చేశాము. ముఖ్యమంత్రిగారు చెప్పారు యిది ప్రజల తీర్పు అని. ఆ మాట మీద నిలబడలేదనే వుద్దేశంతో గవర్నర్‌గారికి నిరసన తెలియజేయడం జరిగింది. వారు ప్రజల తీర్పుకొరకు ముందుకు రావాలని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఎలక్షన్స్ 3-10 మ. విషయమై తరువాత మళ్లీ మాట్లాడుతాను. మీద్వారా మనవి చేసేది ఏమిటంటే, గతంలో కృష్ణకాంత్‌గారు కూడా గవర్నర్‌గా ఉన్నప్పుడు 30 పేజీల ప్రసంగాన్ని చదివి వినిపించడం జరిగింది. అదే మాదిరిగా ఈ గవర్నర్‌గారు కూడా 30 పేజీల ప్రసంగాన్ని చదవడం జరిగింది.

"రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఆర్థిక, సాంఘిక జీవనాన్ని కల్పించడానికి, ఆర్థికాభివృద్ధిని శీఘ్రతరం చేసి ప్రగతి పథంలోకి రాష్ట్రాన్ని తీసుకు వెళ్లడానికి గత రెండున్నర సంవత్సరాలుగా నా ప్రభుత్వం ఎన్నో సృజనాత్మకమైన, ప్రధానమైన వినూతన్న చర్యలను చేపట్టింది....."

అని చెప్పడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం హయాంలో రెండున్నర సంవత్సరాల నుండి ప్రజలు త్యాగేందుకు నీళ్లు లేవు. ఉద్యోగాలు చేసుకొందామంటే కర్మాగారాలు మూత పడుతున్నాయి. రైతులు ఆకలి చావులకు గురవుతున్నారు. కార్మికులుకూడ ఆకలి చావులకు గురవుతున్నారని మీ దృష్టికి తేసుకొని వస్తున్నాను. నేను మీ ద్వారా మనవి చేసేది ఏమిటంటే, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి తీరు మాస్తుంటే నాకు ఒక కథ గుర్తుకు వస్తున్నది. పూర్వం ఒక దేశాన్ని ఒక రాజు పరిపాలిస్తూ ఉండేవాడు. అతని దగ్గర ఒక మంత్రి ఉండేవాడు. ఆ రాజు ఆ దేశాన్ని చాల చక్కగా పరిపాలిస్తూ, ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా, అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉండేవాడు. అయితే ఆ మంత్రికి ఈ రాజును ఎట్లాగైనా గద్దె దించాలనే ఉద్దేశ్యం కల్గింది. ఏ వెన్నుపోటు నాకు తెలియదు. మీరే చెప్పాలి. ఆ మంత్రి రాజును గద్దె దించి ఆయన సింహాసనం ఎక్కాడు.....

(ఈ దశలో శ్రీ డి. శివరాం నుండి తెలుగు అంతరాయం)

మీ నాయన మా దగ్గరే ఉన్నాడు. మా దగ్గరే ఉండి మంత్రి అయ్యాడు, స్పీకర్ అయ్యాడు. నీ చరిత్ర నాకు తెలియంది కాదు. కూర్చో. కందుకూరు సంగతి బాగా తెలుసు.

ఆ మంత్రి రాజు అయిన దగ్గరనుండి అంతా సస్యశ్యామలంగా ఉండటంవల్ల ప్రజలెవరూ ఆ మంత్రి - రాజు దగ్గరకు రావడం మానివేశారు. అప్పుడు ఆయన తన మంత్రులను పిలిచి అడిగాడు ప్రజలు మన దగ్గరకు రావాలంటే ఏమీ చేయాలి అని. ప్రజలకు అవసరమయ్యే గండిపేట చెరువులాంటి దానిని గండికొడితే నీళ్లు అన్నీ వెళ్లిపోయి, నీటికోసం ప్రజలు తమ దగ్గరకు వస్తారని చెప్పడంతో అట్లాగే చేశాడు. అదే విధంగా ప్రజలకు కావలసిన కరెంట్ లేకుండా చేస్తే ప్రజలు మన దగ్గరకు వస్తారని చెప్పడంతో అట్లాగే చేశాడు. అదే విధంగా ప్రజలకు కావలసిన కరెంట్ లేకుండా చేస్తే ప్రజలు మన దగ్గరకు వస్తారని చెప్పడంతో ఉన్నవాటిని పాడు చేయడంతో ప్రజలు ఆ రాజు దగ్గరకు రావడం జరిగింది. అదే మాదిరిగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మంచిగా ఉన్న రాష్ట్రాన్ని చెడగొట్టి, ప్రజలవద్దకు పాలన, శ్రమదానం, జన్మభూమి కార్యక్రమాలు పెట్టి ప్రజల్ని పిలవడం తప్ప ఆయన చేసింది కొత్తది ఏమీలేదు. కావున నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే చంద్రబాబునాయుడుగారు ఇన్ని రోజుల తరువాత రెండు వాస్తవాలు దీంట్లో ఒప్పుకోవడం జరిగింది. ఇన్ని రోజుల తరువాత ఆయనకు జ్ఞానోదయం అయినందుకు సంతోషిస్తున్నాను. వారిని అభినందిస్తున్నాను.

అధ్యక్ష, గవర్నర్ ప్రసంగంలో పేజీ-2 ప్యారా 1 లో ఈ విధంగా చెప్పడం జరిగింది. "వ్యక్తికంగానూ, సామూహికంగానూ, సత్ప్రవర్తన, సాంఘిక, నైతిక జాతీయ విలువలు అంతరించిపోతున్న విషయం మనకు తెలుసు....."

అని చెప్పడం జరిగింది.....

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, జనార్ధన్‌రెడ్డిగారు కథ చెపుతానంటే, మేమంతా ఆనందించాం. కాని ఆయన చెప్పిన కథ మీకేమైనా అర్థం అయిందా తల్లీ. మాకయితే అర్థం కాలేదు.....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మళ్లీ ఒకసారి చెప్పమంటే చెపుతాను. ఆయనకు అర్థం కాకపోతే మళ్లీ చెపుతాను.

అధ్యక్షా, స్థానిక ఎలువలు అంతరించిపోతున్న విషయం మనకు తెలుసు. నిజమే. ఎప్పటి నుండి? చంద్రబాబునాయుడుగారు కాంగ్రెస్ పార్టీలో ఉండి, ఎం.ఎల్.ఎ., మంత్రి అయి, ఎన్.టి. రామారావు అల్లుడు అయినప్పటి నుండి. తరువాత కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ.గా ఓడిపోతే పాపం ఆయన సతీమణి భువనేశ్వరి తన తండ్రి దగ్గరకు వెళ్లి నా భర్త ఓడిపోయాడు, దయచేసి మీ పార్టీలో చేర్చుకోండి అంటే, తెలుగుదేశం పార్టీలో జాయిన్ కావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టడం జరిగింది.....

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుండి అంతరాయం)

మేము కూడ స్థానిక ఎలువల గురించే మాట్లాడుతున్నాం. అదే విధంగా ఆ ఎన్.టి. రామారావునే వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రికావడం జరిగింది.....

(అంతరాయం)

ఛైర్‌పర్సన్:– హౌస్‌లో లేని వారి గురించి మాట్లాడకూడదు.

డాక్టర్ డి. శివరాం:– మేడమ్ ఆయనకు చెప్పడానికి సిగ్గు లేకపోయినా, వినడానికి మాకు అయినా ఉండాలి.....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– నీకు సిగ్గు లేదు. నీకు సిగ్గు ఉంటే కదా! స్థానిక ఎలువలు ఎప్పటినుండి అంతరించిపోతున్నాయో చెపుతున్నాను. ఆయన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన తరువాత యున్నెటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఒకటిన్నర సంవత్సరాలు ఉన్నాడు. ఎలక్షన్స్ కన్నా ముందు టి.డె.పి. ఒక మతతత్వ పార్టీ అని చెప్పి 12 కోట్ల మంది మైనార్టీల ఓట్లు తీసుకున్నాడు. నా జీవితంలో బి.జె.పి.తో కలవను అని చెప్పాడు. మైనార్టీలను నమ్మించి, వక్ఫ్ బోర్డు ద్వారా మసీదుల నిర్మాణానికి లక్షల రూపాయల చెక్కు ఇచ్చి, వారిని నమ్మించి, బి.జె.పి. వ్యతిరేకినని చెప్పి, ఓట్లు వేయించుకొని, ఈ రోజు మైనార్టీలను కూడ వెన్నుపోటు పొడిచాడు. కావున నేను మనవి చేసేదేమిటంటే, మీరు బాగా ఆలోచించుకోవాలి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మేడమ్ విన్న క్లారిఫికేషన్: బి·జె·పి· మతతత్వ పార్టీకాదు· సర్వ ధర్మ సమ్మేళనమైన సెక్యూలర్ పార్టీ· బాబ్రీ మజీద్ అంటారా అది వివాదస్పదమైన కట్టడం· వాస్తవానికి అది రామజన్మ భూమి, శ్రీరామచంద్రుడు జన్మించిన పుణ్య స్థలం, పవిత్రమైన స్థలం· రామమందిరం స్థానంలో బాబ్రీ మజీద్ కట్టడం జరిగింది·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– రేపు భవిష్యత్‌లో బి·జె·పి· అధికారంలోకి వచ్చినా నేను గవర్నమెంట్‌లో చేరను అని చంద్రబాబునాయుడుగారు చెప్పడం జరిగింది· నేను మళ్ళీ మీ ద్వారా మనవి చేసేది ఏమిటంటే ఈ రాష్ట్ర ప్రజలు టి·డి·పి·కి 12 సీట్లే ఇచ్చినప్పటికీ, యాంటీ–బి·జె·పి· స్టాండ్ తీసుకొని ఓటు వేయించుకోవడం జరిగింది· అయితే ఈ రోజున ఆయన బి·జె·పి·ని సపోర్టు చేస్తున్నాడు· అంటే ఎక్కడ ఉన్నాయి నైతిక విలువలు అని ప్రశ్నిస్తున్నాను· కావున నేను మనవి చేసేదేమిటంటే ఈ చంద్రబాబునాయుడు రెండు నాల్కల ధోరణి అవలంభిస్తున్నాడు· అవకాశం కోడ్సే, పనికొడ్సే ఆయన చేస్తూ ఉంటాడు· తనకు ఏదైన రాజకీయ లబ్ధి దొరుకుతుందంటే ఏదైన చేయగల్గుతాడు అని ఈ రోజు ప్రజలకు తెలిసివోయిందని తెలియచేస్తున్నాను· ఈ రోజు ఉదయం పత్తి రైతుల ఆత్మహత్యల సంఘటనకు సంబంధించి మాట్లాడుతున్నప్పుడు – ముఖ్యమంత్రి మాట్లాడుతూ బద్దం బాల్‌రెడ్డికి, కోదండరెడ్డికి, జనార్ధన్‌రెడ్డికి రైతుల సమస్యల గురించి ఏమి తెలుసు అని మాట్లాడి, రెండు నిమిషాల్లోనే ప్లేటు మార్చేసి వీళ్ళందరూ సీటుకి సంబంధించిన వారు అయినా రైతులు గురించి తెలుసు అని మాట మార్చడం జరిగింది· ఈ విధంగా నిమిష, నిమిషానికి ప్లేటు మార్చేసి ప్రజల్ని మోసం, దగా చేయడం తప్ప మరొకటి కాదని చెప్పడం జరుగుతున్నది· నేను 18 గంటలు శ్రమ పడుతున్నాను అని గొప్పగా చెప్పుకోవడం జరుగుతున్నది· "అబద్దాలే ఆలవాటుగా, కవినేతే ఊపిరిగా, సంపాదనే ధ్యేయంగా, మోసాలే తెలివితేటలుగా, అలోచనలే కుట్రలుగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి 18 గంటలు తన స్వంతం కొరకు పనిచేస్తున్నాడు" అని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను·

3·20 మ· నేను మనవి చేసేది, ముఖ్యమంత్రిగారు నైతిక విలువలు అంతరించివోయాయని తెలుసుకున్నందుకు వారిని అభినందిస్తున్నాను· 29వ పేజీలో "ప్రభుత్వరంగంలో వ్యాపిస్తున్న అవినీతి ప్రజలకు ఒక తీవ్రమైన బెడదగా తయారైంది" అన్నారు· ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ప్రభుత్వంలో అవినీతి వుందని గవర్నరుగారి ప్రసంగంలో చెప్పారు· నేను మనవి చేసేది, మరి ఈ రాష్ట్ర ప్రభుత్వంలో అవినీతి వుంటే ముఖ్యమంత్రిగారు ఏమి చేస్తున్నారు? రాష్ట్ర ముఖ్యమంత్రిగారికే ఈ అవినీతితో సంబంధం వుంది· అందుకే అలా చెప్పారు, అది వాస్తవపూర్వకంగా వుంది· క్యాబినెట్‌లో అందరూ తయారు చేసినది యిది· ప్రభుత్వంలో అవినీతి వుందని గవర్నరుగారే చెబుతున్నారు· నైతిక విలువల గురించి మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారే ఒప్పుకున్నారు· అవినీతిపరులతో రాష్ట్రం అంతా నిండివోయిందని ముఖ్యమంత్రిగారే చెప్పారు·

(గౌ· సభ్యులు డా· డి· శివరాం నుంచి అంతరాయం)

ముఖ్యమంత్రిగారితో మాట్లాడి వారి ఆస్తిమీద మా ఆస్తిమీద సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయిద్దాం. ఎవరు అవినీతిపరులే బయటకు రావాలి. రెండున్నర ఎకరాలతో వచ్చి వేలాది రూపాయలు సంపాదించారు. నేను, చంద్రబాబునాయుడుగారు 77లో ఎమ్మెల్యేలము. దమ్ముంటే నా ఆస్తిమీద ఆయన ఆస్తిమీద ఎంక్వయిరీ వేయిద్దాం.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– జనార్ధన్‌రెడ్డిగారికి ఒక విజ్ఞప్తి. గవర్నరుగారి ప్రసంగంమీద అమూల్యమైన సందేశాలు, సలహాలు యివ్వవచ్చు. జనార్ధన్‌రెడ్డిగారు చాలా సీనియర్ శాసనసభ్యులు, ప్రతిపక్ష సభ్యులు. గవర్నరు ప్రసంగంమీద ఏదైనా సలహాలు చెబితే పాటించవచ్చునని మేము ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాం. మరి దేవుడు వారికి ఆ బుద్ధి ఎందుకివ్వలేదో. కుంభకోణాల గురించి చెప్పడానికి కాంగ్రెసు పార్టీకి ఎక్కడ నైతిక హక్కు వుంది? వారి నాయకులు జైళ్లలో వున్నారు. బెయిల్స్ కోసం తిరుగుతున్నారు. మరి అవినీతి గురించి మాట్లాడటానికి కాంగ్రెసు పార్టీకి నైతిక హక్కు ఎక్కడిది? మీ అమూల్యమైన సలహాలు, అభిప్రాయాలూ చెప్పండి. నోట్ చేసుకుంటాం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– గవర్నరుగారి స్పీచ్‌లో అవినీతి గురించి వుంది. శివరాంగారిని ఊరుకోమని చెప్పండి. మా ఆస్తుల గురించి వాళ్ల ఆస్తుల గురించి ఎంక్వయిరీ చేయించాలంటున్నాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మీరు, శివరామ్‌గారు గవర్నరు ప్రసంగం గురించి కాకుండా, డివియేట్ అవుతూ, ముఖ్యమంత్రిగారి చరిత్ర చెప్పాల్సిన అవసరంలేదు. మీకు, మాకు, శాసనసభ్యులకు గౌరవం వుండేలా మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఎంత గౌరవం వుందో మొన్న ఎలక్షన్సులో తెలిసింది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మేరు మీ గౌరవం కాపాడుకుంటారని మా ఉద్దేశం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మా కాంగ్రెసు వాళ్లం స్కాములలో వున్నామని అంటున్నారు. సుఖరాంగారు టెలికమ్యూనికేషను మినిష్టరుగారి విషయంలో 7 రోజులు పార్లమెంటును స్తంభింపజేశారు, డబ్బు దొరికింది ఆయనవద్ద అని– బి.జె.పి.కి యిప్పుడు పవోర్ట్ యిస్తున్నారు. ప్రజలు మీ తీరులు చూస్తున్నారు. చెప్పడానికి చాలా వుంది. ఏలేరు స్కాములో చాలామంది అధికారుల యిన్‌వాల్వ్‌మెంటు, ఒక ఎమ్మెల్యే, మినిష్టరు, ఎం.పి. ఇన్‌వాల్వ్‌మెంటు వుంది. ఆ ఎం.పి.ని యిపుడు పార్లమెంటు ఎన్నికల్లో ఓడించారు. మేము ఆ స్కాములో జుడీషియల్ ఎంక్వయిరీ వేయించాం. అందులో ఇన్‌వాల్వ్ అయిన అధికారులను సస్పెండు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పిస్తోంది. చిన్న చిన్న ఉద్యోగులు సస్పెండయ్యారు. జుడీషియల్ ఎంక్వయిరీవేస్తే ఆ జడ్జి సోమశేఖర్‌గారు రిజైన్ కయ్యారు. అదీ అమలు కాలేదు. విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ ల్యాండ్సులో సి.బి.ఐ. ఎంక్వయిరీ చేయించాలని వాజ్‌పేయి యిన్‌స్ట్రక్షన్సు యిస్తే, ఫిర్యాదుకోమని,

సుప్రీం కోర్టుకు పోయి గవర్నమెంటు సే్ట తెచ్చుకుంది. ఆ కరపు్ట అధికారులు, ప్రభుత్వంలో వున్న రాజకీయనాయకులు ముఖ్యమంత్రితో సంబంధం వున్న వ్యక్తులు. వారిమీద చర్య తీసుకోవాలని.అసెంబ్లీలో లోరెయిడ్ చేస్తే సి.బి.ఐ. ఎంక్వయిరీ వేశారు. హ్యాబిటెక్ సిటీ వుంది. దానిలో అనేక అవకతవకలు జరిగాయి. నేను మనవి చేసేది, అక్కడున్న వారికి భూమిని రూ. 61 లక్షలకు యిప్పించారు. ఎల్. అండ్ టి. వారికి ఒక్క పైసా తీసుకోకుండా 148 ఎకరాలు ధారాదత్తం చేయడం జరిగింది. అంత విలువైన భూమిని యిచ్చి, మిగతా డబ్బు 16 శాతం ఫ్యూచరులో యివ్వాలని చెప్పారు. ఆ ఏరియాలో కనస్ట్రక్షన్ చేసే ఏ బిల్డరు అయినా 40 శాతం 60 శాతం బిల్డరు తీసుకుంటారు. అటువంటిది 11 శాతం యెలా యిచ్చారు? ప్రసాద్ ల్యాబ్స్‌వద్ద ఎన్.టి.ఆర్. ట్రస్టు బిల్డింగు ఎల్. అండ్ టి. వారు కనస్ట్రక్షను చేశారు. అందువల్ల ఆ 148 ఎకరాలు భూమి డబ్బు తీసుకోకుండా యివ్వడం అంటే దాని వెనుక కుంభకోణం వుంది. కోట్లాది రూపాయలు ముడుపులు ముట్టాయి.

3.30 శ్రీ కె. చంద్రశేఖరరావు:– హ్యాబిటెక్ సిటీమీద చాలా వివరంగా చర్చ జరిగింది. ఆ మ.. వివరాలు చాలా డీటయిల్డ్‌గా ఇచ్చాము. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు.

జనార్ధన్‌రెడ్డిగారు కాకుల కథలు, పిట్టకథలు చెప్పడం, పనికిరాని పసలేని విమర్శ చేయడంద్వారా పార్లమెంట్ ఎలక్షన్లలో అధికారంలోకి వస్తామని అనుకోవడం మంచిది కాదు. ఏమయినా నిర్మాణాత్మక సలహాలు ఇవ్వండి. మేము కూడా గవర్నమెంట్‌లో ఉన్నాము, రాజకీయాలలో వున్నాము. రాజకీయాలలో సహనం ఉండాలి. ఇంత అసహనం అయితే కష్టం. దీనిని ప్రజలు క్షమించరని గమనించాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మీరు కావాలంటే సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయండి. నేను చెప్పినదాంట్లో పొరబాటు వుంటే నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నాను. రంగారెడ్డి జిల్లా హెడ్ క్వార్టర్ గచ్చిబౌలిలో నిర్మించాలని కాంగ్రెస్ గవర్నమెంట్ వున్నప్పుడు 500 ఎకరాల స్థలం తీసుకొని పెద్ద పెద్ద బిల్డింగులు కడితే వాటిని మీరు అమెరికాలో ఉండే మరొక సంస్థకు అమ్మివేయడం జరిగింది. ఏదయినా కార్యక్రమం చేయాలంటే, రోడ్డు వేయాలన్న, మరుగుదొడ్లు కట్టాలన్నా కమ్యూనిటీ హాల్సు తీసుకోవాలన్నా, హరిజన, గిరిజనులకు కమ్యూనిటీ హాల్సు కట్టాలన్నా జన్మభూమి కార్యక్రమం పేరుతో డబ్బులు ఇవ్వాలని చెబుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం మాదాపూర్ నుండి ఎయిర్‌పోర్టు వరకు 35 కోట్లు ఖర్చుచేసి రోడ్లు వేయడం జరిగింది. ఇక్కడ పేద ప్రజానీకానికి త్రాగడానికి నీరు లేదు, తినడానికి తిండిలేదు రోడ్లులేవు, మరుగుదొడ్లు లేవు. ఏదన్నా చేయాలంటే పేద ప్రజానీకానికి చేయండి. మధ్య తరగతి ప్రజలకు చేయండి. ఈ విధంగా ప్రజలను మీరు మోసం చేస్తున్నారు కనుక మీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడినాయని మనవిచేస్తున్నాను.

బేగంపేటలో ఎస్. ఎం. దాదా అనే ఒకతను బేగంపేట అర్బన్‌ల్యాండ్‌ను అతని పేరుమీద రిజిస్ట్రేషన్ చేసుకొన్నారు. సిన్న 15 వేల గజాలు బాబు జగజ్జీవన్‌రాం స్మామ్యావద్ద గోడ

కడుతుంటే ఆపివేయడం జరిగింది. ఇదికాక రోడ్ నెం. 3 బంజారా హిల్స్ విషయం చెప్పడం జరిగింది. ఎన్.టి.ఆర్. ట్రస్ట్ గురించి చెప్పడం జరిగింది. ఇకపోతే సర్వే నెం. 64లో 100 ఎకరాలు కనిపించడంలేదు. దానికి మేము వేరే రూపంలో నోటీసు ఇస్తాము. ఈరోజు నీతి నిజాయితీ గురించి మాట్లాడే రాష్ట్ర ముఖ్యమంత్రి 1996కు ముందు పార్లమెంటు ఎలక్షన్ల సందర్భంగా మద్య నిషేధం పాటిస్తామని చెప్పారు. ఈ విధంగా ప్రకటించిన తరువాత ఎవరయితే సారా కంట్రాక్టర్లు వున్నారో వారివద్ద ముఖ్యమంత్రిగారు 500 కోట్ల లంచం తీసుకోవడం జరిగింది. పార్లమెంటు ఎలక్షన్ల తరువాత మద్యనిషేధం ఎత్తివేయడం జరిగిందని మీ దృష్టికి తెస్తున్నాను. కొన్ని క్లబ్బులలో టూరిస్టు సెంటర్లలో పర్మిషన్ ఇచ్చారు. పబ్బాన్ని ఎమెండ్ చేయకుండా వారికి ఏవిధంగా పర్మిషన్ ఇచ్చారో చెప్పమని కోరుతున్నాను. 1994-95 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రోజుకు 8 లక్షల కేసుల బ్రాందీ విస్కీ అమ్ముడు పోతుంటే ఇప్పుడు 6 లక్షల కేసులు మాత్రమే అమ్ముడు పోతున్నాయి. నిషేధం ఎత్తివేసినందున ఈరోజు రాష్ట్రానికి 13 వందల కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నది. సంవత్సరానికి 25 శాతం కన్వర్షన్ మాత్రమే దొరుకుతోందని చెబుతున్నారు. 6 లక్షలకు 25 శాతం ప్రకారం 8 లక్షల కేసులను కలిపితే 14 లక్షల కేసులు అమ్ముడు పోవలసింది 6 లక్షల కేసులే అమ్ముడు పోతుంటే మిగిలిన 8 లక్షల కేసుల ఎక్కడకు పోతుందని చూస్తే వారికి కావలసిన వారు వ్యాపారం చేస్తున్నారు. సెకండ్స్‌గా అమ్మడం జరుగుతోంది. 2 వేల కోట్ల రూపాయల ఆదాయం కొద్దిమంది మంత్రుల చేతులలోకి, ముఖ్యమంత్రి బంధువుల చేతులకు వెళుతోంది. వీటిపై ఖచ్చితమయిన ఫ్రూఫ్స్ ఉన్నాయని మీ దృష్టికి తెస్తున్నాను. ఈ వాస్తవాలను మీదృష్టికి తెస్తున్నాను. నీతి నిజాయితీ గురించి మాట్లాడే ఈ ముఖ్యమంత్రి ఈ విధమయిన అవినీతి కార్యక్రమాలు చేస్తుంటే, అధికారులు కూడా అదేవిధంగా ప్రవర్తిస్తున్నారని తెలియ జేస్తున్నాను. రాజు ఏవిధంగా ఉన్నారో అధికారులు కూడా అదేవిధంగా చేస్తున్నారు.

చంద్రబాబునాయుడుగారు ఏదన్నా కార్యక్రమాలు చేయాలంటే రెండు విషయాలు బాగా ఆలోచిస్తారు. తనకు స్వంత లాభం కావాలి. రెండవది ఆయనకు రాజకీయంగా పేరు ప్రతిష్ఠలు రావాలనేది ఆయన కోరిక. డబ్బులు ఏవిధంగా సంపాదిస్తారో చెప్పాను. కరప్షన్స్ ఇంకా ఎన్నో ఉన్నాయి. అన్నీ చెప్పగలుగుతాను. ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి బి.జె.పి.తో చేతులు కలపడం కూడా తన రాజకీయ ప్రయోజనమే అని మీతో మనవి చేస్తున్నాను. ఏ ప్రజలయితే వోటు వేశారో దానికి వ్యతిరేకంగా బి.జె.పి.ని తిట్టి వోట్లు తీసుకొని వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలకోసం ఆయన బి.జె.పి.కి మద్దతు చేస్తున్నారు అని మనవిచేస్తున్నాను. జన్మభూమి కార్యక్రమంలో మౌలికసూత్రం ప్రజలను భాగస్వాములను చేయడమే అని చెప్పారు. వాస్తవానికి ప్రజలను భాగస్వాములను చేయడం కాదు. పన్నులక్కాలు వేసుకొన్ని వారిని భాగస్వాములను చేశారని మనవి చేస్తున్నాను. ప్రజలవద్దకు పాలన, శ్రమదానం, జన్మభూమి, షెల్ఫ్ ఫిన్యరెన్స్, రైతు కర్షక సదస్సు గానే ముఖ్యమంత్రిగారు తన పాలసీగా చెప్పడం జరిగింది. మద్యనిషేధం ఎత్తివేసినందున రాష్ట్రప్రభుత్వానికి 13 వందల కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది 2 రూపాయలకు

కిలో బియ్యం అని గత పార్లమెంటు ఎలక్షన్లలో చెప్పి 3·50 పైసలు చేశారు· 25 కిలోలను 20 కిలోలకు కుదించారు· దీనివలన ప్రభుత్వానికి 7 వందల కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది· ఈ 13 వందల కోట్లు, 7 వందల కోట్లు మొత్తం 2 వేల కోట్లు కాక ప్రజలపై అదనంగా 5 వేల కోట్ల పన్నులభారం వేశారు·

ఎన్·టి·ఆర్· ప్రభుత్వంలో వున్నప్పుడుగానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడుగానీ ఏ జన్మభూమి కార్యక్రమానికీ ప్రజలవద్ద డబ్బులు వసూలు చేసిన సందర్భంలేదు· ఎన్·టి·ఆర్·గానీ, విజయభాస్కరరెడ్డిగారు కానీ, ఎన్· జనార్దన్‌రెడ్డిగారు కానీ, సంజీవరెడ్డిగారు కానీ, వెంగళరావుగారు కానీ, సంజీవయ్యగారు కానీ ఎప్పుడూ కూడా ప్రజలవద్ద నుండి డబ్బులు వసూలు చేయలేదు· ప్రజలకోసం ఏదయినా నిర్మించాలన్నా, కార్యక్రమాలు చేయాలన్నా ప్రభుత్వధనం ఖర్చుపెట్టించి పనిచేయించారు· రాష్ట్రప్రభుత్వం 5 వేల కోట్ల రూపాయల పన్నువేసి, 2 వేల కోట్ల రూపాయలు అదనంగా వసూలుచేసి ఏ ప్రాంతంలో పనులు కావాలన్నా జన్మభూమి క్రింద ప్రజలవద్దనుండి కంట్రిబ్యూట్ చేయాలని చెప్పి డబ్బులు వసూలు చేసి వారికి కావలసినవారికి ఇవ్వడం జరుగుతోంది· జన్మభూమి కార్యక్రమం చక్కగా జరిగిందనే ధైర్యం అశోక్‌గజపతిగారికి ఉంటే ఒక సంఘటనను వారికి గుర్తు చేస్తాను· చిత్తూరు జిల్లాలో 9 చెరువులను జన్మభూమి కార్యక్రమం క్రింద కంట్రిబ్యూట్ చేసి రిపేరు చేయిస్తే, ఆ వెంటనే అవి గండిపడడం జరిగిందని మీదదృష్టికి తెస్తున్నాను·

(అంతరాయం)

3·40

సా· చిత్తూరు జిల్లాలో జన్మభూమి కార్యక్రమాలలో జరిగిన అవకతవకలకు సంబంధించి హౌజ్ కమిటీ వేస్తామని మంత్రి గోపాలకృష్ణారెడ్డిగారు ఒప్పుకోవడం జరిగింది· ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి సొంత జిల్లాలో జరిగిన జన్మభూమి కార్యక్రమాలలోనే అవకతవకలు జరిగాయి· అందులో కుంభకోణం జరిగిందని ఫోటోలతోసహా, పేపర్లతోసహా మాపించినపుడు ఆయన హౌజ్ కమిటీ వేయడానికి ఒప్పుకుంటే, దానికి అశోక్ గజపతిరాజుగారు ఒప్పుకోకపోవడం జరిగింది·

సెంట్రల్ గవర్నమెంటు నుండి వచ్చే ఎంప్లాయిమెంటు అస్యూరెన్సు స్కీము ఫండ్సు కాని, జె·ఆర్·వై· ఫండ్సుకాని జన్మభూమి కార్యక్రమానికి మళ్లించి మీకు కావలసిన వారికి కాంట్రాక్టులను ఇప్పుకోవడం జరిగింది· మధ్యదళారీలను తీసివేస్తామని చెప్పుకునేవారే, వారికి కావలసిన తెలుగుదేశం కార్యకర్తలలో సెకెండ్ కార్యకర్తలకు కాంట్రాక్టులను ఇవ్వడం జరుగుతోంది· ఈ కాంట్రాక్టులకు సంబంధించి పైనుండి ఇన్సెంటివ్సు ఇవ్వడం జరుగుతోంది· ఈ డబ్బులను దోచుకోవడం జరుగుతోంది·

పేజీ నెం· 3, లాస్ట్ పేరాలో ఈ ప్రభుత్వం ప్రజలకు దగ్గర అయిందని చెప్పడం జరుగుతోంది·····

Chair person:- The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow, i.e., the 20th March, 1998.

(The House then adjourned at 3.42 p.m. to meet again at 9.00 a.m. on Friday, the 20th March, 1998)

—**—

పేజీ
నెం.

7. ప్రభుత్వ తీర్మానము; 304

ప్రత్తి, మిరప మొదల్నైన పంటలను కేంద్ర ప్రభుత్వ పంటల భీమా పథకంలో చేర్చుట గురించి.

(ఆమోదింపబడినది)

8. గవర్నరుగారి ప్రసంగంపట్ల ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై చర్చ. 308

(కొనసాగింపు)